# సంపూర్ణ అర్పణ ద్వారా ఆత్మిక శక్తి యొక్క ప్రాప్తి.......18-1-70

ఈరోజు ఎందువలన పిలిచారు? ఈరోజు బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? ఒక్కొక్క సితారను ఏ రూపంతో చూస్తున్నారు? సితారలలో కూడా ఏ విశేషతను చూస్తున్నారు? ప్రతి ఒక్క సితార యొక్క సంపూర్ణత యొక్క సమీపతను చూస్తున్నారు. ప్రతి ఒక్కరికి మీ గురించి మీకు తెలుసు, ఎంత సంపూర్ణతకి సమీపంగా చేరుకున్నారో? సంపూర్ణతకి సమీపంగా చేరుకున్న దానికి పరిశీలన ఏమిటి? సంపూర్ణత యొక్క పరిశీలన ఇదే - వారు అన్ని విషయాలను అన్ని విధాలుగా, అన్ని రూపాలతో పరిశీలించగలరు. ఈరోజంతా ఏమేమి స్మృతి వచ్చాయి? చిత్రం స్మృతిలోకి వచ్చిందా లేక చరిత్ర స్మృతిలోకి వచ్చిందా! చిత్రంతో పాటు మరేదైనా స్మృతి వచ్చిందా? (శిక్షణ, డ్రామా స్మృతి వచ్చాయి) చిత్రంతో పాటు విచిత్రం కూడా స్మృతి వచ్చిందా? ఎంత సమయం చిత్రం స్మృతిలో ఉన్నారు? ఎంత సమయం విచిత్రుని స్మృతిలో ఉన్నారు లేక రెండింటి స్మృతి కలిసి ఉందా? విచిత్రునితో పాటు చిత్రాన్ని కూడా స్మృతి చేయటం ద్వారా స్వయం కూడా చరిత్రవంతులు అయిపోతారు. ఒకవేళ కేవలం చిత్రం మరియు చరిత్రను స్మృతి చేస్తే చరిత్రయే స్మృతి ఉంటుంది. అందువలన విచిత్రునితో పాటు చిత్రం మరియు చరిత్రను స్మృతి చేయాలి. ఈరోజు ఇంకేదైనా విశేషకార్యం చేసారా? కేవలం స్మృతిలోనే నిమగ్నమయ్యారా లేక స్మృతితోపాటు ఇంకేదైనా చేసారా? వికర్మలు వినాశనం అవ్వటం అనేది స్మృతికి ఫలితం, ఇది కాక విశేషంగా ఏమి కర్తవ్యం చేసారు? పూర్తిగా ఒక సంవత్సరము యొక్క మీ చార్ట్ చూసారా? ఈ అవ్యక్త చదువు, అవ్యక్త స్నేహం మరియు సహయోగం యొక్క ఫలితం పరిశీలించుకున్నారా? అవ్యక్త స్నేహం మరియు సహయోగానికి వార్షిక పరీక్ష ఏమిటో పరిశీలించుకున్నారా? పరిశీలించుకున్న తర్వాతే మీ పై ఎక్కువ ధ్యాస పెట్టుకోగలరు. కనుక ఈరోజు మీ పేపర్ మీరే పరిశీలించుకోవాలి. వ్యక్త భావం కంటే అవ్యక్తభావం ఎంత వరకు పెరిగింది? అనేది పరిశీలన చేసుకోవాలి. 1.ఒకవేళ అవ్యక్తస్థితి పెరిగితే నడవడిక అలౌకికంగా ఉంటుంది. అవ్యక్తస్థితి యొక్క ప్రత్యక్ష పరిశీలన ఏమిటి? అలౌకిక నడవడిక. ఈ లోకంలో ఉంటూ అలౌకికంగా ఎంత వరకు అయ్యారనేది పరిశీలించుకోవాలి. ఈ సంవత్సరంలో ఈ నిశ్చయం యొక్క పరీక్షలో అందరు ఎన్ని మార్కులు తీసుకున్నారో మీకు తెలుసు. నిశ్చయం యొక్క పరీక్ష అయితే అయిపోయింది. ఇప్పుడు ఏ పరీక్ష జరగాలి? ఏ విషయంలో పరీక్ష ఉంటుందో తెలిసినప్పటికీ ఫెయిల్ అయిపోతున్నారు. కొంతమందికి ఇది పెద్ద పేపర్, కొంతమందికి ఇప్పుడు పెద్ద పేపర్ ఇవ్వాలి. ఎలా అయితే ఈ పేపర్‌లో నిశ్చయం యొక్క పరీక్ష జరిగిందో అలాగే ఇప్పుడు ఏమి పేపర్ జరగాలి? వ్యక్తంలో ఇప్పుడు కూడా మీకు తోడు ఉన్నారు. ఎలా అయితే ఆదిలో నిమిత్తమైన సాకార తనువుతో తోడుగా ఉండేవారో అలాగే ఇప్పుడు కూడా డ్రామాలో నిమిత్తమైనవారు సాకారంలో మీకు తోడుగా ఉన్నారు. ఆదిలో కూడా నిమిత్తంగా ఉండేవారు. ఇప్పుడు కూడా నిమిత్తులు ఉన్నారు. ఈ పరివారం అందరి యొక్క సాకార తోడు చాలా శ్రేష్టమైనది. అవ్యక్తంలో అయితే బాబా తోడు ఉండనే ఉన్నారు. ఎంత స్నేహం ఉంటే అంత సహయోగం కూడా లభిస్తుంది. స్నేహంలో లోపం కారణంగా సహయోగం కూడా తక్కువ లభిస్తుంది. సాకారంతో స్నేహం అంటే మొత్తం పరివారంతో స్నేహం. సాకారం అంటే ఒక్కరే కాదు. ప్రజాపిత బ్రహ్మతో పాటు పరివారం కూడా ఉంటుంది. మీరు మాలలో మణులు కదా అంటే మాలలో ఒక మణియే ఉండదు.


Created by Universal Document Converter

మాలలో స్మృతి అనే ఒకే దారంలో, స్నేహంలో పరివారం అంతా ఇమిడి ఉంటుంది. దైవీకులం అయితే భవిష్యత్తులో ఉంటుంది. కానీ ఈ బ్రాహ్మణ కులానికి చాలా గొప్పతనం ఉంటుంది. ఎంతెంతగా బ్రాహ్మణకులంలో స్నేహం మరియు సమీపత ఉంటుందో అంతంత దైవీ రాజ్యంలో కూడా సమీపత ఉంటుంది. సాకారంలో ఏమి ప్రత్యక్షత చూశారు? బాప్‌దాదా ఎవరిని ముందు పెట్టేవారు? పిల్లలని. ఎందుకంటే పిల్లలు లేకుండా తల్లి తండ్రి యొక్క పేరు ప్రత్యక్షం అవ్వదు. కనుక సాకారంలో బాబా ఎలాగైతే కర్మ చేసి చూపించారో అలాగే మీరు కూడా అనుసరించండి. ఇక్కడ పరీక్ష ఏమిటో కూడా ముందుగానే చెప్తున్నాను. నిశ్చయం యొక్క పరీక్ష అయితే అయిపోయింది. కానీ ఇప్పుడు ప్రతీ ఒక్కరి స్నేహం, సహయోగం మరియు శక్తిలో పరీక్ష జరగనున్నది. ఇప్పుడు మీ అందరి కల్పపూర్వచిత్రం ప్రత్యక్షం అయ్యే సమయం సమీపంగా రానున్నది. అనేక రకాల సమస్యల పరివర్తన కొరకు వ్రేలునివ్వాలి. కలియుగీ పర్వతాన్ని దాటాలి. కానీ ఈ సం॥రంలో మానసిక సమస్యలు, తనువు యొక్క సమస్యలు, వాయుమండలం యొక్క సమస్యలు ఇలా అన్ని సమస్యలు అనే పర్వతానికి స్నేహం మరియు సహయోగం అనే వ్రేలుని ఇవ్వాలి. తనువు యొక్క సమస్య కూడా రానున్నది. లౌకిక సంబంధాలతో అయితే పాస్ అయిపోయారు కానీ ఈ అలౌకిక సంబంధాలతో కూడా చిన్న చిన్న సమస్యలు వస్తాయి కానీ ఈ సమస్యలన్నింటినీ పరీక్షగా భావించాలి. ప్రత్యక్ష విషయాలుగా భావించకూడదు. పరీక్షగా భావించి వాటిని దాటితే పాస్ అయిపోతారు. ప్రశ్న తెలిసిపోయింది. కనుక ఇప్పుడు ఎంతమంది పాస్ అవుతారో చూడాలి తర్వాత ఈ పరీక్ష యొక్క ఫలితం చెప్తాను. ఈ సమయంలో మీలో ఆత్మిక శక్తిని ధారణ చేయాలి. ఇప్పుడు ఆత్మిక శక్తి రాలేదు. యోగ్యతననుసరించి, శక్తిననుసరించి శక్తి ఉంది. ఆత్మిక శక్తి ఎలా వస్తుంది? ఆత్మిక శక్తి రావడానికి సాధనం ఏమిటి? ఆత్మిక శక్తి ఎందుకు లోపంగా ఉంది దీనికి కారణం తెలుసా? స్మృతిలో కూడా లోపం ఎందుకు ఉంది? సాకారంలో ఆత్మికశక్తి ఎలా వస్తుందో బాబా కర్మ చేసి చూపించారు. మొట్టమొదట ఏ అడుగు వేశారు? అన్నీ అర్పణ చేసేశారు. అర్పణ చేయటంలో ఆలస్యం చేయలేదు కదా? 2. లోపల, బయట ఉన్న చెడు అంతటినీ సంపూర్ణంగా అర్పణ చేయనంతవరకు ఆత్మిక శక్తి రాదు. సాకార బాబా ఏమైనా ఆలోచించారా? ఎలా అవుతుందో, ఏమౌతుందో అని ఎప్పుడైనా ఆలోచించారా? కొంతమంది ఆలోచించి ఆలోచించి అర్పణ చేస్తారు దానికి అంతగా ఫలం లభించదు. ఒక దెబ్బతో బలి అవ్వటం మరియు అనేక దెబ్బలతో బలి అవ్వటంలో తేడా ఉంటుంది. ఎవరు ముందుగా బలిహారం అవుతారు? ముందుగా బలిహారం అయిన వారికి శక్తి కూడా మొదటి నెంబర్‌శక్తి లభిస్తుంది. ముందుగా అవ్వని వారికి శక్తి కూడా అంతే లభిస్తుంది. ఈ విషయంపై ఆలోచించాలి. బాప్‌దాదాకి వర్తమానంతో పాటు భవిష్యత్తు కూడా తెలుసు. భవిష్య కర్మబంధన త్రాళ్ళు చూస్తే అంత పరుగు పెట్టలేరు. కర్మబంధన యొక్క త్రాళ్ళు త్రెంచుకోవటం మీ కర్తవ్యం. ఒకవేళ ఏదైనా త్రెగకపోతే మనస్సు ఆకర్షిస్తూ ఉంటుంది. కనుక త్రెంచుకోవటానికే ఉన్నారు. త్రాళ్ళు త్రెగిపోతే ఇక ఎవరైనా ఆగుతారా? విడిపోయిన దానిని ఎప్పుడు బంధన ఆపలేదు.

ఈరోజు ఏమి చేయాలి మరియు రానున్న సంవత్సరము కొరకు ఏమి తయారీలు చేయాలో అవన్నీ కూడా స్మృతిలో ఉంచుకోవాలి. విదేహీని భాగస్వామిగా చేసుకుంటే విదేహిగా అవ్వటంలో సహయోగం లభిస్తుంది. విదేహి అవ్వటంలో సహయోగం తక్కువ లభిస్తుంది. సఫలత తక్కువ కనిపిస్తుంది అంటే విదేహిని భాగస్వామిగా చేసుకోలేదు. కష్టవిషయాన్ని


Created by Universal Document Converter

సహజంగా చేసినప్పుడే అద్భుతం అంటారు. సహజ విషయాలను దాటడం అద్భుతం కాదు. కష్టాలని దాటడమే అద్భుతం. కష్టాలను కష్టాలుగా భావించకుండా నడవడమే అద్భుతం. ఒకవేళ కష్టాలలో కొద్దిగా అయినా వాడిపోతే ఏమౌతుంది? ఒక సెకనులో వ్యాపారం చేసేవారు ఎక్కడా చిక్కుకోరు. వేగంగా వెళ్ళేవారు ఎక్కడా చిక్కుకోరు. చిక్కుకున్నవారు వేగంగా వెళ్ళలేరు. అంతిమస్థితిని చూస్తూ వేగంగా వెళ్ళాలి. ఇప్పుడు కూడా వేగంగా వెళ్ళే అవకాశం ఉంది. కేవలం ఒక హైజంప్ చేయాలి. అంతిమంలో వేగంగా వెళ్ళలేరు. మంచిది.

## అంతిమ కోర్సు - మనస్సులోని భావాలను తెలుసుకోవటం ...... 22-1-70

అందరు ఎక్కడ కూర్చున్నారు మరియు ఏమి చూస్తున్నారు? అవ్యక్త స్థితిలో స్థితులై అవ్యక్తరూపాన్ని చూస్తున్నారా లేక వ్యక్తంలో అవ్యక్తాన్ని చూసే ప్రయత్నం చేస్తున్నారా? ఈ ప్రపంచంలో ధ్వని ఉంటుంది. అవ్యక్త ప్రపంచంలో ధ్వని ఉండదు. అందువలన బాబా పిల్లలందరిని ధ్వనికి అతీతంగా తీసుకువెళ్ళే వ్యాయామాన్ని నేర్పిస్తున్నారు. ఒక సెకనులో అతీతం అవ్వాలి. ఈ అభ్యాసం వర్తమానంలో చాలా అవసరం. 1. ఎంత అవ్యక్తస్థితిలో స్థితులవుతారో అంత నయనాల సైగల ద్వారా ఎవరి మనస్సులోని భావాలనైనా తెలుసుకుంటారు. ఇలాంటి సమయం రానున్నది. ఎవరు చెప్పవలసిన అవసరం ఉండదు. అటువంటి సమయం ఇప్పుడు రానున్నది. ఎలా అయితే మీరు బాబా ఎదురుగా వెళ్ళినప్పుడు మీరు చెప్పకుండానే మీ మనస్సు యొక్క సంకల్పాలను, భావాలను బాబా తెలుసుకుంటారు అదేవిధంగా పిల్లలైన మీరు కూడా అంతిమ కోర్స్ చదువుకోవాలి. ఎలా అయితే నోటి భాష ఉంటుందో అలాగే ఆత్మల భాష ఆత్మీయంగా ఉంటుంది. దీనినే ఆత్మిక సంభాషణ అంటారు. ఆత్మ కూడా ఆత్మతో మాట్లాడుతుంది కానీ ఎలా? ఆత్మల విషయాలు నోటితో ఉంటాయా? 2. ఎంతెంత ఆత్మిక స్థితిలో స్థితులవుతారో అంతంత ఆత్మ, యొక్క విషయాలు సహజంగా మరియు స్పష్టంగా తెలుసుకుంటారు. ఈ ప్రపంచంలో నోటి ద్వారా వర్ణన చేయటం ద్వారా ఒకరి భావాలని ఒకరు తెలుసుకుంటారు. దీని కొరకు ఏ విషయం యొక్క ధారణ అవసరం? సదా బుద్ధిలైన్ స్పష్టంగా ఉండాలి. మీ బుద్ధిలో లేదా మనస్సులో ఏదైనా అలజడి ఉంటే లేక లైన్ స్పష్టంగా లేకపోతే ఒకరి సంకల్పాలను, భావాలను ఒకరు తెలుసుకోలేరు. లైన్ స్పష్టంగా లేని కారణంగా మీ సంకల్పాలు కలిసిపోతాయి. మా బుద్ధిలైన్ స్పష్టంగా ఉందా? అని ప్రతి ఒక్కరు చూసుకోవాలి. ఏ రకమైన విఘ్నం బుద్ధిని బాధించటం లేదు కదా! తెగిపోని, స్థిరమైన, అలసిపోని ఈ మూడు విషయాలు జీవితంలో ఉండాలి. ఒకవేళ ఈ మూడింటిలో ఏది లోపంగా ఉన్నా బుద్ధిలైన్ స్పష్టంగా లేనట్లే. ఎవరి బుద్ధిలైన్ స్పష్టంగా ఉంటుందో వారి స్మృతి, స్థితి ఎలా ఉంటాయి? ఎంతెంత బుద్ధిలైన్ అంటే పురుషార్థం యొక్క లైన్ స్పష్టంగా ఉంటుందో అంతంత ఏమి స్మృతిలో ఉంటుంది? ఏ విషయంలోనైనా వారి ఎదురుగా వర్తమానం వలె భవిష్యత్తు స్పష్టంగా కనిపిస్తుంది. వారికి వర్తమానం మరియు భవిష్యత్తు సమానంగా ఉంటాయి. ఎలా అయితే సైన్స్ వారు ఈరోజుల్లో దూరంగా ఉన్న వస్తువుని కూడా దగ్గరగా కనపడేటట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఎవరి పురుషార్థం యొక్క లైన్ స్పష్టంగా ఉంటుందో వారికి భవిష్యత్తు దూరంగా ఉన్నా కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ఈరోజుల్లో


Created by Universal Document Converter

టి.విలో అన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి కదా! అదేవిధంగా వారు బుద్ధి మరియు దృష్టి ద్వారా టి.విలో వలె విషయాలన్నింటినీ స్పష్టంగా చూస్తారు మరియు తెలుసుకుంటారు. ఏ విషయంలోను పురుషార్థం కష్టం ఉండదు. ఈ అనుభవం అంతిమస్థితికి పరిశీలన. ఎంతవరకు అంతిమస్థితికి సమీపంగా వచ్చారో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. 3. ఎలా అయితే సూర్యుడు పూర్తిగా ప్రకాశించినప్పుడు ప్రతి వస్తువు స్పష్టంగా కనిపిస్తుంది. అంధకారం, మసక తొలగిపోతాయి. అదేవిధంగా ఎప్పుడైతే సర్వశక్తివంతుడైన జ్ఞాన సూర్యునితో తెగిపోని సంబంధం ఉంటుందో అప్పుడు మీకు కూడా ప్రతి విషయం స్పష్టంగా కనిపిస్తుంది మరియు నడుస్తున్నప్పుడు ఏదైతే మాయ యొక్క అంధకారం లేదా మసక సత్యాన్ని దాచే విధంగా వస్తుందో అది తొలగిపోతుంది. దీని కొరకు సదా రెండు విషయాలు స్మృతిలో ఉంచుకోవాలి. ఈ అలౌకిక మేళాకి పిల్లలందరు వచ్చారు. ఎలా అయితే లౌకిక తండ్రి పిల్లలను మేళాకి తీసుకువెళ్ళినప్పుడు స్నేహి పిల్లలకు ఏదోక వస్తువు కొని ఇస్తారు అలాగే బాప్‌దాదా కూడా ఈ అమూల్య మేళాలో మీ అందరికీ ఏ అద్భుతమైన వస్తువు ఇస్తున్నారు? ఈరోజు ఈ మధుర కలయిక యొక్క మేళాకి స్మృతిచిహ్నంగా బాప్‌దాదా ఏమి ఇస్తున్నారంటే – సదా శుభ చింతకులుగా మరియు శుభచింతనలో ఉండాలి. శుభచింతన మరియు శుభచింతకులు. ఈ రెండు విషయాలను సదా స్మృతి ఉంచుకోండి. శుభచింతన ద్వారా మీ స్థితి తయారు చేసుకోగలరు. మరియు శుభచింతకులుగా అవ్వటం ద్వారా అనేక ఆత్మల సేవ చేస్తారు. ఈరోజు వచ్చిన పిల్లలందరికీ వతనం నుండి తెచ్చిన అవినాశి బహుమతి.

బాప్‌దాదాకి స్నేహం ఎక్కువా లేక పిల్లలకి ఎక్కువా? కొంతమంది పిల్లలు మాకు బాప్‌దాదా కంటే ఎక్కువ స్నేహం ఉందని అనుకుంటున్నారు. కొద్దిమందికి ఉంది కానీ ఎక్కువమందికి కాదు. స్నేహం ఉంది కానీ తెగిపోని మరియు ఏకీరస స్నేహం లేదు. పిల్లల స్నేహం చాలా రూపాలుగా మారిపోతుంది. బాప్‌దాదా యొక్క స్నేహం తెగిపోనిదిగా మరియు ఏకీరసంగా ఉంటుంది. ఇప్పుడు చెప్పండి. ఎవరి స్నేహం ఎక్కువ? బాప్‌దాదా త్రినేత్రి కనుక పిల్లలను మూడు రూపాలతో చూస్తున్నారు. ఆ మూడు రూపాలు ఏమిటి? మీరు బాబాని మూడురూపాలతో చూస్తారు, అవి అందరికీ తెలుసు; కానీ బాబా పిల్లలని మూడు రూపాలతో చూస్తున్నారు. 1. పురుషార్థి రూపం 2.ఇప్పటి సంగమయుగీ భవిష్య ఫరిస్తా రూపం 3. భవిష్య దేవతా రూపం మూడూ సాక్షాత్కారం అవుతూ ఉంటాయి. ఎలా అలాగే ఈ దేహం యొక్క రూపం ఈ కళ్ళకి స్పష్టంగా కనిపిస్తుందో అలాగే దివ్యనేత్రం ద్వారా ఈ మూడు రూపాలు స్పష్టంగా కనిపిస్తాయి. కళ్ళతో చూసిన వస్తువుని వర్ణన చేయటం సహజం కదా! విన్న విషయాన్ని వర్ణన చేయటం కొంచెం కష్టం అవ్వవచ్చు కానీ చూసిన విషయాన్ని వర్ణన చేయటం సహజం మరియు స్పష్టంగా చేయవచ్చు. అదేవిధంగా ఈ దివ్యనేత్రం లేదా అవ్యక్త నేత్రాల ద్వారా ప్రతి ఒక్కరి మూడు రూపాలు కూడా ఇంత సహజంగానే వర్ణన చేస్తారు.

అలాగే మీ అందరికీ కూడా ఒకరికొకరికి ఈ మూడు రూపాలూ కనిపిస్తాయి. ఇప్పుడు యోగ్యత అనుసరించి శక్తి ఉంది. కానీ కొద్ది సమయం తర్వాత శక్తి అనుసరించి అనే మాట కూడా సమాప్తి అయిపోతుంది. ప్రతి ఒక్కరు తమతమ నెంబర్ ప్రకారంగా సంపూర్ణతని పొందుతారు. కనుక బాప్‌దాదా మీ అందరి సంపూర్ణ ముఖం చూస్తున్నారు. సంపూర్ణత నెంబర్‌వారీగా ఉంటుంది. 108 మాలలో మొదటిమణి మరియు 108వ మణి రెండింటిని

Created by Universal Document Converter

సంపూర్ణం అంటారా లేక అనరా? విజయీరత్నం అంటారా? విజయీరత్నం అంటే తమ నెంబర్ ప్రకారం సంపూర్ణతని పొందుతారు. వారి కొరకు మొత్తం డ్రామాలో అదే సంపూర్ణత యొక్క మొదటి స్థితి. సత్యయుగంలో ఎనిమిదవ రాజుని కూడా విశ్వమహారాజు అని అంటారు. కానీ మొదటి మహారాజుకి లభించే సృష్టి యొక్క సంపూర్ణ సుఖంలో మరియు ఎనిమిదవ నెంబరుకి లభించు సుఖంలో తేడా ఉంటుంది కదా! అలాగే ఇక్కడ కూడా ప్రతి ఒక్కరు తమతమ నెంబరు ప్రకారం సంపూర్ణత పొందుతారు. అందువలన బాప్‌దాదా సంపూర్ణస్థితిని మరియు వర్తమాన సమయ పురుషార్థాన్ని చూస్తున్నారు. ఎలా ఉన్నారు మరియు ఎలా అవుతారని. వతనంలో కూర్చుని ఏమి చేస్తావు బాబా అని మీరు అడిగారు కదా! ఇదే చూస్తూ ఉంటాను మరియు అవ్యక్త సహయోగం ఇచ్చే సేవ చేస్తాను. బాప్‌దాదా వతనంలో కూర్చుని ఏమి చేస్తారో తెలియటం లేదు అని అందరూ అనుకుంటున్నారు. కానీ సాకారవతనం కంటే సేవావేగం అక్కడ ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇక్కడ సాకార తనువు యొక్క ఖాతా కూడా వెంట ఉండేది. ఇప్పుడైతే ఈ బంధన నుంచి కూడా ముక్తి అయ్యారు. స్వయం కోసం లేరు సర్వాత్మల కోసం ఉన్నారు.

ఈ శరీరం వదలడం మరియు శరీరాన్ని తీసుకోవటం ఇది అందరికీ అనుభవం ఉంటుందో అలాగే 4. ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీర అభిమానాన్ని పూర్తిగా వదిలి అశరీరి అవ్వాలి మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీరాన్ని ఆధారంగా తీసుకుని కర్మ చేయాలి ఈ అభ్యాసం ఉందా? ఈ అనుభవాన్ని పెంచుకోవాలి. ఈ స్థూల వస్త్రం వేరు మరియు వస్త్రాన్ని ధరించిన ఆత్మ వేరు ఇలా పూర్తిగా వేరుగా అనుభవం అవ్వాలి. ఈ అనుభవాన్ని పెంచుకోవాలి. మేమిక వెళ్ళిపోవాలి అని సదా స్మృతి ఉండాలి. కేవలం సేవ కోసం శరీరాన్ని ఆధారంగా తీసుకున్నారు కానీ మరలా సేవ పూర్తి కాగానే ఒక్కసారిగా తేలిక అయిపోవాలి. మీరు ఎక్కడికైనా డ్యూటీకి వెళ్ళి మరలా ఇంటికి వచ్చేసిన తర్వాత తేలికగా భావిస్తారు కదా! డ్యూటీ వస్త్రం మార్చి ఇంటిలో వస్త్రం ధరిస్తారు అలాగే సేవ కోసం ఈ శరీరరూపి వస్త్రం ఆధారంగా తీసుకున్నారు. మరలా సర్వీస్ అయిపోగానే ఈ వస్త్రాల బరువు నుండి తేలికగా మరియు అతీతం అయ్యే ప్రయత్నం చేయండి. ఒక సెకనులో వస్త్రం నుంచి వేరుగా ఎవరు కాగలరు? ఒకవేళ బిగుతుగా ఉంటే వేరు కాలేరు. అతుక్కుని ఉన్న దానిని తీయటం కష్టం అవుతుంది. వదులుగా ఉండటం ద్వారా సహజంగా వేరు అవుతుంది. అలాగే మీ సంస్కారాలలో సహజ స్థితి లేకపోతే అశరీరి స్థితిని అనుభవం చేసుకోలేరు. ఎలా అవ్వాలో చెప్పాను కదా! సహజంగా మరియు సంసిద్ధంగా ఉండాలి. సహజంగా అంటే మాయ కూడా సహజంగా వచ్చేంతగా ఉండకూడదు. అప్పుడప్పుడు సహజంగా ఉండవలసి ఉంటుంది అప్పుడప్పుడు సంసిద్ధంగా ఉండాలి. అటువంటి వారే ఈ అభ్యాసంలో ఉండగలరు. బాప్‌దాదా పిల్లలను క్రొత్తగా ఏమి చూడటంలేదు. ఎందుకంటే మూడు కాలాలు తెలుసు కనుక క్రొత్తవారు అని ఎలా అంటారు? అందువలన అందరు చాలా పురాతనమైనవారు. ఎంత పాతవారో ఈ లెక్క తీయలేరు. కనుక మిమ్మల్ని మీరు క్రొత్తగా భావించకూడదు. చాలా పాతవారు మరియుఅతి పాతవారే మరలా తమ హక్కు తీసుకోవడానికి వచ్చారు. ఈ సంతోషం సదా స్థిరంగా ఉండాలి. పురుషార్థం చేస్తాము, చూస్తాము అని ఎప్పుడూ అనకూడదు. 5. లాస్ట్ వచ్చినవారు (వెనుక వచ్చినవారు) మేము వేగంగా వెళ్తాము అని భావించాలి. ఒకవేళ వేగంగా వెళ్ళాలనే లక్ష్యం పెట్టుకుంటే పురుషార్థం కూడా అలాగే ఉంటుంది.

Created by Universal Document Converter

అందువలన ఇప్పుడు మేము వెనుక వచ్చాము కనుక ప్రజలు అవుతాము అని అనుకోకూడదు. వెనుక ఇచ్చిన వారికి కూడా రాజ్యపదవి పొందే అధికారం ఉంది.

అవ్యక్త సంభాషణ కూడా కలయికయే. అందువలన అందరు ఇదే నిశ్చయం పెట్టుకోవాలి - రాజ్యపదవి తీసుకునే తీరుతామని. మనం కాకపోతే ఎవరు అవుతారు? కోట్లలో కొద్దిమంది ఆత్మలుగా ఎవరు లెక్కింపబడతారు? డ్రామాలో ఆ కోట్లలో కొద్దిమంది ఆత్మలం మేమే. ఈ నిశ్చయం మర్చిపోకూడదు. బాప్‌దాదా పిల్లలందరి భవిష్యత్తు చూసి సంతోషిస్తున్నారు. ఒకరితో ఒకరు మనస్సుతో కలవాలి. కానీ మనందరిలా ఈ వ్యక్త ప్రపంచంలో ... బాప్‌దాదాకి ఇప్పుడు వ్యక్త ప్రపంచం లేదు. మీ ప్రపంచం ప్రకారం సమయాన్ని చూడవలసి ఉంటుంది. వతనంలో సమయం ఉండదు, గడియారం ఉండదు. కానీ ఈ వ్యక్తప్రపంచంలో ఇవన్నీ చూడాలి. అక్కడ సూర్యచంద్రులే లేకపోతే ఇక రాత్రి పగలు ఎలా ఉంటాయి? అందువలన సమయం యొక్క బంధన ఉండదు.

## సేవలో సఫలత పొందే యుక్తులు ..... 23-1-70

సేవ కారణంగా అతి కష్టమ్మీద మాట్లాడవలసి వస్తుంది అని అనుభవం చేసుకుంటున్నారా? సేవ సమాప్తి అయిపోయిన తర్వాత ధ్వని స్థితి కూడా సమాప్తి అయిపోతుంది (బొంబాయి పార్టీ బాప్‌దాదాతో బొంబాయిలో జరిగే సమ్మేళనం గురించి సలహా తీసుకుంటున్నారు). ఈరోజుల్లో మీరు ఏదైతే సేవ చేస్తున్నారో దానిలో ఏ విశేషత ఉండాలి? 1. ఉపన్యాసం అయితే అనేక సంవత్సరాల నుండి చెప్తున్నారు కానీ ఇప్పుడు ఆ ఉపన్యాసాలలో కూడా ఏమి అవ్యక్తస్థితి నిండి ఉండాలంటే - మీరు మాట్లాడుతున్నప్పుడు అందరు అనుభవం చేసుకోవాలి - వీరు అశరీరి అయ్యి ధ్వనికి అతీతమైన స్థితిలో మాట్లాడుతున్నారని. ఇప్పుడు ఈ సమ్మేళనంలో ఈ క్రొత్తదనం ఉండాలి. బయట ఉపన్యాసకులు మరియు బ్రాహ్మణ ఉపన్యాసకులు దూరం నుండే వేరుగా కనిపించాలి. అప్పుడే సమ్మేళనం యొక్క సఫలత వచ్చినట్లు. ఎవరైనా అజ్ఞానులు సభలో ప్రవేశించినా కానీ దూరం నుండే అనుభవం చేసుకోవాలి ఎవరో అమూల్యమైన వారు మాట్లాడుతున్నారు. వాచాలో ఉన్న బలం కేవలం చెవుల వరకే వెళ్తుంది. కానీ అవ్యక్తస్థితిలో స్థితులై మాట్లాడిన మాటలు కేవలం చెవుల వరకే కాదు మనస్సు వరకు వెళ్తాయి. వినసొంపుగా ఉండే ఉపన్యాసాలు చాలామంది చెప్తారు కానీ మనస్సు వరకు వెళ్ళే ఉపన్యాసం చెప్పేవారు ప్రపంచంలో ఇప్పటివరకు ఎవరూ లేరు.

బాబా, పిల్లలైన మీ ముందు ప్రత్యక్షం అయ్యారు కానీ పిల్లలైన మీరు బయట ప్రత్యక్షం అవ్వాలి. కనుక ఈ సమ్మేళనం సాధారణ రీతిలో జరుపకూడదు. మీటింగ్‌లో కూడా చెప్పాలి. చిత్రాలలో కూడా చిత్రం చైతన్యంగా అయ్యి సాక్షాత్కారం చేయించాలి. ఎప్పుడైతే చిత్రంలో చైతన్య భావం ఉంటుందో ఆ చిత్రమే బావుంటుంది. అంటే చిత్రకళ గురించి కాదు. బయట రూపంతో పాటు లోపల కూడా అలాగే ఉండాలి. బాప్‌దాదా ఇదే క్రొత్తదనం చూడాలనుకుంటున్నారు. 2. తక్కువ మాట్లాడాలి కానీ కర్తవ్యం గొప్పగా చూపించాలి. ఇదే బ్రాహ్మణుల పద్ధతి, ఆచారం. ఈ సమ్మేళనం అమూల్యంగా ఎలా చేయాలి అనే ధ్యాస ఉండాలి, చిత్రాలలో కూడా అవ్యక్త చైతన్యత ఉండాలి. దూరం నుండే అనుభవం అవ్వాలి. లేకపోతే

Created by Universal Document Converter

ఇంతమంది ప్రజలు ఎలా తయారవుతారు? 3. కేవలం నోటితో కాదు కానీ ఆంతరంగిక స్థితి ద్వారా ఎవరైతే ప్రజలు తయారవుతారో దానినే అంతరంగిక సుఖ అనుభవం అంటారు. మీరు ఇప్పటి వరకు ఫలితం చూశారు - దానిలో వ్యక్త స్థితి యొక్క అనుభవం ద్వారా వచ్చినవారు ఆది నుండి సహజంగా మరియు నిర్విఘ్నంగా నడుస్తున్నారు. మరియు ఎవరైతే అవ్యక్తస్థితితో పాటూ మరలా ఏదొక ఆధారాన్ని తీసుకువచ్చారో వారికి మధ్యలో విఘ్నాలు, కష్టాలు మొదలైన కఠిన పురుషార్థం కనిపిస్తుంది. ఇప్పుడు అవ్యక్తస్థితి యొక్క పునాది ద్వారా కొంచెం సమయంలో మరియు సహజంగానే తమ లక్ష్యాన్ని పొందే ప్రజలని తయారుచేయాలి. ఎంతగా స్వయం సహజ పురుషార్థిగా ఉంటారో, అవ్యక్తశక్తితో ఉంటారో అంతగానే ఇతరులను కూడా మీ సమానంగా చేయగలరు. అంశం ఏదైనా కానీ స్థితి ఉన్నతంగా ఉండాలి. ఉన్నతస్థితి ఉంటే అంశాన్ని ఎలాగైనా మలుచుకోవచ్చు. ఇప్పుడు ఉపన్యాసం ఆధారంగా కాదు, స్థితి ఆధారంగా సఫలత పొందాలి. ఎందుకంటే ఉపన్యాసం అంటే భాషా ప్రావీణ్యత ఉన్నవారు ప్రపంచంలో చాలామంది ఉన్నారు కానీ ఆత్మలో శక్తిని అనుభవం చేయించేవారు మీరే. కనుక ఇప్పుడు ఈ నవీనతనే తీసుకురావాలి. ఏదైనా కార్యం చేస్తున్నప్పుడు మొదట వాయుమండలాన్ని తప్పక అవ్యక్తంగా చేసుకోవాలి. ఇది చాలా అవసరం.

ఎలాగైతే ఇతర అలంకరణల యొక్క ధ్యాస ఉంచుకుంటున్నారో అలాగే ఇది కూడా ముఖ్య అలంకరణ. కానీ ఏమౌతుందంటే నడుస్తూ నడుస్తూ ఆ సమయంలో బాహర్ముఖత ఎక్కువ అయిపోతుంది. కనుక చివరికి ఆ వాయుమండలం కారణంగా ఫలితం కూడా అలాగే వస్తుంది. అలా చేస్తాం, ఇది చేస్తాం అని చాలా ఆలోచిస్తారు కానీ చివరి సమయంలో ఎక్కువ ఆ కర్తవ్యాన్ని చూసి బాహర్ముఖతలోకి వచ్చేస్తున్నారు. అలాగే వినేవారు కూడా ఆ సమయంలో చాలా బావుంది అంటున్నారు కానీ మరలా వెంటనే బాహర్ముఖతలోకి వచ్చేస్తున్నారు. అందువలన ఎవరైనా ఎదురుగా రాగానే మొదట అవ్యక్త ప్రభావం అనుభవం అవ్వాలి. ఇలాంటి కార్యక్రమం పెట్టుకోవాలి. ఇది సమ్మేళనం యొక్క సఫలతకి సాధనం. కొన్నిరోజుల ముందే ఇలాంటి వాతావరణం తయారు చేసుకోవాలి కేవలం ఆరోజే చేయటం కాదు. వాయుమండలాన్ని శుద్ధం చేసుకున్నప్పుడే నవీనత కనిపిస్తుంది. సాకార బాబా శరీరంలో ఉంటూనే దూరం నుండే అలౌకికత కనిపించేది అలాగే పిల్లలలో కూడా ఈ వ్యక్త శరీరం ద్వారా అలౌకికత కనిపించాలి.

ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా ఫలితం బావుంటే చేయండి కానీ ముందుగా వారిని కలుసుకుని వారిని సహాయకారులుగా చేసుకోవాలి, ఇది చాలా అవసరం. సమయం వచ్చినప్పుడు వారితో పని చేయించుకోవటం మరియు సమయం కంటే ముందు వారిని సహాయకారులుగా చేయటంలో చాలా తేడా ఉంటుంది. ఇప్పుడు మీ బుద్ధిలైన్‌ని స్పష్టంగా ఉంచుకుంటే అన్నీ స్పష్టం అవుతూ ఉంటాయి. మీ ప్రదర్శనీలో స్విచ్ ఆన్ చేయగానే జవాబు లభించే ఏర్పాటు ఉంది కదా! అదేవిధంగా పురుషార్థం యొక్క లైన్ క్లియర్‌గా ఉండటం ద్వారా సంకల్పం అనే స్విచ్ వేశారు, అయిపోయింది అంతే అలా అనుభవం చేసుకుంటారు. కేవలం 4. వ్యర్థ సంకల్పాల యొక్క నియంత్రణా శక్తి ఉండాలి. వ్యర్థ సంకల్పాలు నడుస్తున్న కారణంగా ఏదైతే బాప్‌దాదా ద్వారా సహజ ప్రేరణ లభిస్తుందో లేక శుద్ధమైన జవాబు లభిస్తుందో దానిలో కల్తీ వచ్చేస్తుంది. ఎందుకంటే వ్యర్థ సంకల్పాలు అధికంగా ఉంటున్నాయి. వ్యర్థ సంకల్పాలను అదుపులో ఉంచుకునే శక్తి ఉంటే ఒకే జవాబు స్పష్టంగా తెలుస్తుంది. బుద్ధి ట్రాన్స్‌లైట్‌గా ఉంటే దానిలో ప్రతీ విషయం యొక్క


Created by Universal Document Converter

జవాబు స్పష్టంగా మరియు యదార్థంగా వస్తుంది, కల్తీ ఉండదు. ఎవరికైతే వ్యర్థ సంకల్పాలు నడవవో వారు తమ అవ్యక్తస్థితిని ఎక్కువ పెంచుకుంటారు. శుద్ధ సంకల్పాలు కూడా నడవాలి కానీ వాటిని కూడా అదుపులో పెట్టుకునే శక్తి ఉండాలి. ఎక్కువమందిలో వ్యర్థ సంకల్పాల తుఫాను ఎక్కువగా ఉంది.

ఏదైనా కార్యం ప్రారంభించినప్పుడు ఉదాహరణ మంచిగా తయారు చేస్తారు కదా! ఇక్కడ కూడా ఈ సమ్మేళనం యొక్క ఉదాహరణ అందరి ముందు పెట్టాలి. అందరూ ఈవిధంగా అనుభవం చేసుకోవాలి - మేము బొంబాయిలో లేము కానీ అవ్యక్త వతనంలోకి వచ్చాము. ఒకవేళ బొంబాయిలో అందరికీ అవ్యక్త వతనం యొక్క అనుభవం అయితే అది ఒక టైమ్‌బాంబ్ అవుతుంది.

అవ్యక్తస్థితి అంటే ఏమిటో అనుభవం చేయించండి. మీ కార్యకలాపాలలో అందరూ సమయం యొక్క గడియారాన్ని చూడాలి. సమయం యొక్క గడియారం అయ్యి వెళ్తున్నారు! సాకారంలో బాబా కూడా సమయం యొక్క గడియారం అయ్యారు కదా! అలాగే శరీరంలో ఉంటూ అవ్యక్త స్థితి యొక్క గంటలు మ్రోగించే గడియారం అవ్వాలి. ఈ సేవ అన్నింటికంటే మంచిది. వ్యక్తంలో ఉంటూ అవ్యక్తస్థితి యొక్క అనుభవం ఎలా ఉంటుంది అనేది అందరికీ ప్రత్యక్షంగా పాఠం చదివించాలి. మంచిది.

బాప్‌దాదా మరియు దైవీ పరివారం అందరి స్నేహ సూత్రంలో మణిగా అవ్వాలి. స్నేహ సూత్రంలో గ్రుచ్చబడిన మణిని నేను అనే నషా ఉండాలి. మణి ఎక్కడ పెడతారు? మాల యొక్క మణులను చాలా శుద్ధంగా ఉంచుతారు. తీయటం కూడా చాలా శుద్ధ పూర్వకంగా తీస్తారు. మనం కూడా అలాంటి అమూల్య మణులం అని భావించాలి. (కొందరు సేవ కోసం సలహా అడిగారు) వారికి మాట ద్వారా సేవ జరగదు. కానీ ఎప్పుడయితే చరిత్ర ప్రభావశాలిగా ఉంటుందో, మార్పు చేస్తారో అప్పుడు స్వయం ఆకర్షితం అయ్యి వస్తారు.

5. కొంతమందికి తమ గురించి అహంకారం కూడా ఉంటుంది కదా! కనుక వాణి ద్వారా అహంకారం యొక్క గొడవలోకి వచ్చేస్తారు కానీ ప్రత్యక్ష జీవితం ద్వారా గొడవలోకి రారు. అందువలన అటువంటి వారికి చెప్పడానికి సాధనం ఇదే - వాయుమండలాన్ని అవ్యక్తంగా చేసుకోవాలి. ఏవైతే సేవాకేంద్రాలు ఉన్నాయో ఆ సేవాకేంద్రాలలో వాయుమండలాన్ని ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలి. దాని ద్వారా వారు అవ్యక్త వతనం చూడాలి. ఎవరైనా రాగానే దూరం నుంచి అనుభవం చేసుకోవాలి. ఈ ఇంటిలో ఏదో దీపం ఉందని. దీపం దూరం నుండే వెలుగుని ఇస్తుంది. తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది అలాగే దీపం వలె మీరు కూడా ప్రకాశిస్తూ కనిపించాలి. అప్పుడే సఫలత వస్తుంది. అవ్యక్త భట్టీలోకి వచ్చి అవ్యక్తస్థితి యొక్క అనుభవం చేసుకున్నారా?

ఇక్కడ ఏదైతే అనుభవం అవుతుందో దానిని మరలా ఏమి చేస్తారు! వెంట తీసుకువెళ్తారా లేక ఇక్కడే వదిలేస్తారా? ఈవిధంగా తోడుగా చేసుకోవాలి - ఈ అవ్యక్త ఆకర్షణ యొక్క తోడుని ఎవరైనా వదిలించాలని అనుకున్నా కానీ వదలకూడదు. లౌకికాన్ని పారలౌకిక లేదా అలౌకిక పరివారంగా చేసుకున్నారు. కొద్దిగా కూడా లౌకికస్థితి ఉండకూడదు. ఎలా అయితే ఒక శరీరం వదిలి మరో శరీరం తీసుకుంటే పూర్వ జన్మ యొక్క ఏ విషయం స్మృతిలో ఉండదు కదా! అలాగే ఇక్కడ కూడా మీరు మరజీవ అయ్యారు కనుక పూర్వ జీవితం యొక్క స్మృతి, దృష్టి


Created by Universal Document Converter

కూడా అలాగే సమాప్తం అయిపోవాలి. లౌకికంలో అలౌకికం నింపుకున్నప్పుడే అలౌకిక సేవ జరుగుతుంది. అలౌకిక సేవ ఏమి చేస్తున్నారు? ఆత్మ యొక్క సంబంధం పవర్‌హౌస్‌తో జోడించే సేవ చేస్తున్నారా! వైరుని వైరుతో కలిపేటప్పుడు పైన ఉన్న రబ్బరు తొడుగుని తొలగించవలసి ఉంటుంది. అలాగే మీ కర్తవ్యం - మొదట ఆత్మగా భావించి శరీర అభిమానం నుండి వేరుగా ఉండాలి మరియు ఇతరులను కూడా శరీర అభిమానం నుంచి వేరు చేయాలి. ఇక్కడ ముఖ్య సబ్జెక్టులు ఎన్ని, అవి ఏవి? ముఖ్య సబ్జెక్టులు నాలుగు - జ్ఞానం, యోగం, ధారణ మరియు సేవ; వీటిలో కూడా ముఖ్యమైనది ఏమిటి? ఇక్కడ నుండే శాంతి స్టాక్‌ని జమ చేసుకున్నారా? ఆశీర్వాదాలు ఎలా లభిస్తాయో తెలుసా? ఎంతెంత ఆత్మాభిమాని అవుతారో అంతంత స్వతహాగా ఆశీర్వాదాలు లభిస్తాయి. ఇక్కడ స్థూలంగా ఆశీర్వాదాలు లభించవు. ఒకవేళ బాప్‌దాదా యొక్క ఆశీర్వాదాలు లేకపోతే ఇక్కడి వరకు ఎలా చేరుకుంటారు? ప్రతి సెకను బాప్‌దాదా పిల్లలకు ఆశీర్వాదాలు ఇస్తున్నారు. కానీ తీసుకునేవారు ఎంత తీసుకుంటే అంత తమ దగ్గర ఉంచుకుంటారు. మీ యొక్క మరో భాగ్యస్వామి ఎవరు? సదా వెంట ఉండే భాగస్వామి ఎవరు? ఇక్కడ సదా దంపతుల రూపంలో ఉంటే అక్కడ దంపతుల రూపంలో రాజ్యం చేస్తారు. అందువలన భాగస్వామిని ఎప్పుడూ వేరు చేయకూడదు. ఎలా అయితే చతుర్భుజాలు కలిసి ఉంటాయో అలాగే కలిసి ఉండాలి. శివబాబాని మీ నుండి ఎప్పుడూ వేరు చేయకూడదు. ఇటువంటి భాగస్వామిని ఎప్పుడైనా చూశారా? 84 జన్మలలో 84 భాగస్వాములలో ఇటువంటి భాగస్వామి ఎప్పుడైనా లభించారా? కల్పంలో ఒకేసారి లభిస్తారు కనుక పూర్తిగా వెంట ఉంచుకోవాలి కదా! ఇప్పుడు మేము దంపతులం అని స్మృతి ఉంచుకోవాలి, ఒంటరి కాదు. ఎలా అయితే శారీరకంగా శ్రమ చేసేవారు ధృడంగా ఉంటారో అలాగే ఎటువంటి పరిస్థితుల్లో అయినా మనస్సు మారకుండా ఉండేలా మనస్సు యొక్క స్థితిలో కూడా ధృడంగా ఉండాలి. ధృడంగా ఉన్న వస్తువు చలించదు కదా! అలాగే స్థితి మరియు కర్మ రెండూ ధృడంగా ఉండాలి. ఎవరిపై ఎక్కువ స్నేహం ఉంటుందో వారిని వెంట ఉంచుకుంటారు కదా! కనుక సదా మేము దంపతులం అని భావించండి. భాగస్వామి వెంట ఉంటే మాయ రాలేదు. దంపతులుగా భావించాలి - ఇదే ఉన్నతోన్నతమైన యుక్తి. అడుగడుగులో వెంట ఉంచుకుంటే ధైర్యం ఉంటుంది. శక్తి ఉంటుంది అప్పుడు మాయ రాదు.

మీ పేరు (శ్రీనివాస్) పురుషార్థం మరియు ప్రాప్తి రెండింటినీ స్మృతి ఇప్పిస్తుంది. శ్రీగా ఎప్పుడు అవుతారు? శ్రీ అనేది దేవతల బిరుదు. అంటే అది భవిష్య స్మృతి. మరియు నివాస్ అంటే నివాస స్థానం ఏది? నివాసం అనే మాట ద్వారా ఆత్మికరూపం యొక్క స్మృతి వస్తుంది కనుక శ్రీతో భవిష్య పదవి స్మృతి వస్తుంది మరియు నివాసం స్మృతిలో ఉండటం ద్వారా మీ స్వరూపం స్మృతిలో వస్తుంది. కనుక శ్రేష్టంగా అవ్వాలి మరియు ఏ ఇంటి నుండి అయితే వచ్చారో అక్కడికి తిరిగి వెళ్ళాలని పక్కాగా స్మృతి ఉంచుకోవాలి. మీరు భగవంతుని విద్యార్థులే కదా? డబల్ విద్యార్థులుగా అయ్యి ఇక ముందు కొరకు ఏ లక్ష్యం పెట్టుకుంటారు. ఉన్నత పదవి ఏది? లక్ష్మీనారాయణులుగా అవుతారా? ఎటువంటి లక్ష్యం పెట్టుకున్నారో లక్ష్యంతోపాటు ఏమి ధారణ చేయాలి? లక్షణాలు అంటే దైవీగుణాలు. లక్ష్యం ఉన్నతంగా పెట్టుకున్నారు కనుక లక్షణాలు కూడా ఉన్నతంగా ఉంచుకునే ధ్యాస పెట్టుకోవాలి. చిన్న కుమారి చాలా పెద్ద కార్యం చేయగలదు. మీ ప్రత్యక్షస్థితిలో స్థితులై ఎవరికైనా చెప్తే పెద్దవారికంటే కూడా ఎక్కువ ప్రభావం పడుతుంది. కనుక సదా చిన్నగా ఉన్న నేను చాలా పెద్ద కర్తవ్యం చేసి చూపించాలి అనే లక్ష్యం

Created by Universal Document Converter

పెట్టుకోండి. దేహం చిన్నదైనా కానీ ఆత్మ యొక్క శక్తి గొప్పది. ఎవరైతే ఎక్కువ పురుషార్థం చేసే కోరిక పెట్టుకుంటారో వారికి సహాయం కూడా లభిస్తుంది. కేవలం మీ కోరికను దృఢంగా పెట్టుకోవాలి. అప్పుడు సహాయం కూడా దృఢంగా లభిస్తుంది. ఎవరు ఎంత చలింపచేసినా కానీ ఈ సంకల్పం గట్టిగా ఉంచుకోవాలి. సంకల్పం గట్టిగా ఉంటే సృష్టి కూడా ఆవిధంగా తయారవుతుంది. ఒకవేళ సంకల్పం గట్టిగా లేకపోతే 6. శారీరక సేవ కూడా చేస్తూ ఉండండి. శారీరక సేవ (ఉద్యోగం) కూడా ఒక సాధనం. ఈ సాధనం ద్వారా సేవ చేయవచ్చు! ఈ సేవా సంబంధంలోకి ఎవరైతే వస్తున్నారో ఆ ఆత్మలకి సందేశం ఇవ్వడానికి ఇది సాధనం అని భావించాలి. సేవలో అయితే అనేకమంది ఆత్మలు సంబంధంలోకి వస్తారు. ఇక్కడికి వచ్చేసిన వారిని కూడా సేవ కొరకు సంబంధీకుల దగ్గరకు పంపారు కదా! అదేవిధంగా సేవ కోసమే ఈ స్థూల సేవ చేస్తున్నాము అని భావించండి. అప్పుడు మనస్సు కూడా దానివైపు ఉంటుంది. మరియు సంపాదన కూడా అవుతుంది. లౌకికాన్ని కూడా అలౌకికంగా భావించి చేయండి. ఇక ఏ ఇతర వాతావరణంలోకి వెళ్ళరు. 7. ఎంతెంత అవ్యక్త స్థితిలో ఉంటారో అంత మాట్లాడటం కూడా తక్కువ అయిపోతుంది. తక్కువ మాట్లాడటం ద్వారా ఎక్కువ లాభం ఉంటుంది. తరువాత యోగశక్తితో సేవ చేస్తారు. యోగబలం మరియు జ్ఞాన బలం రెండూ కలిసి ఉంటాయి. ఇప్పుడు జ్ఞానబలం ద్వారా సేవ జరుగుతుంది, యోగబలం గుప్తంగా ఉంది. కానీ ఎంత యోగబలం మరియు జ్ఞానబలం రెండింటిలో సమానత తీసుకువస్తారో అంతగా సఫలత వస్తుంది.

రోజంతటిలో జ్ఞానబలం ఎంత ఉంది? యోగబలం ఎంత ఉంది? అని పరిశీలించుకోవాలి. అప్పుడు ఎంత తేడా ఉందో తెలుస్తుంది. సర్వీస్‌లో బిజీ అయిపోతే విఘ్నాలు మొదలైనవి స్వతహాగానే తొలగిపోతాయి. దృఢ నిశ్చయం ముందు ఏ విఘ్నం రాలేదు. మంచిగా నడుస్తున్నారు. అలసిపోనివారిగా మరియు ఏకీరసంగా రెండు గుణాలు ఉన్నాయి. సదా తండ్రిని ఫాలో చేయాలి. సాకారంలో బాబా అలసిపోనివారిగా మరియు ఏకీరసస్థితికి ఉదాహరణ అయ్యి చూపించారు. అలాగే ఇతరులకి ఉదాహరణ అయ్యి చూపించాలి. ఇదే సేవ. సేవ చేయడానికి సమయం లభించకపోయినా కానీ చరిత్ర ద్వారా కూడా సేవ చేయవచ్చు. కేవలం వాచా ద్వారా కాదు. మీ చరిత్ర ఆ విచిత్ర తండ్రి యొక్క స్మృతి ఇప్పించాలి. ఇది సహజ సేవ కదా! కొందరు తమ గురువు యొక్క లేదా స్త్రీ తన భర్త యొక్క ఫోటోని లాకెట్‌లో పెట్టుకుంటారు కదా! ఇది కూడా స్నేహానికి గుర్తు అలాగే మీ యొక్క మస్తకం ద్వారా విచిత్రుడు అయిన బాబా యొక్క చరిత్ర చూపించాలి. ఈ నయనాలు విచిత్రుని చిత్రం చూపించాలి. ఈవిధమైన అవినాశి లాకెట్ ధరించాలి. దీని ద్వారా మీ స్మృతి ఉంటుంది మరియు సేవ కూడా జరుగుతుంది. మధువనానికి వచ్చి ముఖ్య కర్తవ్యం ఏమి చేసారు? ఏదైనా ఖజానా దగ్గరికి వెళ్తే ఏమి చేస్తారు? ఖజానా నుంచి ఎంత తీసుకోగలరో అంత తీసుకుంటారు. కేవలం కొంచెమే తీసుకోరు. అలాగే మధువనం అంటే సర్వప్రాప్తుల ఖజానా. మీరు మీ ఖజానా దగ్గరకి వచ్చారు. మిగిలిన సేవాకేంద్రాలన్నీ ఖజానా యొక్క శాఖలు (బ్రాంచ్) ఖజానా దగ్గరకి వెళ్ళటం ద్వారా ఎంత తీసుకోవాలనే సంకల్పం ఉంటుంది. ఇక్కడ ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. ఇక్కడ ప్రతీ వస్తువు, ప్రతీ బ్రాహ్మణ ఆత్మకి చాలా శిక్షణ మరియు శక్తి ఇచ్చేదిగా ఉంటుంది.

బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఇక్కడికి వచ్చిన వాళ్ళు కొంచెం కాదు. అన్నీ తీసుకుని వెళ్ళాలని. బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం ఉంది కనుక ఒకొక్కరిని సంపన్నం చేయాలి

Created by Universal Document Converter

అని కోరుకుంటున్నారు. ఎంత ఇక్కడ తీసుకోవటంలో సంపన్నం అవుతారో అంతగానే భవిష్యత్తులో రాజ్యం పొందటానికి సంపన్నం అవుతారు. అందువలన ఈ అమూల్య రోజుల ఒక్క సెకను కూడా పోగొట్టుకోకూడదు. ఒక్క సెకనులో కోట్ల సంపాదన చేసుకోవచ్చు. పదమాపద భాగ్యశాలురు కనుకే ఈ భూమికి చేరుకున్నారు. కానీ ఈ కోట్ల భాగ్యాన్ని స్థిరంగా ఉంచుకోవటానికి సదా సంపూర్ణత యొక్క పురుషార్థం చేయాలి. ఎలాంటి బీజమో అలాంటి ఫలం వస్తుంది. మీరు ఎలాంటి బీజం వేస్తారో లేదా పునాదిని గట్టిగా వేసుకుంటారో అంతగానే భవనం కూడా గట్టిగా ఉంటుంది. అందువలన సదా మేము పునాది అని భావించండి. మీపై మొత్తం బిల్డింగ్ ఆధారపడి ఉంది. స్మృతికి జవాబు లభిస్తుందా? బాప్‌దాదా అయితే ఇప్పుడు కూడా అందరి వెంట ఉన్నారు. ఎందుకంటే సాకారంలో అయితే ఒక స్థానంలోనే వెంట ఉండగలిగేవారు. ఇప్పుడు అయితే అందరి వెంట ఉండగలరు. ఒకే మతం ద్వారా ఒకే ఫలితం వస్తుంది సదా ఇదే ధ్యాస ఉంచుకోవాలి. ఈ గుణాన్ని పరివర్తనలోకి తీసుకురావాలి. ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ మిమ్మల్ని గట్టిగా ఉంచుకోండి. ఇతరులకి కూడా మీ గుణాన్ని దానం చేయాలి. దానం చేయటం ద్వారా భవిష్యత్తులో ఫలం లభిస్తుంది కదా! అలాగే ఈ గుణదానం చేయటం ద్వారా ఉన్నత ప్రాలబ్ధం లభిస్తుంది. ఎవరైతే ఏకీమతంగా ఉంటారో వారే ఒకరికి ప్రియంగా అవుతారు. బాప్‌దాదాలు ఇద్దరైనప్పటికీ కూడా ఒకరే కదా అలాగే ఎంతమంది ఉన్నప్పటికీ ఒకే మతంపై నడవాలి బాబా ఇంటికి వచ్చి ఏ విశేష ఖజానా తీసుకున్నారు? బాబా ఇంటిలో విశేషతలు నిండి ఉన్నాయి కదా! అసలైన స్వరూపంలో స్థితులవ్వటానికి మీ ఇంటికి వచ్చారు. మీ వాస్తవిక స్వరూపం అసలైన స్థితి ఏమిటి? జ్ఞాపకం వస్తుందా? ఆత్మ యొక్క వాస్తవ స్థితి ఏమిటి? ఆదిలో ఆత్మ పరంధామ నివాసిగా, సర్వగుణ స్వరూపంగా ఉండేదో అలాగే ఇక్కడ కూడా మీ వాస్తవ స్థితి యొక్క అనుభవం చేసుకోవడానికి వచ్చారు. ఈ స్థితిని పరిశీలించు కోవడానికి మధువనం వచ్చారు. పరిశీలించుకున్న తర్వాత దానిని సదాకాలికంగా తయారుచేసుకోవాలి. పేరే మధువనం. మధు అంటే మధురత లేదా స్నేహం మరియు శక్తి రెండూ వరదానాల రూపంలో పొందాలి. ఇక్కడ మధువనంలో ఈ రెండు గుణాలు వరదానరూపంలో లభిస్తున్నాయి. మరలా బయటికి వెళ్తే ఈ గుణాల కోసం మీరు పురుషార్థం చేయవలసి ఉంటుంది. అందువలన ఇక్కడ వరదాన రూపంలో లభిస్తున్న వాటిని అవినాశిగా పొందండి. వరదాన రూపంలో లభిస్తున్నప్పుడు ఇక పురుషార్థం చేయటం ఎందుకు? గురువు వరదానం ఇస్తే ఏమైనా చేయవలసి ఉంటుందా?

8. తమని తాము అర్పణ చేసుకున్నప్పుడే వరదానం లభిస్తుంది. కనుక ఇక్కడ కూడా మిమ్మల్ని మీరు ఎంత అర్పణ చేసుకుంటే అంత వరదానం లభిస్తుంది. వరదానం అందరికీ లభిస్తుంది కానీ ఎక్కువ అర్పణ అయినవారు ఎక్కువ వరదానానికి పాత్రులు అవుతారు వరదానాలతో జోలె ఎప్పుడూ ఖాళీ కాకుండా ఉండేలా నింపుకోండి. ఎవరు ఎంత నింపుకోవాలనుకుంటే అంత నింపుకోవచ్చు. ఈవిధంగా ధ్యాస పెట్టుకుని ఈ కొద్దిరోజులలో అలసిపోకుండా లాభం పొందండి. ఒక్కొక్క సెకను సఫలం చేసుకునే రోజులివి. ఇప్పటి ఒక సెకనులో చాలా లాభం ఉంది మరియు చాలా నష్టం కూడా అంటే ఒక సెకనులో అనేక సంవత్సరాల సంపాదన కూడా పోగొట్టుకుంటున్నారు కదా! ఇప్పుడు ఒక సెకను కూడా ఇంత పెద్దది. ఈ త్యాగం కూడా తక్కువ విషయం కాదు.


Created by Universal Document Converter

ఈ త్యాగానికి కూడా చాలా భాగ్యం తయారవుతుంది. కానీ మనస్సులో కూడా సంకల్పం ఉత్పన్నం కాకూడదు. ఎప్పుడైనా పశువుని బలి ఇస్తున్నప్పుడు ఆ పశువు ఒకవేళ కొద్దిగా అరిచినా లేక కళ్ళ నుండి నీళ్ళు వచ్చినా దానిని దేవికి స్వీకరింపచేయరు, ఒక్కసారిగా బలి అవ్వాలి కదా! ఒక దెబ్బతో ఏదైనా వస్తువుని సమాప్తి చేయటం మరియు మాటిమాటికి కొట్టడంతో తేడా ఉంటుంది కదా! బాప్‌దాదా దగ్గర కూడా ఏ పిల్లలు స్వీకారం అవుతారు. ఎవరికైతే మనస్సులో కూడా సంకల్పం రారో వారినే మహాబలి అంటారు.

ఇలా మహాబలి అయిన వారికే గొప్పబలం లభిస్తుంది. సర్వశక్తివంతుని పిల్లలకు శక్తి లేకపోతే బావుంటుందా! బాబా యొక్క పూర్తి ఆస్తికి హక్కుదారులుగా అవ్వాలి కదా! సర్వశక్తివంతుడైన బాబా యొక్క సర్వశక్తుల ఆస్తి యొక్క అధికారాన్ని ఎదురుగా ఉంచుకోండి. సర్వశక్తివంతుని ముందు బలహీనత నిలవగలదా? ఈరోజు నుంచి బలహీనతను సమాప్తి చేయాలి. కేవలం శక్తులే కాదు. పాండవులు కూడా శక్తి రూపమే. ఒక దీపం ద్వారా అనేక దీపాలు వెలుగుతాయి. (వైద్యులతో) డబల్ ఆపరేషన్ చేస్తున్నారా? శరీరానికి మరియు మనస్సుకి రెండింటికీ మార్గాలు చెప్పడానికి మంచి అవకాశం లభిస్తుంది. ఎలా అయితే స్థూల సేవ చేస్తే జీతం లభిస్తుందో అలాగే ఈశ్వరీయ సేవ చేయటం ద్వారా ఏ జీతం లభిస్తుంది? (స్వర్గం యొక్క చక్రవర్తిత్వం లభిస్తుంది) అది అయితే అక్కడ లభిస్తుంది. కానీ ఇప్పుడు ఏమి లభిస్తుంది? ప్రత్యక్షఫలం అనుభవం అవుతుందా? భవిష్యత్తు అయితే తయారవుతుంది కానీ భవిష్యత్తు కంటే ఎక్కువగా ఇప్పుడు లభిస్తుంది. ఇప్పుడు లభించే ఈశ్వరీయ అతీంద్రియ సుఖం భవిష్యత్తులో లభించదు. ఈ అతీంద్రియ సుఖం కల్పంలో మరెప్పుడూ లభించదు. అటువంటి ఖజానా ఇప్పుడు బాబా ద్వారా లభిస్తుంది. చాలా సమయం నుండి ఇంద్రియాల సుఖం మరియు ఒక్క సెకనులో అతీంద్రియ సుఖం అనుభవం అవుతుందా?

9. శివబాబా మరియు మీరు దంపతులుగా అయ్యారా? దేహధారి దంపతులు సుఖంలో తోడుగా ఉంటారు. ఇక్కడ బాబా దు:ఖ సమయంలో తోడు అవుతారు. కనుక అటువంటి భాగస్వామితో ఒక్క సెకను కూడా వేరు అవ్వకూడదు. తోడు ఉంచుకోవటం అంటే శక్తి రూపంగా అవ్వటం. బ్రాహ్మణ పరివారాన్ని చూశారా? ఇంత పెద్ద బ్రాహ్మణ పరివారం ఎప్పుడైనా లభిస్తుందా? కేవలం సంగమయుగంలోనే ఇంత పెద్ద పరివారం లభిస్తుంది. మేము ఇంత గొప్ప పరివారంలోని వాళ్ళం అనే నషా ఉంటుందా? ఎంత పెద్ద పరివారం ఉంటుందో అంత సంతోషం ఉంటుంది. మొత్తం ప్రపంచంలో కొద్దిమందికే ఇంత పెద్ద పరివారం లభిస్తుంది. ఈ నిశ్చయం మరియు నషా ఉండాలి. కోట్లలో కొద్దిమంది అని మహిమ చేసే ఆత్మలం మేమే అనే సంతోషం ఉండాలి. ఇలాంటి సౌభాగ్యం లభిస్తుందని ఎప్పుడైనా ఆలోచించారా? అకస్మాత్తుగా అదృష్టం (లాటరీ) లభించింది. లాటరీ తగిలితే సంతోషం ఉంటుంది కదా! ఇది అవినాశి లాటరీ. ఇది ఎప్పుడూ సమాప్తి అవ్వదు. ఇటువంటి లాటరీ మాకు లభించింది. అనే నషా ఉంటుందా? మూలమూలల నుండి బాప్‌దాదా ఎవరెవరిని ఎన్నుకున్నారో చూడండి. ఎన్నుకున్న వారిలో మీరు విశేషమైన వారు. ఈ స్మృతి ఉంటుందా? బాప్‌దాదాకి ఏ రత్నాలు ఇష్టం అనిపిస్తారు. సాధారణమైన వారు. ఈవిధమైన సంతోషం సదా అవినాశిగా ఉండాలి.


10. దీపం సదా వెలుగుతూ ఉండడానికి నూనె మరియు వత్తి రెండూ అవసరం. ఇక్కడ కూడా సంతోషం అనే దీపం సదా వెలుగుతూ ఉండాలి. దీని కోసం రెండు విషయాలు

Created by Universal Document Converter

జ్ఞాపకం ఉంచుకోవాలి. జ్ఞానం అనే నూనె మరియు యోగం అనే వత్తి. ఈ రెండు మంచిగా ఉంటే సంతోషం అనే దీపం అవినాశిగా వెలుగుతూ ఉంటుంది ఎప్పుడూ ఆరిపోదు. ఈ సంగమయుగంలో 15 రోజులు కూడా చాలా ఎక్కువ. మేము 15 రోజుల పిల్లలం అని భావించకండి. సంగమయుగం యొక్క సమయం చాలా తక్కువ. అందువలన ఆ లెక్కతో చూస్తే 15 రోజులు కూడా చాలా ఎక్కువ. అందువలన చివర వచ్చినా ముందుకి వెళ్ళాలి అని భావించండి. తప్పిపోయిన పిల్లలు రాగానే తీవ్ర పురుషార్థం నిమగ్నం అయిపోతారు. పిల్లలు ధైర్యం పెట్టుకుంటారు. తండ్రి సహాయం చేస్తారు. ఒక కుమారి 100 మంది బ్రాహ్మణులకంటే ఉత్తమం అని మహిమ చేయబడుతుంది. ఒకరిలో 100 మంది శక్తి ఉంటే చేయలేని విషయం ఏది? కేవలం మీ పాదాన్ని గట్టిగా చేసుకోండి. ఎవరు ఎంత చలింపచేసినా కానీ చలించకూడదు. అచల్‌ఘర్ కూడా మీ స్మృతిచిహ్నం కదా! అచంచలం అంటే ఎవరూ చలింపచేయలేరు. మూడు నెలల్లో, మూడు వారసత్వాలు తీసుకుంటున్నారా? బాప్‌దాదా ఏ మూడు వారసత్వాలు ఇస్తున్నారు? సుఖం, శాంతి మరియు శక్తి. ఎంత ఇక్కడ ఈ అధికారం తీసుకుంటే అంత అక్కడ రాజ్యాధికారి అవుతారు. సంపూర్ణ అధికారం పొందే లక్ష్యం పెట్టుకోవాలి. ఎందుకంటే తండ్రి కూడా సంపూర్ణులు కదా!

దంపతులుగా ఉంటూ ఒంటరిగా ఉంటున్నారా? లేక దంపతుల రూపంగా ఉంటున్నారా? ఒంటరి రూపం ఏమిటి? ఆత్మ ఒంటరియే కదా? ఒంటరిగా వస్తుంది, ఒంటరిగా వెళ్ళిపోతుంది. కనుక దంపతులు రూపంలో పాత్ర అభినయిస్తూ కూడా ఆత్మికస్థితిలో ఉండాలి. అంటే ఒంటరిగా అయ్యి మరలా ఆత్మిక దంపతులుగా అవ్వాలి. అది అయితే దేహం యొక్క దాంపత్యం, ఇది ఆత్మ, పరమాత్మల దాంపత్యం ఆత్మని ప్రేయసి లేదా సీత అని అంటారు కదా?

పరమాత్మ ప్రియుడు, రాముడు కనుక ఆత్మిక దంపతులుగా అవ్వాలి. దేహధారి దంపతుల రూపం కాదు. దేహదారి దంపతుల రూపం సమాప్తి అయిపోయింది. అనేక జన్మలు దేహదారి దంపతుల రూపాన్ని చూశారు. ఇప్పుడు ఆత్మ మరియు పరమాత్మల దంపతుల రూపంగా అవ్వాలి. ఈ స్థితిలో ఉంటున్నారా? ఈ అద్భుతమైన దంపతుల ఎదురుగా ఆ దంపతులు ఎందుకూ పనికిరారు. దేహాభిమానం సమాప్తి అయిపోతుంది. అందరికంటే ప్రియమైనవారు ఎవరు? ప్రియమైనవారు మంచిగా అనిపిస్తారు కదా! అయితే ఆ ప్రియమైన వారిని వదిలి ఇతరులని ఎలా ప్రియంగా చేసుకోగలరు! ఒంటరిగా మరియు దంపతులుగా కూడా అవ్వాలి. కొంతమందికి రావటంతోనే లాటరీ లభిస్తుంది. కొంతమందికి ప్రయత్నం ద్వారా లభిస్తుంది. మిమ్మల్ని మీరు అటువంటి ఉన్నత భాగ్యశాలి ఆత్మలుగా భావిస్తున్నారా? కుమారులకు కూడా సహజమార్గం. ఎందుకంటే వ్యతిరేఖ మెట్లు ఎక్కి దిగవలసిన పని లేదు. అందువలన కుమారీ, కుమారులకు ఇంకా సహజం. ఎవరైతే బంధన్ముక్తులుగా ఉంటారో వారే త్వరగా పరుగు పెట్టగలరు. అందువలన అన్ని విషయాలలో నిర్బంధనులు అవ్వాలి. ఎటువంటి పరిస్థితి అయినా మీ స్థితిని ఉన్నతంగా ఉంచుకోవాలి. ఉన్నత జీవితం యొక్క లక్ష్యానికి దూరం కాకూడదు.



Created by Universal Document Converter

# బ్రాహ్మణుల ముఖ్య వ్యాపారం - సమర్పణ చేయుటం మరియు చేయించటం ......24-1-70

మీ జీవన నౌక ఎవరికి సమర్పణ చేసారు? (శివబాబాకి) శ్రీమతంపై పూర్తిగా నడుస్తున్నారా? 1. శ్రీమతంపై నడవటం అంటే ప్రతి కర్మలో అలౌకికత తీసుకురావటం. శివబాబా వారసత్వానికి పూర్తి అధికారిగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? ఎవరైతే వారసత్వానికి అధికారిగా అవుతారో వారికి అన్నింటిపైన అధికారం ఉంటుంది. ఏ విషయానికి ఆధీనం అవ్వరు. దేహం, దేహసంబంధీకులు లేక దేహం యొక్క వస్తువులకి ఆధీనం అయ్యేవారు అధికారి కాలేరు. అధికారి ఆధీనమవ్వరు. సదా మిమ్మల్ని మీరు అధికారిగా భావించడము ద్వారా ఏ మాయ రూపానికి ఆధీనం అవ్వటం నుండి రక్షించుకుంటారు. సదా అలౌకిక కర్మ ఎంత చేసాను మరియు లౌకిక కర్మ ఎంత చేసాను? అని పరిశీలించుకోండి. అలౌకిక కర్మ ఇతరులకి అలౌకికంగా అయ్యే ప్రేరణనిస్తుంది. అందరు ఈ లక్ష్యం పెట్టుకున్నారు – మేముందరం ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లలం ఉన్నతోన్నత రాజ్యపదవిని పొందుతామని. లేక ఏది లభిస్తే అది చాలా? ఉన్నతోన్నతమైన బాబా పిల్లలు కనుక లక్ష్యం కూడా ఉన్నతంగా పెట్టుకోవాలి. ఎప్పుడైతే అవినాశి ఆత్మిక స్థితిలో ఉంటారో అప్పుడే అవినాశి సుఖ ప్రాప్తిని పొందుతారు. ఆత్మ అవినాశి కదా! మధువనానికి వచ్చి మధువనం యొక్క వరదానం పొందారా?

వరదానం అనేది శ్రమ లేకుండా లభిస్తుంది. అవ్యక్తస్థితిలో అవ్యక్త ఆనందం, అవ్యక్త స్నేహం, అవ్యక్త శక్తి ఇవన్నీ సహజంగా లభిస్తాయి. ఈవిధంగా వరదానం స్థిరంగా ఉండాలి. దీనికి ప్రయత్నం చేయాలి. సదా వరదాత స్మృతిలో ఉండటం ద్వారా ఈ వరదానం అవినాశిగా ఉంటుంది. ఒకవేళ వరదాతని మర్చిపోతే వరదానం కూడా సమాప్తి అయిపోతుంది. అందువలన వరదాతను ఎప్పుడు వేరు చేయకూడదు. వరదాత వెంట ఉంటే వరదానం కూడా వెంట ఉంటుంది. మొత్తం సృష్టిలో అన్నిటికంటే ప్రియమైన వారు ఎవరు? (శివబాబా) అయితే బాబా స్మృతి స్వతహాగానే ఉండాలి. అందరికంటే ప్రియాతి ప్రియమైనవారు ఒకరే అయితే ఆయన స్మృతి ఎందుకు మర్చిపోతున్నారు? అంటే ఎవరోకరు తప్పకుండా జ్ఞాపకం వస్తున్నారు అని అర్థం, కనుక మర్చిపోతున్నారు. ఏ విషయమైనా కారణం లేకుండా ఉండదు. అలాగే విస్మృతికి కూడా కారణం ఉంటుంది. విస్మృతి కారణంగా ప్రియమైన వారు దూరమైపోతున్నారు. విస్మృతికి కారణం – మీ బలహీనత.

2. ఏదైతే శ్రీమతం లభిస్తుందో దానిపై పూర్తిగా నడవని కారణంగా బలహీనత వస్తుంది మరియు బలహీనత కారణంగా విస్మృతి వస్తుంది. విస్మృతిలో ప్రియమైనవారిని మర్చిపోతున్నారు, అందువలన సదా కర్మ చేసే ముందు శ్రీమతం యొక్క స్మృతి ఉంచుకుని తర్వాత కర్మ చేయండి. అప్పుడు అది శ్రేష్ఠకర్మ అవుతుంది. శ్రేష్ఠకర్మ ద్వారా స్వతహాగానే శ్రేష్ఠ జీవితం తయారవుతుంది అందువలన ప్రతి కార్యం ముందు మిమ్మల్ని మీరు పరిశీలించుకోవాలి. కర్మ చేసిన తర్వాత పరిశీలించుకుంటే ఏదైతే వ్యతిరేఖ కర్మ జరిగిందో అది వికర్మగా అవుతుంది. అందువలన మొదట పరిశీలించుకోండి తర్వాత కర్మ చేయండి. డబల్ హాస్పిటల్ యొక్క సేవ చేస్తున్నారా? ఈశ్వరీయ చదువు సహజంగా మరియు సరళంగా ఎవరికైనా ఇచ్చే పద్ధతి వస్తుందా? ఒక సెకనులో ఎవరికైనా బాబా పరిచయం ఇవ్వగలరా? ఎంత ఇతరులకి పరిచయం ఇస్తారో


Created by Universal Document Converter

అంతగానే మీ భవిష్యప్రాప్తిని తయారు చేసుకుంటారు. ఇక్కడ ఇవ్వాలి మరియు అక్కడ తీసుకోవాలి. కనుక తీసుకోవడమే అయ్యింది. ఎంత ఇస్తూ ఉంటారో అంత మేము తీసుకుంటున్నాము అని భావించండి. ఈ జ్ఞానం యొక్క ప్రత్యక్షఫలాన్ని మరియు భవిష్య ప్రాప్తిని కూడా అనుభవం చేసుకోవాలి. వర్తమాన ప్రాప్తి ఆధారంగానే భవిష్యత్తున్ని అర్థం చేసుకోగలరు. వర్తమాన అనుభవం భవిష్యత్తున్ని స్పష్టం చేస్తుంది.

3. మిమ్మల్ని మీరు ఏ రూపంలో భావించి నడుస్తున్నారు? నేను శక్తిని, జగన్మాతను అనే భావన ఉంటుందా? జగన్మాత రూపంలో జగత్తుకి కళ్యాణం జరుగుతుంది. శివశక్తి రూపంలో ఏ బలహీనత ఉండదు. నేను జగన్మాతను మరియు శివశక్తిని ఈ రెండు స్మృతిలో ఉంచుకోండి అప్పుడు మాయాజీత్ అవుతారు. విశ్వకళ్యాణం యొక్క భావన ద్వారా అనేక ఆత్మల కళ్యాణానికి నిమిత్తం అవుతారు. సంబంధాలతో నష్టోమోహ అయ్యారా లేక మీ శరీరంతో అయ్యారా? నష్టోమోహ యొక్క అంతిమస్థితి ఎంత వరకు వచ్చింది? ఎంత నష్టోమోహులుగా అవుతారో అంత స్మృతిస్వరూపంగా అవుతారు. స్మృతిని సదా స్థిరంగా ఉంచుకోవటానికి సాధనం - నష్టోమోహ అవ్వాలి. నష్టోమోహ అవ్వటం సహజమా లేక కష్టమా? 4. మిమ్మల్ని మీరు సమర్పణ చేసుకుంటే అన్నీ సహజం అవుతాయి. ఒకవేళ సమర్పణ అవ్వకుండా మీపై పెట్టుకుంటే కష్టమవుతుంది. సహజంగా చేసుకోవడానికి ముఖ్య సాధనం సమర్పణ చేయాలి. అప్పుడు బాబాకి ఏది కావాలంటే అది చేయిస్తారు. ఎలా అయితే మిషన్ ద్వారా మొత్తం కర్మాగారం నడుస్తుంది. ఆ యంత్రం యొక్క పని - కర్మాగారాన్ని నడిపించటం. అలా మనం నిమిత్తం. నడిపించే వారు ఎలా నడిపిస్తే అలా నడవటమే. ఇలా భావించడం ద్వారా కష్టం అనుభవం అవ్వదు. ఈ స్థితిని రోజురోజుకి గట్టిగా చేసుకోవాలి. ఈ ముఖ్య విషయంపై ధ్యాస ఉంచాలి. ఎంత స్వయాన్ని బాబా ముందు సమర్పణ చేసుకుంటారో అంతగానే బాబా కూడా ఆ పిల్లల ముందు సమర్పణ అవుతారు. అంటే ఏదైతే బాబా ఖజానా ఉందో అది స్వతహాగానే వారిది అవుతుంది. ఏ గుణం అయితే మీలో ఉందో అది ఇతరులకి ఇవ్వటం కష్టం అవుతుందా? సమర్పణ అవ్వటం మరియు ఇతరులని చేయటం ఇదే బ్రాహ్మణుల వ్యాపారం. బ్రాహ్మణుల వ్యాపారం బ్రాహ్మణులు తెలుసుకోకపోతే ఎవరు తెలుసుకుంటారు? ఎలా అయితే బాబా కొంచెంలో రాజీ అవ్వరో అలాగే పిల్లలు కూడా కొంచెంలో రాజీ కాకూడదు. (రాజ్‌కోట్ పార్టీతో) మిమ్మల్ని మీరు రాజుగా చేసుకున్నారా? రాజ్‌కోట్ యొక్క సేవ ఎంత ఫలీభూతం అవ్వాలి. పేరే రాజ్‌కోట్ కనుక ఇక్కడ రాజ్యపదవి పొందేవారు కూడా ఎక్కువగా ఉండాలి. ఇటువంటి లక్ష్యం పెట్టుకుని సేవ చేస్తూ వెళ్ళండి. రాజులని తయారుచేయాలి కానీ ప్రజలని కాదు, ప్రజలు సమయానికి స్వతహాగానే తయారైపోతారు. ఎవరు ఎంతమందిని రాజ్యపదవిని పొందేవారిగా తయారుచేస్తారో వారే మహారాజా, మహారాణీ అవుతారు. ఇంత ఉన్నత లక్ష్యం పెట్టుకోవాలి. నిశ్చయానికి గుర్తు ఏమిటి? విజయం ఎంత నిశ్చయబుద్ధిగా అవుతారో అంత అన్ని విషయాలలో విజయీ అవుతారు. నిశ్చయబుద్ధి, ఎప్పుడూ ఓడిపోరు. ఓడిపోతే నిశ్చయం యొక్క లోపం ఉన్నట్లు భావించాలి. 5. నిశ్చయబుద్ధి విజయీరత్నాలలో నేను ఒక రత్నాన్ని అని మిమ్మల్ని మీరు భావించాలి. విఘ్నాలు వస్తాయి కానీ వాటిని సమాప్తి చేసుకునే యుక్తి - సదా ఇది పరీక్ష అని భావించండి. మీ స్థితిని పరిశీలించడానికి ఈ పరీక్ష వచ్చింది. ఏ విఘ్నం వచ్చినా దానిని పరీక్షగా భావించి దాటాలి. విషయాలను చూడకూడదు, పరీక్షగా భావించాలి. పరీక్షలో కూడా


Created by Universal Document Converter

రకరకాల ప్రశ్నలు ఉంటాయి. అప్పుడప్పుడు మనస్సు యొక్క, లోకమర్యాదల యొక్క, సంబంధీకుల యొక్క, దేశవాసీయులు యొక్క ప్రశ్నలు ఉంటాయి. కానీ వాటికి భయపడకూడదు. లోతులకి వెళ్ళాలి. అందరు స్వతహాగానే ఆకర్షింపబడే విధంగా వాతావరణం తయారుచేయాలి. ఎంత స్వయం అవ్యక్త వాయుమండలాన్ని తయారుచేయటంలో నిమగ్నమవుతారో అంత స్వతహాగా అన్నీ జరుగుతాయి. ఎలా అయితే మార్గంలో వెళ్తున్నప్పుడు సువాసన వస్తే వెళ్ళిచూడాలని మనస్సులో అనిపిస్తుంది. అలాగే ఈ అవ్యక్త సువాసన కూడా స్వతహాగా ఆకర్షిస్తుంది. దీనిలో రాజ్‌కోట్ వారు ముందు వెళ్తారో లేక జునాఘడ్ వారు వెళ్తారో చూస్తాను. రాజ్యపదవిని పొందేవారు ఎంతమంది, ఎక్కడ నుండి ఎక్కువ వస్తారో పోటీ.

ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో దానిని పూర్తి చేసుకోవడానికి అలాంటి లక్షణాలు కూడా మీలో నింపుకోవాలి. బలహీన పురుషార్థం చేసేవారు ఎక్కడివరకు చేసుకుంటారు? ప్రయత్నం అనే మాట అంటూ ఉంటే ప్రయత్నంలోనే ఉండిపోతారు. ఇది చేయాల్సిందే అనే లక్ష్యం పెట్టుకోవాలి. ప్రయత్నం అని అనటం బలహీనత. బలహీనతని తొలగించుకోవడానికి ప్రయత్నం అనే మాటని తొలగించుకోవాలి. నిశ్చయం ద్వారా విజయం లభిస్తుంది. సంశయం రావటం ద్వారా శక్తి తక్కువ అయిపోతుంది. నిశ్చయబుద్ధి అయితే అందరి యొక్క సహయోగం కూడా లభిస్తుంది. ఏదైనా కార్యం చేసేటప్పుడు నేను లేకుండా ఈ కార్యం జరగదు అని ఆలోచిస్తే అది సఫలం అవుతుంది. ఈరోజు నుంచి ప్రయత్నం అనే మాటను సమాప్తి చేయండి.నేను శివశక్తిని అని భావించండి, శివశక్తి సర్వ కార్యాలు చేయగలదు. శివశక్తులు సింహంపై స్వారీ చేస్తున్నట్లు చూపిస్తారు. అనగా మాయ సింహం రూపంలో వచ్చినా భయపడరు, శివశక్తి ఎప్పుడూ ఓడిపోరు. ఇప్పుడు సమయం ఎక్కడ ఉంది? కనుక సమయం కంటే ముందుగానే మిమ్మల్ని మీరు మార్చుకుంటే ఒకటికి లక్ష రెట్లు ఫలితం లభిస్తుంది. మారాలంటే ఈవిధంగా మారాలి. గత కల్పం కూడా వారసత్వం తీసుకున్నాము అనే స్మృతి వస్తుందా? మిమ్మల్ని మీరు పాతవారిగా భావించడం ద్వారా కల్పపూర్వపు స్మృతి ద్వారా పురుషార్థం సహజం అవుతుంది. ఎందుకంటే నిశ్చయం ఉంటుంది. కల్పం పూర్వం నేను తీసుకున్నాను ఇప్పుడు కూడా తీసుకునే తీరతానని. కల్పపూర్వపు స్మృతి శక్తిని ఇప్పించేదిగా ఉంటుంది. మిమ్మల్ని మీరు క్రొత్తవారిగా భావిస్తే బలహీన సంకల్పాలు వస్తాయి. పొందగలనో, లేదోనని కానీ నేనే అలా అయ్యాను అని కల్పపూర్వపు స్మృతి ద్వారా శక్తి వస్తుంది.

6. సదా మిమ్మల్ని మీరు ధైర్యవంతులుగా తయారుచేసుకోవాలి. ధైర్యాన్ని పోగొట్టుకోకూడదు. ధైర్యం ద్వారా సహాయం కూడా లభిస్తుంది. మేము సర్వశక్తివంతుడైన బాబా పిల్లలం. బాబాని స్మృతి చేసారు - ఇదే ధైర్యం, బాబాని స్మృతి చేయటం సహజమేనా లేక కష్టమా? సహజంగా చేసుకోవటంలో సహజం అవుతుంది. నా కర్తవ్యమే ఇది అని అనుకోవాలి. ఏమి చేయను? అనే సంకల్పం రావటం ద్వారా కష్టం అవుతుంది. ఎప్పుడు మీలో బలహీన సంకల్పాలు రానివ్వకూడదు. ఒకవేళ మనస్సులో బలహీన సంకల్పాలు వస్తే వాటిని అక్కడే సమాప్తి చేసి శక్తిశాలిగా చేసుకోవాలి. ఇప్పటివరకు ప్రయత్నం చేస్తూనే ఉంటే అవ్యక్త ఆకర్షణ యొక్క అనుభవం ఎప్పుడు చేసుకుంటారు? ఎప్పటి వరకు ప్రయత్నం అని అంటారో అంత వరకు అవ్యక్త ఆకర్షణ మీలో రాదు మరియు ఇతరులపై పడదు. ఇది బలహీన భాష, సర్వశక్తివంతుని పిల్లలు ఇలా అనకూడదు. వారి సంకల్పం, వాణీ అన్నీ నిశ్చయంతో ఉంటాయి.

Created by Universal Document Converter

అలాంటి స్థితి తయారుచేసుకోవాలి. సదా సంకల్పరూపీ పునాది శక్తిశాలిగా ఉందా అని పరిశీలించుకోండి.

7. తీవ్రపురుషార్థీలలో సంకల్పం, మాట, కర్మ సమానంగా ఉండే విశేషత ఉంటుంది. సంకల్పం ఉన్నతంగా మరియు కర్మ బలహీనంగా ఉంటే వారిని తీవ్రపురుషార్థి అనరు. మూడింటి సమానత కావాలి. మాయ అప్పుడప్పుడు తన రూపాన్ని చూపిస్తుంది కానీ సదాకాలికంగా వీడ్కోలు ఇవ్వడానికి వస్తుంది అని సదా భావించండి. సదా శివబాబా తోడు ఉన్నారు అని భావించాలి. శివబాబా స్మృతితో వేరుకాకపోతే ఇక ఎవరు ఏమి చేయగలరు? ఎవరైనా ఇద్దరు బిజీగా ఉంటే వారిని మూడవ వారు భంగపర్చరు (డిస్టర్బ్). గొడవచేసేవారు ఎవరూ రాకూడదు అనుకుంటారు అక్కడయితే వారు (డోంట్ డిస్టర్బ్) బోర్డ్ పెట్టేస్తారు. అలాగే మీరు కూడా బోర్డ్ పెట్టండి అప్పుడు మాయ తిరిగి వెళ్ళిపోతుంది. వచ్చేటందుకు స్థానమే లభించదు. కుర్చీ, ఖాళీగా ఉంటే ఎవరో ఒకరు కూర్చుంటారు.

8. మాతలకి చాలా సహజం - కేవలం బాబాని జ్ఞాపకం చేయాలి అంతే. బాబాని జ్ఞాపకం చేయటం ద్వారా జ్ఞానం స్వతహాగానే నిండుతుంది. ఎవరైతే బాబాని స్మృతి చేస్తారో వారికి ప్రతీ కార్యంలో బాబా యొక్క సహాయం లభిస్తుంది. స్మృతిలో ఎంత శక్తి ఉందంటే ఇక్కడ పొందిన అనుభూతిని అక్కడ కూడా స్మృతిలో ఉంచుకుంటే ఆ స్మృతి అవినాశి అయిపోతుంది. బుద్ధిలో మాటిమాటికి మేము పరంధామ నివాసులం, కర్తవ్యం కోసం వచ్చాం. మరలా తిరిగి వెళ్ళిపోవాలి అని జ్ఞాపకం ఉంచుకోండి. ఎంత బుద్ధిని ఈ విషయాలలో బిజీగా ఉంచుతారో అంత ఇక మరలా ఎక్కడా భ్రమించదు. ఎవరికైనా సరే యుక్తితో జ్ఞానం చెప్పాలి. మొత్తం జ్ఞానం చెప్తే భయపడతారు. మొదట ఈశ్వరీయ స్నేహంలోకి తీసుకురావాలి. శరీరధారులకి ధనం కావాలి, బాబాకి మనస్సు కావాలి కనుక మనస్సుని ఎక్కడ ఉపయోగించాలో అక్కడే ఉపయోగించాలి. ఇంకెక్కడా ఉపయోగించకూడదు. యోగయుక్త అవ్యక్తస్థితిలో స్థితులై రెండు మాటలు మాట్లాడినా కూడా ఉపన్యాసం చెప్పినట్లు అవుతుంది. ఒక గంట ఉపన్యాసం యొక్క సారాన్ని రెండు మాటలలో చెప్పగలరు. రోజురోజుకి అడుగు ముందుకి వేస్తున్నారా! ఇప్పుడు ఇంకా సమయం ఉంది. అప్పుడు పురుషార్థం చేసేస్తాం అని ఆలోచించకండి. సమయానికి ముందే సమాప్తి చేసుకుని ఈ స్థితి యొక్క అనుభవం పొందాలి. ఒకవేళ సమయం వచ్చినప్పుడు ఈ స్థితిని అనుభవం చేసుకుంటే సమయంతో పాటు స్థితి కూడా మారిపోతుంది. సమయం సమాప్తి అయిపోతే అవ్యక్తస్థితి యొక్క అనుభవం సమాప్తి అయ్యి ఇంకొక పాత్ర వచ్చేస్తుంది. అందువలన ముందు నుండే అవ్యక్తస్థితిని అనుభవం చేసుకోవాలి. కుమారీలు పరుగు పెట్టడంలో వేగంగా ఉంటారు. అలాగే ఈ ఈశ్వరీయ పరుగులో కూడా వేగంగా వెళ్ళాలి. ఫస్ట్ వచ్చినవారే సమీపంగా వస్తారు. ఎలాగైతే సాకార బ్రహ్మ ఫస్ట్ వచ్చారు కదా! లక్ష్యం అయితే ఉన్నతంగా పెట్టుకోవాలి. లక్ష్యం సంపూర్ణంగా ఉంటే పురుషార్థం కూడా సంపూర్ణంగా చేయాలి అప్పుడే సంపూర్ణ పదవి లభిస్తుంది. సంపూర్ణ పురుషార్థం అంటే అన్ని విషయాలతో స్వయాన్ని సంపన్నంగా చేసుకోవాలి ఇది పెద్ద విషయమేమీ కాదు. తెలుసుకున్న తరువాత స్మృతి చేయటం కష్టం అనిపిస్తుందా? తెలుసుకోవడాన్నే జ్ఞానం అని అంటారు. జ్ఞానమే లైట్, మైట్‌గా కాకపోతే ఆ జ్ఞానం ఎందుకు? దానిని తెలుసుకోవటం అనరు. ఇక్కడ తెలుసుకోవటం మరియు చేయటం సమానంగా ఉండాలి. ఇతరులలో తెలుసుకోవటం మరియు చేయటంలో తేడా ఉంటుంది.


Created by Universal Document Converter

9. జ్ఞానం ఎలాంటిది అంటే అది రూపాన్ని తయారు చేస్తుంది. ఈశ్వరీయ జ్ఞానం ఏ రూపాన్ని తయారు చేస్తుంది? ఈశ్వరీయ స్థితిని తయారుచేస్తుంది అయితే ఈశ్వరీయ జ్ఞానం తీసుకున్నవారు ఈశ్వరీయ రూపంలోకి ఎందుకు రారు. కంఠస్థ పట్టడం అనేది వేరే విషయం, తెలుసుకోవటం అంటే బుద్ధిలో ధారణ చేయటం అనేది వేరే విషయం. ధారణ ద్వారా కర్మ స్వతహాగా జరుగుతుంది. ధారణ అంటే ఆ విషయాన్ని బుద్ధిలో నింపుకోవటం. ఎప్పుడైతే బుద్ధిలో నిండి ఉంటుందో అప్పుడు బుద్ధి సలహా ప్రకారం కర్మేంద్రియాలు నడుచుకుంటాయి. జ్ఞాన సాగరుని పిల్లలం మేము, ఈశ్వరీయ జ్ఞానం యొక్క లైట్, మైట్ మా వెంట ఉందని భావించి నడవాలి. జ్ఞానం వినటం వేరే విషయం కేవలం జ్ఞానం వినటం కాదు, దానిని నింపుకోవాలి. భోజనం తినటం వేరే విషయం జీర్ణం చేసుకోవటం వేరే విషయం. తినటం ద్వారా శక్తిరాదు. జీర్ణం చేసుకోవటం ద్వారా శక్తి వస్తుంది. తిన్నటువంటి భోజనాన్ని జీర్ణం చేసుకున్నప్పుడే శక్తిరూపంగా అవుతుంది. సర్వశక్తివంతుని పిల్లలు చేయలేనిది ఏదైనా ఉంటుందా? సదా మేము ఉదాహరణగా అయ్యే కర్మని చేసి చూపిస్తాము అనే లక్ష్యం పెట్టుకోండి. నిరీక్షణలో ఉండకండి, ఉదాహరణగా అవ్వండి. బాబా ఉదాహరణగా అయ్యారు కదా! ఎవరైనా భ్రమించి తమ ఇంటికి చేరుకున్నప్పుడు విశ్రాంతిని అనుభవం చేసుకుంటారు కదా! అలాగే మీరు మీ ఇంటికి వచ్చారు. ఇక్కడ విశ్రాంతి అనుభవం అవుతుందా? స్థానం లభించటం ద్వారా విశ్రాంతి స్థితి ఉంటుంది. సదా విశ్రాంతి స్థితిలో ఉండండి. కార్యం కోసం వెళ్ళినా కానీ ఈ స్థితిని వెంట తీసుకువెళ్ళండి. దీనిని వెంట ఉంచుకుంటే ఎన్ని కార్యాలు చేస్తున్నా స్థితి విశ్రాంతిగా ఉంటుంది. విశ్రాంతిలో శాంతి, సుఖం అనుభవం అవుతాయి. ఎప్పుడైతే మీలో శక్తి ఉంటుందో అప్పుడు వాతావరణం యొక్క ప్రభావం పడదు. కానీ మన ప్రభావం వాతావరణంపై పడుతుంది. వాతావరణం సర్వశక్తివంతమైనదా లేక బాబాయా? మీరు సర్వశక్తివంతుడైన బాబా పిల్లలైతే మరి వాతావరణం మీ కంటే శక్తిశాలిగా ఎందుకు ఉంది? మీ శక్తిని మరచిపోవటం వలనే వాతావరణం యొక్క ప్రభావం పడుతుంది. ఏవిధంగా అయితే డాక్టర్ జబ్బుతో ఉన్న పేషెంట్ (రోగి) - దగ్గరికి వెళితే రోగి ప్రభావం డాక్టర్‌పై పడదు కదా! అలాగే మీ యొక్క స్మృతి ఉంచుకుని సేవ చేయాలి. మన శక్తితో వాతావరణాన్ని తయారు చేయాలి కానీ వాతావరణం మనల్ని తయారుచేయకూడదు. దంపతులుగా ఉంటూ ఒంటరిగా ఆత్మ యొక్క స్మృతిలో ఉంటున్నారు కదా! 10. ఆత్మ ఒంటరి కదా! ఒకవేళ ఆత్మ సంబంధంలోకి వచ్చినా కూడా ఎవరి సంబంధంలోకి రావాలి? సర్వసంబంధాలు ఎవరితో ఉన్నాయి? ఒక బాబాతో ఉండాలి. ఒకటి నుండి రెండుగా కూడా అవ్వాలి. అంటే బాబా మరియు పిల్లలు ఇంకే సంబంధం ఉండకూడదు. సర్వసంబంధాలు ఒకనితో జోడించాలి. ఒకరి నుండి రెండు అనగా శివబాబా నా తోడు ఈ స్థితినే ఉన్నతమైన స్థితి అంటారు. మూడవ వారిని చూస్తూ కూడా చూడకూడదు. ఒకవేళ చూడాలంటే ఒకరినే చూడాలి. మాట్లాడాలంటే ఆయనతోనే మాట్లాడండి. ఈవిధమైన స్థితి ద్వారానే మాయని జయించగలరు. మాయని జయించినవారే విశ్వాన్ని జయించగలరు. ఈ శుద్ధ స్నేహం మొత్తం కల్పంలో ఒకేసారి లభిస్తుంది. అటువంటి స్నేహాన్ని మనం పొందుతున్నాము అనేది జ్ఞాపకం ఉంచుకోవాలి. ఎవరికీ లభించనిది మనం పొందాము. ఈ నషా మరియు నిశ్చయంలో ఉండాలి. ఢిల్లీలో ఎప్పుడు అద్భుతం చేస్తారు. ఢిల్లీ యొక్క ధ్వనియే నలువైపులా వ్యాపిస్తుంది. ఢిల్లీలో పేరు ప్రత్యక్షం అవ్వటం అంటే భారతదేశంలో కూడా పేరు ప్రత్యక్షం అవ్వటం.

Created by Universal Document Converter

ఇంత బాధ్యత ఢిల్లీ వారు తీసుకోవాలి. సమయం తక్కువ, సేవ ఎక్కువ ఉంది. ఎప్పుడైతే ఈ వేగంతో సేవ చేస్తారో, అప్పుడే అందరికీ సందేశం అందుతుంది. ఇతరులను ధనవంతులుగా చేయటానికి సమయం ఇవ్వటం కూడా మహాదానం. మహాదానం యొక్క ఫలం కూడా అంతగానే లభిస్తుంది.

11. బాబా తోడును సదా ఉంచుకుంటే వీరికి తోడుగా సర్వశక్తివంతుడు ఉన్నారని మాయ దూరంగా పారిపోతుంది. ఒంటరిగా చూసినప్పుడు రావటానికి సాహసిస్తుంది. అడవులల్లోకి వేటకి వెళ్ళినప్పుడు జంతువులు యుద్ధం చేయకుండా అగ్ని వెలిగిస్తారు కదా! అలాగే స్మృతి అనే అగ్ని వెలిగి ఉంటే మాయ రాలేదు. సంలగ్నత అనే ఈ అగ్ని ఆరిపోకూడదు. బాబాని తోడు ఉంచుకోవటం ద్వారా శక్తి స్వతహాగానే లభిస్తుంది. ఇక విజయమే విజయం. బాప్‌దాదాకి ముసలి మాతలంటే చాలా ఇష్టం. ఎందుకంటే చాలా దు:ఖలతో అలసిపోయి ఉన్నారు. అలసిపోయిన పిల్లలపై బాబాకి స్నేహం ఉంటుంది. ఇంత స్నేహం పిల్లలు కూడా పెట్టుకోవాలి. ఇంట్లో కూర్చుని కూడా స్మృతియాత్రలో పాస్ అయితే ముందుకి వెళ్ళగలరు. ఎంత స్మృతియాత్రలో సఫలులు అవుతారో, అంతగా మనస్సు యొక్క భావన కూడా శుద్ధం అవుతుంది. అందరూ సేవలో సహయోగి అవుతున్నారా? ఎంత ఇతరులకు సందేశం ఇస్తారో, అంత మీకు కూడా సంపూర్ణత యొక్క సందేశం లభిస్తుంది. ఎందుకంటే ఇతరులకు చెప్పటం ద్వారా మిమ్మల్ని మీరు సంపూర్ణంగా తయారుచేసుకునే ధ్యాస స్వతహాగానే ఉంటుంది. సేవ చేయటం కూడా మిమ్మల్ని మీరు సంపూర్ణంగా చేసుకునేటందుకు మధుర బంధన, ఈ బంధనలో మిమ్మల్ని మీరు ఎంత బంధించుకుంటారో, అంత సర్వ బంధనాల నుండి ముక్తి అవుతారు.

12. సర్వ బంధనాల నుండి ముక్తి అవ్వటానికి సాధనం ఏమిటి? ఒక్క బంధనలోనే మిమ్మల్ని బంధించుకోవాలి. ఈ మధుర బంధన కూడా ఇప్పుడే ఉంటుంది. మరెప్పుడూ ఉండదు. అందరూ ఈ ఈశ్వరీయ బంధనలో బంధించబడిన ఆత్మలు శ్రేష్టకర్మ ద్వారానే శ్రేష్ట పదవి లభిస్తుంది. మరియు శ్రేష్టాచారిగా అవుతారు. ఒకే శ్రేష్ట కర్మ ద్వారా వర్తమానం శ్రేష్టంగా తయారవుతుంది మరియు భవిష్యత్తు కూడా తయారవుతుంది. దేని ద్వారా అయితే వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శ్రేష్టంగా అవుతాయో ఆ కర్మ చేయాలి. అహ్మదాబాద్ వారు అందరికంటే ఎక్కువ సేవ చేయాలి. ఎందుకంటే అహ్మదాబాద్ అన్ని సెంటర్స్‌కి బీజం, బీజంలో ఎక్కువ శక్తి ఉంటుంది. కనుక బాగా సవాల్ చేయండి. మత్తు నిద్రలో ఉన్నవారు కూడా మేల్కొవాలి. కుమారీలు చాలా అద్భుతం చేయగలరు, ఒకొక్క కుమారీలో ఎంత శక్తి ఉంటే అంత సేవలో సఫలత చూపించాలి. కుమారీలు పురుషార్థంలో, సేవలో అందరికంటే వేగంగా వెళ్ళగలరు. సేవలో శక్తులు ముందా? పాండవులు ముందా? కల్పపూర్వం పాండవుల యొక్క స్మృతిచిహ్నం ఉంది కదా! ఎన్నిసార్లు పాండవులుగా అయ్యారు. లెక్కలేనన్నిసార్లు అయ్యారు. ఇది ఫక్కాగా జ్ఞాపకం ఉంటుంది కదా! ఈ స్మృతి ఉంటే ఎప్పుడూ విస్మృతి రాదు. కల్పపూర్వం కూడా మేమే అయ్యాం, ఇప్పుడు కూడా మేమే అవుతాం అనే నషా, నిశ్చయం ఉండాలి. మేమే హక్కుదారులం, ఎవరికి? ఉన్నతోన్నమైన బాబాకి... ఈ స్మృతి ఉండటం ద్వారానే ఏకీరసస్థితి ఉంటుంది. ఒకని స్మృతిలో ఉండటం ద్వారానే ఏకీరసస్థితి ఉంటుంది.

అవ్యక్తంలో సేవ ఎలా జరుగుతుంది అనేది అనుభవం అవుతుందా? అవ్యక్తంలో సేవలో తోడుగా సదా ఎలా ఉంటారో కూడా అనుభవం అవుతుందా? స్నేహి ఆత్మలతో ప్రతీ సెకను

Created by Universal Document Converter

తోడు ఉంటానని బాబా ప్రతిజ్ఞ చేసారు కదా! ఈవిధంగా సదా తోడు యొక్క అనుభవం అవుతుందా? కేవలం రూపం మారింది కానీ కర్తవ్యం అదే నడుస్తుంది. స్నేహీ పిల్లలపై ఛత్రఛాయ ఉంది. ఆ ఛత్రఛాయ క్రింద అన్ని పనులు జరుగుతున్నాయి. వ్యక్తం నుండి అవ్యక్తంలోకి, అవ్యక్తం నుండి వ్యక్తంలోకి ఇలా మెట్లు ఎక్కడం మరియు దిగటం అలవాటు అయ్యిందా? ఇప్పుడిప్పుడే అక్కడ, ఇప్పుడిప్పుడే ఇక్కడ. ఎవరికైతే ఈ స్థితి యొక్క అభ్యాసం అవుతుందో వారికి ఈ వ్యక్త దేశం కూడా అవ్యక్తంగా అనుభవం అవుతుంది. స్మృతి మరియు దృష్టి మారిపోతాయి. అందరూ ఎవరెడీ అయి కుర్చున్నారా? దేహం యొక్క కర్మలఖాతాలతో తేలిక అయిపోవాలి. వతనంలో ఆదిలో పక్షుల ఆట చూపించేవారు. పక్షులను ఎగురవేసేవారు. అలాగే ఆత్మ కూడా పక్షి కదా! ఈ పక్షి కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎగరగల్గుతుంది. అభ్యాసం ఉన్నప్పుడే ఎగరగల్గుతుంది. ఎప్పుడైతే స్వయం ఎగిరే పక్షి అయి ఎగురుతారో, అప్పుడే ఇతరులను కూడా ఎగిరింపచేయగలరు. ఇప్పుడైతే సమయం పడుతుంది. పరోక్షంగా వతనం యొక్క అనుభవం చెప్పారు. పరోక్షంగా వతనంలో ఎంత సమయం వెంట ఉంటారు. ఎలా అయితే ఈ సమయంలో ఎవరిపైన అయినా స్నేహం ఉంటే, వారు విదేశాలలో ఉంటే, వారి మనస్సు కూడా అక్కడే ఎక్కువగా ఉంటుంది. ఏ దేశంలో వారు ఉంటారో, తమని తాము కూడా ఆ దేశవాసిగా భావిస్తారు. అలాగే మీరు కూడా సూక్ష్మవతనవాసిగా అవ్వాలి. సూక్ష్మవతనాన్ని స్థూలలోకంలో అనుభవం చేసుకుంటున్నారా లేక స్వయం సూక్ష్మలోకంలో బాబా వెంట ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారా? సూక్ష్మవతనవాసి బాబాని ఇక్కడ అనుభవం చేసుకుంటున్నారా లేక మిమ్మల్ని మీరు సూక్ష్మవతనవాసిగా చేసుకుని బాబా వెంట ఉంటున్నారా? స్థూల లోకంలో ఉంటూ కూడా సూక్ష్మవతనవాసి అవుతున్నారు అని బాప్‌దాదా భావిస్తున్నారు. అవ్యక్తస్థితిలో స్థితులై సహాయం తీసుకుంటున్నారా? అవ్యక్త స్థితిలో స్థితులైతే సహాయం తీసుకోగలరు. స్థూల వతనంలో ఉంటూ కూడా సూక్ష్మవతనవాసి అవుతున్నారని బాప్‌దాదా భావిస్తున్నారు. సూక్ష్మవతనం యొక్క వాతావరణంలోనే సూక్ష్మం నుండి సేవ తీసుకోగలరు. వ్యక్త రూపంగా అవ్యక్త సహాయం లభిస్తుంది. ఇప్పుడు ఎక్కువ సమయం మిమ్మల్ని మీరు ఫరిస్తాగా భావించండి. ఫరిస్తాల ప్రపంచంలో ఉండటం ద్వారా చాలా తేలికస్థితి అనుభవం అవుతుంది. సూక్ష్మవతనాన్నే స్థూల లోకంలోకి తీసుకువచ్చినట్లుగా అనుభవం అవుతుంది. స్థూలం మరియు సూక్ష్మంలో తేడా ఉండకూడదు. అప్పుడు సంపూర్ణ స్థితిలో కూడా తేడా ఉండదు. ఈ వ్యక్త దేశం అవ్యక్త దేశంగా అయిపోతుంది. సంపూర్ణతకి సమీపంగా వచ్చేస్తారు. బాప్‌దాదా వ్యక్తంలోకి వస్తూ కూడా, అవ్యక్త రూపం యొక్క అవ్యక్త దేశం యొక్క అవ్యక్త ప్రవాహంలో ఉంటారు. ఆ స్థితినే పిల్లలకి అనుభవం చేయించటానికి వస్తున్నారు. అలాగే మీరందరు కూడా మీ అవ్యక్తస్థితి యొక్క అనుభవం ఇతరులకు చేయించండి. ఎప్పుడైతే అవ్యక్తస్థితి సంపూర్ణంగా ఉంటుందో, అప్పుడే మీ రాజ్యంలో వెంట ఉంటారు. ఒక కంటిలో అవ్యక్త సంపూర్ణ స్థితి మరియు రెండవ కంటిలో రాజ్య పదవి. ఈ రెండు సాకారంలో కనిపించినట్లు స్పష్టంగా కనిపిస్తాయి. బాల్యరూపం మరియు సంపూర్ణరూపం కూడా కనిపిస్తుంది. ఇలా అయ్యి తర్వాత ఇలా అవుతానని స్మృతి ఉంటుంది. భవిష్య రూపురేఖలు కూడా సంపూర్ణంగా కనిపిస్తాయి. ఎంతెంత ఫరిస్తా జీవితానికి సమీపంగా వస్తారో, అంతంత రాజ్యపదవి కూడా ఎదురుగా చూస్తారు. ఈరోజుల్లో కొంతమందికి తమ గత జీవితం అంతా స్మృతి ఉంటుంది. అలాగే మీకు కూడా ఇలా అవుతాను అని స్మృతిలో ఉంటుంది. ఆ భవిష్య సంస్కారాలు ప్రత్యక్షం అవుతాయి. గుప్తంగా ఉండవు, ప్రత్యక్షం అవుతాయి.

Created by Universal Document Converter

# స్మృతిచిహ్నాన్ని స్థిరంగా చేసుకునే విధి...... 25-1-70

అవ్యక్త స్థితియే ముఖ్య సబ్జెక్ట్. వ్యక్తంలో ఉంటూ కర్మ చేస్తూ కూడా అవ్యక్తస్థితిలో ఉండాలి. ఈ సబ్జెక్టులోనే పాస్ అవ్వాలి. మీ బుద్ధి లైన్‌ని స్పష్టంగా ఉంచుకోవాలి. ఎప్పుడైతే మార్గం స్పష్టంగా ఉంటుందో అప్పుడు త్వరత్వరగా పరుగు పెట్టి గమ్యానికి చేరుకుంటారు. పురుషార్థం యొక్క మార్గంలో ఏదైనా విఘ్నం వస్తే దానిని తొలగించి లైన్ స్పష్టంగా చేసుకునే సాధన ద్వారానే అవ్యక్త స్థితి వస్తుంది. మధువనానికి వచ్చి ఏదోక విశేష గుణం అందరికీ ఇవ్వటమే స్మృతిచిహ్నం. అది అయితే జడ స్మృతిచిహ్నం కానీ ఇక్కడ మీ గుణాలను ఇవ్వాలి, ఇది చైతన్య స్మృతిచిహ్నం. దానిని సదా స్మృతి ఉంచుకోవాలి. ఎప్పుడు, ఎక్కడికి వెళ్ళినా స్మృతిచిహ్నం స్థిరం చేసుకోవాలి అనే లక్ష్యం పెట్టుకోండి. ఇక్కడ నుండి విశేష స్నేహం మీలో నింపుకుని వెళ్తే ఆ స్నేహం రాయిని కూడా నీరుగా చేసేస్తుంది. ఆత్మిక స్నేహం యొక్క ఈ బహుమతిని వెంట తీసుకువెళ్ళాలి. దీని ద్వారా ఎవరిపైనైనా విజయం లభిస్తుంది. సమయం ఎక్కువగా ఉందని భావిస్తున్నారా లేక తక్కువ అని భావిస్తున్నారా? కనుక ఇప్పుడు తక్కువ సమయంలో 100% వరకు చేరుకునే ప్రయత్నం చేయాలి. ఎంత మీకు ధైర్యం ఉంటే అంత ఉపయోగించాలి. ఒక సెకను కూడా వ్యర్థంగా పోకూడదు ఇంత ధ్యాస ఉంచుకోవాలి. సంగమయుగం యొక్క ఒక సెకను ఎంతో గొప్పది! మీ సమయం మరియు సంకల్పం రెండింటినీ సఫలం చేసుకోవాలి ఏ కార్యం అయితే పెద్దవారు చేయలేరో అది చిన్నవారు చేయగలరు. ఇప్పుడైతే ఈ కార్యం కూడా మిగిలి ఉంది. ఇప్పటి వరకు పరుగు పెట్టారు అది అయిపోయింది కానీ ఇప్పుడు జంప్ చేయాలి. అప్పుడే లక్ష్యానికి చేరగలరు. సెకనులో చాలా విషయాలను పరివర్తన చేసుకోవడమే జంప్ చేయటం, ఇంత ధైర్యం ఉందా? ఏదైతే విన్నారో దానిని జీవితంలోకి తీసుకువచ్చి చూపించాలి. ఎవరితో స్నేహం ఉంటుందో వారి సమానంగా తయారవుతారు. కనుక బాప్‌దాదా యొక్క గుణాలను స్వయంలో ధారణ చేయటమే స్నేహి ఆత్మల కర్తవ్యం. బాబాలో ఏదైతే శ్రేష్ఠత ఉందో దానిని మీలో ధారణ చేయాలి. అదే స్నేహం, ఒక విశేషతలో కూడా లోపం ఉండకూడదు. ఎప్పుడైతే సర్వగుణాలు మీలో ధారణ చేస్తారో అప్పుడే భవిష్యత్తులో సర్వగుణ సంపన్న దేవతగా అవుతారు. సర్వగుణ సంపన్నంగా అవుతాము అనే లక్ష్యం పెట్టుకోండి. బాబా గుణాలను ఎదురుగా ఉంచుకుని ఎంత వరకూ ధారణ చేశాను అని పరిశీలించుకోండి. తక్కువ శాతం కూడా ఉండకూడదు. శాతం కూడా సంపూర్ణంగా ఉన్నప్పుడే అక్కడ కూడా సమీప సంబంధంలోకి వస్తారు. ఇప్పుడు ఆత్మనే చూడాలి, శరీరాన్ని చూసి చూసి అలసిపోయారు. అందువలన ఇప్పుడు ఆత్మనే చూడండి. శరీరాన్ని చూడటం ద్వారా ఏమి లభించింది? దు:ఖీగా అయ్యారు. ఇప్పుడు ఆత్మ, ఆత్మని చూస్తే మార్గం లభిస్తుంది. వీరులు కదా! వీరుల గుర్తు ఏమిటి? వారికి ఏ విషయం దాటడం కష్టం అనిపించదు. సమయం కూడా పట్టదు. వారి సమయం సేవలో తప్ప తమ విఘ్నాలు మొదలైనవి తొలగించుకోవటంలో పోదు. వారినే వీరులు అంటారు. మీ సమయం మీ విఘ్నాలలో కాదు, సేవలో ఉపయోగించాలి ఇప్పుడు సమయం చాలా ముందుకు వెళ్ళిపోయింది. ఈ లెక్కతో చూస్తే ఈ విషయాలన్నీ బాల్యంవంటివి. చిన్న పిల్లలు నాజూకుగా ఉంటారు. పెద్దవారు వీరులుగా ఉంటారు. కనుక పురుషార్థంలో చిన్నవారిగా ఉండకూడదు. వీరులుగా ఉండాలి. ఎటువంటి పరిస్థితి అయినా, ఏమైనా,

Created by Universal Document Converter

వాయుమండలం ఎలాంటిది అయినా బలహీనం కాకూడదు. అలాంటి వారినే వీరులు అంటారు. శారీరక బలహీనత ఉంటే వాతావరణానికి, గాలికి ప్రభావితం అయిపోతారు. అలాగే ఇక్కడ కూడా వాయుమండలం యొక్క ప్రభావం కూడా నాజూకుగా ఉండేవారిపై పడుతుంది. వాయుమండలం రచయిత కాదు రచన. రచయిత ఉన్నతమా? లేక రచన ఉన్నతమా? (రచయిత) మరలా రచయిత రచనకి ఎందుకు ఆధీనం అయిపోతున్నారు? ఇప్పుడు వీరులుగా అయ్యే స్మృతి దినమును స్మృతిలో ఉంచుకోవాలి. ఈ స్మృతిని మరచిపోకూడదు. మీ చిత్రం ద్వారా బాబాని చూడాలి, అటువంటి చిత్రంగా అయ్యి వెళ్ళండి. మీ సంపూర్ణత యొక్క చిత్రాన్ని చూపించాలి. ధైర్యం ఉంటే తప్పక సహాయం లభిస్తుంది. ఇక్కడికి వచ్చిన తర్వాత బలహీనత లేదు అని భావిస్తున్నారు. ఇప్పుడు పురుషార్థంలో బలహీనత రాకూడదు. సంపూర్ణ హక్కు తీసుకోవడానికి సంపూర్ణ ఆహుతి అవ్వాలి. ఏదైనా యజ్ఞం రచిస్తే అది సంపూర్ణంగా ఎప్పుడు సఫలం అవుతుంది? తక్కువ ఆహుతి చేస్తే అది సఫలం కాదు. ఇక్కడ కూడా ప్రతీ ఒక్కరు ఆహుతి చేసానా? అని చూసుకోవాలి. కొద్దిగా ఆహుతి తక్కువైనా సంపూర్ణం సఫలత లభించదు. ఎంత చేస్తే అంత అనే లెక్క ఉంటుంది. లెక్క చేయటంలో బాబా ధర్మరాజు కూడా. ఆయన దగ్గర ఏ లెక్కా తేడా ఉండదు. అందువలన ఏదైతే ఆహుతి చేయాలో అది సంపూర్ణంగా చేయాలి ఆ తర్వాత సంపూర్ణంగా తీసుకోవాలి. ఇవ్వటంలో సంపూర్ణత లేకపోతే తీసుకోవటంలో కూడా సంపూర్ణత ఉండదు. ఎంత ఇస్తే అంతే తీసుకుంటారు. దేని ద్వారా సఫలత వస్తుందో తెలిసి కూడా సఫలం చేసుకోకపోతే ఏమౌతుంది? లోపం ఉండిపోతుంది. అందువలన ఎక్కడైనా కొద్దిగా కూడా మిగిలిపోలేదు కదా అని సదా ధ్యాస ఉంచుకోండి. మనస్సులో, వాణిలో, కర్మలో కొంచెం కూడా ఎక్కడా లోపం ఉండకూడదు. ఏదైనా కార్యక్రమం సమాప్తి అయిపోతే ఆ రోజున నలువైపులా ఏమీ వదిలేయలేదు కదా అని చూస్తారు అలాగే ఇప్పుడు కూడా సమాప్తి యొక్క సమయం. ఒకవేళ కొంచెం ఉండిపోయినా అక్కడే ఉండిపోతుంది తర్వాత ఇక స్వీకరించబడదు. అప్పుడు దానిని సంపూర్ణ ఆహుతి అని అనరు. అందువలన ఇంత ధ్యాస ఉంచుకోవాలి. ఇప్పుడు లోపం ఉంచుకునే సమయం గడిచిపోయింది. ఇప్పుడు సమయం వేగంగా వస్తుంది. సమయం వేగంగా వెళ్ళిపోతున్నప్పుడు స్వయం డీలాగా ఉంటే ఏమౌతుంది? గమ్యానికి చేరుకోగలరా? సత్యయుగీ గమ్యానికి బదులు త్రేతాయుగంలోకి వెళ్ళిపోతారు. సమయం ఎలా అయితే వేగంగా పరుగు పెడుతుందో స్వయం కూడా అలా వేగంగా పరుగు పెట్టాలి. స్థూలంగా కూడా బస్సు దొరకాలంటే సమయాన్ని చూసుకుంటారు కదా! లేకపోతే ఆగిపోతారు. సమయం అయితే నడుస్తూనే ఉంటుంది. ఎవరి కోసం సమయం ఆగదు.

1. ఇప్పుడు బలహీనంగా నడిచే రోజులు వెళ్ళిపోయాయి. పరుగు పెట్టే రోజులు కూడా వెళ్ళిపోయాయి. ఇప్పుడు హైజంప్ చేసే రోజులు. ఏ విషయంలో అయినా లోపం ఉంది అనిపిస్తే దానిని ఒక సెకనులో పరివర్తన చేసుకోవాలి. దీనినే జంప్ చేయటం అంటారు. ఇది చూడడానికి చాలా ఉన్నతంగా కనిపిస్తుంది కానీ చాలా సహజం. కేవలం నిశ్చయం మరియు ధైర్యం కావాలి. నిశ్చయం ఉన్నవారికి కల్పపూర్వం కూడా విజయం లభించింది. ఇప్పుడు కూడా లభిస్తుంది. మిమ్మల్ని మీరు ఇంత గట్టిగా తయారుచేసుకోవాలి. సెకను సెకను మనసా, వాచా, కర్మణాని చూసుకోవాలి. బాప్‌దాదాకి అయితే ఇది చూడటం కష్టమేమి కాదు. ఇప్పుడు చూడడానికి ఏ ఆధారం అవసరం లేదు. ఎక్కడి నుండి అయినా చూడగలరు. పాతవారికంటే



Created by Universal Document Converter

క్రొత్తవారిలో మేము చేసి చూపిస్తాము అనే ఉత్సాహం ఎక్కువ ఉంటుంది. అటువంటి తీవ్ర విద్యార్థులు కూడా ఉంటారు. క్రొత్తవారే అద్భుతం చేయగలరు ఎందుకంటే వారికి సమయం కూడా స్పష్టంగా కనిపిస్తుంది. సమయం, పరిస్థితుల సహయోగం ఉంది. ఇప్పుడు పురుషార్థం ఎలా చేయాలో పరిస్థితులు కూడా చూపిస్తున్నాయి. పరీక్షలు ప్రారంభం అయిపోతే పురుషార్థం చేయలేరు. ఇక అంతిమ పరీక్ష మొదలవుతుంది. పరీక్షకంటే ముందుగానే చేరుకున్నారు. సరైన సమయానికి చేరుకున్నారు. ఇది కూడా మీ సౌభాగ్యంగా భావించాలి. పరీక్ష వ్రాసేటందుకు యోగ్యులయ్యారు. పరీక్ష మొదలైపోతే తలుపు మూసేస్తారు. మొదట్లో వచ్చిన వారికి వైరాగ్యం ఇప్పించేవారు, ఈరోజుల్లో పరిస్థితులే వైర్యాగం ఇప్పిస్తున్నాయి. మీరు భూమిని తయారు చేయడానికి ఆలశ్యం లేదు. జ్ఞానంపై నిశ్చయం అనే ఫక్కా బీజం వేశారు మరియు ఫలం తయారయిపోతుంది. ఇది ఎలాంటి బీజం అంటే చాలా తొందరగా ఫలాన్నిస్తుంది. ఈ బీజం చాలా శక్తిశాలి. కానీ దానిని పాలన చేయటం, సంభాళించటం మీ పని. బాబా సర్వశక్తివంతుడు కానీ పిల్లలకు సంకల్పాలను ఆపుకునే శక్తి కూడా లేదు. బాబా సృష్టిని మారుస్తున్నారు కానీ పిల్లలు స్వయాన్ని కూడా మార్చుకోవటం లేదు. బాబా ఏమిటి, మేము ఏమిటి అని ఆలోచిస్తే మీ గురించి మీకే సిగ్గు అనిపిస్తుంది. మీ నడవడికను పరివర్తనలోకి తీసుకురావాలి. వాణీ ద్వారా ఇతరులు అంతగా అర్ధం చేసుకోలేరు కానీ మీ పరివర్తన చూసి వారే అడుగుతారు. మిమ్మల్ని ఈవిధంగా తయారు చేసినవారు ఎవరు? అని. ఎవరైనా మారి చూపిస్తే అందరూ వారిని ఏమైంది, ఎలా చేసారు అని అడుగుతారు. అలాగే మీ నడవడికను చూసి వారే ఆకర్షితం అవుతారు. మీది కేవలం నిమిత్త సేవాకేంద్రం కానీ ముఖ్యకేంద్రం అయితే అందరిదీ ఒకటే. ఇలా బేహద్ దృష్టిలో ఉంటున్నారు కదా! ముఖ్యకేంద్రంతోనే అందరి సంబంధం ఉంటుంది.

2. ఆత్మలందరికీ ఒకనితోనే సంబంధం ఉండాలి. ఒకనితోనే సంబంధం ఉంటే స్థితి కూడా ఏకీరసంగా ఉంటుంది. ఇంకా వేరే సంబంధం ఉంటే స్థితి ఏకీరసంగా ఉండదు. అందువలన ఏకీరస స్థితి తయారుచేసుకోవాలంటే కేవలం ఒకరిని తప్ప మిగిలినవి చూస్తూ కూడా చూడకండి. ఇప్పుడు మీరు ఏవైతే వస్తువులు చూస్తున్నారో అవి శాశ్వతమైనవికాదు. మనతో  అవినాశిగా ఉండేవారు బాబా ఒక్కరే, ఒకరి స్మృతిలోనే సర్వప్రాప్తులు లభిస్తాయి. సర్వులని స్మృతి చేస్తే ఏ ప్రాప్తి ఉండదు. అయితే ఏ వ్యాపారం మంచిది? చూసిన తర్వాత వ్యాపారం చేస్తారా లేక చెప్పటం ద్వారా చేస్తారా? మీకు ఈ తెలివి కూడా లభించింది కదా – మాయ సదాకాలికంగా వీడ్కోలు తీసుకోవడానికి కొద్ది సమయం ముఖం చూపిస్తుంది అని! ఇప్పుడు వీడ్కోలు తీసుకోవడానికి వస్తుంది కానీ ఓడించడానికి కాదు. సెలవు తీసుకోవడానికి వస్తుంది. భయపడితే బలహీనత అని అంటారు, బలహీనత ద్వారా మరలా మాయ యుద్ధం చేస్తుంది. ఇప్పుడు శక్తి లభించింది కదా! సర్వశక్తివంతునితో సంబంధం ఉంటే ఆయన శక్తి ముందు మాయాశక్తి ఏమిటి? సర్వశక్తివంతుల పిల్లలం అనే నషా మర్చిపోకూడదు. మర్చిపోతేనే మరలా మాయ యుద్ధం చేస్తుంది. మూర్ఛితులుగా కాకూడదు. తెలివిగా ఉండేవారు తెలివిలో ఉంటారు. ఈరోజుల్లో దొంగలు కూడా కొన్ని కొన్ని పదార్థాలతో మూర్ఛితులుగా చేస్తున్నారు. మాయ కూడా అలాగే చేస్తుంది. చతురంగా ఉండేవారు దీని పద్ధతి ఇది అని తెలుసుకుని ముందే జాగ్రత్తగా ఉంటారు. తమ తెలివిని పోగొట్టుకోరు. ఈ సంజీవని మూలికను సదా వెంట ఉంచుకోవాలి. వచ్చి కేవలం ఒక నెల అయినా కానీ చాలా ఎక్కువ, ఒక్క సెకనులో


Created by Universal Document Converter

కూడా పరివర్తన కావచ్చు. మేము ఇప్పుడే వచ్చాం క్రొత్తవాళ్ళం అని భావించకూడదు. ఇది సెకనులో చేసే వ్యాపారం. ఒక్క సెకనులో జన్మ సిద్ధ అధికారం తీసుకోవచ్చు. అందువలన ఈవిధమైన తీవ్ర పురుషార్థం చేయండి. ఇదే యుక్తి లభిస్తుంది. ఏ విషయం ఎదురుగా వచ్చినా ఒక్క సెకనులో మారిపోవాలి అనే లక్ష్యం పెట్టుకోండి. మొత్తం కల్పంలో ఇదే సమయం. ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు అనే మంత్రం జ్ఞాపకం ఉంచుకోండి. 3. పాత సంస్కారాలు. ప్రవర్తన మారి ఈశ్వరీయ సంస్కారాలుగా అయిపోవాలి. ఏ పాత సంస్కారాలూ, అలవాట్లు ఉండకూడదు. మీ పరివర్తన ద్వారా అనేకమంది సంతుష్టం అవుతారు. మా నడవడిక ద్వారా ఎవరికీ దు:ఖం కలగకూడదు అని ప్రయత్నం చేయాలి. నా నడవడిక, సంకల్పం, వాక్కు, కర్మ సుఖదాయిగా ఉండాలి. ఇది బ్రాహ్మణ కులం యొక్క విధానం, ఆచారం. దూరం నుండే వీరు మనకి అతీతులు అని అర్థం చేసుకోవాలి. అతీతంగా మరియు ప్రియంగా ఉండాలి ఇదే పురుషార్థం. ఇతరులని కూడా అలా తయారు చేయాలి. తయారవ్వాలి మరియు తయారు చేయాలి అనే లక్ష్యం ఉంచుకోండి. ఎవరు ఎంత తయారవుతారో అంత తయారు చేస్తారు. మీ జీవితంలో అలౌకికత వచ్చిందా? మిమ్మల్ని చూసి ఇతరులు వీరు అతీతమైనవారు అని అనుకుంటున్నారా? అని మిమ్మల్ని మీరు చూసుకోండి. బాబా స్మృతిని మర్చిపోతున్నారు అంటే బుద్ధి ఎక్కడ ఉంటుంది? ఒకవైపు మర్చిపోతున్నారు అంటే రెండవవైపు తగులుకుని ఉంటుంది కదా!

అవ్యక్తస్థితి నుండి క్రిందకి వచ్చేస్తున్నాం అంటే ఏ వ్యక్తం వైపు బుద్ధి వెళ్తుందని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఏదైనా కొద్దిగా మిగిలిపోతే అక్కడికి బుద్ధి వెళ్ళిపోతుంది. కొన్ని విషయాలు ఆకర్షించడం ద్వారా ఆకర్షితం అయిపోతాయి. గాలిపటాన్ని పైకి ఎగరవేయడానికి బలహీనంగా వదులుతారు. ఈవిధంగా ఆకర్షితం కాకుండా ఉండాలంటే బలహీనంగా వదలాలి. విఘ్నాలను తొలగించుకునే యుక్తి - సదా స్మృతి ఉంటే పురుషార్థంలో బలహీనత రాదు. యుక్తులును మర్చిపోతే కనుక పురుషార్థం కూడా బలహీనం అయిపోతుంది. ఒక్కొక్క విషయానికి ఎన్ని యుక్తులు లభిస్తున్నాయి? ప్రాప్తి ఎంత గొప్పది మరియు మార్గం ఎంత సరళమైనది. అనేక జన్మల నుండి పురుషార్థం చేసినా ఎవరూ పొందలేరు. అటువంటి దానిని మీరు ఒక జన్మలో కొన్ని సెకనులలో పొందుతున్నారు. ఇంత సంతోషం ఉంటుంది కదా! “ ఇచ్ఛా మాత్రం అవిద్యా ” స్థితిని పొందే పద్ధతి చెప్పాను. ఇంత ఉన్నతమైన జ్ఞానం మరియు ఎంత లోతైనది. మేమే దేవతగా ఉండేవాళ్ళం అని ఎప్పుడైనా ఆలోచించారా! జీవితంలో నేను దేవత అవుతాను అనే ఉన్నత లక్ష్యం ఎవరూ పెట్టుకోరు. మీరు ఆలోచించినది ఏమిటి మరియు తయారయ్యింది ఎలా? అడగకుండానే అమూల్యరత్నాలు లభిస్తున్నాయి. ఇలా మిమ్మల్ని మీరు పదమాపద భాగ్యశాలిగా భావిస్తున్నారా? ప్రెసిడెంట్ మొదలైనవారు కూడా మీ ముందు ఎవరు? ఇంత ఉన్నత దృష్టి, ఉన్నత స్వమానం స్మృతి ఉంటుందా లేక మర్చిపోతున్నారా? స్మృతి - విస్మృతి యొక్క మెట్లు ఎక్కుతూ - దిగుతూ ఉన్నారా! (స్మృతి మర్చిపోతున్నాం) మురికి నుండి దోషులు, పురుగులు వస్తాయి. అందువలన దానిని తొలగిస్తారు అలా మీ బలహీనత ద్వారా మాయా పురుగు పట్టుకుంటుంది. బలహీనతను రానివ్వకండి. అప్పుడు మాయ రానే రాదు. సర్వశక్తివంతునితో మా సంబంధం ఉందని సదా స్మృతి ఉంచుకోండి. ఇక బలహీనత ఎందుకు? సర్వశక్తివంతుని బాబా పిల్లలైనప్పటికీ కూడా మాయా శక్తిని సమాప్తి చేయలేరా? నా తండ్రి సర్వశక్తివంతుడు అని సదా స్మృతి ఉంచుకోండి. మేము అందరికంటే శ్రేష్ఠ సూర్యవంశీయులం. మాపై మాయ


Created by Universal Document Converter

యుద్ధం ఎలా చేయగలదు? మీ తండ్రిని, మీ వంశాన్ని స్మృతి ఉంచుకుంటే మాయ ఏమీ చేయలేదు. స్మృతి స్వరూపంగా అవ్వాలి. ఇన్ని జన్మల నుంచి విస్మృతిలో ఉన్నారు అయినప్పటికీ విస్మృతి ఇష్టంగా అనిపిస్తుందా? 63 జన్మలు విస్మృతిలో మోసపోయారు. ఇప్పుడు ఒక జన్మ మోసం నుంచి రక్షించుకోవటం కష్టం అవుతుంది. ఒకవేళ మాటిమాటికి బలహీనం అవుతూ పరిశీలన చేసుకోకపోతే వారి స్వభావమే బలహీనత అయిపోతుంది. స్థితిని పరిశీలించుకుని స్వయాన్ని శక్తివంతులుగా చేసుకోవాలి, బలహీనతను మార్చుకుని శక్తిని తీసుకురావాలి.

ఇక్కడ కూర్చున్న వారందరూ మిమ్మల్ని మీరు సూర్యవంశీ సితారలుగా భావిస్తున్నారా? సూర్యవంశీ సితారల కర్తవ్యం ఏమిటి? సూర్యవంశీ సితారలు మాయకి ఆధీనం అవుతారా? అందరు మాయాజీత్ అయ్యారా? అయ్యారా లేక అవ్వాలా? మాయాజీత్ టైటిల్ ధారణ చేసారా? దంపతులలో కూడా ఒకరు మాయాజీత్ అయ్యాము అని చెప్తున్నారు, ఒకరు అవుతున్నాము అని చెప్తున్నారు. ఒకే చదువు, చదివించేవారు ఒకరే అయినప్పటికీ కొందరు విజయీ అయ్యారు, కొందరు అవుతున్నారు. ఈ తేడా ఎందువలన? ఇప్పటివరకు లోటు ఉంటే లోటు ఉన్నవారు త్రేతాయుగంలోకి వెళ్తారు. మరియు ఎవరైతే పురుషార్థులు అవుతారో వారు సత్యయుగంలోకి వెళ్తారు. మొదటి నుంచే పూర్తి అభ్యాసం ఉన్నవారికి ఆ అభ్యాసం వారికి సహాయం చేస్తుంది. ఒకవేళ అప్పుడప్పుడు స్మృతి, అప్పుడప్పుడు విస్మృతి యొక్క అభ్యాసం ఉంటే అంతిమ సమయంలో విస్మృతి వచ్చే అవకాశం ఉంది. ఏదైతే చాలా సమయం సంస్కారం ఉంటుందో అదే అంతిమస్థితి అవుతుంది. లౌకికంగా ఎవరైనా శరీరం వదిలేస్తే, ఏదైనా సంస్కారం ధృఢంగా ఉంటే, తినటం, త్రాగటం, ధరించటం వాటిలో ఏ సంస్కారం ధృడంగా ఉంటుందో అంతిమం వరకు కూడా ఆ సంస్కారాలు ఉంటాయి. అందువలన ఇప్పటి నుండి స్మృతి సంస్కారాన్ని నింపుకోండి. అంతిమంలో విజయీ అవ్వటంలో అదే సహాయకారి అవుతుంది. విద్యార్థి చాలా సమయం నుంచి చదువు మంచిగా చదవకపోతే పరీక్ష సరిగా వ్రాయలేరు. చాలా సమయం యొక్క అభ్యాసం కావాలి. అందువలన ఇప్పుడు ఈ విస్మృతి మరియు ఓడిపోయే సంస్కారాలు తొలగిపోవాలి. ఇప్పుడు ఈ సమయం అయిపోయింది. ఎందుకంటే సాకారంలో సంపూర్ణత యొక్క ఋజువు చూసారు. ఇప్పుడు ఏమి చేస్తారు? సమయం యొక్క గంటలు మ్రోగాయి. గంటలు మ్రోగిన తర్వాత పురుషార్థం చేస్తే ఏమౌతుంది? తయారవ్వగలరా? మొదట ఈల మ్రోగింది, రెండవది కూడా మ్రోగింది. మొదటి ఈల – సాకారంలో మమ్మాది మరియు రెండవ ఈల – బ్రహ్మాబాబాది. ఇప్పుడు మూడవ ఈల మ్రోగాలి. రెండు ఈలలు తయారవ్వటానికి, మూడవ ఈల ప్రయాణం అయిపోవటానికి. మూడవ ఈల తర్వాత ఎవరైనా ఉండిపోతే ఇక వారు ఉండిపోతారు. ఇంత కొద్ది సమయం ఉంది కనుక ఇప్పుడు ఏమి చేయాలి? ఒకవేళ మూడవ ఈలకి సంస్కారాలని సర్దుకోవటం ప్రారంభిస్తే ఇక ఉండిపోతారు. పెట్టె, బెడ్డింగ్ ఏమిటో చెప్పాను కదా! 4. వ్యర్థ సంకల్పాలు అనే బెడ్డింగ్ మరియు సమస్యలు అనే పెట్టె రెండింటిని సమాప్తి చేయాలి. రెండూ సర్దుకుని తయారయినప్పుడే వెళ్ళగలరు. ఒకవేళ కొంచెం ఉండిపోయినా బుద్ధియోగం తప్పక అటువైపు వెళ్తుంది. అప్పుడు ప్రయాణం చేయలేరు అనగా విజయీ కాలేరు. ఇప్పుడు ఏమి చేయాలి? ఎప్పుడో చేస్తాం అనే "ఎప్పుడో" అనే మాటను సమాప్తి చేయండి. "ఇప్పుడు" అనే మాటను ధారణ చేయండి. ఎప్పుడో చేస్తాము, నెమ్మదినెమ్మదిగా చేస్తాము .... ఇలా ఆలోచించేవారు దూరంగానే ఉండిపోతారు. అలాంటి సమయం ఇప్పుడు


Created by Universal Document Converter

రానున్నది. అందువలన బాప్‌దాదా చెప్తున్నారు. మరలా ఏ నింద చేయకండి. 7 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి అని చెప్పారు కానీ దీనిని కూడా ఆధారంగా చేసుకోకూడదు. ఒకవేళ సమయం ఆధారంగా ఉంటే ఏ ప్రాప్తి రాదు. సమయానికి ముందే మారితే మీరు చేసిన దానికి ఫలం లభిస్తుంది. ఎవరు చేస్తే వారు పొందుతారు. సమయం ప్రకారం చేస్తే అది సమయం యొక్క అద్భుతం అయ్యింది. మీ శ్రమ చేయాలి. బాబాకి పిల్లలై స్నేహం ఉంటుంది. కనుక స్నేహానికి గుర్తు సంపూర్ణంగా అవ్వటం, ఇప్పుడు నడుస్తున్నారు కానీ వేగాన్ని కూడా చూసుకోవాలి. ఇప్పుడు సంపూర్ణత యొక్క లక్ష్యం పెట్టుకోవాలి అప్పుడే సంపూర్ణ రాజ్యంలోకి వస్తారు. ఏదైనా లోపం ఉండిపోతే సంపూర్ణ రాజ్యం పొందలేరు. ఎంత ఎక్కువ ప్రజలని తయారు చేస్తే అంత సమీపంగా వస్తారు. దూరంగా ఉంటే దూరం నుండే చూస్తారు. సమీపంగా ఉండే వారు ప్రతి కార్యంలో వెంట ఉంటారు నెంబర్‌వన్ శక్తులా లేక పాండవులా? ఇతరులని ముందు పెట్టడం కూడా స్వయం ముందు ఉండటం, ముందుకి తీసుకువెళ్ళేవారికి పేరు వస్తుంది కదా! మధ్యమధ్యలో పరిశీలన కూడా కావాలి. ప్రతి కార్యం చేసే ముందు మరియు తర్వాత పరిశీలించుకుంటూ ఉండండి, కార్యం చేస్తున్నప్పుడు ఆ స్థితిలో ఉండి కార్యం చేస్తున్నానా అని పరిశీలించుకోండి. మరలా మధ్యలో పరిశీలన చేసుకుంటూ ఉండండి. ఎంత సమయం స్మృతి ఉంది అని. కార్యం చేసే ముందు పరిశీలన ద్వారా ఆ కార్యం కూడా సఫలం అవుతుంది మరియు స్థితి కూడా ఏకీరసంగా ఉంటుంది. కేవలం రాత్రి చార్ట్‌ని పరిశీలించుకుంటే మొత్తం రోజంతా అలాగే గడిచిపోతుంది. కానీ ప్రతి కర్మలో ప్రతి గంట పరిశీలించుకోవాలి. అభ్యాసం అయితే ఆ అభ్యాసం అవినాశి అవుతుంది. ధైర్యం పెట్టుకుంటే సహజం అవుతుంది. కష్టం అని ఆలోచిస్తే కష్టం అనిపిస్తుంది. మీ పురుషార్థాన్ని ఎప్పుడు వేగం చేసుకుంటారు! ఇప్పుడు సమయం ఎక్కడ ఉంది? మొత్తం కల్పం యొక్క అదృష్టం ఈ సెకనులోనే తయారు చేసుకోవాలి అనే ధ్యాస ఉంచుకుని నడవాలి. మొత్తం కల్పం యొక్క అదృష్టాన్ని తయారు చేసుకునే సమయం ఇదే. ఈ సమయాన్ని అమూల్యంగా భావించి ఉపయోగించండి. అప్పుడు సంపూర్ణం అవుతారు. ఒక సెకనులో కోట్ల సంపాదన చేసుకోవాలి. ఒక సెకను పోగొట్టుకున్నారు అంటే కోట్లు పోగొట్టుకున్నారు ఇంత ధ్యాస పెట్టుకుంటే విజయీ అవుతారు. ఒక సెకను కూడా వ్యర్థంగా పోకూడదు. సంగమయుగం యొక్క ఒక సెకను కూడా చాలా గొప్పది. ఒక సెకనులో ఎలా ఉన్నవారు ఎలా కాగలరు. ఈ లెక్క ఉంచుకోవాలి. మంచిది.

## ఆత్మిక శక్తి యొక్క పరిశీలన ...... 2-2-70

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క ప్రొజెక్టర్ షో చూస్తున్నారు. మీ కూడా ప్రొజెక్టర్ షో పెట్టారా? ప్రొజెక్టర్ ఏమిటి? దాని ద్వారా చిత్రం కనిపించాలి. ప్రతి ఒక్కరి నయనాలు ప్రొజెక్టర్. ఈ ప్రొజెక్టర్ ద్వారా ఏ చిత్రం ప్రపంచానికి చూపించగలరు? అది విజ్ఞానశక్తి యొక్క ప్రొజెక్టర్, ఇది ఈశ్వరీయ శక్తి యొక్క ప్రొజెక్టర్. ప్రొజెక్టర్ ఎంత శక్తిశాలిగా ఉంటుందో దృశ్యం అంత స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే మీ యొక్క దివ్యనేత్రం ఎంత స్పష్టంగా అంటే ఆత్మీయత ద్వారా సంపూర్ణంగా ఉంటుందో అంతగానే మీ నయనాల ద్వారా చిత్రం చూస్తారు. ప్రొజెక్టర్ ద్వారా స్పష్టంగా కనిపించినట్లే కనిపిస్తుంది. కనుక ఈ నయనాల ద్వారా బాప్‌దాదా మరియు

Created by Universal Document Converter

పూర్తి రచన యొక్క స్థూలం, సూక్ష్మం, మూలలోకం మూడులోకాల చిత్రం చూపించగలరు. ఎవరైనా మీ ఎదురుగా రాగానే మీ నయనాల ద్వారా సర్వసాక్షాత్కారాలు చేసుకుంటారు. ఎంతెంత ప్రకాశం ఎక్కువగా ఉంటుందో అంత చిత్రం స్పష్టంగా ఉంటుంది. బల్బ్ ఎంత శక్తిశాలిగా ఉంది అనేది బాప్‌దాదా ఎలా చూస్తారో తెలుసా? మీ బల్బ్ ఎంత శక్తిగా ఉందో చూసుకున్నారా? ప్రతీ ఒక్కరూ మీ బల్బ్ యొక్క శక్తి చూసుకున్నారా? ఎవరైతే మా లైట్ యొక్క ప్రకాశం ఎంత శాతంలో ఉందో, బల్బ్ ఏ రకంగా ఉందో మాకు తెలుసు అనేవారు చేతులు ఎత్తండి! మీ ఆత్మ ఎంత శక్తిశాలిగా ఉంది అనే పరిశీలన, దేని ఆధారంగా చేసుకోగలరు (చార్ట్ ద్వారా) అది అయితే మొత్తం విషయం అయ్యింది కానీ ఏ విషయం ద్వారా పరిశీలించుకోగలరు? లైట్ లో ఏ విశేషత ఉంటుంది? లైట్ ద్వారా ఏ వస్తువు ఎలా ఉంటుందో అలా స్పష్టంగా కనిపిస్తుంది. చీకటిలో ఏ వస్తువు ఎలా ఉందో అలా కనిపించదు. కనుక లైట్ యొక్క విశేష గుణం - అస్పష్టాన్ని స్పష్టం చేయడం. ఈవిధంగా మీ లైట్ యొక్క శాతం పరిశీలించుకునే పద్ధతి ఇదే 1. మీ పురుషార్థ మార్గం స్పష్టం అవుతుంది అంటే మార్గం స్పష్టంగా కనిపిస్తుంది. 2. భవిష్య పదవి కూడా కనిపిస్తుంది. 3. ఎవరికైతే సేవ చేస్తున్నారో ఎంత స్వయం యొక్క వెలుగు శక్తిశాలిగా ఉంటుందో అంత వారికి కూడా సహజంగా మరియు స్పష్టంగా చూపించగలరు. వారు కూడా సహజంగానే తమ పురుషార్థంలో నడుస్తారు. తన గమ్యం సహజంగా కనిపిస్తుంది. ప్రకాశం యొక్క శాతం ఎంత ఎక్కువగా ఉంటుందో అంతగానే అన్ని విషయాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఒకవేళ ప్రకాశం యొక్క శాతం తక్కువగా ఉంటే స్వయం కూడా పురుషార్థంలో స్పష్టంగా ఉండలేరు మరియు ఎవరికైతే మార్గం చెప్తున్నారో వారు కూడా సహజంగా మరియు స్పష్టంగా తమ మార్గం మరియు గమ్యాన్ని తెలుసుకోలేరు. ఎవరి లైట్ అయితే శక్తిశాలిగా ఉంటుందో వారు స్వయం అలజడి అవ్వరు. ఇతరులని అలజడి చేయరు. కనుక మీ పురుషార్థాన్ని మీ సేవ ద్వారా చూసుకోవచ్చు, ఎవరికైతే సేవ చేస్తున్నారో వారికి మార్గం స్పష్టంగా ఉంటుందా? ఒకవేళ మార్గం స్పష్టంగా లేకపోతే మీ లైట్ యొక్క శాతం తక్కువ ఉంది. ఎవరైతే స్వయం అడుగడుగులో ఎదురుదెబ్బలు తింటారో వారి రచన కూడా అలాగే ఉంటుంది. ఇప్పుడు ఒక్కొక్కరు మాష్టర్ రచయితలు కనుక మాస్టర్ రచయిత అయిన మీరు మీ రచన ద్వారా మీ శక్తి పరిశీలించుకోవచ్చు. ఎలాంటి బీజం ఉంటుందో అలాంటి ఫలం లభిస్తుంది. ఒకవేళ బీజం శక్తిశాలిగా లేకపోతే అక్కడక్కడ పువ్వులు వస్తాయి, ఫలాలు వస్తాయి కానీ స్వీకరించే విధంగా ఉండవు. చాలా సుందరగా మరియు సువాసనగా ఉంటాయి. మంచి పళ్ళు ఉంటేనే కొంటారు కదా! ఒకవేళ బీజమే శక్తిశాలి లేకపోతే ఏదైతే రచన వస్తుందో ఆ రచన స్వీకరించే యోగ్యంగా ఉండదు. అందువలన మీ లైట్ యొక్క శాతాన్ని పెంచుకోండి. 1. ఎలా అయితే మీరు ప్రొజెక్టర్ ద్వారా సేవ చేస్తారో అలాగే మీ అందరి మస్తకం మరియు నయనాలు సేవ చేయాలి. ఎవరు ఎదురుగా వచ్చినా ఆ చిత్రం మీ నయనాలలో చూడాలి. నయనాలని చూస్తూనే బుద్ధియోగం ద్వారా వారికి అనేక సాక్షాత్కారాలు అవుతాయి. ఇలా మిమ్మల్ని మీరు సాక్షాత్కారమూర్తిగా చేసుకోవాలి. కానీ ఎవరైతే సదా సాక్షిస్థితిలో ఉంటారో వారే సాక్షాత్కారమూర్తి అవుతారు. వారి నయనాలు ప్రొజెక్టర్ వలె పని చేస్తాయి. వారి మస్తకం సదా మెరుస్తూ కనిపిస్తుంది దేవతలని అలంకరించి మస్తకంలో బల్బ్ వెలిగిస్తారు. ఇవి ఎందుకు తయారుచేశారు? ఇది ఏ సమయం యొక్క ప్రత్యక్షరూపం? ఈ సమయానిదే. అదే మరలా మీ స్మృతిచిహ్నంగా తయారుచేశారు.

Created by Universal Document Converter

ఒకొక్కరి మస్తకంలో లైట్ కనిపించాలి. వినాశన సమయంలో కూడా ఈ లైట్ రూపం మీకు చాలా సహాయం చేస్తుంది.

2. ఎవరు ఏ ఆలోచనలో మీ ఎదురుగా వచ్చినా వారు దేహాన్ని చూడకుండా మీలో మెరుస్తున్న ఆ బల్బ్‌ని చూస్తారు. ఎవరైనా బాగా ప్రకాశిస్తున్న లైట్‌ని చూడగానే ఇతర వస్తువులేమీ కనిపించవు కదా! అలాగే ఎంతెంత మీ అందరి లైట్ ప్రకాశంతో ఉంటుందో అంతంత వారికి మీ దేహం చూసినా కానీ కనిపించదు. ఎప్పుడైతే దేహాన్ని చూడరో అప్పుడు ఇక తమోగుణి వృత్తి మరియు దృష్టి సమాప్తి అయిపోతాయి. ఈ పరీక్షలు రానున్నాయి. అన్ని రకాల పరీక్షలు దాటాలి. ఈ గ్రూప్‌వారికి సరదాగా ఒక పేరు పెట్టారు. ఈరోజు వతనంలో ఈ విషయంపై సంభాషణ నడుస్తుంది. ఎవరో నవ్వుతూ అన్నారు పెద్ద అక్కయ్యలు మా హెడ్స్, మేము లెగ్స్ (కాళ్ళు) అన్నారు. అందువలన బాప్‌దాదా మీకు పేరు పెట్టారు - వారు పెద్ద హెడ్స్ కానీ మీరు హ్యాండిల్స్. వాహనం హ్యాండిల్ లేకుండా నడవదు, హ్యాండిల్ ద్వారానే వాహనాన్ని నడిపిస్తారు. అలాగే హెడ్స్ కూడా హ్యాండిల్ లేకుండా సేవ చేయలేరు. ఈ గ్రూప్ వారు హ్యాండిల్స్. వీరు లేకుండా హెడ్స్ ఏమీ చేయలేరు. ఎవరైనా రాగానే మొట్టమొదట వారిని సంభాళించేవారు హ్యాండిల్స్ కదా! కనుక మీపై ఇంత పెద్ద బాధ్యత ఉంది. ఒకవేళ హ్యాండిల్స్ అయిన మీరు మంచిగా లేకపోతే సేవ యొక్క సంభాళన కూడా మంచిగా ఉండదు. మీరు హ్యాండిల్స్ కానీ ఎప్పుడు హెడ్‌ని హ్యాండిల్ చేయకూడదు ఈ ధ్యాస ఉంచుకోవాలి. హెడ్స్‌కి హ్యాండ్‌లుగా ఉండాలి. బాప్‌దాదాకి కూడా కుడిభుజాలు, ఎడమ భుజాలు కూడా ఉన్నారు. కుడిభుజాలకు పూర్తి పవర్ (అధికారం) ఉంది, కానీ భుజాలే కానీ తల కాదు. అందరు హ్యాండిల్స్ కదా కానీ ఎలా హ్యాండిల్ చేయాలి, మరియు బాప్‌దాదాకి కుడిభుజంగా అవ్వాలి అనేది తెలుసుకునేటందుకు వచ్చారు. ఈ గ్రూప్‌లో ఒకొక్కరు అద్భుతం చేసి చూపించగలరు. సర్వీస్‌ను సఫలతా రూపంలోకి తీసుకువస్తారు. సేవలో సఫలతను తీసుకురావడానికి రెండు విషయాలు ధ్యాసలో ఉంచుకోవాలి. అన్ని విషయాలలో సహయోగులే కానీ సర్వీస్‌లో సఫలత రావడానికి నిమిత్తంగా విశేషంగా ఈ గ్రూప్ ఉంది. దీనికొరకు రెండు విషయాలు స్మృతిలో ఉంచుకోవాలి. 1.లక్ష్యం పూర్తిగా ఉండాలి. 2. నషా కూడా పూర్తిగా ఉండాలి. నషా మరియు లక్ష్యం ఈ రెండు విషయాలు ఈ గ్రూప్‌లో విశేషంగా రావాలి. లక్ష్యం మంచిగా ఉంటే ఒక దెబ్బతో ఎవరినైనా మరజీవగా చేయవచ్చు. ఎవరికైతే గురి సరిగా ఉంటుందో వారు ఒక్క తుపాకీ గుండుతో లక్ష్యాన్ని చేదిస్తారు, గురి సరిగా చూడని వారు మూడు నాలుగు సార్లు ప్రయత్నించవలసి ఉంటుంది. అలాగే మీ స్థితి యొక్క గురి మరియు ఇతరుల సేవ చేసే గురి కూడా మంచిగా ఉంది వెనువెంట నషా కూడా సదా ఏకీరసంగా ఉంటే సేవలో ఎక్కువ సఫలత పొందవచ్చు. అప్పుడప్పుడు నషా దిగిపోతుంది. అప్పుడప్పుడు గురి తప్పిపోతుంది కానీ ఈ రెండు మంచిగా ఉండాలి. ఎవరిలో ఎంత నషా ఉంటుందో అంతగానే గురి మంచిగా చూడగలరు. సేవాధారి ఆత్మలే కానీ ఇప్పుడు సేవలో ఏ విశేషత తీసుకురావాలి? ఎవరి యొక్క ఒక్క సెకను మరియు ఒక్క సంకల్పం కూడా సేవ లేకుండా ఉండదో వారిని సేవాధారులు అంటారు. ప్రతి సెకను సేవ కోసం ఉండాలి. స్వ సేవ అయినా లేక ఇతరుల సేవ అయినా కానీ సేవాధారి అంటే సమయం మరియు సంకల్పం సేవ లేకుండా పోకూడదు. 3. ఆజ్ఞాకారి అంటే ఆజ్ఞపై నడవాలి. ముఖ్య ఆజ్ఞ - నిరంతరం స్మృతిలో ఉండండి. ఒకవేళ ఈ ఆజ్ఞపై నడవకపోతే ఏమంటారు? ఎంతెంత ఈ ఆజ్ఞను ప్రత్యక్షంలోకి


Created by Universal Document Converter

తీసుకువస్తారో అంతగానే ప్రత్యక్షఫలం లభిస్తుంది. 4. పురుషార్థంలో నడుస్తున్నప్పుడు సంపూర్ణంగా అవ్వటంలో ఏది విఘ్నం వేస్తుంది? ముఖ్య విఘ్నం - వ్యర్థ సంకల్పాల రూపంలో చూశారు. ఈ విఘ్నం నుండి రక్షించుకోవడానికి ఏమి చేయాలి? 1. ఎప్పుడూ అంతరంగికంగా మరియు బాహ్యంగా విశ్రాంతి (రెస్ట్) తీసుకోకండి. ఒకవేళ విశ్రాంతిలో లేకపోతే వ్యర్థం (వేస్ట్) ఉండదు మరియు 2. మిమ్మల్ని మీరు సదా అతిథిగా (గెస్ట్) భావించండి. అతిథి అయ్యి మరియు విశ్రాంతి లేకుండా ఉంటే వ్యర్థం ఉండదు. సమయం, సంకల్పం అన్నింటిలో ఈ రెండు విషయాలు ఉండాలి. ఇది సహజ పద్ధతి. మంచిది. సమాప్తి రోజున అందరి మస్తకం యొక్క బల్బ్ ఎంత శక్తివంతంగా ఉందో చూస్తాను మరియు శక్తిశాలిగా ఉంటే ఆ శక్తి ముందు మాయ రావటానికి సాహసించలేదు. బల్బ్‌కి ఎంత శక్తి ఉంటుందో అంత ఎవరూ ఎదుర్కోలేరు. అలాంటి శక్తిశాలిస్థితి చూస్తాను. సేవాధారి అయ్యారు, ఇప్పుడు శక్తిశాలి అవ్వండి. సంతోషంగా ఉండండి కానీ యదార్థంగా అవ్వండి. ఈ గ్రూప్ యొక్క విశేష ముద్ర ఏమిటి? యదార్థత. ఏ విషయంలో అయినా సదా యదార్థంగా అవ్వాలి. మనసా, వాచా, కర్మణా మూడింటిలో యదార్థంగా ఉండాలి. మంచిది.

## స్మృతియాత్ర యొక్క సంపూర్ణస్థితి......26-1-70

బాప్‌దాదా కూడా ఇక్కడ కూర్చున్నారు మరియు మీరు కూడా కూర్చున్నారు కానీ బాప్‌దాదా మరియు మీలో తేడా ఏమిటి? మొదట్లో సాకార రూపంలో కూడా ఇక్కడ కూర్చునేవారు కానీ ఇప్పుడు కూర్చుంటున్నప్పుడు ఏమి అనుభవం అవుతుంది. సాకారంలో బాబా అద్దెకు తీసుకొని వచ్చాను అని భావించేవారు. అలాగే ఇప్పుడు కూడా అనుభవం అవుతుందా! ఇప్పుడు అతిథి అయ్యి వస్తున్నారు. మీరందరూ మిమ్మల్ని మీరు అతిథిగా భావిస్తున్నారా! కానీ మీరు భావించటంలో మరియు బాబా భావించటంలో తేడా ఉంది. ఎవరైతే వస్తూ, పోతూ ఉంటారో వారిని అతిథి అంటారు. ఇప్పుడు వచ్చింది మరలా వెళ్ళిపోవడానికి, అది బుద్ధి యోగం యొక్క అనుభవం. ఇది ప్రత్యక్ష అనుభవం. రెండవది - శరీరంలోకి ప్రవేశించి కర్తవ్యం ఎలా చేయాలో ఆ అనుభవం బాబా సమానంగా ఉండాలి. రోజురోజుకీ పిల్లలైన మీ స్థితి ఎంతో కొంత సమానస్థితి అవుతూ ఉంటుంది. మీరు కూడా ఇలా అనుభవం చేసుకుంటారు. నిజంగా అద్దెకు తీసుకున్నదిగా అనుభవం అవుతుంది. కర్తవ్యం కోసం అతిథులం. 1.ఎప్పటి వరకూ మిమ్మల్ని మీరు అతిథిగా భావించరో అంత వరకూ అతీతస్థితి రాదు. ఎవరైతే ఎంత అతీతస్థితిలో ఉంటారో వారి స్థితిలో ఏ విశేషత ఉంటుంది? వారి మాటలో, నడవడికలో ఉపరామ్ (అతీత) స్థితి ఇతరులకు అనుభవం అవుతుంది. ఎంతెంత స్థితి ఉన్నతం అవుతూ ఉంటుందో అంతంత ఉపరామ్‌స్థితి వస్తుంది. శరీరంలో ఉంటూ కూడా ఈ ఉపరామ్‌స్థితికి చేరుకోవాలి. పూర్తిగా దేహం మరియు ఆత్మ రెండూ వేరుగా అనుభవం అవ్వాలి. దానినే స్మృతి యాత్ర యొక్క సంపూర్ణస్థితి అని అంటారు లేదా యోగం యొక్క ప్రత్యక్ష సిద్ధి అని అంటారు. మాట్లాడుతూ, మాట్లాడుతూ అతీతస్థితి ఆకర్షించాలి. మాటలు వింటూ కూడా విననట్లుగా ఉండాలి. ఇలాంటి అనుభవం ఇతరులకి కూడా జరగాలి. ఈవిధమైన స్థితిని కర్మాతీత స్థితి అంటారు. కర్మాతీతం అంటే దేహ బంధన నుంచి కూడా ముక్తి అవ్వాలి, కర్మ చేస్తున్నారు. కానీ ఆ కర్మలఖాతా


Created by Universal Document Converter

తయారు కాకూడదు. ఎలాగైతే అతీతంగా ఉంటే ఏ తగుల్పాటు ఉండదో అలాగే కర్మచేసేవారు వేరు మరియు కర్మ వేరు ఇలాంటి అనుభవం రోజురోజుకి అవుతూ ఉంటుంది. ఈ స్థితిలో ఎక్కువ బుద్ధి ఉపయోగించవలసిన అవసరం లేదు. సంకల్పం రాగానే ఏది జరగాలో అదే జరుగుతుంది. ఈ స్థితిలోకి అందరికీ వస్తుంది. మూలవతనం వెళ్ళేముందు (వయా) సూక్ష్మవతనం వెళ్తారు. అక్కడ అందరు వచ్చి కలుసుకోవాలి మరలా మీ ఇంటికి వెళ్ళి తర్వాత మీ రాజ్యంలోకి వస్తారు. ఎలా అయితే సాకార లోకంలో మేళా జరుగుతుందో అలాగే సూక్ష్మవతనంలో కూడా ఉంటుంది. ఆ ఫరిస్తాల మేళా సమీపంగా ఉంది. ఫరిస్తాలు పరస్పరం కలుసుకుంటాయి, ఆత్మలు, ఆత్మలతో మాట్లాడుతున్నాయి అని కథలు చెప్పారు కదా! ఏవైతే కథలు ఉన్నాయో అవి ప్రత్యక్షంలో అనుభవం అవుతాయి. ఆ మేళా రోజుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు సేవకి నిమిత్తం అయ్యాము. అన్ని మర్చిపోయి కూర్చున్నారు. ఆ అవ్యక్తస్థితిలో మనస్సు మరియు వ్యక్త దేశంలో తనువు ఉన్నట్లు అనుభవం అవుతుందా? మంచిది.

మిమ్మల్ని మీరు ఎక్కడ నివసించేవారిగా భావిస్తున్నారు? పరంధామనివాసిగా భావిస్తున్నారా? ఇది ఎంత సమయం స్మృతి ఉంటుంది? ఈ ఒక విషయాన్నే స్మృతి ఉంచుకోండి - మేము పరంధామనివాసి ఆత్మలం, ఈ వ్యక్తదేశంలో ఈశ్వరీయ కర్తవ్యం చేయడానికి నిమిత్తమాత్రంగా వచ్చాము. మధువవానికి వచ్చి విశేషంగా ఏ గుణం తీసుకున్నారు? మధువనం యొక్క విశేషగుణం - మధురత, మధు అంటే మధురత, స్నేహీ, ఎంత స్నేహి అవుతారో అంత బేహద్‌వైరాగిగా అవుతారు. ఇది మధువనం యొక్క అర్థం. అతి స్నేహీ అవ్వాలి మరియు అంతగానే బేహద్ వైరాగ్యవృత్తి ఉండాలి. మధువనం యొక్క విశేష గుణాలను జీవితంలో ధారణ చేస్తే సహజంగానే సంపూర్ణం అవుతారు. ఇప్పుడు ఆత్మిక టీచర్ మొదటి నెంబర్ టీచర్‌గా అవుతారు. ఎందుకంటే మీ ధారణ ఎలా ఉంటే అలా ఇతరులకి అనుభవం చేయించగలరు. ఈ రెండు గుణాలు మీలో ధారణ చేయాలి. మధువన పరిధి నుండి బయటికి వెళ్ళేముందు మీలో వీటిని పూర్తిగా నింపుకుని వెళ్ళండి. 1. స్నేహం ద్వారా 2. బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా ఏ పరిస్థితులనైనా సహజంగా ఎదుర్కోగలరు. సఫలతా సితారగా అవ్వడానికి ఈ రెండు ముఖ్య గుణాలను మధువనం యొక్క బహుమతిగా తీసుకువెళ్ళాలి. ఎక్కడికైనా వెళ్తే అక్కడికి వెళ్ళగానే ఇక్కడ విశేష వస్తువులు ఏమిటి అని అడుగుతారు కదా! ఆ ప్రసిద్ధ విశేష వస్తువుని తప్పకుండా వెంట తీసుకువెళ్తారు. అలాగే ఇక్కడ మధువనం యొక్క రెండు విశేష గుణాలను మీ వెంట తీసుకెళ్ళాలి. మధురత అనే సూక్ష్మ తేనెను తీసుకుని వెళ్ళాలి. తర్వాత సఫలతయే సఫలత లభిస్తుంది. అసఫలత మీ జీవితం నుండి తొలగిపోతుంది. మీ మస్తకంలో సఫలతా సితార మెరుస్తూ కనిపిస్తుంది. మీరు సఫలతాసితారలా లేక పురుషార్థి సితారలా? ఏమని భావిస్తున్నారా? సఫలతా సితారాలేనా? ఎటువంటి లక్ష్యం ఉంటుందో అటువంటి లక్షణాలు ఉంటాయి. ఇప్పటివరకూ కూడా మేము పురుషార్థులం అని భావిస్తే దానివలన చిన్న చిన్న పొరపాట్లలో మిమ్మల్ని మీరు క్షమించుకుంటున్నారు. మేము ఇంకా పురుషార్థులం కదా అని అనుకుంటున్నారు. అందువలన ఇప్పుడు పురుషార్థీలుగా కాదు సఫలతా స్వరూపులుగా అవ్వాలి. ఎంత వరకు పురుషార్థంలో ఉంటారు? ఎప్పుడైతే స్వయం సఫలతాస్వరూపంగా అవుతారో అప్పుడు ఇతరాత్మలకి కూడా సఫలతకు మార్గం చెప్పగలరు. ఒకవేళ స్వయమే అంతిమం వరకూ పురుషార్థిగా నడిస్తే సంగమయుగం యొక్క ప్రాలబ్ధాన్ని ప్రత్యక్షరూపంలో ప్రాప్తించుకోలేరు.


Created by Universal Document Converter

ఈ జీవితంలో పురుషార్థిగానే ఉంటారా? ఈ సంగమయుగం యొక్క ప్రాలబ్ధం ప్రత్యక్ష రూపంలో పొందరా? సంగమయుగంలో పురుషార్థం యొక్క ఫలం ఏమిటి? (సఫలత) 2. సఫలతా స్వరూపం నిశ్చయం చేసుకోవటం ద్వారా సఫలత లభిస్తుంది. నేనే సఫలతా సితారను అని భావిస్తే అసఫలత ఎలా వస్తుంది? సర్వశక్తివంతుని సంతానం ఏ కార్యంలో అసఫలులు అవ్వరు. మీ మస్తకంలో విజయీ సితార చూస్తున్నారా లేక చూస్తారా? విజయం అయితే నిశ్చితమే కదా. విజయం అంటే సఫలత, ఇప్పుడు సమయం మారుతూ ఉంది. సమయం మారినప్పుడు పురుషార్థం కూడా మార్చుకోవాలి కదా. ఇప్పుడు బాబా సఫలతా రూపం చూపిస్తున్నారు అందువలన పిల్లలు కూడా వ్యక్త దేహంలో ఉంటూ సఫలతా రూపం చూపించలేరా? సదా మిమ్మల్ని మీరు సఫలతా మూర్తిగా భావించండి నిశ్చయాన్ని విజయం అంటారు. ఎటువంటి విశ్వాసం ఉంచుకుంటారో అటువంటి కర్మయే జరుగుతుంది. నిశ్చయంలో లోపం ఉంటే కర్మలో కూడా లోపం వచ్చేస్తుంది. స్మృతి శక్తిశాలిగా ఉంటే స్థితి మరియు కర్మ కూడా శక్తివంతంగా ఉంటాయి. అందువలన ఎప్పుడూ కూడా మీ స్మృతిని బలహీనం చేసుకోకూడదు. శక్తిదళం లేదా పాండవులు ఎప్పుడైనా అసఫలులు అవుతారా? పాండవులు ఏమి చేశారో కల్పపూర్వపు విషయాలు జ్ఞాపకం ఉన్నాయా? విజయీగా అయ్యారు కదా! అందువలన ఇప్పుడు మీ స్మృతిని శ్రేష్ఠంగా చేసుకోండి. ఇప్పుడు సంగమయుగంలో విజయీ తిలకం లభిస్తుంది. తర్వాత ఈ విజయీతిలకం ద్వారా రాజ్య తిలకం లభిస్తుంది, ఈ విజయీ తిలకాన్ని ఎవరూ తొలగించలేరు. అటువంటి నిశ్చయం ఉందా? విజయీరత్నాలకి ప్రతి విషయంలో విజయమే విజయం లభిస్తుంది. వారికి ఓటమి ఉండదు. అనేక జన్మలు నుంచి ఓడిపోతూ వచ్చారు. ఇప్పుడు వచ్చి విజయీ అయిన తర్వాత ఓటమి ఎందుకు? "విజయం మాదే" ఇలా ఒకే బలం, ఒకే నమ్మకం ఉండాలి. ఒకవేళ ఎవరైనా ఈ మార్గంలో నడవలేకపోతే పెళ్ళి చేయవలసే ఉంటుంది. వారి బాధ్యత కూడా మీ నుండి తొలగించుకోవాలి. విధి లేక చేయవలసి వచ్చినా సాక్షి అయ్యి చేయాలి. అప్పుడు అది కర్తవ్యం నిలుపుకోవటం అయ్యింది కానీ ఇష్టంతో కాదు. కర్తవ్యం నిలుపుకుంటున్నారు. 1. ఇష్టంతో చేయటం. 2. నిమిత్తమాత్రంగా కర్తవ్యం నిలుపుకోవటం. ఆత్మలందరు ఒకే సమయంలో ఈ జన్మ సిద్ధఅధికారం తీసుకునే పాత్ర లేదు. పరిచయం తప్పకుండా లభిస్తుంది. గ్రహిస్తారు కానీ కొంతమందికి ఇప్పుడు, కొంతమందికి వెనుక పాత్ర ఉంటుంది. బీజాలలో కూడా కొన్ని వెంటనే ఫలం ఇస్తాయి, కొన్ని ఆలశ్యంగా ఇస్తాయి. అలాగే ఇక్కడ కూడా ప్రతి ఒక్కరికీ తమ సమయానుసారంగా పాత్ర ఉంటుంది. కర్తవ్యంగా భావించి చేస్తే మాయ ప్రభావం అంటుకోదు. లేకపోతే వాయుమండలం యొక్క ప్రభావం పడవచ్చు. అందువలన కర్తవ్యంగా భావించి చేయాలి. ఫర్జ్ (కర్తవ్యం) మరియు మర్జ్ (నిమగ్నం అయిపోవటం)లో కేవలం ఒక్క అక్షరమే తేడా. బిందు రూపంగా అవ్వటం లేని కారణంగా కర్తవ్యంలో కూడా లీనమైపోతున్నారు. సహయోగులకి సహాయం సదా లభిస్తుంది. బాబా యొక్క సహాయం ప్రతీ కార్యంలో ఎలా లభిస్తుందో అనుభవం అవుతుందా? ఒకరికొకరి విశేషత చూసి ఒకరికొకరు ముందు ఉంచుకోవాలి. ఎవరినైనా ముందు ఉంచటం కూడామీరు ముందుకు వెళ్ళటం. శివజయంతికి సేవ సహజంగా జరుగుతుంది. ఎంత ధైర్యం ఉంటే అంత సేవ చేయండి. ఎందుకంటే ముమ్ముందు సేవకి అవకాశం కూడా తక్కువ లభించే సమయం రానున్నది. అందువలన ఎంత చేయగలిగితే అంత చేయండి. పొరపాట్లు ఎందుకు జరుగుతాయి. దాని


Created by Universal Document Converter

లోతులకి వెళ్ళండి ఈ పొరపాటు ఎందుకు జరిగింది అని అంతర్ముఖులుగా అయ్యి ఆలోచించాలి. ఇది మాయ యొక్క రూపం నేను రచయిత అయిన బాబా సంతానాన్ని ఇలా మీతో మీరు మాట్లాడండి, వాటిని తొలగించుకుని వృద్ధి అవ్వటానికి ప్రయత్నం చేయండి. ఎక్కడికైనా వెళ్ళినప్పుడు మీ స్మృతిచిహ్నం ఏదో ఒకటి ఇస్తారు మరియు ఏదో ఒకటి తీసుకువెళ్తారు. మధువనంలో విశేషంగా ఏ స్మృతిచిహ్నం ఇచ్చారు? ప్రతి ఆత్మకి ఈ ఈశ్వరీయ స్నేహం మరియు సహయోగం యొక్క స్మృతిచిహ్నం ఇవ్వాలి ఎంత ఒకరికొకరు స్నేహి సహయోగి అవుతారో అంతగానే మాయా విఘ్నాలు తొలగటంలో సహయోగం లభిస్తుంది. సహయోగం ఇవ్వటం అంటే సహయోగం తీసుకోవటం.

పరివారంలో ఆత్మిక స్నేహం ఇవ్వాలి. మరియు మాయ పైన విజయం పొందే సహయోగం తీసుకోవాలి. ఇలా ఇచ్చి పుచ్చుకునే లెక్క మంచిగా ఉండాలి. ఈ సంగమయుగంలోనే అనేక జన్మల సంబంధాలను జోడించుకోవాలి. స్నేహమే సంబంధం జోడించుకోవటానికి సాధనం. బట్టలు కుట్టడానికి సాధనం - దారం. అలాగే భవిష్య సంబంధం జోడించుకోవడానికి ఆధారం - స్నేహం అనే దారము. ఇక్కడ జోడిస్తే అక్కడ మంచి సంబంధం లభిస్తుంది. జోడించే సమయం మరియు స్థానం ఇదే. ఎప్పుడైతే అనేకుల స్నేహం సమాప్తి అయిపోతుందో అప్పుడు ఈశ్వరీయ స్నేహం జోడించబడుతుంది. కనుక ఇప్పుడు అనేకుల స్నేహం సమాప్తి చేసి ఒకే స్నేహం జోడించాలి. అనేకుల స్నేహం అలజడి చేసేదిగా ఉంటుంది మరియు ఒకే స్నేహం సదాకాలికంగా పరిపక్వంగా చేస్తుంది. అనేక వైపుల నుంచి త్రెంచాలి మరియు ఒకే వైపు జోడించాలి. త్రెంచకుండా జోడించలేరు. ఇప్పుడు లోటుని కూడా నింపుకోవచ్చు. తర్వాత నింపుకునే సమయం కూడా సమాప్తి అయిపోతుంది. ఇలా భావించి ప్రతి అడుగు ముందుకు చేయాలి. అందరు తీవ్రపురుషార్థులా లేక పురుషార్థులా?

3. తీవ్రపురుషార్థులకు మనస్సులో, సంకల్పంలో కూడా ఓటమి ఉండదు. ఈవిధమైన స్థితి తయారుచేసుకోవాలి. సంకల్పంలో కూడా మాయ ఓడించకూడదు. వీరినే తీవ్రపురుషార్థి అంటారు. వారు మనస్సుని శుద్ధసంకల్పాలలో ముందుగానే బిజీగా ఉంచుతారు కనుక ఇతర ఏ సంకల్పాలు రావు. పూర్తిగా నిండిపోతే ఒక బిందువు కూడా పట్టదు. క్రిందికి కారిపోతాయి. కనుక మనస్సులో వ్యర్థసంకల్పాలు కూడా రావడానికి కూడా స్థానం ఉండకూడదు. ఇంతగా మిమ్మల్ని మీరు బిజీగా చేసుకోండి. మనస్సుని బిజీగా చేసుకునే పద్ధతి ఏదైతే లభిస్తుందో దానిని మీరు పూర్తిగా ప్రయోగించటం లేదు. అందువలన వ్యర్థ సంకల్పాలు వచ్చేస్తున్నాయి. ఒకవైపు బిజీగా ఉంచడం ద్వారా రెండవవైపు స్వతహాగానే తొలగిపోతుంది. మననం చేయడానికి చాలా ఖజానా లభించింది. దీనిలో మనస్సుని బిజీగా ఉంచాలి.

సమయం యొక్క వేగం తీవ్రంగా ఉందా లేక మీ పురుషార్థం యొక్క వేగం తీవ్రంగా ఉందా? సమయం వేగంగా నడుస్తూ, మీ పురుషార్థం యొక్క వేగం తక్కువగా ఉంటే ఫలితం ఏమి వస్తుంది? సమయం ముందు వెళ్ళిపోతుంది. పురుషార్థి ఆగిపోతారు. సమయం అనే బండి వెళ్ళిపోతుంది, ప్రయాణం చేయవలసినవారు ఉండిపోతారు. జరిగిపోయిందేదో జరిగిపోయింది - ఇది సమయం యొక్క వేగం. జరిగిపోయిన విషయాన్ని సమయం మరలా రిపీట్ చేస్తుందా? పురుషార్థంలో ఏవైతే లోపాలు ఉన్నాయో వాటిలో జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి ఇక ముందు ప్రతి సెకను ఉన్నతిని తీసుకురండి. సమయంతో


Created by Universal Document Converter

సమానంగా స్వయం నడుస్తున్నారా? సమయం అయితే మీ రచన. రచనలో ఈ గుణం ఉంది అంటే రచయితలో కూడా ఉండాలి కదా! డ్రామా రచన అయితే మీరు రచయిత యొక్క పిల్లలు కదా మరి రచన కంటే బలహీనంగా ఎందుకు ఉన్నారు? అందువలన కేవలం ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి - డ్రామాలో ప్రతి సెకను లేదా ఏ రూపంలోనైనా జరిగిపోయిన విషయం మరలా జరగదు. అది మరలా 5000 సంవత్సరాల తర్వాతే జరుగుతుంది. అలాగే 4. బలహీనతలను కూడా మాటిమాటికి ఎందుకు పునరావృత్తం చేస్తున్నారు? బలహీనతలు ఇలా పునరావృత్తం కాకపోతే పురుషార్థం తీవ్రం అవుతుంది. బలహీనతలు తొలగిపోయినప్పుడు వాటి స్థానంలో శక్తి నిండుతుంది. బలహీనతలు పునరావృత్తం అవుతూ ఉంటే శక్తి నిండదు. అందువలన జరిగిపోయిందేదో జరిగిపోయింది. జరిగిపోయిన బలహీన విషయాలు తిరిగి సంకల్పంలో కూడా రాకూడదు. ఒకవేళ సంకల్పంలో వస్తే అది మాట మరియు కర్మలోకి వచ్చేస్తుంది. సంకల్పంలోనే సమాప్తి చేసేస్తే వాణీ, కర్మలోకి రాదు. అప్పుడు మనసా, వాచా, కర్మణా మూడు శక్తిశాలిగా అయిపోతాయి. చెడు వస్తువులను వెంటనే పడేస్తారు కదా! మంచి వస్తువులను ఉపయోగిస్తారు అలాగే చెడు విషయాలను పడేయండి. అప్పుడు సమయం పురుషార్థం కంటే వేగంగా వెళ్ళదు. అప్పుడు సమయం కోసం మీరు ఎదురు చూస్తూ ఉంటారు. మేము తయారయ్యి ఉన్నాము సమయం వస్తే వెళ్దామని. తయారుకాకపోతే సమయం కొంచెం మా కోసం ఆగితే బావుండును అనే సంకల్పం వస్తుంది.

5. బంధనాలలో ఉండేవారికి యోగం ఎక్కువ ఉంటుంది. ఎందుకంటే ఏ విషయం గురించి అయినా ఎవరైనా ఆపితే బుద్ధి తప్పకుండా అంటే వెళ్ళిపోతుంది. వారు ఇంట్లో కూర్చుని ఉండగానే చరిత్రను అనుభవం చేసుకుంటారు. కానీ దీనికోసం అటువంటి సంలగ్నత కావాలి. ఎప్పుడైతే ఇటువంటి సంలగ్నత ఉంటుందో అప్పుడు బంధనాలు త్రెగిపోతాయి. ఒక్కని స్మృతియే అనేక బంధనాలను త్రెంచేది. ఒకరితో జోడించాలి అనేకుల నుంచి త్రెంచాలి. ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు. ఇటువంటి స్థితి తయారైతే బంధనాలన్నీ సమాప్తి అయిపోతాయి. ఎంతెంత తెగిపోని స్నేహం ఉంటుందో అంతంత తెగిపోని సహాయం లభిస్తుంది. సహయోగం లభించడం లేదంటే స్నేహంలో లోపం ఉన్నట్లే. తెగిపోని స్నేహం ఉంచుకుని తెగిపోని సహాయం పొందాలి. కల్పపూర్వపు అధికారాన్ని తిరిగి తీసుకోవడానికి వచ్చాము అని భావిస్తున్నారా? మేమే కల్పపూర్వంలోని వాళ్ళం అనే స్మృతి ఉవస్తుందా? ఇప్పుడు కూడా ఉన్నాము. మరలా అవుతాం, ప్రతి ఒక్కరు నిమిత్తం అవుతాము అనే నషా ఎవరికైతే ఉంటుందో వారి ముఖంలో సంతోషం మరియు జ్యోతిరూపం కనిపిస్తుంది. వారి ముఖంలో అలౌకిక, అవ్యక్త మెరుపు కనిపిస్తుంది. వారి నయనాలలో, ముఖంలో సదా సంతోషమే సంతోషం కనిపిస్తుంది. వారిని చూసిన వారు కూడా తమ దు:ఖాన్ని మర్చిపోతారు. ఎవరైనా దు:ఖీ ఆత్మగా ఉంటే తమ దు:ఖాన్ని పోగొట్టుకుని సంతోషం కోసం అనేక సాధనాలను తయారు చేసుకుంటారు. అందువలన దర్పణంలో మిమ్మల్ని మీరు చూసుకోండి. మీ ముఖం ద్వారా కూడా సేవ జరగాలి. మనం మాట్లాడకుండానే ముఖం సేవ చేయాలి. ఈరోజుల్లో ప్రపంచం వారు కూడా తమ ముఖాన్నే అలంకరించుకుంటున్నారు కదా! అలాగే మీ ముఖం కూడా ఇలా అలంకరించుకున్నట్లు అందరికీ కనిపించాలి. 6.సర్వశక్తివంతుడైన బాబా యొక్క పిల్లలకు శక్తి రాకపోవటం అనేది ఎలా జరుగుతుంది! జరుగుతుందంటే తప్పక బుద్ధి లైన్‌లో లోపం ఉన్నట్లే. ఆ లైన్ జోడించడానికి ఏవైతే యుక్తులు

Created by Universal Document Converter

లభిస్తున్నాయో వాటిని అభ్యాసంలోకి తీసుకురండి. త్రెంచకుండా జోడిస్తున్నారు అందువలన పూర్తిగా జోడించబడటం లేదు. కొద్ది సమయం జోడించబడుతుంది మరలా త్రెగిపోతుంది. అందువలన అనేక వైపుల నుంచి త్రెంచి ఒకేవైపు జోడించాలి. దీనికోసం సాంగత్యం మరియు ధ్యాస అవసరం. ప్రతి సంకల్పం, అడుగు కూడా ఆలోచించి వేయండి. మా యొక్క ఈ సంకల్పం యదార్ధంగా ఉందా, లేదా అని. ఇంత ధ్యాస సంకల్పంపై ఉన్నప్పుడే వాణీ, కర్మ కూడా మంచిగా ఉంటాయి. సంకల్పం మరియు సమయం రెండూ సంగమయుగం యొక్క విశేష ఖజానాలు. వీటి ద్వారా చాలా సంపాదన చేసుకోగలరు. ఎలా అయితే స్థూలధనాన్ని ఆలోచించి అర్ధం చేసుకుని ఉపయోగిస్తారు కదా! ఒక పైసా కూడా వ్యర్ధంగా పోదు. అలాగే ఈ సంగమయుగం యొక్క సమయం, సంకల్పం వ్యర్ధంగా పోకూడదు. సంకల్పం శక్తిశాలిగా ఉంటే మీ సంకల్పం ఆధారంగా సత్యయుగీ సృష్టిని తీసుకురాగలరు. మీ సంకల్పాలు బలహీనంగా ఉంటే మీ కోసం త్రేతాయుగీ సృష్టిని తీసుకువస్తారు. ఈ ఖజానా మొత్తం కల్పంలో మరెప్పుడు లభించదు. కష్టంతో ఒకేసారి లభించే వస్తువుకి ఎంత విలువ ఉంచుకోవాలి? ఇప్పుడు తయారైనవారే తయారవుతారు తర్వాత ఇక తయారైనవారిని చూస్తూ ఉండవలసి వస్తుంది. అప్పుడు తయారుచేసుకోలేరు. ఇప్పుడు తయారు చేసుకోగలరు. ఇప్పుడు దాని కోసం ఇంకా కొంచెం సమయం ఉంది. ఇతరులకి చెప్తారు కదా! చాలా సమయం వెళ్ళిపోయింది, కొంచెం మిగిలి ఉంది అని. కానీ అది మీ కోసం ఉపయోగిస్తున్నారా! సమయం కొద్దిగానే ఉంది కానీ పని చాలా చేయాలి. మీకు మీరు ధృఢ ప్రతిజ్ఞ చేసుకోండి – ఈరోజు నుండి ఈ విషయాలు ఇక ఉండవు అని. ఈ సంస్కారాలను మరలా మీలో ప్రత్యక్షం కానివ్వకూడదు. ఈ వ్యర్థ సంకల్పాలను ఎప్పుడు ఉత్పన్నం కానివ్వకూడదు. ఈవిధమైన ధృఢప్రతిజ్ఞ చేసినప్పుడే ప్రత్యక్షఫలం లభిస్తుంది. ఇప్పుడు రోజులు మారిపోతూ ఉన్నాయి. కనుక స్వయాన్ని కూడా మార్చుకోవాలి. ఇప్పుడు బలహీన పురుషార్ధం యొక్క రోజులు మర్చిపోయాయి. ఇప్పుడు తీవ్రపురుషార్ధం చేసే సమయం. తీవ్ర పురుషార్ధం చేసే సమయంలో ఎవరైనా బలహీన పురుషార్ధం చేస్తే ఏమంటారు! అందువలన ఇప్పుడు తెలివిలోకి రండి. మాటిమాటికి మూర్ఛితులుగా కావద్దు. సంజీవని మూలికను వెంట ఉంచుకుని సదా తెలివిలో ఉండండి. అప్పుడు ఇక చేస్తాము, అయిపోతుంది, చూస్తాము .... ఇలాంటి మాటలు మాట్లాడకూడదు. అటువంటి విషయాలు చాలా సమయం నుండి విన్నారు. అలాగే బాబా!! చేసి చూపిస్తాము అనే మాట బాప్‌దాదా ఇప్పుడు వినాలనుకుంటున్నారు. మీ నడవడికలో అలౌకికత తీసుకువచ్చినప్పుడు ఆ అలౌకిక నడవడికకు లౌకికసంబంధీకులు కూడా స్వయం ఆకర్షితం అవుతారు. లౌకిక సంబంధీకులపై మాట ప్రభావం చూపదు. నడవడికకి ఆకర్షితం అవుతారు. ఇప్పుడు చాలా వేగంతో నడవాలి. అందరి ముందు ఉదాహరణగా కనిపించే విధంగా మారి చూపించండి. ఇప్పుడు ఒక సెకను కూడా పోగొట్టుకోకూడదు. పరిశీలన చేసుకోండి. ఇప్పుడు సమయం చాలా తక్కువగా ఉంది. సమయం కూడా బేహద్ వైరాగ్యవృత్తిని ఉత్పన్నం చేస్తుంది. కానీ సమయం కంటే ముందు శ్రమతో మీరు ఏదైతే చేస్తారో దానికి ఎక్కువ ఫలం లభిస్తుంది. ఎవరైతే స్వయం చేయలేరో వారికి సమయం సహాయం చేస్తుంది. కానీ వారు సమయానికి బలిహారం అవుతారు కానీ స్వయం అవ్వరు. ఎన్నిసార్లు బాప్‌దాదాని కలుసుకున్నారు? అనేకసార్లు ఈ జన్మసిద్ధ అధికారం లభించింది అనే స్మృతి ఉందా! ఎంత ఉన్నతమైన అధికారం. ఎవరు ఎంత ప్రయత్నించినా పొందలేనిది మీరు సహజంగా


Created by Universal Document Converter

పొందుతున్నారు ఈ అనుభవం ఉందా? సమయం ఎంత మిగిలి ఉంది మరియు ఏమి పురుషార్థం చేశాము అని రెండింటిని పరిశీలన చేసుకుంటున్నారా? సమయం తక్కువగా ఉంది, పురుషార్థం చాలా చేయాలి. విద్యార్థులు ఎప్పుడైనా చివరి సమయంలో వచ్చి హాజరవుతారా? వారు కొద్ది సమయంలో ఎంత శ్రమ చేస్తారు! సమయం ఎంత వేగంగా వెళ్తుందో అంత వేగంగా పురుషార్థం ఉందా? ఎప్పుడో అనే మాటని తొలగించాలి. తీవ్రపురుషార్థులు ఎప్పుడో అనే మాట అనరు, ఇప్పుడే అంటారు. ఇప్పటి నుండి చేస్తాము అంటారు. ఈ సంగమయుగం యొక్క ఒక సెకను కూడా ఎంత విలువైనది! ఒక సెకను అయినా వ్యర్థంగా వెళ్తే ఎంత సమయం వ్యర్థం అవుతుంది! కల్పమంతటి యొక్క అదృష్టాన్ని తయారు చేసుకునేది ఈ కొద్ది సమయంలోనే. ఒక సెకను కోటానుకోట్ల సంపాదన కూడా చేయిస్తుంది మరియు ఒక సెకను కోటానుకోట్ల సంపాదన కూడా పోగొడుతుంది. ఇలా సమయాన్ని పరిశీలన చేసుకుని అడుగులను వేగంగా వేయండి. సమస్యలైతే వస్తూనే ఉంటాయి. 7. స్థితి ఎంత శక్తిశాలిగా ఉండాలంటే మన స్థితి ద్వారా పరిస్థితులు కూడా మారిపోవాలి. పరిస్థితుల ఆధారంగా స్థితి ఉండకూడదు. స్థితి పరిస్థితిని మార్చగలదు. ఎందుకంటే సర్వశక్తివంతుని సంతానం కనుక ఈశ్వరీయ శక్తి పరిస్థితులను మార్చలేదా? రచయిత యొక్క పిల్లలు రచనని మార్చలేరా? రచన శక్తిశాలిగా ఉంటుందా లేక రచయిత శక్తిశాలి ఉంటారా? రచయిత యొక్క పిల్లలు కనుక రచనకి ఎలా ఆధీనం అవుతారు? అధికారం ఉంచుకోవాలి కానీ ఆధీనం కాకూడదు. ఎంత అధికారిగా ఉంటారో అంత పరిస్థితులు కూడా మారిపోతాయి. ఒకవేళ వాటి వెనుక పడుతూ ఉంటే అవి ఇంకా ఎదుర్కొంటూ ఉంటాయి. పరిస్థితులు వెనుక పడటం అంటే ఎవరైనా తమ నీడను పట్టుకోవాలంటే పట్టుకోగలరా? ఇంకా ముందుకు వెళ్ళిపోతుంది కనుక వాటిని వదిలేయండి.

వాయుమండలాన్ని మార్చడం చాలా సహజం. ఇంత చిన్న అగరువత్తి, సువాసనను ఇచ్చే చిన్న వస్తువులు కూడా వాయుమంబడలాన్ని మార్చగలుగుతున్నప్పుడు జ్ఞానం యొక్క శక్తి ద్వారా వాయుమండలాన్ని మార్చలేరా? వాయుమండలాన్ని సదా శుద్ధంగా ఉంచాలి అనే ధ్యాస పెట్టుకోవాలి. ప్రజలు ఏమి మాట్లాడినా కానీ మీకు ఆ విషయంపై సంలగ్నత లేనప్పుడు ఆ విషయం వింటున్నట్లున్నా దానిని వినరు. శరీరం అక్కడే ఉంటుంది కానీ మనస్సు అక్కడ ఉండదు. ఇలా అనేకసార్లు జరుగుతూ ఉంటుంది. మనస్సు వేరేవైపు ఉంటుంది అక్కడ కూర్చున్నా కానీ కూర్చోనట్లే. తనువుతో కూర్చోవలసి వచ్చినా మనస్సు అక్కడ ఉండకూడదు. దీని కొరకు ధ్యాస ఉంచుకోవాలి. ఎప్పటి వరకు ధైర్యం చేసి అడుగు వేయరో అంతవరకు ముందు ఉన్నత గమ్యంగా అనిపిస్తుంది ఒకవేళ ధైర్యం చేసి పాదం పెడితే లిఫ్ట్‌లో వెళ్ళినట్లు వెంటనే చేరుకుంటారు. ధైర్యం పెట్టుకుంటే మెట్లు కూడా లిఫ్ట్ అయిపోతాయి. ధైర్యం అనే పాదం పెట్టండి చేయగలరు కానీ లోకమర్యాదల యొక్క త్యాగం మరియు ధైర్యం యొక్క ధారణ ఉండాలి. ఒకరికొకరి సహయోగం కూడా ఉన్నతమైన లిఫ్ట్ 8. పరిస్థితులు వస్తాయి కానీ మీ స్థితిని శక్తిశాలిగా ఉంచుకోవాలి. అప్పుడు ఎటువంటి సమయమో అటువంటి పద్ధతి కూడా టచ్ అవుతుంది. ఒకవేళ సమయానికి యుక్తి రావటంలేదు అంటే యోగబలం లేనట్లు భావించండి. యోగయుక్తంగా ఉంటే తప్పకుండా సహాయం కూడా లభిస్తుంది. యదార్థపురుషార్థుల యొక్క పురుషార్థంలో కూడా ఇంత పవర్ (శక్తి) ఉంటుంది. ఎక్కువ ఆలోచించవలసిన అవసరం కూడా ఉండదు. అనేకవైపుల తగుల్పాటు ఉన్నప్పుడే మాయ యొక్క అగ్ని కూడా అంటుకుంటుంది. కానీ తగుల్పాటు ఉండకూడదు.


Created by Universal Document Converter

కర్తవ్యం నిలుపుకోవాలి కానీ దానిపై తగుల్పాటు ఉండకూడదు. తప్పక ఇక బాధ్యత నిలుపుకోవలసి వస్తుంది అని భావించండి. ఇతరులకు ఉదాహరణగా ఉండే విధంగా శక్తిశాలి ఉండాలి. ఎవరైతే ఉదాహరణగా అవుతారో వారే పరీక్షలలో పాస్ అవుతారు. పరీక్షలలో పాస్ అవ్వాలంటే ఉదాహరణ అయ్యి చూపించండి. వీరిలో ఇంత నవీనత ఎలా వచ్చిందని మనల్ని చూసి ఇతరులకి ప్రేరణ రావాలి. అటువంటి సేవాధారిగా అవ్వాలి. ఎలాగైతే ఆదిలో సింధ్ హైదరాబాద్ నుండి శక్తులు వెళ్ళి వారి శక్తిని చూపించారో అలాగే ఇప్పుడు దక్షిణ హైదరాబాద్‌లో కూడా శక్తి చూపించాలి. ఆదిలో వచ్చిన శక్తులు ఇంతమంది శక్తులను తయారుచేశారు ఇప్పుడు మీరు సృష్టిని మార్చాలి, అంత ముందుకు వెళ్ళాలి. మేము శక్తులం ప్రపంచాన్ని మార్చి చూపిస్తాము అనే పాట ఉంది కదా! సృష్టిని ఎవరు మారుస్తారు? ఎవరైతే స్వయం మారతారో వారే సృష్టిని మారుస్తారు.

9. శక్తులను సింహంపై సవారీ చేస్తున్నట్లు చూపిస్తారు. ఏ సింహంపై? ఈ మాయ ఏదైతే సింహం రూపంలో వస్తుందో దానిని మనం ఆధీనం చేసుకుని స్వారీ చేయాలి అంటే ఆ మాయాశక్తిని సమాప్తి చేయాలి. ఈవిధంగా శక్తులను సింహంపై సవారీ చేస్తున్నట్లు చూపిస్తారు కదా వారు మీరే కదా! అవన్నీ మీ చిత్రాలే! ఈవిధమైన సింహంలాంటి శక్తులు ఎప్పుడూ మాయతో భయపడరు. మాయ వారిని చూసి భయపడుతుంది. ఇలా మాయను జయించేవారిగా అయ్యారు కదా! శక్తిగా కాకుండా బంధన త్రెగదు. స్మృతిశక్తి ఉండాలి. ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఈ సౌభాగ్యం కోట్లలో కొద్దిమందికే లభిస్తుంది. ఇలా మిమ్మల్ని మీరు ఇంత కోటానుకోట్ల భాగ్యశాలి ఆత్మలుగా భావిస్తున్నారా? శక్తిదళం చాలా అద్భుతం చేయగలదు. ఎవరైతే ఎముకలు అరిగేలా సేవ చేస్తారో వారికి బాబా కూడా సహాయం చేస్తారు. స్నేహిగా ఉన్నవారితో బాబా కూడా స్నేహిగా ఉంటారు. అటువంటి పిల్లలే బాబా ఎదురుగా ఉంటారు. ఎవరు ఎంత దూరంగా ఉన్నా కానీ బాప్‌దాదాకి మనస్సుతో సమీపంగా ఉంటారు. అన్నింటికంటే మంచి బహుమతి – మీ ముఖం సదా హర్షితంగా ఉండాలి. ఎప్పుడు ఏ అలజడి యొక్క రేఖలు ఉండకూడదు. ఎలా అయితే పూర్ణ చంద్రుడు ఎంత సుందరంగా అనిపిస్తాడో అలాగే మీ ముఖం కూడా హర్షితంగా ఉండాలి. మీ ముఖం ద్వారా ఇతరులు కూడా తమ రూపం చూసుకోవాలి. ఇలా మెరుస్తూ కనిపించాలి. ముఖం దర్పణంగా అవ్వాలి అనేక ఆత్మలకి తమ ముఖం చూపించాలి. ఇప్పుడు పదమాపద భాగ్యశాలి అవ్వాలి. మహాదాని అవ్వాలి. దయాహృదయుడైన బాబా యొక్క పిల్లలు కనుక సర్వాత్మలపై దయ చూపించాలి. ఈ దయాభావన ద్వారా ఎలాంటి ఆత్మలైనా మారతారు. కనుక రోజంతటిలో ఎంత దయాహృదయంగా అయ్యాను అనేది పరిశీలన చేసుకోండి. ఎంతమంది ఆత్మలపై దయ చూపించాను అని. ఇతరులకు సుఖం ఇవ్వటంలో మీ సుఖం నిండి ఉంటుంది, ఇవ్వటం అంటే తీసుకోవటం. ఇతరులకి సుఖం ఇవ్వటం ద్వారా స్వయం కూడా సుఖస్వరూపంగా అవుతారు. ఏ విఘ్నాలు రావు. దానం చేయటం ద్వారా శక్తి లభిస్తుంది. అంధులకి నేత్రదానం చేయటం ఎంత గొప్పకార్యం! మీ అందరి పని ఇదే. అజ్ఞానాంధులకి జ్ఞాననేత్రం ఇవ్వాలి. మరియు మీ స్థితి సదా అచంచలంగా ఉండాలి. పిల్లలైన మీ స్థితిని స్మృతిచిహ్నమే – అచల్‌ఘర్. ఎలా అయితే బాప్‌దాదా ఏకీరసంగా ఉంటారో అలాగే పిల్లలైన మీరు కూడా ఏకీరసంగా ఉండాలి. ఎప్పుడైతే ఒకే రసంలో ఉంటారో అప్పుడు ఏకీరసస్థితిలో ఉంటారు. మంచిది.

Created by Universal Document Converter

# అభిషేకం చేయటం అనగా ప్రతిజ్ఞ చేయటం ...... 5-3-70

ఈరోజు శివజయంతి జరుపుకోవటానికి పిలిపించారు. ఎలా జరుపుకోవాలని అనుకుంటున్నారు? కలుసుకోవటమే జరుపుకోవటం. బయటవారు కలుసుకోవడానికి జరుపుకున్నారు కానీ పిల్లలైన మీరు కలుసుకోవటాన్నే జరుపుకోవటంగా భావిస్తున్నారు. కలుసుకున్నారు అంటే జరుపుకున్నారు. ఇప్పుడు ఇక ఏమి మిగిలి ఉంది? పిల్లలైన మీరు జరుపుకోవటం అంటే 1. కలుసుకోవటం 2. మీ సమానంగా తయారుచేయటం. అంటే కలుసుకోవటం మరియు తయారుచేయటం ఇదే జరుపుకోవటం. ఈరోజు ఈ రెండు విషయాలు చేయాలి. కలయిక అయితే జరుపుకుంటూ ఉన్నారు ఇక మీ సమానంగా ఇతరులను తయారు చేయాలి. ఈ రెండు విషయాలు చేయటమే శివజయంతి జరుపుకోవటం. భక్తులు అభిషేకం చేయించడానికి వస్తారు, మధ్యలో బ్రాహ్మణులు ఉంటారు వారి ద్వారా చేయిస్తారు. అలాగే మీరు కూడా బ్రాహ్మణులు. ఎలాగైతే భక్తులు అభిషేకం చేయిస్తారో అలాగే పిల్లలైన మీరు ఆత్మలచే బాబాకు అభిషేకం చేయిస్తున్నారు. జలం లేదా పాలతో అభిషేకం చేసే పద్ధతి ఎందువలన తయారైంది? పాలతో లేదా నీటితో అభిషేకం చేసే సమయంలో మనస్సులో ఏ సంకల్పం చేస్తారో తెలుసా? అభిషేకం చేయటం అంటే – ఏదైనా ఒక ప్రతిజ్ఞ చేస్తున్నప్పుడు చేతిలోకి జలం తీసుకుంటారు, సూర్యుని ముందు నీళ్లు వదులుతూ లోపల ప్రతిజ్ఞ చేస్తారు. అలాగే మీ దగ్గరకు కూడా ఎవరైనా వస్తే మొట్టమొదట వారికి ప్రతిజ్ఞ అనే నీటిని తీసుకోనివ్వండి. ఒక ప్రతిజ్ఞ చేయిస్తారు కదా – ఈరోజు నుండి మేము శివబాబా వారిగా అయ్యే ఉంటాం అని. ఇలా ముందుగా వారిలో ప్రతిజ్ఞ చేయిస్తారు. అందువలనే బయటివారు కూడా లోపల ప్రతిజ్ఞ చేసుకుని స్వయం సన్ముఖంగా వచ్చి దేవతలకు అర్పణ అయిపోతారు. పూర్తిగా భక్తులైన వారు మొత్తం అర్పణ అయిపోవడానికి సిద్ధపడతారు. అంటే స్వయాన్ని అర్పితం చేసుకుంటారు. అదేవిధంగా మీరు కూడా మొదట వారితో ప్రతిజ్ఞ చేయిస్తారు, వారు ఫక్కా అయిపోయిన తర్వాత సంపూర్ణ స్వాహా చేయిస్తారు. అటువంటి సేవ చేయాలి. పూర్తిగా అర్పణ చేయించాలి. మీరు ఎంతమందిచే అర్పణ చేయించారు? ఎవరు ఎంత స్వయం అర్పణ అవుతారో అంతగానే ఇతరులను అర్పణ చేయించగలరు. స్వయమే సంపూర్ణ సమర్పణ కాకపోతే ఇతరులని కూడా అంతగానే మీ సమానంగా తయారు చేస్తారు. 1. ఇప్పుడు బలిహారం అవ్వటంలో శ్రమ మరియు సమయం పడుతున్నాయి. కానీ కొంచెం సమయం తర్వాత బలిహారం అయిపోయే వారి వరుస ఉంటుంది. కాశీలో కత్తుల బావిలో దూకి చనిపోయే స్మృతిచిహ్నం ఉంది కదా! ఇష్టపూర్వకంగా చనిపోవడానికి తయారవుతారు. అలాగే ఇక్కడ కూడా తయారవుతారు. మీరు వారికి బలిహారం అవ్వమని కోరిక కలిగించవలసిన శ్రమ కూడా చేయక్కర్లేదు. తమకు తామే తమ ఇష్టంతో జంప్ చేయడానికి తయారవుతారు. ఇలా వరుసలో ఉంటారు. ఇప్పుడు ఈ వరుస లేదు. దీనికి కూడా కారణం ఉంది. పిల్లలకి ఇప్పుడు ఏ క్యూ (లైన్) ఉంది? ఎప్పుడైతే ఈ క్యూ సమాప్తి అయిపోతుందో అప్పుడు ఆ క్యూ వస్తుంది. ఇప్పుడు మీకు ఏ క్యూ ఉందో తెలుసా? (సంకల్పాల క్యూ), సంకల్పాలలో కూడా ముఖ్యమైనవి ఏవి? వాటివలనే పురుషార్థంలో బలహీనత వస్తుంది. వ్యర్థసంకల్పాలకి ముఖ్య కారణం ఏమిటి? పాత సంస్కారాలు ఏ రూపంలో వస్తాయి? వ్యర్థ సంకల్పాలకు బీజం ఏమిటో ఒక్క మాటలో చెప్పండి. 2. వ్యర్థసంకల్పాలు లేదా వికల్పాలు


Created by Universal Document Converter

అనేవి ఒకే మాట వలన బుద్ధిలోకి వస్తాయి. ఇది ఎందుకు జరిగింది? ఈ ఎందుకు అనే దాని వలనే వ్యర్ధసంకల్పాల క్యూ ప్రారంభం అవుతుంది. ఇంగ్లీషులో కూడా ఎందుకు? అని ప్రశ్నించే ప్రశ్నార్ధకం అన్నింటికంటే వంకరగా ఉంటుంది. ఎందుకు అనే వరుస చాలా పెద్దది. ఈ వరుస సమాప్తి అయిన తర్వాతే సంపూర్ణత వస్తుంది. తర్వాత ఆ క్యూ ఉంటుంది. ఎందుకు అనే మాట తొలగినప్పుడే డ్రామా యొక్క నిర్ణయంపై ఏకీరసస్థితిలో ఉండగలరు. ఇప్పుడు ఎందుకు అనే వరుసని సమాప్తి చేయాలి, అర్ధమైందా! ఎందుకు అనే ఒక్క మాట ద్వారా సెకనులో ఎన్ని సంకల్పాలు ఉద్భవిస్తాయి? ఎందుకు అనే దాని ద్వారా కల్పన ప్రారంభమవుతుంది. బాబా కూడా పిల్లలతో ఈ విషయానికి నీళ్ళు వదిలించేటందుకు వచ్చారు. ఏదైనా ప్రతిజ్ఞ చేసేటప్పుడు నీటిని సాక్షిగా పెట్టి చేస్తారు. ఇప్పుడు ఈ విషయంలో నీళ్ళు వదలాలి.

మధువనంలో విశేష బాధ్యత పాండవదళానిది. కనుక ఈ దళంలో ఇప్పుడు బలం ఉండాలి. పాండవ దళంలో బలం ఉంటే ఈ పాండవ భవనంలోకి అసురీ సంప్రదాయం వారే కాదు కానీ ఆసురీ సంకల్పాలు గల వారు కూడా రాలేరు. ఇంత కాపలా ఉండాలి. స్థూలంగా కావలా ఉండటం సహజం. ఎలాగైతే స్థూల ద్వారం వద్ద రక్షణగా ఉంటున్నారో అలాగే మాయాద్వారం నుండి కూడా సంభాళించుకోవాలి. ఆసురీ సంస్కారాలను, ఆసురీ సంకల్పాలని కూడా ఈ పాండవ భవనంలోకి రానివ్వకుండా ఉండేలా పాండవ సేన తయారుగా ఉన్నారా? ఎప్పుడైతే మొదట మీలో ఈ కాపలా గట్టిగా ఉంటుందో అప్పుడు పాండవ భవనంలో గట్టితనం తీసుకురాగలరు. ఇలా కాపలా కాస్తున్నారా? ఎవరెవరు మేము పాండవ భవనాన్ని ఇలా రక్షిస్తాము అని ధైర్యం పెట్టుకుంటున్నారు? పాండవులైన మీరు ఇంతగా రక్షిస్తే అప్పుడు పాండవ భవనం ఒక గారడీ ఇల్లులా అవుతుంది. ఎటువంటి ఆత్మ వచ్చినా కానీ వస్తూనే ఆసురీ సంస్కారాలను మరియు వ్యర్ధసంకల్పాల నుండి ముక్తి అవ్వాలి. ఇలా నిర్వికల్పంగా తయారు చేసే గారడీ ఇల్లు అవుతుంది. ఇటువంటి సేవ చేసినప్పుడే ప్రత్యక్షత అవుతుంది. ఒకరి నుండి ఒకరు విని ప్రజలు పరుగు పెట్టుకుంటూ వస్తారు. సమయం ముందుకు వెళ్ళే కొలదీ దు:ఖం, అశాంతి పెరుగుతాయి అందువలన ప్రతి ఆత్మ సుఖశాంతులకు దాహంతో ఉంటుంది. అలా దాహంలో అల్లాడుతున్న ఆత్మలు ఈ పాండవభవనంలోకి రాగానే సెకనులో సుఖ శాంతి యొక్క అనుభవం చేసుకుంటారు. అప్పుడే ప్రభావం పడుతుంది. ఒకొక్కరు చైతన్యమూర్తి వలె దర్శనీయమూర్తులు అయిపోతారు. ఒకొక్క రత్నాన్ని దర్శించుకోవడానికి దూరదూరాల నుండి దాహంతో ఉన్న ఆత్మలు వస్తారు. కానీ అలాంటి కాపలా ప్రారంభించినప్పుడే ఇలా జరుగుతుంది. సంఘటనా బలం ఉంది, స్నేహం బలం ఉంది, ఒకరికొకరి సహయోగ బలం కూడా ఉంది. ఇప్పుడు కేవలం మరో బలం కావాలి. ఆ బలం యొక్క లోపం కారణంగానే మాయ ప్రవేశిస్తుంది. అది - సహనశీలత యొక్క బలం. సహనశీలతా బలం ఉంటే మాయ ఎప్పుడు యుద్ధం చేయలేదు. కనుక ఈ నాలుగు బలాలు కావాలి.

ఈరోజు బాప్‌దాదా పుట్టినరోజుతో పాటు అందరి పుట్టినరోజు. ఈరోజున ఈ నాలుగు బలాలను మీలో ధారణ చేస్తే అప్పుడు ఈ పాండవ భవనం మొత్తం ప్రపంచంలో చూడవలసిన మరియు అనుభవం చేసుకునే స్థానంగా లెక్కించబడుతుంది. ఈ పాండవ భవనం యొక్క గొప్పతనం మొత్తం విశ్వంలో ఉంటుంది. గొప్పతనం పెంచేవారు ఎవరు? పాండవసేన మరియు శక్తి సేన, మధువననివాసీలే మధువనం యొక్క గొప్పతనం పెంచుతారు. పాండవులకి ప్రసిద్ధత


Created by Universal Document Converter

ఉంది. వారు ప్రతిజ్ఞలో ఎప్పుడూ చలించరని! ఒక శాతం లోపంగా ఉన్నా దానిని లోపమే అంటారు. పాండవసేన ఉదాహరణగా అవ్వాలి. మిమ్మల్ని చూసి ఇతరులకి ప్రేరణ లభించాలి. ఎవరు మధువనానికి వచ్చినా ఈ విశేషతను చూడాలి - ఇంతమంది ఉన్నా కానీ వీరందరు ఒకటే మరియు ఒకని సంలగ్నతలో నిమగ్నం అయ్యేవారు మరియు ఏకీరస స్థితిలో స్థితులై ఉన్నారు అని. ఇటువంటి దృశ్యం కనిపించినప్పుడే ప్రత్యక్షత జరిగే గుర్తులు కనిపిస్తాయి. మీ అందరి ప్రతిజ్ఞయే ప్రత్యక్షతని తీసుకువస్తుంది. కనుక ఈరోజు ముందుగా ప్రతిజ్ఞ అనే నీటిని వదలాలి ఆ తర్వాత బహుమతి కూడా లభిస్తుంది. ప్రతిజ్ఞకి మూడురేఖలు చూపిస్తారు. మారేడుదళం కూడా మూడు ఆకులు కలిసి ఉంటుంది కనుక ఈరోజు మూడు ప్రతిజ్ఞలు చేయించాను.

1.సహనశీలతా బలాన్ని మాలో ధారణ చేస్తాం. 2.ఎందుకు అనే వరుసని సమాప్తి చేస్తాం మరియు 3. ఆసురీ సంస్కారాలకు కాపలా ఉంటాం ఇలా మూడు ప్రతిజ్ఞలనే మారేడు దళాన్ని వేయాలి. భక్తులు ఆట ఆడతారు కానీ జ్ఞాన సహితంగా ఆట ఆడటం అనేది పిల్లలకే తెలుసు. అందువలనే ఈరోజు శివరాత్రికి స్మృతిచిహ్నంగా భక్తిలో ఈ నియమరూపంలో ఉంటుంది. 3. మొదట పిల్లలే జ్ఞానసహితంగా ప్రారంభిస్తారు, తర్వాత భక్తులు అంధశ్రద్ధతో కాపీ చేస్తారు. చేసినప్పుడే స్మృతిచిహ్నం తయారయ్యింది కదా! భక్తులు పిల్లలకి వందేమాతరం అంటారు. ఎంత తేడా వచ్చింది? ఇంత సంతోషం ఉంటుందా? ఏ తండ్రికి మనం అనేక నమస్కారాలు చేసామో ఆ తండ్రే వచ్చి వందేమాతరం అని చెప్తున్నారు. ఈ నషాకి గుర్తు ఏమిటి? వారి నయనాలు, ముఖం, నడవడిక, మాట అన్నీ సంతోషంతో ఉంటాయి. ఈ సంతోషం చూసి అనేకుల దు:ఖం తొలగిపోతుంది. ఏ మాతలకు అయితే బాబా వందనం చెప్తున్నారో ఆ మాతల గుర్తు సంతోషం. ముఖమే అనేక ఆత్మలని సంతోషం చేస్తుంది. అజ్ఞానీ ప్రజలు ఉదయం లేవగానే ఎవరి ముఖం అయినా చూస్తే వారి ముఖం చూడటం వలన ఇలా జరిగింది అంటారు. మీ హర్షిత ముఖం చూసి అందరి

## సత్యమైన హోలీ జరుపుకోవటం అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించటం...... 23-3-70

బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? మరియు మీరందరూ ఏమి చూస్తున్నారు? చూడటం అయితే మీరూ చూస్తున్నారు, బాబా చూస్తున్నారు కానీ మీరు ఏమి చూస్తున్నారు మరియు బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? తేడా ఉందా లేక ఒకటే చూస్తున్నారా? బాబా ఆత్మిక పిల్లలని చూస్తూ ఈరోజు విశేషంగా ఏ విషయం చూస్తున్నారు? ప్రతి నడవడికకు విశేషత ఉంటుంది కదా! కనుక ఈరోజు సంభాషణలో విశేషంగా ఏ విషయం చూస్తున్నారు? దానిని చూసి బాబా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి పురుషార్థం యొక్క వేగాన్ని (స్పీడ్) మరియు స్థితి యొక్క ఉత్సాహాన్ని (స్పిరిట్) చూస్తున్నారు. ఎంతెంత ఉత్సాహం ఉంటుందో అంతంత వేగం కూడా ఉంటుంది. ఇది చూసి సంతోషిస్తున్నారు. వేగం తీవ్రంగా ఉన్నప్పుడు సేవలో సఫలత కూడా ఎక్కువ ఉంటుంది. ఈరోజు హోలీని ఎలా జరుపుకున్నారు? (సూక్ష్మవతనంలో జరుపుకున్నాం) వతనంలో కూడా ఎలా జరుపుకున్నారు? కేవలం వతనంలోనే జరుపుకున్నారా లేక ఇక్కడ కూడా జరుపుకున్నారా? కేవలం అవ్యక్తరూపంలోనే జరుపుకున్నారా? హోలీ


Created by Universal Document Converter

జరుపుకోవటం అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అనే పాఠాన్ని ఈరోజు ఫక్కా చేసుకోవాలి. హోలీ జరుపుకోవటం అంటే ఇదే. మీరు కూడా హోలీ యొక్క అర్థం చెప్తారు కదా! 1. హోలీ అంటే ఏ విషయం అయితే జరిగిపోయిందేదో జరిగిపోయిన దానిని పూర్తిగా సమాప్తి చేయాలి. జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి ముందుకి వెళ్ళటమే హోలీ జరుపుకోవటం. అంటే హోలీ యొక్క అర్థాన్ని జీవితంలోకి తీసుకురావాలి. ప్రతి రోజు మీ పురుషార్థాన్ని పెంచుకునేటందుకు ఏదోక విషయాన్ని ఎదురుగా ఉంచుకోవాలి. ఈ ప్రతిజ్ఞ చేయటమే హోలీ జరుపుకోవటం. జరిగిపోయిన విషయం చాలా పాత జన్మలో విషయంగా అనుభవం అవ్వాలి. ఎప్పుడైతే ఈవిధమైన స్థితి తయారవుతుందో అప్పుడే పురుషార్థం యొక్క వేగం తీవ్రం అవుతుంది.

2. పురుషార్థం బలహీనం అవ్వడానికి ముఖ్య విషయం ఇదే – జరిగిపోయిన విషయాలను చింతనలోకి తీసుకురావటం, తమ యొక్క జరిగిపోయిన విషయాల గురించి లేదా ఇతరుల జరిగిపోయిన విషయాల గురించి చింతన చేయటం మరియు మనస్సులో పెట్టుకోవటం. ఒకటి – మనస్సులో పెట్టుకోవటం మరియు రెండు – చింతనలోకి తీసుకురావటం. మనస్సులో కూడా పెట్టుకోకూడదు, చింతనలోకి కూడా రాకూడదు. మూడవది – వర్ణన చేయటం. ఈరోజు బాప్‌దాదా హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. హోలీ జరుపుకునేటందుకే పిలిచారు కదా! కనుక ఈ రంగుని ఫక్కాగా వేసుకోవటమే హోలీ జరుపుకోవటం. హోలీ రోజున ఒకటి – రంగులు చల్లుకుంటారు, ఇంకా ఏమి చేస్తారు? ఈరోజు ముందు కాలుస్తారు, రెండవరోజు జరుపుకుంటారు. కాల్చిన తర్వాత జరుపుకోవటం. జరుపుకునేటప్పుడు మిఠాయి తింటారు. ఇక్కడ మీరు ఏ మిఠాయి తింటారు? ఏ రంగు అంటించుకోవాలో రంగు గురించి అయితే చెప్పాను. ఇప్పుడు మిఠాయి ఎందుకు తింటున్నారు? ఎప్పుడైతే ఈ రంగు అంటుకుంటుందో అప్పుడు మధురత అనే గుణం స్వతహాగానే వస్తుంది అని అర్థం. 3. మీ యొక్క మరియు ఇతరుల యొక్క జరిగిపోయిన విషయాలు చూడకుండా ఉండటం ద్వారా సరళచిత్త్‌గా అయిపోతారు. మరియు ఎవరైతే సరళచిత్త్‌గా అవుతారో వారిలో ప్రత్యక్షరూపంలో ఏ గుణం కనిపిస్తుంది? మధురత. వారి నయనాలలో మధురత, వారి మాటలో మధురత మరియు వారి నడవడిక ద్వారా మధురత ప్రత్యక్షరూపంలో కనిపిస్తుంది. ఈ రంగు ద్వారా మధురత వస్తుంది అందువలనే మిఠాయి తినే నియమం ఉంది.

హోలీ రోజు ఇంకేమి చేస్తారు? (మంగళ కలయిక) మంగళ కలయిక యొక్క అర్థం ఏమిటి? ఇక్కడ మంగళ కలయిక ఎలా జరుపుకుంటారు? మధురత వచ్చిన తర్వాత ఏ మంగళ కలయిక ఉంటుంది? సంస్కారాల కలయిక ఉంటుంది. రకరకాలైన సంస్కారాల కారణంగానే ఒకరికొకరు దూరంగా ఉంటారు. ఎప్పుడైతే ఈ రంగు ద్వారా మధురత వస్తుందో అప్పుడు ఏ కలయిక జరుగుతుంది? మీరందరు సమ్మేళనం చేసి వచ్చారు కదా! బాప్‌దాదా ఈ భట్టీ ఏదైతే పెట్టారో అది సంస్కారాల కలయిక కోసం పెట్టారు. ఎప్పుడైతే సంస్కారాల కలయిక యొక్క సమ్మేళనం జరుగుతుందో అప్పుడు ఆ సమ్మేళనం యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. మీరు సమ్మేళనం చేశారు, బాప్‌దాదా సంస్కారాల కలయిక చేస్తున్నారు. కనుక ఈ కలయికకు గుర్తే మంగళ కలయిక. బాప్‌దాదా మరియు పిల్లల యొక్క కలయిక అయితే జరుగుతుంది కానీ అన్నింటికంటే ఉన్నతోన్నతమైన కలయిక – సంస్కారాల యొక్క కలయిక. ఎప్పుడైతే ఈ

Created by Universal Document Converter

సంస్కారాల యొక్క కలయిక జరుగుతుందో అప్పుడు జైజై కారాలు వస్తాయి. దేవీలకు మహిమ ఉంది ఉదా – అందరికీ సిద్ధి ఇస్తారు అని. ఎవరికైనా రిద్ధి, సిద్ధి కావాలంటే ఎవరిని అడుగుతారు? రిద్ధి, సిద్ధి ఇచ్చేవారు వారు? దేవతలు. ఎప్పుడైతే పురుషార్ధం యొక్క విధి సంపూర్ణం అవుతుందో అప్పుడు సిద్ధి కూడా లభిస్తుంది.

ఏ సిద్ధిని అయినా పొందడానికి బాప్‌దాదా దగ్గరికి రారు, దేవీల దగ్గరికే వెళ్ళారు. దేవీలు స్వయం సిద్ధి పొందారు కనుకనే ఇతరులకు రిద్ధి, సిద్ధి ఇవ్వగలరు. సంస్కారాల కలయిక జరిగినప్పుడే మీ పురుషార్థానికి కూడా సిద్ధి లభిస్తుంది. అందరికంటే ఎక్కువ భక్తుల క్యూ ఎవరి వద్ద ఉంటుంది? (దేవీల వద్ద ఉంటుంది) హనుమంతుని మందిరంలో లేక దేవతల మందిరాల దగ్గర ఎక్కువ గుంపు ఉంటుంది అంటే దీని ద్వారా ఏమి రుజువు అవుతుంది? సాకారరూపంలో కూడా క్యూ ఎవరు చూస్తారు? ప్రత్యక్షత తర్వాత క్యూ ఉంటుంది, ఆ క్యూ కూడా ఎవరు చూస్తారు? పిల్లలే చూస్తారు. బాప్‌దాదా గుప్తంగా ఉంటారు. పిల్లలే ప్రత్యక్షరూపంలో చూస్తారు. దీనికి స్మృతిచిహ్నంగానే ప్రత్యక్షరూపంలో కూడా పిల్లల ముందే ఎక్కువ క్యూ ఉంటుంది. కానీ ఈ క్యూ ఎప్పుడు ఉంటుంది? సంస్కారాలు కలవటంలేదు అనే ఒక మాట తొలగిపోయినప్పుడే ఈ క్యూ ఉంటుంది. ఈ బట్టీలో చదువుకోవటం కాదు, అంతిమ సిద్ధి స్వరూపంగా అయ్యి చూపించాలి. ఈ సంఘటన, సంస్కారాలను కలయిక కొరకు. ఒక పదార్థాన్ని మరో పదార్థంలో కలపాలంటే ఏమి చేయాలి?

4. ఒకదానికొకటి సమీపంగా తీసుకురావాలంటే వాటిని కలపవలసి ఉంటుంది, అదేవిధంగా సంస్కారాలను కలుపుకునేటందుకు మనస్సులను కలపవలసి ఉంటుంది. మనస్సు కలవటం ద్వారా సంస్కారాలు కూడా కలుస్తాయి. సంస్కారాలను కలుపుకునేటందుకు మర్చిపోవటం, తొలగించటం మరియు ఇముడ్చుకోవటం ఈ మూడు విషయాలు చేయాలి. కొన్ని తొలగించుకోవలసి ఉంటుంది, కొన్ని మరిచిపోవలసి ఉంటుంది, కొన్ని ఇముడ్చుకోవలసి ఉంటుంది అప్పుడే సంస్కారాలు కలుస్తాయి. అంతిమ సిద్ధిస్వరూపంగా అవ్వటం అంటే ఇదే. ఇప్పుడు అంతిమ స్థితిని సమీపంగా తీసుకురావాలి. ఒకరి విషయాలను ఒకరు స్వీకరించాలి మరియు గౌరవం ఇవ్వాలి. స్వీకరించడం మరియు గౌరవం ఇవ్వటం ఈ రెండు విషయాలు వచ్చేస్తే సంపూర్ణత మరియు సఫలత రెండూ సమీపంగా వస్తాయి. కేవలం ఈ రెండు విషయాలపై ధ్యాస ఉంచాలి, రెండు విషయాలను సమీపంగా తీసుకురావాలి. ఒకరికొకరు గౌరవం ఇచ్చుకోవటమే భవిష్య అధికారం తీసుకోవటం. ఇది ఎవరి భట్టీయో తెలుసా? ఈ భట్టీ యొక్క పేరు ఏమిటి? మీరు తిలకం పెట్టుకోవటం కాదు, మీకు తిలకానికి బదులు వేరే విషయం చెప్తున్నాను. మిగిలినవారందరికీ తిలకం పెట్టారు. ఈ భట్టీలో మీరు పెట్టుకోవలసినది పాపిటబొట్టు (సౌభాగ్యానికి గుర్తు) తిలకం అయితే చిన్న వాళ్ళు పెట్టుకుంటారు కానీ పాపిటబొట్టు పెద్దవాళ్ళు పెట్టుకుంటారు. ఎప్పటినుండి అయితే మీపై బాధ్యత పెట్టుకునే ధైర్యం పెట్టుకున్నారో అప్పటి నుండి పాపిటబొట్టు ధరిస్తున్నారు. తిలకం మంచిగా అనిపిస్తుందా లేక పాపిటబొట్టు మంచిగా అనిపిస్తుందా? మీరందరు సర్వుల శుభచింతకులు, సేవాధారులు అంటే శుభచింతకులు. ఈ శుభచింతకుల గ్రూప్‌కి గుర్తు – చందనం మరియు పేరు – శుభచింతకుల గ్రూప్. మీరు శుభచింతకులుగా అవ్వటం ద్వారా అందరి చింతలు తొలగిపోతాయి. మీరు అదరి చింతలను తొలగించే శుభచింతకులు మరియకు స్లోగన్ ఏమిటి? ఎలా అయితే వారు ఆత్మే పరమాత్మ


Created by Universal Document Converter

అంటారు కదా అలాగే ఈ గ్రూప్ యొక్క స్లోగన్ ఏమిటి? బాలక్ సో మాలిక్. ఇదే ఈ గ్రూప్ యొక్క స్లోగన్. ఇప్పుడు పేరు కూడా లభించింది, స్లోగన్ కూడా లభించింది, పని కూడా లభించింది ఇక ఈ భట్టీలో ఏమి చేయాలి? సంస్కారాల కలయిక ఎలా జరుగుతుంది అనేదే ఉపన్యాసంగా కూడా చెప్పాలి.

ఈ బట్టీలో ఇదే అద్భుతం చేయాలి – అనేకులలో ఒక సంస్కారాన్ని మీ సమానంగా తయారు చేయండి. సంపూర్ణ సంస్కారాలు మీ సంస్కారాలుగా కాదు, అనేకుల యొక్క సంస్కారం సంపూర్ణ సంస్కారంగా తయారుచేస్తే ఏమి అవుతుంది? సమాప్తి అవుతుంది. ఈ గ్రూప్ సమాప్తి చేసే వారు మరియు స్థాపన చేసేవారు కూడా. వేటిని సమాప్తి చేయాలి, వేటిని పాలన చేయాలి మరియు వేటిని స్థాపన చేయాలి ఈ మూడు విషయాలనే ఈ భట్టీలో స్పష్టం చేయాలి. అందువలన త్రిమూర్తి బిందువులను పెడుతున్నారు స్థాపన, పాలన మరియు సమాప్తి అంటే వినాశనం. ఏమేమి చేయాలి అనేది సరళరీతిలో మరియు స్పష్టంగా ప్రత్యక్షరూపంలోకి రావాలి కేవలం వర్ణన వరకు కాదు. ప్రత్యక్షంలోకి రావాలి. ఇతరులచే చేయించగలిగే విషయాలను స్పష్టం చేయాలి. కానీ బిందురూపంగా అయినప్పుడే ఈ మూడు కర్తవ్యాలు సఫలం చేయగలరు. అందువలనే మీ కర్తవ్యానికి స్మృతిచిహ్నంగానే పాపిటబొట్టు ఇస్తున్నాను. ఈ స్మృతిచిహ్నంలో స్మృతి, స్థితి, కర్తవ్యం మూడూ ఉన్నాయి. విశేష గ్రూప్‌కి విశేష విషయాలు ఉంటాయి. మీరందరు హోలీ జరుపుకునేటందుకు వచ్చారా లేక ఈ గ్రూప్‌లోని కిరీమణిని (పెద్ద పెద్ద అక్కయ్యల మహోత్సవం జరుగుతుంది) చూసేటందుకు వచ్చారా? ఇలాంటి శ్రేష్ఠాత్మలకు సమీపంగా ఉండే పాత్ర కూడా డ్రామాలో ఉంది, ఇది కూడా సౌభాగ్యంగా భావించండి. శిరోమణిని చూడటం అంటే మిమ్మల్ని మీరు ఆవిధంగా శ్రేష్ఠంగా చేసుకోవటం. ఈ గ్రూప్‌కి సాకారంగా ఎలా అయితే సమీపంగా వచ్చారో అలాగే సంబంధంలో కూడా సమీపంగా వచ్చే విధంగా తయారవ్వండి. చూసేవారు కూడా తక్కువ కాదు. చూసేవారు కూడా సమీప మరియు శ్రేష్ఠ ఆత్మలు. బాప్‌దాదా మనస్సుకి ఇష్టమైన రత్నాలు. మొదట ఎవరు వస్తారు? బాప్‌దాదా అందరినీ ఒకే వేగంలో చూస్తున్నారు. అందువలనే ఒకటి, రెండు అని నెంబర్ చెప్పలేకపోతున్నారు. ఈ సమయంలో అందరు ఒకని స్మృతిలో ఉన్నారు కనుక అందరూ నెంబర్‌వన్.

## మహారథి స్థితి యొక్క గుణాలు మరియు కర్తవ్యం ..... 26-3-70

ఈరోజు మాట్లాడాలా లేక మాటకి అతీతంగా వెళ్ళాలా? మాటలకి అతీతంగా వెళ్ళే స్థితి మంచిగా అనిపిస్తుందా లేక మాటలలోకి వచ్చే స్థితి మంచిగా అనిపిస్తుందా? (రెండూ ఇష్టమనిపిస్తున్నాయి) ఎక్కువగా ఏది ఇష్టమనిపిస్తుంది? మాట్లాడుతూ కూడా మాటలకి అతీతం అయ్యే స్థితి ఉంటుందా? రెండూ వెనువెంట ఉంటున్నాయా లేక మాట్లాడకుండా ఉన్నప్పుడు అతీతస్థితి ఉంటుందా? మాట్లాడుతూ కూడా అతీతస్థితిలో ఉండవచ్చు అంటున్నారు మరి ఎప్పుడు ఉంటారు? ఈ స్థితిలో స్థితులవ్వడానికి ఎంత సమయం కావాలి? ఇప్పుడు అవ్వగలరా? కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాలు కావాలా? అభ్యాసం ఇప్పటి నుండి మొదలు పెట్టగలరా లేక కార్యవ్యవహారాలలో అభ్యాసం చేయటం కుదరదా? అభ్యాసం ఉండగలదు అంటే ఇప్పటి నుండి చేయగలరా? మహారథులు అనబడేవారికి అభ్యాసం మరియు ప్రత్యక్షస్వరూపం రెండూ


Created by Universal Document Converter

వెనువెంట ఉండాలి. మహారథులు మరియు గుఱ్ఱపు సవారీలలో తేడాయే ఇది ఉంటుంది. మహారథులకి గుర్తు – అభ్యాసం చేస్తారు, ప్రత్యక్షంలో జరుగుతుంది. గుఱ్ఱపు సవారీలు అభ్యాసం చేసిన తర్వాత ప్రత్యక్షంలోకి వస్తారు. మరియు కాలిబలం వారు ప్లాన్స్ ఆలోచిస్తూ ఉంటారు. ఈ తేడా ఉంటుంది. పిల్లల నోటి నుండి ఎప్పుడు ఈ మాట కూడా రాకూడదు – ధ్యాస ఉంది, అభ్యాసం చేస్తాము అని. ఇప్పుడు ఈ స్థితి కూడా దాటిపోయింది. ఇప్పుడు ఏ సంకల్పం చేస్తున్నారో ఆ కర్మ జరగాలి. సంకల్పం మరియు కర్మలో తేడా ఉండకూడదు. అవి చిన్నతనం యొక్క విషయాలు. సంకల్పం చేయటం, ప్లాన్స్ తయారుచేయటం, తర్వాత వాటి ప్రకారం నడవటం ఇప్పుడు ఆరోజులు కాదు. ఇప్పుడు చదువు ఎంత వరకు చేరుకుంది? ఇప్పుడు అంతిమస్థితిలో ఉన్నారు. మహారథుల గుణాలు మరియు కర్తవ్యం ఏమిటి అని వాటిపై ధ్యాస ఉండాలి. ఈరోజు అది చెప్పడానికి మరియు అంతిమస్థితి యొక్క స్వరూపం సాక్షాత్కారం చేయిచండానికే వచ్చాను. సేవాధారులు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, ఏమి చెప్పాలి, ఏమి చెప్పకూడదు అవి ఇప్పటినుండి ధారణ చేయటం ద్వారా అంతిమమూర్తిగా అవుతారు. సాకారంలో ఉదాహరణ చూసారు కదా – అభ్యాసం మరియు ప్రత్యక్షస్వరూపం సమానంగా ఉండేవా లేక వేర్వేరుగా ఉండేవా? ఏది ఆలోచించేవారో అదే కర్మ చేసేవారు. పిల్లల కర్తవ్యమే అనుసరించడం. అడుగుపై అడుగు వేయాలి. పూర్తి అడుగు వేయటం అంటేనే అడుగుపై అడుగు వేయాలి. ఎలా ఉన్నారో అలా అనుసరించాలి. ఆ స్థితి ఎప్పుడు వస్తుంది? మహారథుల నోటి నుండి ఎప్పుడో అనే మాట రాదు. ఎప్పుడో చేస్తారా లేక ఇప్పుడే చేస్తారా? ఎప్పుడో అనే మాట శోభించదు. ఎప్పుడో అనే మాటయే బలహీనతను రుజువు చేస్తుంది. ఒకటి – చేసి చూపిస్తాము అనటం, రెండవది – చేస్తాము, ఆలోచిస్తాము అనటం.

ధైర్యం ఉంది కానీ నమ్మకం లేదు. నమ్మకధారుల మాటలు ఇలా ఉండవు. నమ్మకధారి అంటేనే నిశ్చయబుద్ధి. 1. మనసా, వాచా, కర్మణా ప్రతి విషయంలో నిశ్చయబుద్ధిగా ఉంటారు. కేవలం జ్ఞానం మరియు బాబా పరిచయం ఇంత వరకే నిశ్చయబుద్ధిగా కాదు, సంకల్పం కూడా నిశ్చయబుద్ధిగా, మాటలో కూడా నిశ్చయం ఉంటుంది ఎప్పుడూ ధైర్యహీనమైన మాట ఏదీ రాదు. వారినే మహారథి అంటారు. మహారథి అంటే అర్థమే మహాన్. పరస్పరం ఏమి ప్లాన్స్ తయారుచేసారు? క్రొత్తప్రపంచం యొక్క ప్లాన్ ప్రత్యక్షంలోకి వచ్చే ప్లాన్ తయారుచేసారా? క్రొత్త ప్రపంచం యొక్క ప్లాన్ ప్రత్యక్షంలోకి రావటం అంటే పాత ప్రపంచం యొక్క ఏ విషయం మరలా ప్రత్యక్షంలోకి రాకూడదు. అందరు అంటున్నారు, కానీ కొంతమంది మనస్సుతో, కొంతమంది నోటితో అంటున్నారు చాలా ప్లాన్స్ తయారుచేస్తున్నారు కానీ ఇప్పుడు ప్రత్యక్షంలో చూడాలి. ఈ సంకల్పాన్ని కూడా సదాకాలికంగా తొలగించడమే మహారథుల పని. అందరి దృష్టి ఇప్పుడు మధువనంలో ఉన్న ముఖ్య రత్నాలపై ఉంది. ఆ దృష్టికి ఇప్పుడు మీరు మారిన విషయాలే కనిపించాలి. పాత దృష్టి, పాత వృత్తి ఉండకూడదు. అప్పుడే అంతిమ నగాధా మ్రోగుతుంది. ఇది సాధారణ సంఘటన కాదు, అద్భుతమైన సంఘటన అని. ఈ సంఘటనలో ఎటువంటి స్వరూపాన్ని తయారుచేసుకోవాలి అంటే మీ అందరి మాటలు అందరికీ సాక్షాత్తు బాబా యొక్క మాటలు వలె అనుభవం కావాలి.

2. అందరి సంస్కారాలలో బాప్‌దాదా యొక్క సంస్కారాలే కనిపించాలి. మీ సంస్కారాలు కాదు. అన్ని సంస్కారాలను తొలగించుకుని ఏ సంస్కారాలను నింపుకోవాలి? బాప్‌దాదా యొక్క

Created by Universal Document Converter

సంస్కారాలు నింపుకోవాలి. వీరు సాక్షాత్తు బాప్‌దాదా వలె తయారయ్యి వచ్చారు అని అందరూ అనుకోవాలి. అందరినీ ఇలా చేయాలి. ఏ పాత సంకల్పాలు, సంస్కారాలు ఎదురుగా రాకూడదు. కనుక మొదట ఇది పరిశీలన చేసుకోండి - ఇది బాప్‌దాదా యొక్క సంస్కారమేనా? ఒకవేళ బాప్‌దాదా యొక్క సంస్కారాలు కాకపోతే వాటిని అసలు చేయకండి. బుద్ధిలో సంకల్ప రూపంలో కూడా తాకకండి. ఎలా అయితే నేరవస్తువులను తాకరో అదేవిధంగా బాప్‌దాదా సమానమైన సంస్కారాలు అవ్వని వాటిని కూడా తాకకండి. ఇది చేయకూడదు అని నియమం పెట్టుకుంటారు కదా ఎటువంటి పరిస్థితి వచ్చినా దానిని చేయరు కదా! పరిస్థితిని ఎదుర్కొంటారు ఎందుకంటే ఇది చేయాలి అనే లక్ష్యం పెట్టుకున్నారు అలాగే మీ సంస్కారాలలో బాప్‌దాదా సంస్కారాలు కాని వాటిని అసలు తాకకండి. దేహము, దేహసంబంధీకుల మెట్లు అయితే ఎక్కేశారు కానీ ఇప్పుడు బుద్ధిలో కూడా ఈ సంస్కారాలను ప్రత్యక్షం కానివ్వకండి. ఎటువంటి సంస్కారాలు ఉంటే అటువంటి స్వరూపం తయారవుతుంది. ఎవరి సంస్కారాలు సరళంగా, మధురంగా ఉంటాయో ఆ సంస్కారాలే స్వరూపంలోకి వస్తాయి. ఎప్పుడైతే సంస్కారాలు బాప్‌దాదా సమానంగా అయిపోతాయో అప్పుడు బాప్‌దాదా స్వరూపం అందరికీ కనిపిస్తుంది. బాప్‌దాదా ఎలా ఉన్నారో అవే గుణాలు, అదే కర్తవ్యం, అవే మాటలు, అవే సంకల్పాలు ఉండాలి. అప్పుడే అందరి నోటి నుండి వీరు వారిలా అనిపిస్తున్నారు అని రావాలి వస్తుంది. ముఖం వేరు కానీ గుణాలు అవే. కానీ ముఖంలో ఆ గుణాలు రావాలి.

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలపై ఇదే ఆశ పెట్టుకుంటున్నారు - అందరు స్నేహి, సఫలతా సితారలే మరియు పురుషార్థి సితారలు. సేవాధారి పిల్లల పురుషార్థం సఫలతా సహితంగా ఉంటుంది. నిమిత్తంగా పురుషార్థం చేస్తారు కానీ సఫలత ఉండే ఉంటుంది. ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా! ఏది ఆలోచిస్తున్నారో, ఏది చెప్తున్నారో అదే చేయాలి. ఆలోచిస్తాం, చూస్తాం, ఆలోచన అయితే ఇలాగే ఉంది ఇలాంటి మాటలు విన్నప్పుడు ఇప్పటి వరకు ఇవి ఎందుకు అని నవ్వుకుంటున్నారు. ఇప్పుడు ఈ విషయాలు ఎలా అనిపిస్తున్నాయంటే ముసలివారు అయిన తర్వాత ఎవరైనా బొమ్మలతో ఆడుకుంటూ ఉంటే ఎలా అనిపిస్తుంది? బాప్‌దాదా కూడా నవ్వుకుంటున్నారు ముసలివారు అయిన తర్వాత కూడా అప్పుడప్పుడు చిన్నతనం యొక్క ఆటలో నిమగ్నం అయిపోతున్నారని. బొమ్మల ఆట ఎలా ఉంటుందో తెలుసా? మొత్తం జీవితం వాటితో తయారుచేస్తారు. చిన్నవారి నుండి పెద్దగా చేస్తారు, మరలా స్వయంవరం చేస్తారు.... అలాగే పిల్లలు కూడా కొన్ని విషయాల యొక్క, కొన్ని సంకల్పాల రచన రచిస్తున్నారు, తిరిగి వాటిని పాలన చేస్తున్నారు, పెంచి పెద్దవారిని చేస్తున్నారు మరలా వాటితో స్వయమే విసిగిపోతున్నారు. ఇది బొమ్మలాట అవ్వలేదా? మరలా స్వయమే ఆశ్చర్యపోతున్నారు. ఇప్పుడు ఈ విధమైన రచన రచించకూడదు. బాప్‌దాదా వ్యర్థ రచన రచించరు. పిల్లలు వ్యర్థ రచన రచించి మరలా వాటిని తొలగించుకోవడానికి పురుషార్థం చేస్తున్నారు. అందువలన అటువంటి రచన రచించకూడదు. ఒక సెకనులో మంచి రచన కూడా వెంటనే చేస్తున్నారు మరియు అంత వేగంతోనే వ్యతిరేక రచన కూడా రచిస్తున్నారు. ఒక సెకనులో ఎన్ని సంకల్పాలు నడుస్తాయి? వాటిని రచించి, వాటికి సమయం ఇచ్చి మరలా వాటిని సమాప్తి చేసుకునే ప్రయత్నం చేసే అవసరమేముంది? ఇప్పుడు ఈ రచనకి బ్రేక్ వేయాలి. వారు జనసంఖ్యని నియంత్రణ చేస్తున్నారు కదా? ఇక్కడ కూడా సంకల్పాలను ఉత్పన్నం చేస్తున్నారు ఇది కూడా జన్మ కదా! అక్కడ జనసంఖ్య


Created by Universal Document Converter

అతిలోకి వెళ్ళిపోతుంది, ఇక్కడ సంకల్పాల సంఖ్య అతిలోకి వెళ్ళిపోతుంది. ఇప్పుడు దీనిని కంట్రోల్ చేయాలి. పురుషార్థం యొక్క బలహీనత కారణంగా సంకల్పాల రచన జరుగుతుంది. అందువలన ఇప్పుడు వాటిని నామరూపాలు లేకుండా సమాప్తి చేయాలి. పాత విషయాలు, పాత సంస్కారాలు ఎప్పటివో పాత విషయాల వలె అనుభవం అవ్వాలి. ఇవి ఎంతో పాత విషయాలు, మాకు తెలియనే తెలియవు ఇలా నామరూపాలు కూడా సమాప్తి అయిపోవాలి. ఇప్పుడు భాష కూడా మారాలి. ఇప్పటి వరకు కొన్ని మాటలు ఎలా వస్తున్నాయంటే సంపూర్ణస్థితికి సంబంధించి రావటంలేదు. అందువలనే ఇప్పటినుండి సంకల్పాలు కూడా అవే చేయాలి, అవే మాటలు మాట్లాడాలి, అదే కర్మ చేయాలి. ఈ భట్టీ తర్వాత అందరి ముఖంలో సంపూర్ణత యొక్క మెరుపు కనిపించాలి. అప్పుడే మీరు సంపూర్ణతను సమీపంగా తీసుకురాగలరు. అప్పుడే నెంబర్‌వారీగా ఇతరులను కూడా సమీపంగా తీసుకురాగలరు. ఒకవేళ మీరే అంతిమంలో తయారైతే ఇతరులు ఏమి చేస్తారు?

సాకారరూపంలో కూడా సంపూర్ణతను సమీపంగా తీసుకువచ్చారు. సాకార రూపంలో సంపూర్ణత అనేది సంపన్న రూపంలో కనిపించేది. సాకారరూపం మరియు సంపూర్ణరూపం వేరుగా కనిపించేవా? అలాగే మీ సాకార స్వరూపం కూడా వేరుగా కనిపించకూడదు. సాకారరూపంలో ఏ ముఖ్యగుణం స్పష్టంగా కనిపించేది? ఆ గుణం ద్వారా సంపూర్ణత కూడా సమీపంగా కనిపించేది? ఆ గుణం ఏమిటి; దానిని చూసి అందరు సాకారంలో కూడా అవ్యక్త అనుభవం అవుతుంది అనేవారు. ఆ గుణం ఏమటి? (అందరు చెప్పారు) అన్ని విషయాల యొక్క రహస్యం ఒకటే. కానీ ఆ స్థితిని ఉపరామ్‌స్థితి అంటారు. తన దేహంతో కూడా ఉపరామ్. ఉపరామ్ మరియు సాక్షి. సాక్షిగా అయినవారే ఉదాహరణ అవ్వగలరు. సాక్షి దృష్టి యొక్క ఉదాహరణని ఎదురుగా ఉంచుకోవాలి.

3. ఒకటి – మీ బుద్ధితో ఉపరామ్ అవ్వాలి, సంస్కారాలతో కూడా ఉపరామ్ అవ్వాలి. నా సంస్కారాలు అని నాది అనే దానితో కూడా ఉపరామ్ అవ్వాలి. నేను ఇలా భావిస్తున్నాను..... ఇలా నేను అనే భావంతో కూడా ఉపరామ్ అవ్వాలి. నేను ఇలా భావిస్తున్నాను అని కాదు, ఇది బాప్‌దాదా యొక్క శ్రీమతం అనాలి. బుద్ధిలో జ్ఞానం నిండిన తర్వాత నేను అనే భావన ఏదైతే వస్తుందో అది కూడా నష్టం చేస్తుంది. ఒకటి – నేను శరీరాన్ని అనేది వదలాలి. రెండు – నేను ఇలా భావిస్తున్నాను, నేను తెలివైనవాడిని, నేను జ్ఞానీ ఆత్మను, నేను బుద్ధివాన్ ఆత్మను.... ఇలా నేను అనేది తొలగించుకోవాలి. ఎక్కడ నేను అనే మాట వస్తుందో అక్కడ బాప్‌దాదా స్మృతి రావాలి. ఎక్కడైతే నా భావం అని వస్తుందో అక్కడ బాప్‌దాదా శ్రీమతం స్మృతి రావాలి. ఒకటి – నేను మరియు రెండు – నాది వీటిని తొలగించుకోవాలి. ఇవి కూడా మనల్ని పడేస్తాయి. నేను మరియు నాది, నీవు మరియు నీది ఈ నాలుగు మాటలను తొలగించుకోవాలి. ఈ నాలుగుమాటలే సంపూర్ణత నుండి దూరం చేస్తాయి. ఈ నాలుగు మాటలను సంపూర్ణంగా తొలగించుకోవాలి. సాకార బాబా యొక్క అంతిమ మాటలను పరిశీలించారా? ప్రతి మాటలో ఏమి విన్నారు? బాబా, బాబా. 4. సేవలో సఫలత రాకపోడానికి ఏ విషయంలో తేడా ఉంది, ప్రతి మాటలో బాబా, బాబా అంటూ చెప్తే ఎవరికైనా బాణం తగులుతుంది అని చెప్పేవారు. ఎప్పుడైతే బాబా, బాబా అని స్మృతి వస్తుందో అప్పుడు నేను – నాది, నీవు–నీది అనేవి సమాప్తి అయిపోతాయి. అప్పుడిక ఏ స్థితి ఉంటుంది? ప్రతి విషయం స్వచ్ఛం అయిపోతుంది అప్పుడు


Created by Universal Document Converter

స్వచ్ఛమైన స్మృతిలో ఉండగలరు. ఇప్పుడు బిందురూప స్థితిలో స్థితులవ్వటంలో శ్రమ అనిపిస్తుంది కదా ఎందుకు? మొత్తం రోజంతటిలో స్థితి స్వచ్ఛంగా లేని కారణంగా స్వచ్ఛమైన స్మృతి ఉండటం లేదు. అక్కడక్కడ నాది - నేను, నీవు - నీది అనేది వచ్చేస్తుంది. ఆదిలో చెప్పాను కదా -బంగారు సంకెళ్ళు కూడా తక్కువైనవి కాదు. ఆ సంకెళ్ళు తమ వైపు ఆకర్షితం చేస్తాయి. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి. పూర్తిగా అతీతబుద్ధి, పూర్తిగా స్వచ్ఛత ఉండాలి. మార్గం స్పష్టంగా ఉంటే చేరుకోవటంలో ఎంత సమయం పడుతుంది? అదే మార్గంలో విఘ్నాలు ఉంటే చేరుకోవటానికి కూడా సమయం పడుతుంది. విఘ్నాలు ఉన్నాయి అందువలనే స్వచ్ఛమైన స్మృతిలో కూడా విఘ్నం వస్తుంది. ఇప్పుడు దీనిని తొలగించుకోవాలి. ఎప్పుడైతే మీరు చేస్తారో మిమ్మల్ని చూసి అందరు చేస్తారు. నెంబర్ ప్రకారం స్థితికి చేరుకోవాలి. మీరు చేరుకున్నప్పుడే ఇతరులు చేరుకుంటారు. ఇంత భాధ్యత ఉంది. సంకల్పంలో, వాణీలో, కర్మలో లేక సంబంధంలో లేదా సేవలో ఒకవేళ ఏదైనా హద్దు ఉండిపోతే ఆ హద్దు బంధనలో బంధించేస్తుంది. బేహద్‌స్థితిలో ఉండటం ద్వారానే బేహద్ రూపంలో స్థితులవుతారు. ఇప్పుడు ఏదైతే కల్తీ ఉందో దానిని తొలగించుకోవాలి. కల్తీని తొలగించుకోవడానికే ఈ బట్టీ. సాక్షాత్తు బాప్‌దాదా యొక్క స్వరూప సంఘటనగా ఉండాలి. ఇప్పుడు ఈ సంపూర్ణత యొక్క ముద్ర వేసుకోవాలి. వర్తమాన సమయం నుండే సంపూర్ణస్థితి ఉండాలి. ఇది మహారథుల కర్తవ్యం. ఇప్పుడింకా ఏమి చేయాలి? స్కాలర్‌షిప్ ఎవరు తీసుకుంటారు? స్కాలర్‌షిప్ తీసుకునేవారు ఇప్పుడు ప్రత్యక్షంగా సాక్షాత్కారం అవుతారు. బాప్‌దాదా గుప్తంగా ఉన్నారు కనుక పిల్లలైన మేము కూడా గుప్తంగా ఉండాలి అని అనుకోకండి. పిల్లలు స్టేజ్‌పై ప్రత్యక్షం అవ్వాలి.

పిల్లలే ప్రత్యక్షం అవ్వాలి. సేవావేదికపై కూడా ఎవరు ప్రత్యక్షం అవుతారు? సంపూర్ణత యొక్క ప్రత్యక్షతను కూడా స్టేజ్‌పైకి తీసుకురావాలి. అంతిమం వరకు గుప్తంగానే ఉంటాము అని భావించకండి. బాప్‌దాదా గుప్త పాత్ర ఉంది కానీ పిల్లలకు కాదు. ఇప్పుడు దానిని ప్రత్యక్షంలోకి తీసుకురండి. ఇప్పుడు ఏ సేవ చేయాలో తెలిసిందా? సమ్మేళనం చేసారు ఇంతేనా సేవ? దీనితో పాటు వెనువెంట ఏ శ్రేష్ట సేవ చేయాలి? ఇప్పుడు మీ వృత్తి మరియు దృష్టిని మార్చుకోవడమే ముఖ్య సేవ. 5. దృష్టి ద్వారా అద్భుతం అని ఏదైతే మహిమ ఉందో ఆ దృష్టి మరియు వృత్తి యొక్క సేవని ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. వాచా అయితే ఒక సాధనం, కానీ కొందరిని సంపూర్ణ స్నేహం మరియు సంబంధంలోకి తీసుకురావాలి దాని కొరకు వృత్తి మరియు దృష్టి యొక్క సేవ జరగాలి. ఈ సేవ ఒక స్థానంలో కూర్చుని, ఒక సెకనులో అనేకులకి చేయగలరు. ఈ ప్రత్యక్ష ఉదాహరణ చూస్తారు. మీ వృత్తి ద్వారా ఎటువంటి తమోగుణీ ఆత్మలైనా అనుభవం చేసుకుంటారు. ఆదిలో ఇంట్లో కూర్చుని ఉండగానే బాప్‌దాదా సాక్షాత్కారం అయ్యేది కదా! అలాగే ఇప్పుడు మీరు దూరంగా కూర్చుని మీ శక్తిశాలి వృత్తి ద్వారా ఎవరో చేయి పట్టుకుని తీసుకువస్తున్నట్లు వారికి అనుభవం చేయిస్తారు. ఎటువంటి నాస్తికులైనా, తమోగుణీ ఆత్మలైనా మారిపోతారు. ఇప్పుడు ఈ సేవ చేయాలి. కానీ ఈ సేవలో సఫలత పొందాలంటే మీ వృత్తి ఇతర విషయాల నుండి ముక్తి అయి స్పష్టంగా ఉండాలి. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించాలి! ప్రతి ఒక్కరికీ తమ తమ సేవలు ఉన్నా కానీ యజ్ఞ బాధ్యత, తమ సెంటర్ యొక్క బాధ్యత సమానంగా భావించాలి. ఈ విషయంలో స్వయం అవకాశం కోరాలి. వాణీతో పాటు వెనువెంట వృత్తి మరియు దృష్టిలో ఎంత శక్తి ఉండాలంటే ఎవరి సంస్కారాలనైనా తక్కువ


Created by Universal Document Converter

సమయంలో మార్చగలగాలి. వాణీతో పాటు వృత్తి మరియు దృష్టి కలవకపోతే సఫలత రాదు – ఇదే ముఖ్యసేవ. ఇప్పటి నుండే బేహద్ సేవలో బేహద్ ఆత్మలను ఆకర్షితం చేయాలి. ఏ సేవ ద్వారా అయితే ప్రజలు తయారవుతారు అని మీరు భావిస్తున్నారో ఆ ప్రజలు ప్రదర్శని ద్వారా తయారవుతున్నారు ఇప్పుడు మీరు బేహద్‌గా సుఖం ఇవ్వాలి. అప్పుడే విశ్వమంతా మిమ్మల్ని సుఖదాతగా అంగీకరిస్తుంది. విశ్వమహారాజుని విశ్వదాత అంటారు కదా! ఇప్పుడు మీరు అందరికీ సుఖం ఇచ్చినప్పుడే మిమ్మల్ని అందరు సుఖదాతగా అంగీకరిస్తారు. అందువలన ఇప్పుడు ముందుకి వెళ్ళాలి. ఒక్క సెకనులో అనేకుల సేవ చేయగలరా? ఏ విషయంలోనైనా ఫీల్ అయితే ఫెయిల్ అయిన దానికి గుర్తు. ఏ విషయంలోనైనా, సంస్కారాలలోనైనా, సంప్రదింపుల్లో అయినా, సేవలో అయినా ఫీల్ అయ్యారంటే ఫెయిల్ అయినట్లే. ఈరోజులలో 3 నెలలకి ఒకసారి పరీక్ష పెడుతున్నారు దానిలో ఫెయిల్ లేదా పాస్ అయితే ఆ మార్కులు అంతిమంలో నెంబర్ లభిస్తుంది. ఎవరైతే మాటిమాటికి ఫెయిల్ అయిపోతారో వారు అంతిమంలొ కూడా ఫెయిల్ అయిపోతారు. దీనికొరకు పూర్తిగా ఆవేశరహితంగా అవ్వాలి. అప్పుడే పూర్తిగా పాస్ అయినట్లు భావించండి. కొంచెం అయినా ఆవేశం ఉంటే పూర్తి పాస్ కాలేరు. మంచిది.

## సంపూర్ణస్థితి యొక్క గుర్తులు..... 2-4-70

అందరిలో వినాలనే సంకల్పం ఉంది. బాప్‌దాదాలో ఏమి సంకల్పం ఉంది? బాప్‌దాదా వినటం మరియు వినిపించడానికి అతీతంగా తీసుకువెళ్తున్నారు. ఒక్క సెకనులో మాటలకి అతీతం అవ్వటం వస్తుందా? ఎలా అయితే మాటలలోకి ఎంత సహజంగా మరియు త్వరగా వస్తున్నారో అదేవిధంగా మాటలకి అతీతంగా కూడా అంతే సహజంగా మరియు త్వరగా వెళ్ళగలుగుతున్నారా? మిమ్మల్ని ఏమని పిలుచుకుంటున్నారు? మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలు. ఇప్పుడు మాస్టర్ సర్వశక్తివాన్ నషా తక్కువగా ఉంటుంది అందువలనే ఒక సెకనులో మాటలలోకి రావటం, ఒక సెకనులో మాటలకి అతీతంగా అవ్వటం ఈ శక్తి యొక్క ప్రత్యక్షమెరుపు ముఖంలో కనిపించడం లేదు. 1. ఇప్పుడిప్పుడే మాటలలోకి రావాలి, ఇప్పుడిప్పుడే మాటలకి అతీతం అవ్వాలి. ఈ అభ్యాసం సహజంగా మరియు సరళంగా అయిపోయినప్పుడే సంపూర్ణత వచ్చినట్లు భావించండి. సంపూర్ణస్థితికి గుర్తు ఇదే. అప్పుడు పురుషార్థం అంతా సరళం అయిపోతుంది. పురుషార్థంలో అన్ని విషయాలు వచ్చేస్తాయి. స్మృతియాత్ర మరియు సేవ రెండూ పురుషార్థంలోకి వచ్చేస్తాయి. ఎప్పుడైతే ఈ రెండింటిలో సరళత అనుభవం అవుతుందో అప్పుడు సంపూర్ణస్థితి రానున్నట్లు భావించండి. సంపూర్ణస్థితి గల ఆత్మలు పురుషార్థం తక్కువ చేస్తారు, సఫలత ఎక్కువ పొందుతారు. ఇప్పుడు పురుషార్థం ఎక్కువ చేయవలసి వస్తుంది. పురుషార్థం కంటే సఫలత తక్కువగా వస్తుంది. ఈరోజు బాప్‌దాదా అందరి ముఖంలో ఒక విశేష విషయం పరిశీలిస్తున్నారు. ఏ విషయం పరిశీలిస్తున్నారో ఎవరికైనా టచ్ (గ్రహింపు) అవుతుందా? థాట్ రీడర్స్ (సంకల్పాలను గ్రహించేవారు) సంకల్పాలను గ్రహించగలుగుతున్నప్పుడు మాస్టర్ సర్వశక్తివంతుని ఆత్మలైన మీరు గ్రహించలేరా? ఇప్పుడు జరిగిన భట్టీ యొక్క పరీక్ష తీసుకోలేదు, ఈరోజు పరీక్ష ఇస్తున్నాను. అందరు పాస్ అవుతారు కానీ 1. పాస్ అయ్యేవారు 2. పాస్‌విత్‌ఆనర్ అయ్యేవారు. పాండవసేన శక్తుల కంటే ముందు ఉంటున్నారు, కొంతమంది ముందు,


Created by Universal Document Converter

కొంతమంది వెనుక ఉంటున్నారు. (గోపకులతో) మీరు శక్తులకు ముందు ఉంటున్నారా లేక వెనుక ఉంటున్నారా? ముందుకి పరుగు పెట్టాలనుకునే వారిని ఎవరూ ఆపలేరు. వారి విఘ్నాలే ఆపుతాయి కానీ ఇక ఎవరు ఆపాలనుకున్నా ఆపలేరు. అలాగే పాండవులు వెనుక ఉండటమే ముందు ఉండటం. వెనుక ఎందుకు ఉంటారు? గార్డ్ వెనుక ఉంటారు కదా! మీరు వెనుక ఉండే గార్డ్‌లా లేక ముందు ఉండేవారా? ఏ స్థానం మంచిగా అనిపిస్తుంది? గార్డ్ (రక్షకుడు) వెనుక ఉంటారు, గైడ్ (మార్గదర్శి) ముందు ఉంటారు. గైడ్ అయితే ముందే ఉంటారు కానీ పాండవులను గార్డ్‌గా చేసి శక్తుల రక్షణ కొరకు నిమిత్తంగా చేశారు. పాండవులు వెనుక ఉండి శక్తులను ముందు పెట్టాలి. గైడ్‌గా కాకూడదు, గార్డ్‌గా కావాలి. పాండవులు గైడ్‌గా అయితే అలజడి అయిపోతుంది.

అందువలనే పాండవసేన గార్డ్‌గా అవ్వాలి. మీరు ఏ పురుషార్థుల లైన్‌లో ఉన్నారు? పురుషార్థులకు ఎన్ని లైన్స్ తయారై ఉన్నాయి? 2. ఇప్పుడు బాప్‌దాదా అటువంటి మాస్టర్ సర్వశక్తివాన్‌గా తయారుచేసే చదువు చదివిస్తున్నారు – ఆ చదువు ద్వారా ఎవరి ముఖం ద్వారా అయినా వారి స్థితి మరియు సంకల్పం స్పష్టంగా అనుభవం అర్థం చేసుకోగలం. సంశయం కూడా ఉండదు. స్పష్టంగా తెలుస్తుంది. చదువు యొక్క అంతిమస్థితి ఇదే. సాకారంలో కూడా అంతిమంలో కొద్దిగా మెరుపు చూపించారు. సాకారంలో వెంట ఉన్నవారు ఇలాంటి కొన్ని విషయాలను గమనించారు. అలాంటి స్థితి పిల్లలందరికీ కూడా నెంబరువారీగా వస్తుంది. అలాంటి స్థితి తయారైనప్పుడు అంతిమస్వరూపం మరియు భవిష్య స్వరూపం మీ అందరి ముఖం ద్వారా అందరికీ స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పటి వరకు సాక్షాత్తు సాకార రూపం తయారవ్వదో అప్పటి వరకు సాక్షాత్కారం అవ్వదు. కనుక అతి సమీప రత్నాలు ఈ సబ్జెక్టుపై ధ్యాస ఉంచాలి. ఎంత సమీపంగా వస్తారో అంత స్వయం కూడా స్పష్టంగా మరియు వారి ముందు ఇతరులు కూడా స్పష్టంగా కనిపిస్తారు. ఎంతెంత ఎవరి పురుషార్థం స్పష్టం అవుతూ ఉంటుందో అంతంత వారి ప్రాలబ్ధం కూడా స్పష్టం అవుతూ ఉంటుంది. మరియు ఇతరులు కూడా వారి ముందు స్పష్టం అవుతారు. స్పష్టం అంటే సంతుష్టం అవ్వటం. ఎంత సంతుష్టం అవుతారో అంత స్పష్టంగా అవుతారు. స్పష్టమైన పిల్లలను సాకారంలో ఏమనేవారు? సత్యత మరియు స్వచ్ఛత. 3. ఎవరిలో స్వచ్ఛత మరియు సత్యత ఉంటుందో వారు సదా స్పష్టంగా ఉంటారు. స్వచ్ఛత ఉన్నప్పుడే అన్ని వస్తువులు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ పాఠం భట్టీలోని చివరి పాఠం. ఉదాహరణగా అవ్వటం అంటే ఇదే. ఎవరు ఏ విషయంలో అయినా ఉదాహరణగా అయితే దానికి ఫలంగా వారికి పరీక్షలో ఎక్కువ మార్కులు లభిస్తాయి.

కనుక నాలుగు సబ్జెక్టులపై విశేషంగా ధ్యాస పెట్టుకోవాలి. 1. స్మృతిశక్తి 2. స్నేహశక్తి 3. సహయోగశక్తి 4. సహనశక్తి. ఈ నాలుగు విషయాలు భట్టీ యొక్క విశేష విషయాలు. ఈ నాలుగు విషయాలలో బాప్‌దాదా ఏమి ఫలితం చూసారు? ఫలితం హర్షించేవిధంగానే ఉంది. అన్ని శక్తులు సమాన శాతంలో లేవు, తేడా ఉంది. నాలుగు శక్తులు ఉన్నాయి కానీ నాలుగు సమానంగా ఉండాలి. సమానత యొక్క శాతంలో తేడా ఉంది. ఫలితం ఏమిటి? 75% పాస్ అయ్యారు. 25% లోపం ఉంది కానీ అన్ని శక్తులు సమానంగా ఉండాలి. కొందరిలో ఒక శక్తి విశేషంగా ఉంది, కొందరిలో ఒక శక్తి విశేషంగా ఉంది. నాలుగు శక్తులు సమానంగా ఉన్నప్పుడే సంపూర్ణం అయినట్లు. (ఇప్పటి స్థితిలో శరీరం వదిలేస్తే భవిష్యత్తులో ఏమి ఫలం వస్తుంది?)


Created by Universal Document Converter

ఎవరైతే ఇలాంటి పురుషార్థులు ఉంటారో వారు ధైర్యవంతులే కదా! 4. బాప్‌దాదా కూడా ప్రతిజ్ఞ చేశారు - ఎవరైతే ధైర్యంతో ఉంటారో ఆ పిల్లలకు సహాయం చేస్తాను. ఇలా ధైర్యం పెట్టుకుని నడిచే పిల్లలు అంతిమం వరకు అదే ధైర్యంతో ఉంటారు కనుక అటువంటి పిల్లలకు సహాయం కూడా లభిస్తుంది. అందరి నుండి బుద్ధియోగం తొలగించి ఒకని స్మృతిలోనే ఉండే పురుషార్థిలు ఎవరైతే ఉంటారో వారికి బాబా సహాయం కారణంగా సహజం అయిపోతుంది. స్కాలర్‌షిప్ లభిస్తుందా, లేదా అనేది అంతిమం వరకు ధైర్యం పెట్టుకునే విషయంపై ఆధారపడి ఉంటుంది. ఎంత తక్కువ సమయం నుండి ధైర్యంతో నడుస్తూ ఉంటారో అంత చాలా సమయం బాబాతో సంబంధం త్రెగని కారణంగా గమ్యాన్ని చేరుకోగలరు. ఒకవేళ ఇప్పుడు కారణంగా అయినా, అకారణంగా అయినా ధైర్యం యొక్క లింక్ తెగిపోతే స్కాలర్‌షిప్ తీసుకోవటం కష్టం అవుతుంది. చాలా సమయం అనగా అంతిమం వరకు బాబాతో సంబంధం ఉంటే అదనపు సహాయం లభిస్తుంది. అందువలనే ఇప్పుడు ఈ చివరి పాఠాన్నే ఫక్కా చేయిస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం ఫలితంలో ఏమి చూసారు? సేవలో ఇన్‌చార్జ్ అవ్వటం వస్తుంది కానీ స్మృతిలో బ్యాటరీ చార్జ్ చేసుకోవటం తక్కువగా వస్తుంది. అర్థమైందా! సాకారరూపంలో అనుభవం చూసారు కదా! సాకారబాబాకి సేవాబాధ్యత అందరికంటే ఎక్కువ ఉండేది. పిల్లలకి బాబా కంటే ఎంత తక్కువ బాధ్యత ఉంది. పిల్లలకు కేవలం సేవాబాధ్యత ఒకటే ఉంది. కానీ సాకారబాబాకి అన్ని బాధ్యతలు ఉండేవి. సంకల్పాల సాగరంగా ఉండేవారు. బాధ్యతల సంకల్పాలలో ఉండేవారు కానీ సాగరం యొక్క అలలలో ఉన్నట్లు కనిపించేవారా లేక లోతులలో ఉన్నట్లు కనిపించేవారా? పిల్లలకు అలలలో తేలియాడటం వస్తుంది కానీ లోతులకి వెళ్ళటం రావటంలేదు. దీనికి సహజ సాధనం ఇంతకు ముందే చెప్పాను - అభ్యాసం చేయండి. ఇప్పుడిప్పుడే ధ్వనిలోకి రావాలి మరియు ఇప్పుడిప్పుడే మాస్టర్ సర్వశక్తివంతులై ధ్వనికి అతీతం అవ్వాలి. ఇప్పుడిప్పుడే యొక్క అభ్యాసం చేయండి. ఎంత కార్యవ్యవహారాలు ఉన్నా కానీ మధ్యమధ్యలో ఒక సెకను అయినా తీసి దీనిని ఎంతగా అభ్యాసం చేస్తూ ఉంటారో అంతగా ప్రత్యక్షరూపం తయారవుతుంది. అభ్యాసం తక్కువగా ఉన్న కారణంగానే ప్రత్యక్షరూపం కూడా తక్కువగా కనిపిస్తుంది. అప్పుడప్పుడు సాగరం యొక్క అలలలోకి, అప్పుడప్పుడు సాగరం యొక్క లోతులకి వెళ్ళే అభ్యాసం చేయండి. ఈరోజు విశేషంగా ఇదే విషయం పరిశీలన చేస్తున్నారు - పిల్లలలో ఎంత సాహసం ఉందో అంత సహనశక్తి ఉందా? సాహసం ఎంత ఉంది మరియు సహనశక్తి ఎంత ఉంది అనేది చూస్తున్నారు. ఎంతెంత స్వయం పురుషార్థంలో సంతుష్టంగా, స్పష్టంగా ఉంటారో అంత వారి ముందు స్పష్టంగా కనిపిస్తారు. ఇప్పుడు పరీక్ష అయిపోయింది, ఫలితం కూడా వినిపించాను. ఇక పాండవుల విషయం మిగిలిపోయింది. బాప్‌దాదా దగ్గర పురుషార్థీల వరుసలు ఎన్ని ఉన్నాయి? ఇతరులను చూడకుండా మీ లైన్ చూసుకుంటూ ఉన్నారా లేక లైన్ కూడా చూడకుండా మిమ్మల్ని మీరు చూసుకుంటున్నారా?

5.1. తీవ్రపురుషార్థుల యొక్క వరుస. 2. పురుషార్థీల యొక్క వరుస 3.గుప్త పురుషార్థీల యొక్క వరుస 4. బలహీన పురుషార్థుల యొక్క వరుస. ఇప్పుడు చెప్పండి మీరు ఏ వరుసలో ఉన్నారు? మీకే తెలుసు బాబా అనే మాట మాట్లాడవలసిన అవసరం ఉండదు. మా అందరికీ తెలుసు అనే సమయం కూడా త్వరలో రానున్నది. ఎందుకంటే మాస్టర్ సర్వశక్తివంతులు కదా! సర్వ శక్తులు సమానంగా అయిపోతాయి. మాస్టర్ సర్వశక్తివంతులు అయిపోతారు. బాబాకి


Created by Universal Document Converter

ఇంత నిశ్చయం ఉంది. 6. నిశ్చయబుద్ధిగా ఉన్నవారికి విజయం లభించే తీరుతుంది. బాబా మరియు స్వయం నిశ్చయబుద్ధి అయితే ఇక విజయం ఎక్కడికి వెళ్తుంది? నిశ్చయబుద్ధి వెనుకే విజయం వస్తుంది. వారు విజయం వెనుక పరుగు పెట్టరు, విజయం వారి వెనుక పరుగుపెడుతుంది. మేము విజయీగా అయ్యాం అనే సంకల్పాన్ని కూడా వారు త్యాగం చేస్తారు. అలాంటి సర్వస్వత్యాగులుగా ఉంటారు. సర్వస్వత్యాగిగా మరియు సర్వ సంకల్పాల త్యాగిగా ఉంటారు. కేవలం సర్వ సంబంధాల త్యాగమే కాదు, సర్వ సంకల్పాల ద్వారా కూడా త్యాగి అవ్వాలి – ఇదే సంపూర్ణస్థితి.

## సర్వ పాయింట్స్ (విషయాలు) యొక్క సారం - పాయింట్ (బిందువు) అవ్వండి..... 5-4-70

అందరు వినాలనుకుంటున్నారా లేక సంపూర్ణం అవ్వాలనుకుంటున్నారా? సంపూర్ణం అయిన తర్వాత వినటం ఉంటుందా? మొదట వినటం, తర్వాత సంపూర్ణం అవ్వటం. ఏవైతే వాఖ్యాలు విన్నారో వాటన్నింటి యొక్క స్వరూపం ఏమిటి? వినిన పాయింట్స్ యొక్క స్వరూపంగా ఎలా అవ్వాలి? అన్ని పాయింట్స్ యొక్క సారం లేదా స్వరూపం – పాయింట్‌గా (బిందువు) అవ్వటం. అన్ని పాయింట్ యొక్క సారం కూడా పాయింట్‌లోనే వస్తుంది కనుక బిందురూపంగా అవ్వాలి. బిందువు అతి సూక్ష్మంగా ఉంటుంది, దానిలో అన్నీ ఇమిడి ఉంటాయి. ఈ సమయం యొక్క ముఖ్య పురుషార్థం ఏమిటి? ఇప్పుడు విస్తారాన్ని మలుచుకునే పురుషార్థం చేయాలి. ఎవరికైతే విస్తారాన్ని మలుచుకునే పద్ధతి వస్తుందో వారే బాప్‌దాదా సమానంగా అవుతారు. మలుచుకోవాలి మరియు సర్దుకోవాలి అని ఇంతకు ముందు కూడా చెప్పాను కదా! బీజంలో ఏ శక్తి ఉంటుంది? వృక్షం యొక్క విస్తారాన్ని తనలో ఇముడ్చుకునే శక్తి ఉంటుంది. ఇప్పుడు ఏమి పురుషార్థం చేయాలి? బీజ స్వరూప స్థితిలో స్థితులయ్యే అంటే విస్తారాన్ని మలుచుకునే పురుషార్థం చేయాలి.

కనుక పరిశీలించుకోండి – విస్తారం చేయటం సహజమే కానీ విస్తారాన్ని మలుచుకోవటం సరళం అయ్యిందా? ఈరోజులలో సైన్స్‌వారు కూడా విస్తారాన్ని మలిచే పురుషార్థమే చేస్తున్నారు. విజ్ఞానశక్తి వారు కూడా శాంతిశక్తి సేన అయిన మిమ్మల్నే అనుసరిస్తున్నారు. శాంతి శక్తి సేన ఎలా పురుషార్థం చేస్తున్నారో అలాగే వారు కూడా చేస్తున్నారు. మొదట శాంతిశక్తి సేన ఆవిష్కరిస్తారు ఆ తర్వాత విజ్ఞానశక్తి వారు తమ రూపంలో ఆవిష్కరిస్తారు. ఇక్కడ స్థితి ఎంత పరిశుద్ధం అవుతూ ఉంటుందో అలాగే విజ్ఞానం కూడా పరిశుద్ధం అవుతూ ఉంటుంది. ఏ విషయాలైతే మొదట్లో వారికి అసంభవం అనిపించేవో ఈ విషయాలు ఇప్పుడు సంపూర్ణం అవుతున్నాయి. అలాగే ఇక్కడ కూడా అసంభవ విషయాలు సరళం మరియు సంభవం అవుతున్నాయి. మిమ్మల్ని మీరు అందరికీ సమీపంగా తీసుకురావాలి – ఇదే ముఖ్య పురుషార్థం చేయాలి. మాటలలోకి రావటం ఎంత సహజమో అంతగానే మాటలకి అతీతంగా వెళ్ళటం సహజంగా ఉండాలి. దీనినే సంపూర్ణస్థితికి సమీపస్థితి అంటారు. ఇది ఏ గ్రూప్? ఈ గ్రూప్‌లోని ప్రతి ఒక్కరి మూర్తిలో ఎవరి విశేషత వారికి ఉంది. విశేషత కారణంగానే సృష్టిలో విశేష ఆత్మలు అయ్యారు. విశేష ఆత్మలే కానీ ఇప్పుడు ఏవిధంగా తయారవ్వాలి? విశేష ఆత్మలే కానీ ఇప్పుడు


Created by Universal Document Converter

శ్రేష్ఠంగా అవ్వాలి. శ్రేష్ఠంగా అవ్వడానికి భట్టీలో ఏమి చేస్తారు? ఈ గ్రూప్‌లో ఒక విశేషత ఉంది. అది ఇప్పుడు ఎవరిలో లేదు. ఆ ఒక విశేషత ఏమిటి? మీ విశేషత తెలుసా? ఈ గ్రూప్ యొక్క విశేషత ఏమిటంటే పురుషార్థం యొక్క శాతంలో ఒకరికొకరు సమీపంగా ఉన్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో ఏదో చేసి చూపించాలి అనే ఉత్సాహం ఉంది. అందువలన ఈ గ్రూప్‌కి తెలివైనవారు మరియు నమ్మకధారి గ్రూప్ అని బాప్‌దాదా పేరు ఇస్తున్నారు. మరియు ఈ గ్రూప్ సృష్టి ఎదురుగా తమ అసలైన రూపాన్ని ప్రత్యక్షం చేసి చూపిస్తుంది. మీరు మైదానంలో నిలబడి ఉన్న సేన. మీరు వెన్నెముక లాంటివారు. బాప్‌దాదా యొక్క కర్తవ్యాన్ని ప్రత్యక్షం చేసే భుజాలు ఇవి. భుజాలలో ఏమేమి అలంకారాలు ఉంటాయో తెలుసా? బాప్‌దాదా యొక్క భుజాలు అలంకారధారులు. బాప్‌దాదాకి భుజాలు అయిన మేము అలకారధారులుగా ఉన్నామా? అని మిమ్మల్ని మీరు అడగండి. ఏయే అలంకరణలను ధారణ చేసి మైదానంలో ఉపస్థితులై ఉన్నారు? అన్ని అలంకరణల గురించి తెలుసు కదా? అలంకారధారి భుజాలేనా? అలంకారధారి శక్తులే బాప్‌దాదాని ప్రత్యక్షం చేస్తాయి. శక్తుల భుజాలను ఎప్పుడూ ఖాళీగా చూపించరు. అలంకారాలను ధారణ చేయటంలో అలంకరణ స్థిరంగా ఉంటే ప్రత్యక్షత జరుగుతుంది. ఈరోజు బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? ఒకొక్క భుజం యొక్క అలంకరణ మరియు వేగం చూస్తున్నారు. ఈ గ్రూప్‌ని భట్టీలో ఎలా తయారు చేస్తారు? శక్తుల ముఖ్యగుణం ఏమిటి?

ఈ గ్రూప్‌లో శక్తుల మొదటి గుణం - నిర్భయత మరియు రెండవ గుణం - విస్తారాన్ని ఒక్క సెకనులో మలుచుకునే యుక్తి కూడా నేర్చుకోవాలి. ఏకత మరియు ఏకీరసస్థితి ఉండాలి. అనేక సంస్కారాలను ఒకే శుద్ధ సంస్కారంగా ఎలా చేయాలో కూడా ఈ భట్టీలో నేర్చుకోవాలి. 1. తక్కువ సమయం మరియు తక్కువ మాట్లాడాలి కానీ సఫలత ఎక్కువగా ఉండాలి. ఈ పద్ధతి నేర్పించాలి. వినాలి మరియు స్వరూపంగా అవ్వాలి. వినటం ఎక్కువగా మరియు స్వరూపంగా అవ్వటం తక్కువగా ఉండకూడదు. వింటూ ఉండాలి మరియు తయారవుతూ ఉండాలి. ఇప్పుడు సాక్షాత్కారమూర్తి అయి వెళ్ళాలి, వాచా మూర్తిగా కాదు.

ఎవరు మిమ్మల్ని చూసినా కానీ ఆకారి మరియు అలంకారిగా చూడాలి. తెలివి చాలా ఉంది కానీ ఇప్పుడు ఏమి చేయాలి? జ్ఞానం యొక్క సారం ఏదైతే ఉందో దానిలో ఉండాలి. అప్పుడే బాప్‌దాదా యొక్క ఆశని ప్రత్యక్షం చేసి చూపించగలరు. సారం ఏమిటో తెలుసు కదా! జ్ఞానంలోని ముఖ్య విషయాలే సారం. ఆ ముఖ్య విషయాలను ధారణ చేస్తే అన్ని అవసరాలు పూర్తి అయిపోతాయి. ఇప్పుడు ఏవో అవసరాలు ఉన్నాయి. కానీ ఈ అవసరాలను సదాకాలికంగా పూర్తి చేసుకోవడానికి రెండు విషయాలు అవసరం. ఆకారి మరియు అలంకారి అవ్వాలి. ఆకారి మరియు అలంకారిగా అయ్యేటందుకు కేవలం ఒక మాటని ధారణ చేయాలి. ఆకారి మరియు అలంకారి రెండూ వచ్చే ఆ మాట ఏమిటి? ఆ ఒక్క మాట - లైట్.

2. లైట్ అంటే ఒక అర్థం - జ్యోతి మరియు లైట్ యొక్క రెండవ అర్థం - తేలిక, అంటే ప్రకాశమయం మరియు తేలికతనం. అలంకారి కూడా మరియు ఆకారి కూడా జ్యోతి స్వరూపం మరియు జ్వాలాస్వరూపంగా ఉండాలి మరియు తేలికగా ఆకారిగా అవ్వాలి. లైట్ అనే ఒకే మాటలో రెండు విషయాలు వచ్చాయి కదా. దీనిలో కర్తవ్యం కూడా వచ్చేస్తుంది. కర్తవ్యం ఏమిటి? లైట్‌హౌస్ అవ్వాలి. లైట్ అనే మాటలో స్వరూపం కూడా వస్తుంది మరియు కర్తవ్యం కూడా వస్తుంది. ఒకటి మీ యొక్క బిందుస్వరూపం యొక్క తిలకం మరియు రెండవది


Created by Universal Document Converter

భవిష్యరాజ్యతిలకం. రెండింటి యొక్క స్మృతి ఉండాలి దానికి గుర్తుగానే ఈ తిలకం పెడుతున్నారు. గుర్తుని చూసి నషా ఉండాలి. ఈ గుర్తు సదాకాలికంగా నషా కొరకు ఇస్తున్నారు. ఇంద్రజాలికులు ఏమి చేస్తారు? ఏదైనా వస్తువుని సమీపంగా కూడా చూపిస్తారు మరియు దాచేస్తారు. పెద్ద వస్తువుని చిన్నదిగా మలిచి చూపిస్తారు - అదే ఇంద్రజాలం. అలాగే విస్తారాన్ని మలిచే ఇంద్రజాలం నేర్చుకోవాలి. విస్తారంలోకి వెళ్తూ మరలా వెంటనే మలుచుకునే పురుషార్థం చేయండి. ఏ సమయంలో అయితే బుద్ధి బాగా విస్తారంలోకి వెళ్ళిపోతుందో ఆ సమయంలో ఇంత విస్తారాన్ని మలుచుకోగలుగుతున్నానా అని అభ్యాసం చేసి చూడండి. అప్పుడే బాబా సమానంగా అవుతారు. ఇటువంటి ఇంద్రజాలాన్ని చేసి చూపించండి. మంచిది -

టీచర్స్ కొరకు బాప్‌దాదా ద్వారా లభించిన జ్ఞానరత్నాల బహుమతి :-

తిలకం ఎందుకు పెట్టుకుంటారు? ఎలా అయితే తిలకాన్ని మస్తకంలోనే పెట్టుకుంటారో అదేవిధంగా బిందుస్వరూపం యొక్క తిలకం కూడా సదా పెట్టుకుని ఉండాలి. రెండవది భవిష్యత్తు యొక్క రాజ్య తిలకం. రెండింటి స్మృతి ఉండాలి. దానిని గుర్తుగానే ఈ తిలకం. గుర్తుని చూస్తూ నషాలో ఉండాలి. ఈ గుర్తు సదాకాలికం కొరకు ఇస్తున్నారు. సర్వ విషయాల సారం బిందువు ఎలాగో; అలాగే ఈ తిలకం కూడా బిందువు. ఇముడ్చుకోవటం మరియు సర్దుకోవటం వస్తుందా? ఇది గారడీ పని. గారడీ చేసేవారు ఏదైనా వస్తువుని మలిచి చూపిస్తారు మరియు ఇమిడ్చి కూడా చూపిస్తారు. పెద్దదాన్ని చిన్నదానిలోకి మలిచి చూపిస్తారు. ఈ గారడీ నేర్చుకోవాలి. ఈ అభ్యాసాన్ని ఇక్కడ చేయండి. విస్తారంలోకి వెళ్తూ మరలా విస్తారాన్ని ఇముడ్చుకునే పురుషార్థం చేయండి. బుద్ధి చాలా విస్తారంలోకి వెళ్ళిన సమయంలో ఈ అభ్యాసం చేయండి. అంత విస్తారాన్ని ఇముడ్చుకోగలినప్పుడే బాబా సమానంగా కాగలరు. బాబాని జాదూగర్ అని అంటారు. కదా! మరి పిల్లలు ఎవరు? శీతల స్వరూపం మరియు జ్యోతి స్వరూపం రెండింటి స్వరూపంలో స్థితులవ్వటం వస్తుందా? రెండింటి స్వరూపంలో స్థితులయ్యే అభ్యాసం వచ్చినప్పుడే ఏకీరస స్థితిలో స్థితులు కాగలరు. ఇదే వర్తమాన పురుషార్థం. ఈ పుష్పాలను ఎందుకు ఇస్తున్నారు? అనేక జన్మలుగా బాబాకి పూజ చేశారు దాని యొక్క ఫలితాన్ని బాబా ఈ ఒక జన్మలోనే ఇస్తున్నారు. ఎవరు అతీతంగా ఉంటారో వారే అతిప్రియంగా ఉంటారు. సర్వులకి అతిప్రియంగా కావాలంటే స్వయం ఎంత సర్వ విషయాలతో అతీతం అవుతారో అంతగానే ప్రియంగా కాగలరు. ఎంత అతీతస్థితియో అంత ప్రియమైన స్థితి కూడా ఉండాలి. మరియు ఎవరైతే ఈ విధంగా అతీతంగా మరియు ప్రియంగా అవుతారో వారికి బాప్‌దాదా యొక్క తోడు లభిస్తుంది. ఏ ఆత్మకి అయినా ప్రియంగా కాలేకపోతున్నారంటే హద్దు స్వభావ సంస్కారాల నుండి అతీతంగా కాలేదని అర్థం. ఎంతగా ఎవరికి అతీతస్థితి అనుభవం అవుతుందో అంతగా సర్వులకి స్వతహాగానే ప్రియంగా అవుతారు. ప్రియంగా అవ్వడానికి పురుషార్థం లేదు, అతీతంగా అవ్వటానికి పురుషార్థం చేయాలి. అతీతంగా అయిన దానికి ప్రాలబ్ధంగా ప్రియంగా అవుతారు. అది ఇప్పటి ప్రాలబ్ధం. 3. ఎలా అయితే బాబా సర్వులకు ప్రియమైనవారో అదేవిధంగా పిల్లలు కూడా విశ్వంలోని ఆత్మలందరికీ ప్రియంగా కావాలి. దాని కొరకు పురుషార్థం ఏమిటంటే నడవడికలో అతీతస్థితి ఉండాలి. విశ్వానికి అతీతంగా అయి విశ్వానికి ప్రియంగా అయ్యేటందుకు ఈ తిలకం పెట్టబడింది. ఈ గ్రూపు వారికి హర్షితస్థితి ఉంది కానీ హర్షిత స్థితితో పాటూ మరే స్థితి కలవాలి? ఆకర్షణామూర్తిగా ఎలా అవుతారు? ఎప్పుడైతే మీ బుద్ధి అన్ని ఆకర్షణల నుండి


Created by Universal Document Converter

అతీతం అవుతుందో అప్పుడే మీరు ఆకర్షణామూర్తి అవుతారు. బుద్ధిలో ఆకర్షణ ఉన్నంత వరకు ఆకర్షణామూర్తిగా కాలేరు. ఎవరైతే ఆకర్షణామూర్తి అవుతారో వారే ఆకారమూర్తిగా కూడా కాగలరు. బాబా ఆకారిగా ఉంటూ కూడా ఆకర్షణామూర్తిగా ఉంటారు కదా! ఎంతెంత ఆకారిగా అవుతారో అంతంత ఆకర్షణామూర్తిగా అవుతారు. భూమికి అతీతంగా అంతరిక్షంలోకి వెళ్ళినప్పుడు భూమి యొక్క ఆకర్షణకి అతీతం అయిపోతారు కదా! అదేవిధంగా మీరు పాతప్రపంచం యొక్క ఆకర్షణకి అతీతం అయిపోతారు. అప్పుడు ఆకర్షణమూర్తిగా అవుతారు. సాకారంలో ఉంటూ కూడా అందరికీ ఆకారిగా కనిపించాలి. సేవ ద్వారా కూడా చాలా బలం లభిస్తుంది. 1. పురుషార్థం యొక్క బలం 2.ఇతరుల సేవ ద్వారా లభించే బలం. రెండు బలాలు లభిస్తాయి. బాప్‌దాదా ద్వారా స్నేహం ఎలా లభిస్తుందో తెలుసా? ఎంతెంత బాబా కర్తవ్యంలో సహయోగి అవుతారో అంతంత స్నేహం లభిస్తుంది. కర్తవ్యంలో చేసే సహయోగం ద్వారానే స్నేహం లభిస్తుంది. ఇలా అనుభవం అవుతుందా? ఏ రోజు అయితే కర్తవ్యంలో ఎక్కువ సహయోగి అవుతారో ఆ రోజు విశేష స్నేహం అధికంగా అనుభవం అవుతుందా? సదా సహయోగిగా మరియు సదా స్నేహిగా కావాలి. స్వమానం ఎలా లభిస్తుంది? ఎంత నిర్మానంగా ఉంటారో అంత స్వమానం లభిస్తుంది. మరియు ఎంతెంత బాప్‌దాదా సమానంగా అవుతారో అంతంత స్వమానం లభిస్తుంది. నిర్మానంగా కూడా అవ్వాలి మరియు స్వమానంలో కూడా ఉండాలి. ఈ పురుషార్థం చేయాలి. నిర్మానత మరియు సమానతలో కూడా లోపం ఉండకూడదు. మరియు స్వమానంలో కూడా లోపం ఉండకూడదు. మీ స్వమానం యొక్క పరిశీలన సమానత ద్వారా తెలుస్తుంది. మీ ద్వారా బాప్‌దాదాని సాక్షాత్కారం చేయించేటందుకు మీరు ఏవిధంగా తయారుకావాలి? ఏ వస్తువు యొక్క సాక్షాత్కారం అయినా దేని ద్వారా జరుగుతుంది? దర్పణం ద్వారా. కనుక మిమ్మల్ని మీరు దర్పణంగా తయారు చేసుకోవాలి. 4. సంపూర్ణ అర్పణ అయినప్పుడే దర్పణంగా అవుతారు. సంపూర్ణ అర్పణయే శ్రేష్ఠ దర్పణం. ఈ దర్పణం ద్వారా స్పష్టంగా సాక్షాత్కారం జరుగుతుంది. ఒకవేళ యోగ్యతననుసరించి, శక్తిననుసరించి అర్పణ అయితే దర్పణం కూడా యోగ్యత మరియు శక్తిననుసరించే కాగలరు. సంపూర్ణ అర్పణ అంటే స్వయం యొక్క అభిమానం కూడా అర్పణ చేయాలి. మిమ్మల్ని మీరు ఏవిధంగా భావిస్తున్నారు?

5. కుమారీల విశేష కర్తవ్యం ఇదే - బాప్‌దాదా యొక్క సాక్షాత్కారం చేయించాలి. కేవలం వాణీ ద్వారా కాదు మీ ముఖం ద్వారా సాక్షాత్కారం చేయించాలి. బాబాలో ఏవైతే విశేషతలు ఉన్నాయో వాటిని సాకారంలోకి తీసుకురావాలి. ఇది విశేష గ్రూపు. ఈ గ్రూపు వారిని సాకార బాబా అంటూండేవారు - చేసేవారే అర్జునులు. వారే దేవుని సమానం. కనుక ఈ గ్రూపు వారు కూడా బాబా సమానంగా కావాలి. మస్తకంలో తిలకం ఏవిధంగా మెరుస్తుందో అదేవిధంగా సృష్టిలో స్వయం మెరిసేవారిగా తయారుకావాలి. ఇటువంటి లక్ష్యం ఉంచుకోవాలి. సేవలో సహయోగి అయిన కారణంగా బాప్‌దాదాకి కూడా విశేషమైన స్నేహం ఉంది, సహయోగం ఉంది కానీ స్నేహంతోపాటు ఇప్పుడు శక్తి నింపుకోవాలి. ఇప్పుడు శక్తిస్వరూపంగా అవ్వాలి. శక్తిలో కూడా విశేషంగా ఈ గ్రూప్ ఏ శక్తిని నింపుకోవాలి? సహనశక్తిని నింపుకోవాలి. ఎవరిలో సహనశక్తి తక్కువగా ఉంటుందో వారిలో సంపూర్ణత కూడా తక్కువగా ఉంటుంది. విశేషంగా ఈ శక్తిని ధారణ చేసి శక్తిస్వరూపంగా కావాలి. 6. తృప్తి ఆత్మగా ఉండేవారి విశేషగుణం - నిర్భయంగా మరియు సంతుష్టంగా ఉంటారు. ఎప్పుడైతే స్వయం సంతుష్టంగా ఉంటారో

Created by Universal Document Converter

వారు ఇతరులను సంతుష్టం చేయగలరు. వారిలో సర్వగుణాలు వచ్చేస్తాయి. ఎంత శక్తిస్వరూపంగా అవుతారో అంత బలహీనతలు ఎదురుగా ఉండలేవు. కనుక శక్తిస్వరూపంగా అయి వెళ్ళాలి. బ్రహ్మాకుమారీగా కూడా కాదు. కుమారీ రూపంలో అక్కడక్కడ బలహీనత వస్తుంది. శక్తి స్వరూపంలో సహరించే శక్తి కూడా ఉంటుంది. శక్తులు సదా విజయీగా ఉంటారు. శక్తుల మెడలో సదా విజయీమాల ఉంటుంది. శక్తిరూపం యొక్క విస్మృతి ద్వారా విజయం కూడా దూరం అయిపోతుంది. అందువలన సదా మిమ్మల్ని మీరు శక్తిగా భావించండి. పిల్లలు బాబా కంటే గొప్ప ఇంద్రజాలికులు. ఎందుకంటే బాబాని ఏవిధంగా కావాలంటే ఆవిధంగా చేసుకోగలరు. భగవంతుడు ఏది కావాలంటే దానిని తయారుచేసుకోగలడు అనే మహిమ ఉంది కానీ భగవంతుడిని ఎలా కావాలంటే అలా తయారుచేసుకోగలవారు ఎవరు? పిల్లలు. అవ్యక్తుడైన బాబాని వ్యక్తంలోకి తీసుకువస్తున్నారు. ఇది గారడీ కదా! అవ్యక్తమయ్యే రోజు దగ్గరలో ఉంది కనుక అవ్యక్తంగా అయ్యే సహాయం లభించింది. జ్ఞానమూర్తి మరియు స్మృతిమూర్తి రెండింటిలో సమానంగా ఉండాలి.

7. ఎప్పుడు కావాలంటే అప్పుడు జ్ఞానమూర్తిగా, ఎప్పుడు కావాలంటే అప్పుడు స్మృతిమూర్తిగా కావాలి. ఎవరు ఎంత స్వయం స్మృతిమూర్తిగా ఉంటారో అంతగానే ఇతరులకు బాబా స్మృతిని ఇప్పించగలరు. స్మృతిమూర్తి అయ్యి అందరికీ స్మృతి ఇప్పించాలి. మీరు సమయం కొరకు ఎదురుచూస్తున్నారా లేక సమయం మీ కొరకు ఎదురుచూస్తుందా? మీరు సమయం కొరకు ఎదురు చూడకూడదు. ఎప్పుడు సమయం వచ్చినా మీరు ఎవరెడీగా ఉండాలి. ఎదురుచూడటం వదిలి తయారీలు చేయండి. ఎప్పుడైతే మిమ్మల్ని మీరు పూర్తిగా తయారుచేసుకుంటారో అప్పుడు ఇక ఎదురు చూడవలసిన అవసరం ఉండదు. వీరినే ఎవరెడీ అంటారు. అన్నింటిలో ఎవరెడీ అవ్వాలి. కేవలం సేవలోనే కాదు, పురుషార్థంలో కూడా ఎవరెడీ అవ్వాలి. సంస్కారాలకు సమీపంగా చేసుకోవటంలో కూడా ఎవరెడీగా ఉండాలి. మీపై విశేష స్నేహం ఉంది అందువలనే బాబా విశేషంగా అయ్యే విషయాలు చెప్తున్నారు. వృక్షంలో వచ్చే లేత ఆకులు, పూలు ఎలా ఉంటాయి? మొదటి ఆకులు పాతగా ఉంటాయి, లేత ఆకులు బావుంటాయి. అలాగే మీరు కూడా క్రొత్తగా వచ్చారు కానీ ప్రియమైనవారు. వెనుక వచ్చినవారు చాలా మెత్తనివారు. ఎంత మెత్తదనమో అంత గట్టితనం కూడా ఉండాలి. కోమలంగా అవ్వటంతో పాటు అద్భుతం కూడా చేయాలి. కోమలత మరియు అద్భుతం రెండు వెనువెంట ఉండటం ద్వారా అద్భుతం చేసి చూపించగలరు. ఏదోక అద్భుతం చేసి చూపించాలి అనే లక్ష్యం పెట్టుకోవాలి. ఎటువంటి కర్మ చేస్తే అటువంటి పేరు వస్తుంది. 8. శ్రేష్ఠ కర్మ చేస్తే శ్రేష్ఠ మణి అని అంటారు. శ్రేష్ఠమణిగా అయ్యేటందుకు సర్వ కార్యాలు శ్రేష్ఠంగా చేయవలసి ఉంటుంది. మనసా, వాచా, కర్మణాలో సరళత మరియు సహనశీలత రెండూ ఉండాలి. సరళత ఉండి సహనశీలత లేకపోతే కూడా శ్రేష్ఠంగా కాదు. అందువలన సరళత మరియు సహనశీలత రెండు వెనువెంట అవసరం. సహనశీలత లేకుండా సరళత ఉంటే దానిని భోళాస్థితి అంటారు. సరళతో పాటు సహనశీలత కూడా ఉంటే దానిని శక్తిస్వరూపం అంటారు. శక్తులకి సరళత మరియు సహనశీలత రెండు గుణాలు కావాలి. ఇప్పటి ఫలితంలో చూసిందేమిటంటే అక్కడక్కడ సహనశీలత ఎక్కువగా, అక్కడక్కడ సరళత ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ రెండింటినీ సమానంగా చేసుకోవలసి ఉంది. మధురత కూడా ఉండాలి, శక్తిరూపం కూడా ఉండాలి. చాలా దేవతల చిత్రాలు చూసి


Created by Universal Document Converter

ఉంటారు కదా! వాటిలో ఏమి చూసారు? ఎంత జ్వాలయో అంత శీతలత. కర్తవ్యంలో జ్వాలారూపంగా ముఖం శీతలంగా ఉంటుంది. ఇదే అంతిమస్వరూపం. ఎంతెంత దేహం నుండి అతీతంగా ఉంటారో అంత సమయం విషయాల నుండి కూడా అతీతంగా ఉంటారు. వస్త్రం ధరించటం సహజమా లేక కష్టమా? అదేవిధంగా అతీతస్థితి నుండి శరీరంలోకి రావాలి మరలా శరీరభ్రాంతి నుండి అతీతం అయిపోవాలి. ఈ అభ్యాసం కూడా అంత సహజంగానే అనుభవం కావాలి. ఇప్పుడిప్పుడే శరీర రూపి వస్త్రాన్ని ధరించాను, ఇప్పుడిప్పుడే వదిలేసాను. ఈ విశేష విషయంపై ఇప్పుడు పురుషార్ధం చేయాలి. ఈ ముఖ్య పురుషార్ధం చేసినవారే ముఖ్య రత్నాలలో ఒకరిగా అవుతారు. బిందువు పెట్టడం ఎంత సహజమో బిందురూపంగా అవ్వటం కూడా అంత సహజంగా అనిపించాలి. బ్రాహ్మణులు ఏది ఇచ్చి పుచ్చుకోవాలి? స్నేహం ఇవ్వాలి మరియు స్నేహం తీసుకోవాలి. స్నేహం ఇవ్వటం ద్వారానే స్నేహం లభిస్తుంది. బాబా నుండి కూడా స్నేహం తీసుకుంటున్నారు. అటువంటి స్నేహీలే సదా బాబాకి సమీపంగా ఉంటారు. స్నేహం ఉన్నవారు దూరంగా ఉన్నా కానీ సమీపంగా ఉన్నట్లే.

బాప్‌దాదాకి సమీపంగా వచ్చేటందుకు స్నేహాన్ని ఇచ్చి పుచ్చుకుంటూ సమీపంగా రండి. రాత్రి, పగలు ఈ ఇచ్చి పుచ్చుకోవటంలోనే సమయం గడపాలి. ఇదే బ్రాహ్మణ కర్తవ్యం మరియు లక్షణం కూడా. స్నేహిగా అయ్యేటందుకు ఏమి చేయాలి? ఎవరు ఎంత విదేహి అవుతారో వారు అంత స్నేహి అవుతారు. విదేహిగా అవ్వటం అంటే స్నేహిగా అవ్వటం. ఎందుకంటే బాబా విదేహి కదా! అదేవిధంగా దేహంలో ఉంటూ విదేహిగా ఉండేవారు సర్వులకి స్నేహిగా అవుతారు - ఇదే నోట్ చేసుకోండి. విదేహిగా ఎంత సమయం ఉంటున్నారు? ఇటువంటి శ్రేష్టసౌభాగ్యం గురించి స్వప్నంలోనైనా ఆలోచించారా? ఎలా అయితే ఈ విషయంలో స్వప్నంలో కూడా సంకల్పంలో కూడా లేదో అదేవిధంగా బలహీనతలు ఏవైతే ఉన్నాయో వాటి గురించి స్వప్నంలో కూడా సంకల్పం రాకూడదు. ఈవిధమైన పురుషార్ధం చేయాలి. ఈ బలహీనతలు పూర్వపు అనేక జన్మలోనివి. వర్తమానజన్మ కొరకు ఈ బలహీనతలను ప్రాయలోపం చేయండి. మాస్టర్ సర్వశక్తివంతులేనా? సర్వశక్తివంతుని పిల్లలు అంటే సర్వశక్తివంతులు. నేను ఇది చేయలేను అని ఎప్పుడూ అనకండి. అన్నీ చేయగలను. అసంభవ విషయమేమీ లేదు. కష్టమైన విషయం కూడా సహజం అయిపోతుంది. మాస్టర్ సర్వశక్తివంతులకి ఏదైనా కష్టం అవుతుందా? అవ్వదు. కనుక మాస్టర్ సర్వశక్తివంతులుగా అవ్వాలి. ఒక శక్తి కూడా లోపంగా ఉండకూడదు. ఎక్కడైనా ఒంటరిగా అయితే బాబాని తోడుగా భావించుకోండి. ఎక్కడికైనా ఒంటరిగా పంపిస్తే తోడుగా అనుభవం చేసుకుంటారు కదా! శివబాబా తోడుగా ఉంటే ఎక్కడైనా ఒంటరిగా ఉన్నా ఒంటరితనం అనిపించదు. ఒంటరిగా ఉంటున్నా తోడు యొక్క అనుభవం ఉండాలి. ఈ అభ్యాసం తప్పకుండా చేయాలి మరియు తోడు ఉన్నా ఒంటరిగా భావించండి ఈ అభ్యాసం కూడా ఉండాలి. రెండు అభ్యాసాలు ఉండాలి. తోడుగా కూడా ఉండాలి మరియు ఒంటరిగా కూడా ఉండాలి. ఒంటరిగా అంటే అతీతంగా ఉండాలి. సంఘటనగా ఉండటం అంటే ప్రియంగా ఉండటం. అతీతంగా కూడా ఉండాలి, ప్రియంగా కూడా ఉండాలి. రెండు అభ్యాసాలు ఉండాలి. బాబా ఒంటరిగా ఉంటారా లేక తోడుగా ఉంటారా? ఒంటరిగా ఉండటమే తోడుగా ఉండటం. బయటికి ఒంటరితనం మరియు లోపల తోడు యొక్క అనుభవం ఉండాలి. బయటి తోడు ద్వారా ఒంటరితనం మర్చిపోతారు. కానీ బయటికి ఒంటరిగా ఉండాలి లోపల ఒంటరిగా ఉండకూడదు.

Created by Universal Document Converter

అందరికంటే శ్రేష్ఠమణిగా ఎవరు అవుతారు? మస్తకమణిగా ఎవరు అవుతారు? ఎవరైతే మస్తకంలో విరాజమానమై ఉన్న ఆత్మస్థితిలో ఎక్కువ ఉపస్థితులై ఉంటారో వారే మస్తకమణిగా అవుతారు. వారు చాలా కొద్దిమంది ఉంటారు. మస్తకంలో కొద్దిమందే ఉంటారు, హృదయంలో చాలామంది ఉంటారు. అందరికీ మొదట దృష్టి ఎక్కడికి వెళ్తుంది? అటువంటి మస్తకమణిగా కావాలి. ఎవరైతే సదా ఆస్తికులుగా ఉంటారో వారే మస్తకమణిగా అవుతారు. వారు సదా అలాగే అంటారు. ఇలా ఆస్తికులుగా ఉండేవారే మస్తకమణులు. ఏ విషయంలో కూడా కాదు అనే మాట రాకూడదు ఇటువంటి గుణాలు ఉన్నవారే మస్తకంలో ఉంటారు. మహిమా యోగ్యులుగా ఎవరు అవుతారు మరియు పూజాయోగ్యులుగా ఎవరు అవుతారు? ఒకే విషయంతో రెండింటికీ యోగ్యంగా అవుతారా లేక రెండింటికి రెండు విశేష విషయాలు ఉన్నాయా? కొంతమంది దేవతలకు మహిమ ఎక్కువగా, పూజ తక్కువగా ఉంటుంది. ఇటువంటి దేవతలు కూడా ఉంటారు మరియు కొంతమంది దేవతలకు రెండూ ఉంటాయి. ఎవరైతే అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు ఒకవిధంగా ఉంటారో వారికి పూజ కూడా ఏకీరసంగా ఉండదు. ఎవరైతే సదా తమ స్థితిలో ఉంటారో వారికి పూజ కూడా ఏకీరసంగా ఉంటుంది. ఏకీరసంగా ఉండేవారి పూజ ఏకీరసంగా ఉంటుంది. పురుషార్థంలో ఎప్పుడో అనే మాట ఉంటుందా?

తీవ్రపురుషార్థుల గుర్తు ఏమిటంటే వారు ఎప్పుడో అనకుండా ఇప్పుడే అంటారు. ఎవరైతే పురుషార్థంలో ఎప్పుడో అంటారో వారికి పూజ కూడా తక్కువగా ఉంటుంది. అందువలనే ఏ విషయంలో అయినా ఎప్పుడో చూస్తాము అనకూడదు ఇప్పుడే చేసి చూపిస్తాము అనాలి; ఇటువంటి వారినే తీవ్రపురుషార్థి అంటారు. సర్వశక్తి సంపన్నంగా అవ్వటమే సంపూర్ణస్థితి. అప్పుడే సర్వ గుణ సంపన్నంగా కాగలరు. భవిష్యత్తులో సర్వ గుణ సంపన్నంగా అవ్వాలి మరియు ఇప్పుడు సర్వ శక్తి సంపన్నంగా అవ్వాలి. ఎంత సర్వశక్తి సంపన్నంగా అవుతారో అంత సర్వ గుణ సంపన్నంగా అవుతారు. ఎన్ని శక్తులు ఉంటాయో తెలుసా? ఎన్ని శక్తుల గురించి చెప్పాను? స్నేహ శక్తి, సంబంధ శక్తి, సహయోగ శక్తి, సహన శక్తి ఈ నాలుగు శక్తులు ఉంటే సమీప సంబంధంలో ఉంటారు. నాలుగు సమానంగా ఉండాలి. ధైర్యం మరియు సహనశక్తి ఎక్కువగా ఉన్నాయా? ఎవరైతే ధైర్యవంతులుగా ఉంటారో వారికి సహాయం లభిస్తుంది. సహాయం అనేది అడగటం ద్వారా లభించదు, ధైర్యం పెట్టుకుంటే లభిస్తుంది. పూర్తి ధైర్యం పెట్టుకుంటే చాలా సహాయం లభిస్తుంది. ధైర్యం ఉంటే సర్వ విషయాలలో సహాయం లభిస్తుంది. కనుక సదా ధైర్యవంతులుగా ఉండాలి అప్పుడు బాబా మరియు దైవీ పరివారం యొక్క సహాయం స్వతహాగానే లభిస్తుంది. స్నేహమూర్తులేనా? శక్తిమూర్తులేనా? స్నేహం మరియు శక్తి రెండింటి అవసరం ఉంది. శక్తిరూపం ద్వారా విజయీ కాగలరు మరియు స్నేహం ద్వారా సంబంధంలోకి రాగలరు. శక్తి లేకపోతే మాయపై విజయం పొందలేరు. అందువలన శక్తిరూపం ద్వారా విజయం మరియు స్నేహరూపం ద్వారా సంబంధం రెండూ కావాలి. బాబాని సర్వశక్తివంతునితో పాటూ ప్రేమ సాగరుడు అని కూడా అంటారు కదా! కనుక స్నేహం మరియు శక్తి రెండూ కావాలి. సితారలు ఎన్ని రకాలు? మిమ్మల్ని మీరు ఏ నెంబరు సితారగా భావిస్తున్నారు? బాప్‌దాదా మీకు ఏ పేరు పెట్టారు? అదృష్ట సితారలు. మిమ్మల్ని మీరు అదృష్టవంతులుగా భావిస్తున్నారా? బాబా వారిగా అయ్యారంటే అందరూ అదృష్టవంతులు అయిపోయారు కానీ అదృష్ట సితారలలో పాటు సఫలతా సితారలు కూడా. కొందరు సమీప


Created by Universal Document Converter

సితారలు, కొందరు ఆశా సితారలు. ఎవరి నెంబరు వారిది. నేను ఏ సితారను అని మీకు మీరు ఆలోచించుకోవాలి. స్వయాన్ని సఫలతా సితారగా భావించాలి. ప్రత్యక్షఫలం యొక్క కోరిక పెట్టుకోనివారే సఫలత పొందుతారు.

## సమర్పణ యొక్క గుహ్యా అర్థం ...... 14-5-70

ఈరోజు వతనం నుండి ఒక బహుమతి తీసుకువచ్చారు. ఏ బహుమతి తీసుకువచ్చారో చెప్పండి? అవ్యక్త రూపంలో బహుమతి కూడా అవ్యక్తంగా ఉంటుంది కదా! ఈరోజు వతనం నుండి దర్పణం తీసుకువచ్చారు. దర్పణం ఎందుకు తెచ్చారు? మీరందరు ఏ విశేష ప్రోగ్రామ్ కోసం వచ్చారు? సమర్పణ చేయడానికి వచ్చారా లేక సంపూర్ణం అవ్వడానికి వచ్చారా? వతనం నుండి దర్పణం ఎందువలన తెచ్చారంటే అందరి అర్పణమయ ముఖం చూసుకోవడానికి మరియు చూపించడానికి. సమర్పణ అయిపోయారా? అందరు అయిపోయారా? ఈ సభలో మేము సమర్పణ అయిపోయాము అని ఎవరు భావిస్తున్నారు? సమర్పణ అని దేనిని అంటారు? దేహాభిమానంతో సమర్పణ అయిపోయారు. సమర్పణ లేదా సంపూర్ణ అర్పణ అయ్యారా? అయ్యారో, లేదో చెప్పండి. దేహాభిమానంతో సంపూర్ణ అర్పణ అయిపోయారా? దీనిలో అవును అని ఎందుకు అంటున్నారు? స్వభావాలు అర్పణ అయ్యాయా? (దీనిలో పురుషార్థం చేస్తున్నాము అని చెప్పారు) స్వభావాల అర్పణ యొక్క సమారోహం ఎప్పుడు చేస్తారా? మీరు కన్యల సమర్పణా సమారోహం జరుపుకునేటందుకు వచ్చారు కదా. కానీ బాప్‌దాదా స్వభావాల సమర్పణా సమారోహం జరపాలనుకుంటున్నారు. అది ఎప్పుడు జరుపుకుంటారు? అందుకే దర్పణం తీసుకువచ్చాను అని చెప్పాను. ఆ దర్పణంలో మూడు విషయాలు చూస్తున్నారు. 1. స్వభావాల సమర్పణ 2. దేహాభిమానం యొక్క సమర్పణ 3. సంబంధాల యొక్క సమర్పణ. దేహం అంటే కర్మేంద్రియాల తగుల్పాటు యొక్క సమర్పణ. మూడు విషయాలను దర్పణంలో చూస్తున్నారు. ఎప్పుడైతే స్వభావాల సమర్పణా సమారోహం అవుతుందో అప్పుడే సంపూర్ణమూర్తి యొక్క సాక్షాత్కారం అవుతుంది మరియు కట్నం ఏమి లభిస్తుంది? ఎప్పుడైతే సంపూర్ణ సౌభాగ్యం లభిస్తుందో అప్పుడు శ్రేష్ఠభాగ్యం యొక్క కట్నం స్వతహాగానే లభిస్తుంది. మీ యొక్క సౌభాగ్యాన్ని స్థిరంగా ఉంచుకుంటే భాగ్యం కూడా స్థిరంగా ఉంటుంది. సౌభాగ్యం అంటారు కదా! సదా సౌభాగ్యం అంటే సదా భాగ్యం. కనుక ఎంత సౌభాగ్యవంతులుగా ఉంటారో అంత శ్రేష్ఠభాగ్యవంతులుగా ఉంటారు. సౌభాగ్యానికి గుర్తు - బిందువు (తిలకం). ఎవరైతే సదా సౌభాగ్యవంతులుగా ఉంటారో వారికి బిందురూపస్థితి స్థిరంగా ఉంటుంది. బిందురూపస్థితి సదా ఉన్నవారే సౌభాగ్యవంతులు. మీ సౌభాగ్యం ద్వారా భాగ్యాన్ని చూసుకోండి. ఎంత సౌభాగ్యమో అంత భాగ్యం. అవినాశి సౌభాగ్యం ఉంటే అవినాశి భాగ్యం ఉంటుంది. 1. సదా మీ సౌభాగ్యాన్ని స్థిరంగా ఉంచుకునేటందుకు నాలుగు విషయాలు స్మృతిలో ఉంచుకోవాలి. ఆ నాలుగు విషయాలు ఏమిటి? నాలుగు విషయాలలో ఒక విషయం అయినా చెప్పండి. స్థూల కట్నం తీసుకుని వచ్చారు కదా అలాగే ఏ పురుషార్థం యొక్క కట్నం కావాలి? ఏ నాలుగు విషయాలు ఉండాలి? 1. సదా జీవితం యొక్క ఉద్దేశ్యం ఎదురుగా ఉండాలి. 2. బాప్‌దాదా యొక్క ఆదేశం 3.సందేశం 4. స్వదేశం. జీవితం యొక్క ఉద్దేశ్యం ఎదురుగా ఉంచుకోవటం ద్వారా పురుషార్థం తీవ్రంగా

Created by Universal Document Converter

జరుగుతుంది మరియు బాప్‌దాదా యొక్క ఆదేశాన్ని స్మృతిలో ఉంచుకుని పురుషార్థం చేయటం ద్వారా పురుషార్థంలో కూడా సఫలత లభిస్తుంది, అందరికీ సందేశం ఇచ్చే సేవ చేయాలి మరియు స్వదేశం అంటే ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి అనే స్మృతి ఉంచుకోవాలి. ఇప్పుడు తిరిగి వెళ్ళే సమయం, సమయం సమీపంగా వచ్చింది. ఈ నాలుగు విషయాలలో ఏ విషయం అయినా లోపం ఉంది అంటే వారి పేరే బలహీన పురుషార్థి. లోపాన్ని తొలగించుకునేటందుకు ఈ నాలుగు విషయాలను ఎదురుగా ఉంచుకోండి. బాప్‌దాదా పిల్లలకు ఈరోజు ఒక క్రొత్త బిరుదు (టైటిల్) ఇస్తున్నారు. లా మేకర్స్ (నియమ రూపకర్తలు) వారు పీస్‌మేకర్స్ (శాంతిదూతలు) అనే టైటిల్ ఇస్తారు కానీ ఈరోజు బాప్‌దాదా పిల్లలందరికీ మీరందరు లా మేకర్స్ అనే టైటిల్ ఇస్తున్నారు. సత్యయుగంలో ఏవైతే నియమాలు నడుస్తాయో వాటిని తయారు చేసేవారు మీరే. మేము లా మేకర్స్ అనే స్మృతి ఉండటం ద్వారా ప్రతి అడుగు ఆలోచించి, అర్థం చేసుకుని వేస్తారు. మీరు ఏ అడుగు అయితే వేస్తున్నారో అది నియమంగా తయారవుతుంది. ఎలా అయితే న్యాయమూర్తి యొక్క నిర్ణయం నియమంగా అవుతుంది కదా అలాగే ఇక్కడ కూడా న్యాయమూర్తులు కూర్చున్నారు. మీరు లా మేకర్స్. అందువలన నియమానికి వ్యతిరేకంగా ఏ కార్యం చేయకూడదు. లా మేకర్స్ అయిన మీరు ఏ సంకల్పం చేస్తారో, ఏ అడుగు వేస్తారో మిమ్మల్ని చూసి విశ్వమంతా అనుసరిస్తుంది. మీ ప్రజలందరూ మిమ్మల్ని అనుసరిస్తారు కదా! మిమ్మల్ని మీరు ఈవిధంగా భావించి ప్రతి కర్మ చేయండి. దీనిలో కూడా నెంబరు ఉంటుంది. కానీ అవ్వటానికి అందరు లా మేకర్సే. ఈరోజు బాప్‌దాదా ఈ సభను చూసి సంతోషిస్తున్నారు. 2. ఎంతమంది లా మేకర్స్ ఇక్కడ కలిసారు. ఇలా మిమ్మల్ని మీరు భావించి నడుస్తున్నారా? ఇంత పెద్ద భాధ్యతాదారులుగా భావించి నడిస్తే చిన్న చిన్న విషయాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరు చేస్తారు అనే స్లోగన్ (సూక్తి) కూడా ఉంది కదా! ఈ స్లోగన్ సదా స్మృతి ఉంచుకోవటం ద్వారా అన్ని కార్యాలు సరిగా చేయగలరు. మిమ్మల్ని మీరు ఒంటరిగా భావించకండి. మీ ఒకొక్కరి వెనుక మీ రాజధాని ఉంది. వారు కూడా మిమ్మల్ని చూస్తున్నారు. అందువలనే నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరు చేస్తారు అనేది స్మృతి ఉండాలి. దీని ద్వారా అందరి స్వభావ సంస్కారాల యొక్క సమర్పణా సమారోహం త్వరగా జరుగుతుంది. ఇప్పుడు ఈ సమారోహాన్ని వేదికపై జరుపుకోవడానికి త్వరగా ఏర్పాట్లు చేయాలి.

## భిన్నతని తొలగించే యుక్తి..... 21-5-70

ఈరోజు ప్రతి పిల్లవానిలో రెండు విషయాలను చూస్తున్నారు. ఆ రెండు విషయాలు ఏమిటి? బాప్‌దాదా చూస్తున్నది కూడా చూస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి స్థితి రానున్నది – ఎలా అయితే మాట ద్వారా విషయాన్ని సహజంగా తెలుసుకుంటారో అలాగే ఇతరుల సంకల్పాన్ని కూడా తెలుసుకోగలరు. మాస్టర్ సర్వజ్ఞులు అనే డిగ్రీ కూడా యోగ్యత అనుసరించి తప్పకుండా లభిస్తుంది. అయితే ఈరోజు ఏమి చూస్తున్నారు? ప్రతి ఒక్కరి పురుషార్థానికి ఎంత అవకాశం ఉంది అని చూస్తున్నారు. మరియు ప్రతి ఒక్కరి శక్తిని చూస్తున్నారు. ఎంత అవకాశం ఉంది మరియు ఎంత శక్తి ఉంది అనేది చూస్తున్నారు. ఈ రెండింటికి పరస్పరం సంబంధం ఉంది.


Created by Universal Document Converter

ఎంత శక్తి ఉంటే అంత అవకాశం ఉంటుంది. కనుక శక్తి మరియు అవకాశం రెండింటినీ ప్రతి పురుషార్థిలో చూస్తున్నారు. కొంతమంది చాలా సమీపానికి చేరుకున్నారు. కొంతమంది గమ్యానికి చాలా దూరంగా కనిపిస్తున్నారు. కనుక రకరకాల పురుషార్థీల రకరకాల స్థితులను చూసి ఏమి ఆలోచించి ఉంటారు? భిన్నతని చూసి ఏమి ఆలోచించారు? బాప్‌దాదా అందరికీ మాస్టర్ జ్ఞానసాగరులుగా చేసే చదువు చదివిస్తున్నారు. ప్రత్యక్షంలో భగవంతునికి సాకార సంబంధంలో ఎంత సమీపంగా వస్తారో అంత పురుషార్థంలో కూడా సమీపంగా వస్తారు. మీ పురుషార్థం మరియు ఇతరుల పురుషార్థం చూసి ఏమి ఆలోచిస్తున్నారు? బీజం అయితే అవినాశి. అవినాశి బీజానికి సాంగత్యం అనే నీరు పోయాలి. అప్పుడు ఫలం వస్తుంది. కనుక ఇప్పుడు ఫల స్వరూపం చూపించాలి. వృక్షం యొక్క ఫలం కోసమే శ్రమిస్తారు కదా! జ్ఞానం యొక్క పాలన ఏదైతే పొందాలో దానికి ఫలితంగా ఫలస్వరూపంగా అవ్వాలి. ఈ భిన్నత ఏదైతే ఉందో అది ఎలా తొలగిపోతుంది? భిన్నతని తొలగించుకొనే సహజ ఉపాయం ఏమిటి? ఇప్పుడు ఉన్న భిన్నత అంతిమం వరకు ఉంటుందా లేక తేడా వస్తుందా? సంపూర్ణస్థితి యొక్క ప్రాప్తి తర్వాత ఇప్పుడు పురుషార్థం యొక్క జీవితం భిన్నంగా ఉంటుంది. ఈరోజులలో ఏదైతే భిన్నత ఉందో దానిని ఏకతలోకి తీసుకురావాలి. ఏకత కొరకు వర్తమానం యొక్క భిన్నతని తొలగించాల్సిందే. బాప్‌దాదా ఈ భిన్నతని చూస్తూ కూడా ఏకతనే చూస్తున్నారు. 1. ఏకత కొరకు రెండు విషయాలు అవసరం. 1. ఒకే పేరుని ప్రత్యక్షం చేయాలి (ఏక్‌నామి). సదా ప్రతి విషయంలో ఒకని పేరునే ప్రసిద్ధి చేయాలి మరియు (ఏకానమి) పొదుపు చేసేవారిగా అవ్వాలి. పొదుపు అంటే ఏమిటి? సంకల్పాల పొదుపు కూడా ఉండాలి, సమయం మరియు జ్ఞాన ఖజానాని కూడా పొదుపు చేసుకోవాలి. అన్ని రకాల పొదుపు నేర్చుకున్నవారు ఎలా అవుతారు? నేను అనే భావం యొక్క భిన్నత అంతా ఒకే బాబాలో ఇమిడిపోతుంది. ఒకరిలో ఇమిడే శక్తి ఉండాలి. అర్థమైందా! ఈ పురుషార్థం ఒకవేళ తక్కువగా ఉంటే ఎక్కువ చేయాలి. ఏ కార్యం జరుగుతున్నా దానిలో నేను అనే భావం ఉండకూడదు. ఒకే పేరు ఉండాలి. అప్పుడు ఏమౌతుంది? బాబా, బాబా అనటం ద్వారా మాయ పారిపోతుంది. నేను, నేను అనటం ద్వారా మాయ దెబ్బ తీస్తుంది. అందువలనే ప్రతి విషయంలో భాషను మార్చుకోండి అని ఇంతకు ముందే చెప్పాను. బాబా, బాబా అనే ఢాలు సదా మీ వెంట ఉంచుకోండి. ఈ ఢాలు ద్వారా ఏ విఘ్నం అయినా సమాప్తి అయిపోతుంది. వెనువెంట పొదుపుచేయటం ద్వారా వ్యర్థ సంకల్పాలు నడవవు మరియు వ్యర్థ సంకల్పాల గొడవ ఉండదు. ఇదే స్పష్టీకరణ. వెళ్ళిపోయే వారు అందరూ ఏమి చేసి వెళ్తారు? ఎవరైనా ఎక్కడ నుంచి అయినా వెళ్తున్నప్పుడు అక్కడ వారికి తమ స్మృతిచిహ్నంగా ఏదొకటి ఇచ్చి వెళ్తారు కదా! కనుక వెళ్ళేవారందరు తమ స్మృతిచిహ్నాలను ఇచ్చి వెళ్ళాలి. స్మృతి సరళంగా ఎవరికి ఉంటుందో తెలుసా? 2. ఎవరు ఎంత సరళంగా ఉంటారో అంత వారికి సరళ స్మృతి ఉంటుంది. మీలో సరళత తక్కువగా ఉన్న కారణంగా స్మృతి కూడా సరళంగా ఉండటంలేదు. సరళచిత్త్‌గా ఎవరు ఉండగలరు? ఎంత ప్రతి విషయంలో ఎవరైతే స్పష్టంగా ఉంటారో అంటే స్వచ్ఛంగా ఉంటారో వారు అంత సరళంగా ఉంటారు. ఎంత సరళంగా ఉంటారో స్మృతి కూడా అంత సరళంగానే ఉంటుంది. మరియు ఇతరులని కూడా సరళ పురుషార్థిగా చేయగలరు. ఎవరు ఎలా ఉంటారో వారి రచనలో కూడా అవే సంస్కారాలు ఉంటాయి. కనుక ప్రతి ఒక్కరు విశేష స్మృతిచిహ్నం ఇచ్చి వెళ్ళాలి.


Created by Universal Document Converter

# హైజంప్ చేయడానికి తేలికగా అవ్వండి .......... 28-5-70

ఇది ఏ సమర్పణ? సమర్పణ సమారోహం కాదు కదా. ఈ సమారోహం యొక్క పేరు ఏమిటి? ఇది వీరి జీవితాలను నిర్ణయం చేసుకునే సమారోహం. నిర్ణయం చేసుకోలేదు, చేసుకోవాలి. ఇప్పుడు ఎగ్రిమెంట్ చేసుకోవలసి ఉంటుంది ఆ తర్వాత నిశ్చితార్థం. ఆ తర్వాత సంపూర్ణం అయ్యే సమారోహం జరుగుతుంది. ఇప్పుడు మొదట స్థితిలోకి వచ్చారు. ఇప్పుడు ఎగ్రిమెంట్ చేసుకోవాలి. అందువలనే అందరు వచ్చారు కదా! జీవితాన్ని నిర్ణయం చేసుకోవటానికి వచ్చారా లేక లేదా? బాప్‌దాదా కూడా ప్రతి ఒక్కరి ధైర్యం చూస్తున్నారు. 1. ఎప్పుడైనా ఏదైనా విషయంలో సాహసం చేస్తే ఆ సాహసంతో పాటు ఇంకా కొన్ని చేయవలసి ఉంటుంది. అనేక విషయాలను ఎదుర్కోవలసి ఉంటుంది. ధైర్యం పెట్టుకున్నారు అప్పుడు మాయ కూడా ఎదుర్కోవటం ప్రారంభిస్తుంది. అందువలన వాటిని ఎదుర్కొనేటందుకు కూడా ధైర్యం ముందు నుండే మీలో పెట్టుకోవాలి. వీరందరూ కూడా ఎదుర్కోడానికి తయారుగా ఉన్నారు. పరీక్ష ఏ రూపంలో వచ్చినా కానీ హైజంప్ చేసే అభ్యాసం ఉంటే ఏ పరీక్షనైనా దాటేయగలరు. కనుక ఈ గ్రూప్ హైజంప్ చేసే గ్రూప్. మేము హైజంప్ చేసేవారము అని ఎవరైతే భావిస్తున్నారో వారు చేయి ఎత్తండి. వీరందరు ధైర్యం పెట్టుకోవటంలో మొదటినెంబర్. హైజంప్ అని దేనిని అంటారో వీరికి చెప్పాలి. హైజంప్ చేసేవారి మొదటి లక్షణం ఏమిటి? వారు లోపల, బయట తేలికగా అనుభవం చేసుకుంటారు. 1. లోపల తమ స్థితిలో తేలికతనం 2.బాహ్యతేలికతనం. బాహ్యంగా అందరి సంబంధంలోకి రావలసి ఉంటుంది. ఇలా పరస్పర సంబంధంలోకి వస్తూ కూడా లోపల, బయట కూడా తేలికతనం ఉంటుంది. తేలికతనం ఉన్నప్పుడే హైజంప్ చేయగలరు. ఈ గ్రూప్ ఎక్కడికి వెళ్ళినా వారితో కలిసిపోయేంత తేలికగా అవ్వాలి. ఇంత ధైర్యం ఉందా? ఇంతమంది కుమారీలు సమర్పణ అయిపోతే ఏమౌతుంది? ఈ భట్టీ నుండి ఎలా తయారై వెళ్ళాలంటే ఎవరు ఎలా ఉన్నా, ఎక్కడ ఎటువంటి పరిస్థితినైనా వాటన్నింటినీ ఎదుర్కోవాలి. సమస్యలని తొలగించేవారిగా అయ్యి వెళ్ళాలి. కానీ స్వయం సమస్యగా కాకూడదు. కొందరు సమస్యలని తొలగించేవారిగా ఉంటారు, కొందరు స్వయమే సమస్యగా అవుతారు. కనుక స్వయం సమస్యగా కాకూడదు, సమస్యను తొలగించేవారిగా అవ్వాలి. ఆ తర్వాత బాప్‌దాదా ఈ గ్రూప్‌కి ఏ పేరు పెడతారు? కర్మ చేసే ముందు పేరు పెట్టడం ఎందుకంటే ఎటువంటి పేరుయో అటువంటి కర్మ చేసి చూపిస్తారని. ఆశా సితారలు కదా! పెద్దవారు పెద్దవారే కానీ చిన్న పిల్లలు భగవంతునితో సమానం అని అంటారు కదా! అలాగే ఈ గ్రూప్ కూడా అతి గారాభమైనవారు. ఆశావంతులు. ధైర్యం కారణంగానే బాప్‌దాదా ఈ గ్రూప్‌కి వీరులగ్రూప్ అని పేరు పెడుతున్నారు. ఎటువంటి పేరుయో ఆవిధంగానే సదా ప్రతీ కార్యం వీరులుగా చేయాలి. ఎప్పుడూ పిరికివారిగా కాకూడదు, బలహీనత ఉండకూడదు. కాళికాదేవి పూజ చూసారు కదా! కాళీదళం అంటారు కదా! అలాగే ఈ మొత్తం గ్రూప్ కాళికాదళంగా అవ్వాలి. ఒకొక్కరు కాళీ రూపంగా అయినప్పుడే సమస్యలని ఎదుర్కోగలరు. 2. విశేషంగా కుమారీలు శీతలంగా కాకూడదు. కాళికగా అవ్వాలి. శీతలత కూడా ఏ రూపంలో ఉండాలో తెలుసు కదా! సేవలో, కర్తవ్యంలో ఉన్నప్పుడు కాళీరూపంగా ఉండాలి. కాళికారూపంగా ఉంటే ఎప్పుడు ఎవరికీ బలి అవ్వరు. కానీ అనేకులని మీపై బలి చేసుకోగలరు. ఎవరికీ మీరు బలి కాకూడదు వారిని మీకు

Created by Universal Document Converter

అంటే మీరు ఎవరికి బలి అయ్యారో వారికే అందరినీ బలి చేయాలి. ఇలా కాళికగా అయితే అనేక సమస్యలని పరిష్కరించగలరు. చాలా కఠినరూపం కావాలి. మాయ యొక్క ఏ విఘ్నం మీ ఎదురుగా రావడానికి సాహిసించకూడదు. కుమారీలు కాళీరూపం అయినప్పుడు సేవలో సఫలత వస్తుంది. వీరందరికీ కాళికా స్థితి యొక్క లక్షణాలను చెప్పండి. సదా ఏకీరస్థితి ఉండాలి మరియు విఘ్నాలని కూడా తొలగించుకోవాలి. దీని కొరకు సదా రెండు విషయాలను మీ ఎదురుగా ఉంచుకోవాలి. ఎలా అయితే ఒక కంటిలో ముక్తి, రెండవకంటిలో జీవన్ముక్తి ఉంచు కుంటున్నారో అలాగే ఒకవైపు వినాశనం యొక్క నగాఢా ఎదురుగా ఉంచుకోండి. రెండవవైపు మీ రాజ్య దృశ్యాలు ఎదురుగా ఉంచుకోండి. రెండింటినీ కలిపి బుద్ధిలో ఉంచుకోండి. వినాశనం మరియు స్థాపన. నగాఢా మరియు దృశ్యాలు (నజారే). అప్పుడు ఏ విఘ్నాన్నైనా సహజంగా దాటగలరు. ఏ గ్రూప్ చేయని కార్యాన్ని ఈ గ్రూప్ చేసి చూపించాలి. అద్భుతం చేసి చూపించాలి. సదా ఒకరికొకరు స్నేహి మరియు సహయోగి అయ్యి నడిస్తే సఫలతా సితార మీ అందరి మస్తకంలో మెరుస్తూ కనిపిస్తుంది. ఎక్కడా కూడా స్నేహం మరియు సహయోగంలో లోపం ఉండకూడదు. స్నేహం మరియు సహయోగం రెండూ కలిసినప్పుడు శక్తి లభిస్తుంది. ఆ శక్తి ద్వారా సఫలత లభిస్తుంది. అందువలన ఈ రెండు విషయాలపై ధ్యాస ఉంచుకోవాలి. మీ జడ చిత్రాలకు మహిమ ఉంది కదా - దేవీలు ఒక్క దృష్టి ద్వారా అసురులను సంహరిస్తారు. అదేవిధంగా ఒక్క సెకనులో ఏ ఆసురీ సంస్కారాన్నైనా సంహరించే సంహారమూర్తి అవ్వాలి. ఇప్పుడు ఒక విషయం గమనించాలి ఏమిటంటే ఎక్కడ సంహారం చేయాలో అక్కడ రచన రచించకూడదు మరియు ఎక్కడ రచన రచించాలో అక్కడ సంహారం చేయకూడదు. ఎక్కడ మాస్టర్ బ్రహ్మ అవ్వాలో అక్కడ మాస్టర్ శంకరునిగా కాకూడదు. ఈ జ్ఞానం బుద్ధిలో ఉండాలి. అక్కడక్కడ మాస్టర్ బ్రహ్మ అవ్వాలి మరలా అక్కడక్కడ మాస్టర్ శంకరునిగా అవ్వాలి. ఒకవేళ రచనకి బదులు వినాశనం చేసినా తప్పే మరియు వినాశనానికి బదులు రచన చేసిన తప్పే. కథ విన్నారు కదా. శంకరుడు వ్యతిరేక రచన రచిస్తే పురుగులు పుట్టాయని. కనుక ఇక్కడ కూడా సంహరించడానికి బదులు వ్యతిరేక రచన చేస్తే వ్యర్ధసంకల్పాల పురుగులు పుడతాయి. ఇతరులని స్వయాన్ని కాటు వేస్తే రచన రచించకూడదు. ఇలాంటి రచన రచించడంలో జాగ్రత్తగా ఉండాలి. ఏ సమయంలో ఏ కర్తవ్యం అవసరమో ఆ సమయంలో ఆ కర్తవ్యం చేయాలి. సమయం గడిచిపోతే మరలా సంపూర్ణంగా కాలేరు. కనుక ఈ గ్రూప్ చాలా త్వరత్వరగా ఎగ్రిమెంట్ తర్వాత నిశ్చితార్థం చేసుకోవాలి. నిశ్చితార్థం అంటే సేవాకేంద్రంలో సేవలో నిమగ్నం అవ్వటం. ఇక మూడవది సంపూర్ణ సమారోహం అంటే సేవలో సఫలత రావటం. ఈ మూడు సమారోహాలు త్వరగా చేసుకుని చూపించాలి. చిన్న వారు చాలా వేగంగా వెళ్ళగలరు. గారాభమైనవారు, ప్రియమైనవారు అంటే చిన్నవారే కదా! ధైర్యం ఉంది కదా. ధైర్యంతో పాటు ఉల్లాసం కూడా ఉంచుకోవాలి. ఎప్పుడూ ఓడిపోకూడదు. మీరు హారమై బాబా మెడలో ఉండాలి. అప్పుడు ఇక ఎప్పుడు ఓడిపోరు. ఓడిపోయే సమయంలో జ్ఞాపకం పెట్టుకోండి - మేమే ఓడిపోయేవాళ్ళం కాదు, మేము బాప్‌దాదా యొక్క కంఠహారం అని. చిన్న చిన్న కోమల ఆకులని పక్షులు కూడా ఎక్కువ తింటాయి. ఎందుకంటే కోమలంగా ఉంటాయి కనుక తినడంలో ఆనందం వస్తుంది. అందువలన జాగ్రత్తగా ఉండాలి. మీరు ఒకరికి అర్పణ అయిపోయారు ఇక ఎవరికీ అర్పణ అవ్వాలి అనే సంకల్పం కూడా ఉండకూడదు. సంకల్పం కూడా చాలా మోసం చేస్తుంది. చాలా ప్రియమైన పిల్లలను ఏమి చేస్తారు? దిష్టి తగలకుండా నల్లబొట్టు పెడతారు. అలాగే ఈ గ్రూప్‌కి

Created by Universal Document Converter

కూడా తిలకం పెట్టాలి. ఎవరి దృష్టి పడకూడదు. తిలకం యొక్క అర్థం తెలుసు. ఎలా అయితే తిలకాన్ని మస్తకంలో పెట్టుకుంటారో అలాగే ఏవైతే విషయాలు విన్నారో వాటి స్థితిలో స్థితులై ఉండాలి అందుకే ఈ తిలకం. ఈ అన్ని విషయాలలో స్థితులయినప్పుడే రాజ్యతిలకం లభిస్తుంది. ఏమి స్థితి ఉండాలో తెలుసు కదా! ఈ గ్రూప్ సదా ఈ స్లోగన్ స్మృతి ఉంచుకోవాలి "సఫలత మా జన్మ సిద్ధ అధికారం". అసఫలత లేదు. సఫలతనే అలంకరించాలి. నయనాలలో, ముఖంలో, మస్తకం ద్వారా కూడా సఫలతా స్వరూపం కనిపించాలి. సంకల్పంలో కూడా సఫలత, ప్రతి కార్యంలోనూ సఫలత. సఫలతయే జన్మ సిద్ధ అధికారం. ఇది ఈ గ్రూప్ యొక్క స్లోగన్. బట్టీలో ఉండటం ద్వారా అన్నీ మారిపోతాయి.

## సమీపరత్నాల యొక్క గుర్తులు...... 29-5-70

సమయం ఎంత సమీపంగా వచ్చినట్లు కనిపిస్తుంది? లెక్క తీయగలరా? భవిష్య లక్షణాలతో పాటు సంపూర్ణస్వరూపం యొక్క లక్ష్యం కూడా ఎదురుగా ఉంటుందా? సమీపత యొక్క లక్షణాలు ఏమి ఉంటాయి? కొందరికి తమ శరీరం వదిలేసేటప్పుడు తెలిసిపోతుంది కదా! అలాగే మీకు కూడా ఈ శరీరం వేరుగా అనుభవం అవుతుంది, దీనిని ధరించి నడిపిస్తున్నాము. సమీపరత్నాల సమీపతకు గుర్తు ఇదే. సదా తమ ఆకారిరూపం మరియు భవిష్యరూపం ఎదురుగా చూస్తూ ఉంటారు. ప్రత్యక్షంగా అనుభవం అవుతుంది. ప్రకాశ తేలిక ఫరిస్తా స్వరూపం ఎదురుగా కనిపిస్తుంది, మేము ఇలా తయారవ్వాలి అనుకుంటారు. మరియు భవిష్యరూపం కూడా కనిపిస్తుంది. ఇప్పుడు ఇది వదలి అది తీసుకుంటాం అనే అనుభూతి అయితే సంపూర్ణతకి సమీపంగా వచ్చినట్లు భావించండి. ఒక కంటిలో సంపూర్ణస్వరూపం మరియు రెండవ కంటిలో భవిష్య స్వరూపం ఇలా ప్రత్యక్షంగా కనిపిస్తాయి. ఎలా అయితే మీ స్వరూపం ప్రత్యక్షంగా అనుభవం అవుతుందో అలాగే ఇక్కడ కూర్చుని ఉండగానే ఇక్కడ లేము, ఆ సంపూర్ణ స్వరూపంలో కూర్చున్నాం అని అనుభవం చేసుకుంటారు. పురుషార్థి శరీరం పూర్తిగా గుప్తం అయిపోతుంది. ఫరిస్తా స్వరూపం, భవిష్య స్వరూపం రెండూ ప్రత్యక్షమవుతాయి. ఇలా మొదట మీరు అనుభవం చేసుకున్నప్పుడే ఇతరులకి కూడా అనుభవం అవుతుంది. ఇలా అయితే ఒక వస్త్రం వదలి మరొకటి ధరిస్తామో అలాగే అనుభవం అవుతుంది. ఇది గుప్తం అయిపోతుంది, అది ప్రత్యక్షమవుతుంది. స్థూల శరీరాన్ని మర్చిపోతారు. ఈ స్థితిలో ఆత్మికశక్తి కూడా ఉంటుంది. వీలునామా వ్రాసిన తర్వాత నాది అనేది సమాప్తి అయిపోతుంది కదా! బాధ్యత దిగిపోతుంది. అలాగే ఈ స్థితిలో ఆత్మికశక్తి కూడా వస్తుంది మరియు అన్ని అర్పణ చేసినట్లు అనుభవం అవుతుంది. సంకల్ప సహితంగా అన్నీ అర్పణ అయిపోవాలి. శరీర అభిమానాన్ని వదలటం మరియు సంకల్పం వరకు పూర్తిగా అర్పణ అవటం అంటే శక్తి స్వరూపంగా అవ్వటం. అప్పుడు సమానస్థితి వస్తుంది. సమానత మరియు సంపూర్ణత రెండూ ఒకటే. ఇప్పుడు ఈ విషయంలో చార్ట్ పెట్టుకోవాలి. ఆ చార్ట్ సాధారణమైనది. పంచతత్వాలతో కూడిన ఈ శరీరంలో ఉంటూ కూడా తేలిక స్వరూపం అనుభవం చేసుకుంటారు. లైట్ అనే మాటకి రెండు అర్థాలు ఉంటాయి. లైట్ అంటే తేలికస్థితి కూడా మరియు లైట్ అంటే జ్యోతి అని కూడా అర్థం. పూర్తిగా తేలికతనం అంటే లైట్‌రూపంగా అయ్యి నిమిత్తంగా నడుస్తున్నారు. అవ్యక్తరూపంలో ప్రతి విషయంలో సహాయం లభిస్తుంది. మంచిది.


Created by Universal Document Converter

# దివ్యమూర్తి అయ్యేటందుకు విధి ..... 7-6-70

నయనాల ద్వారా ఏమి చూస్తున్నారు? మీరందరూ కూడా నయనాల ద్వారా చూస్తున్నారు మరియు బాప్‌దాదా కూడా నయనాలను ఆధారంగా తీసుకుని చూస్తున్నారు. బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? మీరందరూ ఏమి చూస్తున్నారు? చూస్తున్నారా లేక చూస్తూ కూడా చూడటం లేదా? ఏ స్థితి ఉంది? బాప్‌దాదా ఏదైతే చూస్తున్నారో అదే మీరూ చూస్తున్నారా? సంకల్పాలని గ్రహించే అభ్యాసం ఉంటే సహజంగా సంకల్పరహితంగా కూడా కాగలరు. ఎవరి సంకల్పాలనైనా పరిశీలించలేనప్పుడే ఎక్కువ సంకల్పాలు నడుస్తాయి. ప్రతి ఒక్కరి సంకల్పాలని గ్రహించే అభ్యాసం ఉంటే ఎక్కువ వ్యర్ధసంకల్పాలు నడవవు. మరియు సహజంగానే ఒకే సంకల్పంలో, ఏకీరసస్థితిలో ఒక్క సెకనులో స్థితులైపోతారు. కనుక సంకల్పాలని గ్రహించటం కూడా సంపూర్ణతకి ఒక గుర్తు.

ఎంతెంత అవ్యక్త భావంలో స్థితులవుతారో అంత ప్రతి ఒక్కరి బావాన్ని సహజంగా తెలునుకోగలరు. ఒకరి భావాలను ఒకరు తెలుసుకోలేకపోవడానికి కారణం అవ్యక్తభావం యొక్క లోపం. అవ్యక్తస్థితి ఒక దర్పణం, ఎప్పుడైతే మీరు అవ్యక్తస్థితిలో స్థితులవుతారో అప్పుడు ఏ వ్యక్తి యొక్క భావమైనా అవ్యక్తస్థితి అనే దర్పణంలో పూర్తిగా స్పష్టంగా కనిపిస్తుంది. శ్రమించవలసిన అవసరం ఉండదు. ఏ భావాన్నైనా తెలునుకోవటంలో దర్పణానికి శ్రమ ఉండదు. ఎంతెంత అవ్యక్తస్థితి ఉంటుందో అంత దర్పణం స్వచ్ఛంగా మరియు శక్తిశాలిగా ఉంటుంది. అంత సహజంగానే ప్రతి ఒక్కరి భావాన్ని స్పష్టంగా అర్ధం చేసుకోగలరు.

1. అవ్యక్త స్థితి రూపి దర్పణాన్ని స్వచ్ఛంగా మరియు స్పష్టంగా చేసుకునేటందుకు మూడు విషయాలు అవసరం. ఆ మూడు విషయాలలో ఏదొక విషయం అయినా చెప్పండి. (ప్రతి ఒక్కరు చెప్పారు) ఈరోజు ప్రతి ఒక్కరి సరళత, శ్రేష్టత మరియు సహనశీలత మూడు విషయాలను ఒకొక్కరిలో చూస్తున్నారు. ఈ మూడు విషయాలలో ఏ ఒకటి మంచిగా ధారణ చేసినా దర్పణం స్పష్టంగా ఉంటుంది. ఒకవేళ ఒక విషయం లోపంగా ఉన్నా దర్పణంపై కూడా లోపం యొక్క మచ్చ కనిపిస్తుంది. అందువలన ఏ కార్యం చేస్తున్నా ప్రతి కార్యంలో మూడు విషయాలను పరిశీలించుకోండి. అన్ని రకాలుగా సరళత కూడా ఉండాలి, సహనశీలత కూడా ఉండాలి మరియు శ్రేష్టత కూడా ఉండాలి. సాధారణత ఉండకూడదు. ఇప్పుడు అక్కడక్కడ శ్రేష్టతకి బదులు సాధారణత కనిపిస్తుంది. సాధారణతని శ్రేష్టతలోకి మార్చుకోండి. మరియు ప్రతి కార్యంలో సహనశీలతను ఎదురుగా ఉంచుకోండి. మీ ముఖంలో, మాటలో సరళతను ధారణ చేయండి. అప్పుడు సేవా కర్తవ్యంలో సఫలత ఎంత శ్రేష్టంగా వస్తుందో చూడండి. ఇప్పటివరకు కర్తవ్యం యొక్క ఫలితం ఎలా కనిపిస్తుంది? పద్ధతి మరియు ప్రత్యక్షంలో ఎంత తేడా ఉంది? ఈ తేడాకి గల కారణం ఏమిటి? మూడు రూపాలలో ఇప్పుడు పూర్తి స్వచ్ఛంగా తయారవలేదు. స్మృతిలో కూడా స్వచ్ఛత మరియు మాటలో కూడా స్వచ్ఛత ఉండాలి మరియు కర్మలో కూడా స్వచ్ఛత అనగా శ్రేష్టత ఉండాలి. ఏ పాత సంస్కారాల మచ్చ ఎక్కడ ఉండకూడదు. ఇలా స్వచ్ఛంగా అయిపోతే పద్ధతి (ప్లాన్) మరియు ప్రత్యక్షత (ప్రాక్టికల్) సమానంగా ఉంటాయి. తర్వాత సఫలత విమానంలా ఎగురుతూ వస్తుంది. అందువలన ప్రతీ విషయంలో మనసా, వాచా, కర్మణా మరియు చిన్న విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. మనసా, వాచా, కర్మణాలతో

Created by Universal Document Converter

పాటు వెనువెంట ఈ అలౌకిక సంబంధంలో కూడా స్వచ్ఛంగా ఉన్నప్పుడు సేవాసఫలత మీ అందరి మస్తకంలో సితారగా మెరుస్తుంది. అప్పుడు ప్రతి ఒక్కరు మిమ్మల్ని సఫలతా సితారగా చూస్తారు. స్లోగన్ ఏమిటో చెప్పాను కదా! సఫలత మా జన్మ సిద్ధ అధికారం. అప్పుడు ఎవరు మిమ్మల్ని చూసినా కానీ దూరం నుండే దివ్యమూర్తి వలె కనిపిస్తారు. సాధారణమూర్తిగా కాదు కానీ దివ్యమూర్తిగా కనిపిస్తారు. ఈరోజులలో సేవలో చాలా బిజీగా ఉన్నారు. ఏదైతే చేసారో అది చాలా మంచిగా చేసారు ముందు కొరకు సఫలతని సమీపంగా తీసుకురండి. ఎంతెంత ఒకరికొకరు సమీపంగా వస్తారో అంతంత సఫలత సమీపంగా వస్తుంది. ఒకరికొకరు సమీపం అంటే సంస్కారాల సమీపత. అప్పుడు ఏ సమ్మేళనం అయినా సఫలం అవుతుంది. ఎలా అయితే సమయం సమీపంగా వస్తుందో అలాగే అందరు సమీపంగా వస్తున్నారు. కానీ ఆ సమీపతలో ఇప్పుడు ఏమి నింపాలి? ఎంత సమీపతయో అంత ఒకరికొకరు గౌరవం ఇవ్వాలి.

2. ఎంత ఒకరికొకరు గౌరవం ఇస్తారో అంతగానే విశ్వమంతా మిమ్మల్ని గౌరవిస్తుంది. గౌరవం ఇవ్వటం ద్వారా గౌరవం లభిస్తుంది. ఇవ్వటం ద్వారా లభిస్తుంది కానీ తీసుకోవటం ద్వారా కాదు. కొన్ని తీసుకోవటం ద్వారా లభిస్తాయి, కొన్ని ఇవ్వటం ద్వారా లభిస్తాయి. ఎవరికైనా గౌరవం ఇవ్వటం అంటే సర్వుల నుండి గౌరవం పొందటం. భాషలో కూడా పరివర్తన రావాలి. ఈరోజు అందరు సేవాధారులు కూర్చున్నారు కదా! అందువలన భవిష్యత్తు కొరకు సైగ చేస్తున్నాను. ఎప్పుడైనా ఎవరి ఆలోచన అయినా స్పష్టంగా లేకపోయినా కానీ కాదు!క్షమ్మ అని అనకూడదు. సదా అలాగే! అనే మాట రావాలి. ఎప్పుడైతే ఇక్కడ మీరు అలాగే, అని అంటూంటారో అప్పుడే సత్యయుగంలో కూడా మీ ప్రజలు కూడా అలాగే అంటారు. ఒకవేళ ఇక్కడే కాదు, కాదు అంటే అక్కడ కూడా మీ ప్రజలు కూడా దూరం నుండే నమస్కారం చేస్తారు. కనుక కాదు అనే మాటని తీసేయాలి. ఏ విషయమైనా మొదట అలాగే! అనాలి. అలాగే, అలాగే అనటమే ఇతరుల సంస్కారాలను సరళంగా చేసుకునే సాధనం. అర్థమైందా! విన్నారు కదా ఈ సమయంలో ఏదైతే కర్మ చేస్తున్నారో అది భవిష్యత్తులో నియమంగా అవుతుంది అని. 3. మీ అందరి కర్మ భవిష్య నియమం. లా మేకర్స్ అయిన వారు ఆలోచించి, అర్థం చేసుకుని మాట్లాడతారు. ఎందుకంటే వారి యొక్క ఒకొక్క మాట భవిష్యత్తుకి నియమంగా తయారవుతుంది. అందరి యొక్క ప్రతి సంకల్పం భవిష్యత్తుకి నియమంగా అవుతుంది. అయితే ఎంత ధ్యాస పెట్టాలి? ఇప్పటి వరకు ఒక విషయం పట్టుకుంటే, రెండవ విషయం వదిలేస్తున్నారు. కానీ రెండు విషయాలు స్మృతి ఉండాలి. అప్పుడప్పుడు విధిని పట్టుకుంటే విధానాన్ని వదిలేస్తున్నారు, విదానాన్ని పట్టుకుంటే విధిని వదిలేస్తున్నారు. కానీ విధి మరియు విధానం రెండింటి స్మృతి ద్వారానే విధాత యొక్క స్మృతి వస్తుంది. విధాత యొక్క స్మృతి ఉంటే విధి మరియు విధానం రెండు స్మృతి ఉంటాయి. కానీ విధాతను మర్చిపోతున్నారు అందువలన ఒకటి మర్చిపోతున్నారు. విధాత యొక్క స్మృతిలో ఉండటం ద్వారా విధి మరియు విధానం రెండు వెనువెంట ఉంటాయి. విధాతను మర్చిపోవటం ద్వారా అప్పుడప్పుడు విధానాన్ని మర్చిపోతున్నారు, అప్పుడప్పుడు విధిని మర్చిపోతున్నారు. రెండూ వెనువెంట ఉంటే సఫలత మీ యొక్క కంఠహారంగా అవుతుంది. మంచిది. ఈ రోజు చాలా శిక్షణ ఇచ్చాను. ఇది కూడా స్నేహం. ఎందుకంటే బాప్‌దాదా తన సమానంగా చేయాలనుకుంటున్నారు. సమానంగా అయ్యే సాధనం చెప్పటం కూడా స్నేహమే కదా! కుమారీలకు ఇప్పుడు పరీక్ష పెట్టాలి. ధైర్యాన్ని ప్రత్యక్షరూపంలో తీసుకురావడానికి ధైర్యంలో చాలా చాలా శక్తిని నింపుకోవాలి. ఇప్పుడు ఎంత శక్తిని నింపుకున్నారో పరీక్షిస్తాను.


Created by Universal Document Converter

# విశ్వపతిగా అయ్యేటందుకు సామాగ్రి...... 11-6-70

ఈరోజు సద్గురువారం రోజు విశేషంగా ఎందువలన పిలిచారు? ఈరోజు కుమారీల యొక్క ఏ రోజు? (సమాప్తి సమారోహం) సమాప్తి సమారోహం కాదు, సద్గురువారం రోజు విశేషంగా విశ్వపతిగా అయ్యే శుభ అవినాశి దశ కూర్చునే రోజు. అర్ధమైందా! ఈరోజు బాప్‌దాదా విశ్వపతిగా చేసేటందుకు ఏమి సామాగ్రి తెచ్చారు? ఏదైనా సమారోహం జరిగేటప్పుడు సామాగ్రి కావలసి ఉంటుంది కదా! ఈరోజు విశ్వపతిగా తయారుచేసే సమారోహానికి ఏమి సామాగ్రి తెచ్చారు? కిరీటము, సింహాసనం మరియు తిలకం. ఈ మూడింటినీ ధారణ చేసే ధైర్యం ఉందా! 1. కిరీటాన్ని ధరించి, తిలకాన్ని ధరించి సింహాసనంపై విరాజమానం అయ్యేటందుకు ఏమి చేయాలి? వీటిని ధారణ చేసే ధైర్యం ఉంటే ఏమి చేయాలి? 1. త్యాగం 2. తపస్సు మరియు 3. సేవ. తిలకాన్ని ధారణ చేసేటందుకు తపస్సు మరియు కిరీటాన్ని ధారణ చేసేటందుకు త్యాగం మరియు సింహాసనాన్ని పొందేటందుకు సేవ, ఎంత సేవ చేస్తారో అంత ఇప్పుడు కూడా సింహాసనాధికారిగా ఉంటారు మరియు భవిష్యత్తులో కూడా సింహాసనాధికారి అవుతారు. ఈ మూడు విషయాల ద్వారానే మూడింటినీ ధారణ చేయగలరు. ఒకవేళ ఒక ధారణ అయినా తక్కువగా ఉంటే విశ్వపతిగా కాలేరు. అర్ధమైందా! ఈ మూడు గుణాలను మీలో సంపూర్ణంగా ధారణ చేశారా? మూడింటిలో ఒకటి కూడా లోపంగా ఉండకూడదు అప్పుడే వీరుడు అని ఏదైతే పేరు పెట్టానో అది సార్ధకమవుతుంది. మూడింటి ప్రతిజ్ఞ చేశారా? వేటిని త్యాగం చేయాలి? అన్నింటికంటే ఉన్నతమైన త్యాగం ఏమిటి? ఇప్పుడు సేవలో ఉపస్థితులు అయి ఉన్నారు కనుక ముఖ్యంగా ధారణ చేయవలసిన విషయం - "నేను" అనేది త్యాగం చేయాలి. నేను చేసాను, నాకు ఇది తెలుసు, నేను ఇది చేయగలను .... ఇలా నేను అనే అభిమానాన్ని త్యాగం చేయాలి. నేను అనే దానికి బదులు బాప్‌దాదా చెప్పిన జ్ఞానం యొక్క విషయాలను వర్ణన చేయండి. నాకు ఇది తెలుసు అని కాదు, బాప్‌దాదా ద్వారా ఇది తెలుసుకున్నాను అని అనాలి. జ్ఞానంలో నడుస్తున్న తర్వాత ఏదైతే స్వ అభిమానం వస్తుందో దానిని కూడా త్యాగం చేయాలి. ఇంత త్యాగవృత్తి మరియు దృష్టి ఉన్నప్పుడే బాబా మరియు దాదా స్మృతిలో ఉంటారు. మరియు నోటితో కూడా అవే మాటలు మాట్లాడతారు. అర్ధమైందా! అప్పుడే విశ్వపతిగా కాగలరు. విశ్వ సేవ చేయగలరు. 2. మీ ధారణను అవినాశిగా చేసుకునేటందుకు లేదా స్థిరంగా ఉంచుకునేటందుకు రెండు విషయాలు స్మృతి ఉంచుకోవాలి. అవి ఏమిటి? విశేషంగా కన్యల కోసం చెప్తున్నాను. 1.అన్ని విషయాలలో సింపుల్‌గా (సాధారణంగా) ఉండాలి .2. స్వయాన్ని శాంపిల్‌గా (ఉదాహరణంగా) భావించాలి. మీరు ఎటువంటి ఉదాహరణ అయ్యి చూపిస్తే అనేక ఆత్మలు కూడా ఈ వ్యాపారం చేయడానికి పాత్రులుగా అవుతారు. అందువలనే ఈ రెండు విషయాలను సదా స్మృతిలో ఉంచుకోవాలి. మిమ్మల్ని మీరు ఈవిధమైన శ్రేష్ట ఉదాహరణగా చేసుకున్నారా? ఎవరు మంచి ఉదాహరణ అయి చూపిస్తారో వారికి ముద్ర కూడా వేస్తారు. మీరు ఏ ముద్ర వేసుకుని వెళ్తారు? అది ఎప్పుడూ తొలగిపోకూడదు. శివశక్తులు మరియు బ్రహ్మాకుమారీలు అని సాకారంలో నిమిత్తం అయిన పెద్దవారు ఇద్దరూ ఈ ముద్ర వేస్తున్నారు. అందువలన ఇది జ్ఞాపకం ఉంచుకోవాలి - తొలగించుకుంటాం కానీ తొలగిపోం అని. సంస్కారాలలో, సేవలో, సంబంధంలో, అన్ని విషయాలలో స్వయం తొలగించుకుంటాము కానీ తొలగిపోం.


Created by Universal Document Converter

తొలగిపోవటం అనేది బలహీనుల పని. శివశక్తులు తొలగించుకుంటారు కానీ తొలగిపోరు. ఈ విషయాలు స్మృతి ఉంచుకోవాలి. ఈ గ్రూప్‌కి ప్రత్యక్ష పరీక్ష మరలా ఎప్పుడు ఉంటుంది? ఇప్పటి ఫలితం అంతిమ ఫలితం కాదు. ఇప్పుడు పరీక్ష తీసుకోవడానికి వెళ్తున్నారు. తర్వాత ఫలితం చూస్తాను. ఈ గ్రూపు ముందుకు అడుగు వేయగలదు అని బాప్‌దాదా ఆశ పెట్టుకుంటున్నారు. అందువలన ఇప్పుడు కర్మబంధనాలను త్వరగా త్రెంచుకుని మధువనానికి సంపూర్ణ సమర్పణ జరుపుకోవటానికి రావాలని భావించాలి. ఈ లక్ష్యంతో వెళ్ళాలి. ఈ గ్రూపు ద్వారా ఎంతమంది సంపూర్ణ సమర్పణ యొక్క సమారోహం జరుగుతుంది. ఈరోజు మహాబలి అయ్యే విషయాలు వినిపించాను. తర్వాత మహాబలి అవ్వడానికి వస్తే బాప్‌దాదా బాగా అలంకరిస్తారు. అలంకరించి స్వాహా చేస్తారు. ఎంత బాప్‌దాదాకి స్నేహియో అంత సహయోగిగా కూడా అవ్వాలి. ఎప్పుడైతే మీలో సర్వశక్తులు ధారణ చేస్తారో అప్పుడే సహయోగి కాగలరు. అప్పుడు స్వాహా అవ్వటం సహజమవుతుంది. ఏ శక్తి లోపంగా ఉన్నా దానిని ఈరోజే మీలో నింపుకుని వెళ్ళండి. ఏ లోపం వెంట తీసుకువెళ్ళకూడదు. ఇప్పుడు కేవలం కర్మలఖాతా పూర్తి చేసుకోవడానికి వెళ్తున్నారు. సర్వశక్తులను మీలో నింపుకున్నప్పుడే పూర్తి చేసుకోగలరు కదా! ప్రత్యక్షంగా చేసి చూపించినప్పుడే అంతిమ పేపర్ యొక్క నెంబరు లభిస్తుంది.

## వృద్ధి కొరకు దినచర్య యొక్క విధి ...... 18-6-70

బాప్‌దాదా ఒక్క సెకనులో అవ్యక్తం నుండి వ్యక్తంలోకి వచ్చారు అలాగే పిల్లలు కూడా ఒక సెకనులో వ్యక్తం నుండి అవ్యక్తం అవ్వగల్గుతున్నారు? ఎలా, ఎప్పుడు కావాలంటే అప్పుడు నోటి ద్వారా మాట్లాడి, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆపేస్తారు కదా! అలాగే బుద్ధిని కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు నడిపించాలి, అవసరం లేనప్పుడు మానేయాలి. ఇలాంటి అభ్యాసం ఉందా? నోరు అనేది స్థూలం, బుద్ధి అనేది సూక్ష్మం. కానీ నోటి వలె బుద్ధిని కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు నడిపించి, అవసరం లేకపోతే మానివేసే అభ్యాసం ఉందా? ఈ వ్యాయామం తెలుసా? ఈ అభ్యాసం గట్టిగా ఉంటే మీ స్థితిని కూడా గట్టిగా చేసుకోగలరు. మీ స్థితి యొక్క వృద్ధికి విధి ఇది. కొంతమంది పిల్లలకి వృద్ధి ఎలా అవుతుంది? అనే సంకల్పం ఉంది. వృద్ధి, విధి ద్వారా అవుతుంది. విధిని తెలుసుకోకపోతే వృద్ధి కూడా జరగదు. ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి విధి మరియు వృద్ధిని చూస్తున్నారు. ఇప్పుడు చెప్పండి - ఏమి దృశ్యం చూసి ఉంటారు? ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి లేదా చూసుకోండి - వృద్ధి అవుతుందా? (చాలామంది చేతులు ఎత్తారు) చాలామంది తమ వృద్ధి గురించి సంతుష్టంగా ఉన్నారు. మంచిది, రోజంతటిలో అవ్యక్తస్థితి ఎంత సమయం ఉంటుంది? బిందురూప స్థితి గురించి అడగటంలేదు, అవ్యక్తస్థితి ఎంత సమయం ఉంటుంది? బాప్‌దాదా సంపూర్ణస్థితిని ఎదురుగా పెట్టుకుని అడుగుతున్నారు కానీ మీరు మీ వర్తమాన పురుషార్థం ఎదురుగా పెట్టుకుని ఆలోచిస్తున్నారు. ఎంత తేడా? వర్తమాన సమయంలో చదువులో ముఖ్య విషయాలు ఏమిటి? ఎక్కువలో ఎక్కువ అవ్యక్తస్థితి తయారుచేసుకోవాలి ఇదే ముఖ్య విషయం. ముఖ్య సబ్జెక్టులో ఫలితం తక్కువగా ఉంది. నిరంతర స్మృతిలో ఉండే సంపూర్ణస్థితి ముందు ఒకటి, రెండు గంటలు ఎంత? ఇంత కంటే ఎక్కువగా అవ్యక్తస్థితి తయారుచేసుకునే విధి బుద్ధిలో ఉందా? విధి బుద్ధిలో ఉంటే వృద్ధి ఎందుకు జరగటం


Created by Universal Document Converter

లేదు? కారణం ఏమిటి? విధి యొక్క జ్ఞానం మొత్తం బుద్ధిలోకి స్పష్టంగా వస్తుంది కానీ ఒక విషయం రావటంలేదు దాని కారణంగానే విధి తెలిసినప్పటికీ వృద్ధి జరగటంలేదు. ఆ విషయం ఏమిటి? మంచిది, ఈరోజు వృద్ధి ఎలా అవుతుంది? అనే విషయం గురించి చెప్తున్నాను. ఏ విషయం రావటం లేదంటే - విస్తారం చేయటం మరియు విస్తారంలోకి రావటం వస్తుంది కానీ ఎప్పుడు కావాలంటే అప్పుడు విస్తారాన్ని మలచుకుని ఇముడ్చుకునే అభ్యాసం తక్కువగా ఉంది. జ్ఞానం యొక్క విస్తారంలోకి రావటం తెలుసు కానీ జ్ఞానం యొక్క విస్తారాన్ని మలుచుకుని జ్ఞానస్వరూపంగా అవ్వటం, బీజరూపిగా అయ్యే అభ్యాసం తక్కువగా ఉంది. విస్తారంలోకి వెళ్ళటం ద్వారా చాలా సమయం వ్యర్థంగా పోతుంది మరియు సంకల్పాలు కూడా వ్యర్థంగా పోతాయి. అందువలనే శక్తి ఏదైతే జమ అవ్వాలో అది జమ అవ్వటం లేదు. దీని కోసం ఏ ప్లాన్ రచించాలో ఈరోజు చెప్తున్నాను. విశ్వమంతటిలో ఉన్నతోన్నతమైన వారు ఎవరు? (బ్రాహ్మణులైన మేమే) ఉన్నతోన్నత వ్యక్తులు ఏమి చేస్తారు? ఈరోజుల్లోని ఉన్నతోన్నత వ్యక్తులు ఏ సాధనం ద్వారా పెద్ద పెద్ద కార్యాలలో సఫలులు అవుతున్నారు? వారు మొదట తమ సమయాన్ని రక్షించుకుంటారు. తమ దినచర్యను తయారుచేసుకుంటారు. ఎంత చాలా బిజీగా ఉంటారో అంత ప్రతి గంటకీ దినచర్య ఉంటుంది. దినచర్య లేకపోతే సమయాన్ని సఫలం చేసుకోలేరు. సమయాన్ని సఫలం చేసుకోకపోతే కార్యాలు కూడా సఫలం అవ్వవు.

అందువలన 1. ఈరోజుల్లో ఉన్నతోన్నతమైన వ్యక్తులు ప్రతి సమయం దినచర్యను తయారు చేసుకుంటారు. తమ డైరీలో నోట్ చేసుకుంటారు. మరి ఉన్నతోన్నతమైన బ్రాహ్మణులైన మీరు మీ దినచర్యను తయారు చేసుకుంటున్నారా? ఇది ఒక విధి. ఎలా అయితే వారు రోజు ప్రారంభం కాగానే ఉదయమే దినచర్యను తయారు చేసుకుంటారు అలాగే మీరు కూడా అమృతవేళ నుండి ఈరోజు ఏమేమి చేయాలి అని దినచర్యను తయారు చేసుకోండి. ఎలా అయితే శారీరక కార్యాలకు దినచర్య తయారు చేసుకుంటారో అదేవిధంగా ఆత్మ ఉన్నతికి కూడా దినచర్య తయారు చేసుకోండి. అర్థమైందా! దీనిలో ధ్యాస మరియు పరిశీలన తక్కువగా ఉన్నాయి. వారు ఎలా అయితే ప్లాన్ తయారు చేసుకుంటారో అదేవిధంగా మీరు కూడా దినచర్య తయారు చేసుకోండి. ఈరోజు ఇన్ని కార్యాలు చేయాలని వారు ఎలా అనుకుంటారో అలాగే ఈరోజు అవ్యక్తస్థితి ఇంత శాతం మరియు ఇంత సమయం అనుకుంటారో అలాగే ఈరోజు అవ్యక్తస్థితి ఇంత శాతం మరియు ఇంత సమయం ఉండాలి అని చేసుకోండి. సమయ ప్రకారం నడవటం ద్వారా ఒక రోజులో అనేక కార్యాలు చేయగలరు. దినచర్య లేకపోతే అనేక కార్యాలు చేయలేరు. కనుక మీ డైరీని తయారు చేసుకోండి. ఎలాగైతే ఒక గంట స్థూలకార్యం కోసం తయారు చేసుకుంటున్నారో అలాగే ఆత్మ ఉన్నతి కార్యం తయారుచేసుకోండి. ప్లాన్ తయారుచేసుకోండి. స్థూలకార్యం చేసిన తరువాత ఇది అయ్యింది, ఇది అవ్వలేదు అని దానిపై టిక్ చేసుకుంటారు కదా! అలాగే ఏదైతే ప్లాన్ తయారు చేస్తున్నారో అది ఎంతవరకు ప్రత్యక్షంలోకి వచ్చింది? లేదా రాకపోవడానికి కారణం ఏమిటి? దాని నివారణకు సాధనం ఆలోచించి ముందుకు వెళ్ళిపోండి. ఈరోజు ఇది చేసి తీరుతాను అని మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోండి. ఏదైనా కార్యం చేయటానికి మొదట ప్రతిజ్ఞ ఉంటుంది, తరువాత ప్లాన్ తయారుచేస్తారు ఆ తరువాత ఆ కార్యం జరుగుతుంది. ప్రత్యక్షంలోకి వచ్చిన తరువాత ఇది జరిగిందా? జరగలేదా అని పరిశీలనకి వస్తుంది. పరిశీలన తరువాత జరిగిపోయిందేదో జరిగిపోయింది, ఇక ముందు కొరకు ఉన్నతికి సాధనం తయారు

Created by Universal Document Converter

చేసుకుంటారు. మీరు క్రొత్త విద్యార్థుల కోసం సప్తాహ కార్యక్రమం తయారు చేసారు కదా అలాగే ఆత్మ ఉన్నతికి కూడా సప్తాహ కార్యక్రమం తయారు చేసుకోవాలి.


2. మధువనానికి వచ్చినప్పుడు ఏదొకటి (అవగుణాన్ని) వదలి వెళతారు, కొన్ని నింపుకుని వెళతారు. అలాగే ప్రతిరోజు కొన్ని వదలండి, కొన్ని నింపుకోండి. ఇంత ధ్యాస ఉంచుకున్నప్పుడే సమయం కంటే ముందు సంపూర్ణం కాగలరు. సమయానుసారం సంపూర్ణం అయితే అంత ప్రాప్తి ఉండదు. సమయం కంటే ముందే సంపూర్ణమవ్వాలి. సంపూర్ణత అనేది ఏమిటో ఎప్పుడు అనుభూతి చేసుకుంటారు? ఈశ్వరీయ అతీంద్రియ సుఖం నిరంతరం ఎలా ఉంటుందో ఇక్కడే అనుభవం చేసుకోవాలి. నియమానుసారంగా నడిచేవారు తమ దినచర్యను, సప్తాహ కార్యక్రమాన్ని ఎలా పెట్టుకుంటారో చూస్తాను. ఎంత తెలివైనవారిగా ఉంటారో అంత కార్యం కూడా యదార్ధంగా చేయగలరు. అందరికంటే తెలివైనవారు బ్రాహ్మణులు, దేవతలకంటే కూడా తెలివైనవారు బ్రాహ్మణులు. తెలివితో పాటు సారం తీయటం కూడా నేర్చుకోవాలి. సారం చాలా తక్కువగా ఉంటుంది. తెలివి కూడా మంచిగా ఉండాలి. సారం తీయటం కూడా రావాలి, కొందరిలో తెలివి చాలా ఉంది. కానీ సారంలో స్థిరంగా ఉండలేకపోతున్నారు. రెండింటి అభ్యాసం కావాలి. మీరు కూడా ప్రకృతి వైద్యం చేసేవారు. ప్రకృతి అనగా సంస్కారం. మీరు సంస్కారాలని పరివర్తన చేసేవారు. పురుషార్ధం చేయలేక సంస్కారంపై దోషం పెట్టేస్తున్నారు. మా సంస్కారమే అంత అని చెబుతున్నారు. సంస్కారంపై దోషం పెట్టి తమని తాము తేలిక చేసుకుంటున్నారు. కానీ మీ కర్తవ్యం సంస్కారాలని పరివర్తన చేయటం. ఇప్పుడు మీరు ఏమి చేయాలి? వేగంగా ముందుకి వెళ్ళిపోవాలి. చివర ఉండిపోకూడదు. వేగంగా (ఫాస్ట్) వెళ్ళడానికి ఉపవాసం (ఫాస్ట్) చేయండి. ఈరోజు ఈ విషయంలో పత్యం చేస్తాను అని ప్రతిజ్ఞ చేసుకోండి.

ఎలా అయితే వారు కొన్ని పదార్ధాల కొరకు పత్యం పెట్టుకుంటారో అలాగే మీరు కూడా ప్రతి రోజూ ఏదొక బలహీన విషయాన్ని నోట్ చేసుకోండి. వారు కూడా ఆరోగ్యానికి నష్టం చేసే పదార్ధాల యొక్క పత్యం పెట్టుకుంటారో అలాగే మీరు కూడా పురుషార్ధంలో నష్టం తీసుకువచ్చే విషయాల పత్యం పెట్టుకోండి. మరలా వాటిని పరిశీలించుకోండి. కొందరు వ్రతం పెట్టుకుంటారు, ఉపవాసం చేస్తారు కానీ చేయలేకపోతే మధ్యమధ్యలో తినేస్తారు. భక్తిమార్గంలోకి వలె ఇక్కడ కూడా అలాగే చేస్తున్నారు. ఇది చేయము అని ప్రతిజ్ఞ ఉదయమే చేస్తున్నారు. తరువాత మరలా అటువంటి సమస్య వచ్చిందని అంటున్నారు. ఈ సమస్య సమాప్తి అయిపోతే చేస్తాము అని అంటున్నారు. ఈ సంస్కారాన్ని సమాప్తి చేసుకోండి. సర్దుకోవటం మరియు ఇముడ్చుకోవటం నేర్చుకోండి. పాత సంస్కారాలన్నింటినీ ఇముడ్చుకోవాలి. వాటి కొరకు ప్రతిజ్ఞ చేయండి లేదా వాటి యొక్క వ్రతం పెట్టుకోండి. గొప్ప గొప్ప వ్యక్తుల కార్యక్రమం ముందే తయారైపోయి ఉంటుంది కదా! మీరు అందరికంటే గొప్పవారు. కనుక మీకు కూడా 6 నెలల కార్యక్రమం తయారైపోయి ఉండాలి. ఈ కార్యం చేసే తీరతాను, ఇలా తయారయ్యే వదలి పెడతాను. ఇంత నిశ్చయబుద్ధి అయినప్పుడే విజయం లభిస్తుంది. బాబాపై అయితే నిశ్చయం ఉంది కానీ మీపై కూడా నిశ్చయం పెట్టుకుని కార్యం చేయండి అప్పుడు విజయమే విజయం. విజయం ముందు సమస్య పెద్ద విషయం కాదు. అప్పుడు అది సమస్యగా అనిపించదు, ఆట అనిపిస్తుంది. ఆట సంతోషంతో ఆడతారు కదా! ఏ కార్యం అయినా సహజంగా ఉంటే ఇది ఒక చేతితో ఆడే ఆటలాంటిది అంటారు కదా అంటే సహజం అని అర్ధం. ఇక్కడ కూడా బుద్ధికి ఒక ఆటవలె


Created by Universal Document Converter

అనిపిస్తుంది. ఆటలో భయపడరు కదా! ఉన్నతోన్నతమైన వారు కనుక స్థితిని కూడా ఉన్నతోన్నతంగా చేసుకోండి. కొంతమంది గొప్ప వ్యక్తులుగా ఉంటూ కూడా అంత గొప్పగా ఉండలేరు. మీరు అలా కాకూడదు. ఎంత ఉన్నతమైనవారో అంత ఉన్నత స్థితిని కూడా చూపించండి. గొప్ప కార్యం చేసి చూపించండి. 3. తక్కువలో తక్కువ 8 గంటలు అవ్యక్తస్థితిలో ఉండే లక్ష్యం పెట్టుకోండి. అవ్యక్తస్థితి 8 గంటలు తయారు చేసుకోవటం కష్టమైన విషయం కాదు. అవ్యక్తస్థితి అంటే అవ్యక్తుని స్మృతి. బాబా స్మృతి 2గంటలే ఎందుకు ఉంటుంది? రెండు గంటలే బాబా స్మృతి ఉంటే మిగిలిన సమయం ఏమి చేస్తున్నారు? బాబాకి స్నేహి అయ్యారా లేక మాయకి స్నేహి అయ్యారా? ఎవరితో స్నేహి అవుతారో; స్నేహం అనగా సాంగత్యం ఎవరితో ఉంటుందో వారి సంస్కారం తప్పకుండా నిండుతుంది. సంస్కారాల కలయిక ఆధారంగానే సాంగత్యం ఉంటుంది కదా! బాబాకి స్నేహి మరియు బాబా యొక్క సాంగత్యంలో ఉంటే సంస్కారాలు ఎందుకు కలవటం లేదు? అంటే మాయకి స్నేహి అయ్యారని బాప్‌దాదా అంటున్నారు. 2 గంటలు బాబాకి స్నేహిగా, 22 గంటలు మాయకి స్నేహి అయితే ఏమంటారు? సేవ చేస్తూ కూడా బాబా స్నేహాన్ని, సాంగత్యాన్ని వదలకండి. సంపూర్ణస్థితి అంటే సమీపంగా ఉండే స్థితి. మేము ఎప్పుడు వేరు అవ్వము..... అనే పాట ఉంది కదా! వేరు కానప్పుడు ఇక మనస్సు నుండి స్నేహం ఎలా తొలగిపోతుంది? కనుక నిరంతర స్నేహం ఉండాలి కానీ పురుషార్థులు కనుక ఇంకా అవకాశం ఇస్తున్నాను. కనుక తక్కువలో తక్కువ 8 గంటలు లక్ష్యం పెట్టుకుని డైరీ తయారు చేసుకోండి. దినచర్య తయారు చేసుకోండి. తరువాత ప్రతి 7 రోజుల ఫలితాన్ని మీ నిమిత్త అక్కయ్యచే పరిశీలన చేయించుకోండి. ప్రతీ 7 రోజుల ఫలితాన్ని కలిపి ఒక నెల యొక్క ఫలితం మధువనం పంపాలి. ప్రతీ ఒక్కరి 7 రోజుల ఫలితాన్ని నిమిత్త అక్కయ్యలు పరిశీలించాలి. దినచర్యను ఎలా తయారు చేసుకున్నారు, దానిలో ఎంత వరకు సఫలీకృతులు అయ్యారని ఫలితాన్ని క్లుప్తంగా మధువనానికి పంపాలి. సోమరితనంగా ఉండే సమయం కాదు ఇది. చాలా సమయం సోమరితనపు పురుషార్థం చేసారు. తర్వాత ఇక ఇదే స్లోగన్ జ్ఞాపకం చేస్తాను - ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. ఇతరులకి కూడా ఇదే చెప్తారు కదా! ఇప్పుడు చేయకపోతే ఇంకెప్పుడు చేస్తారు? ఇంకెప్పుడు చేయలేరు. అందువలన ఈ స్లోగన్ కూడా జ్ఞాపకం ఉంచుకోవాలి. ప్రతిరోజు మీ కోసం వేర్వేరు స్లోగన్స్ ఎదురుగా ఉంచుకోవచ్చు. నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరూ చేస్తారు అనే స్లోగన్ ఒకరోజు, రెండవరోజు మరో స్లోగన్ ఇలా రోజుకొకటి ఎదురుగా ఉంచుకోండి. సఫలత మా జన్మసిద్ధ అధికారం, తొలగించుకుంటాం కానీ తొలగిపోము..... ఈ స్లోగన్ కూడా వినిపించాను కదా! ఈవిధంగా రోజూ ఏదో ఒక స్లోగన్ ఎదురుగా ఉంచుకోండి మరియు ఆ స్లోగన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకురండి. అప్పుడు ఎంత త్వరగా అవ్యక్తస్థితి వస్తుందో చూడండి!

ఫరిస్తాలకి భూమి యొక్క ఆకర్షణ ఉండదు. ఇప్పుడిప్పుడే వస్తారు మరియు ఇప్పుడిప్పుడే వెళ్ళిపోతారు. కార్యం సమాప్తి అయిపోతే ఇక వుండరు. మీరు కూడా కార్యం కోసం వ్యక్తాన్ని ఆధారంగా తీసుకున్నారు. కార్యం సమాప్తి అయిపోగానే ఒక్క సెకనులో అవ్యక్తం అయిపోవాలి. ఈ అభ్యాసం వచ్చినప్పుడే ఫరిస్తా అని అంటారు.




Created by Universal Document Converter

# త్రిమూర్తి లైట్స్ యొక్క సాక్షాత్కారం .... 19-6-70

బ్రాహ్మణులని త్రిమూర్తి శివవంశీ అంటారు కదా! త్రిమూర్తి బాబా పిల్లలు స్వయం కూడా త్రిమూర్తియే, బాబా కూడా త్రిమూర్తియే. బాబా ఎలా అయితే త్రిమూర్తియో అలాగే మీరు కూడా త్రిమూర్తియేనా? మూడు రకాల లైట్స్ సాక్షాత్కారం అవుతున్నాయా?బ్రాహ్మణుల ఏ మూడు రకాల లైట్స్ సాక్షాత్కారం అవుతాయో తెలుసా? మీ ద్వారా లైట్ యొక్క సాక్షాత్కారం అవుతుంది తెలుసా? 1. త్రిమూర్తి వంశీ త్రిమూర్తి పిల్లల మూడు రకాల లైట్స్ యొక్క సాక్షాత్కారం అవుతుంది. ఆ లైట్స్ ఏమిటి? 1. నయనాల ద్వారా లైట్ సాక్షాత్కారం అవుతుంది. నయనజ్యోతి అంటారు కదా! నయనాలలో రెండు పెద్ద బల్బ్‌లు వెలుగుతున్నట్లు కనిపిస్తాయి. 2. మస్తకం యొక్క లైట్ 3. తలపై లైట్ (ప్రకాశ) కిరీటం. ఇప్పుడు ఈ మూడు లైట్స్ సాక్షాత్కారం చేయించే ప్రయత్నం చేయాలి. ఎవరైనా ఎదురుగా రాగానే వారికి మీ నయనాలు బల్బ్ వలె కనిపించాలి. జ్యోతియే జ్యోతి కనిపించాలి. చీకటిలో సత్యమైన వజ్రం మెరుస్తుంది కదా! సర్చ్‌లైట్ చాలా శక్తివంతంగా, బాగా ప్రకాశాన్ని వ్యాపిస్తుంది కదా అలాగే మస్తకంలోని లైట్ సాక్షాత్కారం అవ్వాలి. తలపై ప్రకాశకిరీటం అయితే తెలుసు. ఇలా ఒకొక్కరి ద్వారా త్రిమూర్తిలైట్స్ యొక్క సాక్షాత్కారం అవ్వాలి. అప్పుడే వీరు ఫరిస్తా వలె ఉన్నారు అని అంటారు. సాకారంలో నయనాలు, మస్తకం మరియు తలపై కిరీటం యొక్క సాక్షాత్కారం స్పష్టంగా అవుతుంది. నయనాల వైపు చూస్తూ - చూస్తూ ప్రకాశం చూస్తారు. మీ లైట్ చూస్తూ ఇతరులు కూడా లైట్ (తేలిక) అయిపోతారు. మనస్సులో అయినా లేదా స్థితిలో అయినా బరువు ఉంటే రావటంతోనే అది తేలిక అయిపోతుంది. ఇలాంటి స్థితికి ఇప్పుడు చేరుకోవాలి. ఎందుకంటే మిమ్మల్ని అందరినీ చూసి ఇతరులు కూడా తమ స్థితిని అలా తయారు చేసుకుంటారు. ఇప్పటి నుండే మీ మహిమ వింటారు. ద్వాపరయుగం యొక్క మహిమ గొప్ప విషయం కాదు కానీ ఇలా సాక్షాత్కారమూర్తి మరియు సాక్షాత్తుమూర్తి అవ్వటం ద్వారా ఇప్పటి మహిమ కూడా వింటారు. మీ ఎదురుగా రావటంతోనే వారికి ప్రకాశమే ప్రకాశం కనిపిస్తుంది. ఇలా జరగనున్నది - మధువనమే ప్రకాశ భవనం అయిపోతుంది. స్థూల దీపాలను చూస్తూ కూడా చూడరు, వతనంలో ప్రకాశమే ప్రకాశం ఎలాగైతే కనిపిస్తుందో అలాగే మధువనం స్థూలలోకంలో లైట్‌హౌస్ అవుతుంది. ఎప్పుడైతే మీరు చైతన్య లైట్‌హౌస్ అవుతారో అప్పుడు ఈ మధువనం కూడా లైట్‌హౌస్ అవుతుంది. ఇదే అంతిమ చదువు యొక్క అంతిమ సబ్జక్ట్. దీనినే ప్రత్యక్షంలోకి తీసుకురావాలి ఇప్పుడు. ఈ అంతిమ సబ్జెక్ట్‌లో చాలా వేగంగా పురుషార్థం చేయాలి. ఈ స్థితికే మహిమ ఉంది.

బాప్‌దాదాతో ఎప్పుడు వీడ్కోలు ఉండదు. మాయతో వీడ్కోలు ఉంటుంది. బాప్‌దాదాతో కలయిక జరుగుతుంది. ఈ కొద్ది సమయం యొక్క కలయిక సదాకాలిక కలయికకి నిమిత్తమవుతుంది. బాబా యొక్క గుణాలు మరియు కర్తవ్యంలో కలవడమే కలయిక. ఈ ప్రయత్నం సదా చేస్తూ ఉండాలి. 2. సంకల్పాలకి బ్రేక్ వేసే ముఖ్య సాధనం ఏమిటి? తెలుసా? ఏదైనా కార్యం చేస్తున్నప్పుడు కార్యం చేసే ముందు ఆలోచించి తర్వాత కార్యం ప్రారంభించండి. ఏ కార్యం చేయడానికి వెళ్తున్నానో అది బాప్‌దాదా కార్యం, నేను నిమిత్తుడిని అని భావించాలి. యజ్ఞం రచించినప్పుడు సమాప్తి సమయంలో ఆహుతి చేస్తారు కదా! అలాగే ఏదైతే కర్తవ్యం చేసారో మరియు ఏదైతే ఫలితం వచ్చిందో దానిని బాబాకి సమర్పణ స్వాహా చేసేస్తే ఇక ఏ సంకల్పం రాదు. నిమిత్తంగా అయ్యి కార్యం చేసారు మరియు కార్యం సమాప్తి అయిన వెంటనే స్వాహా చేసేశారు. అప్పుడు ఇక సంకల్పాలు ఎలా నడుస్తాయి. ఎలా అయితే అగ్నిలో వస్తువు


Created by Universal Document Converter

వేస్తే దానికి గుర్తులు కూడా ఉండవో అలాగే సమాప్తిలో ప్రతి విషయాన్ని సంపూర్ణ స్వాహా చేయాలి. అప్పుడిక మీ బాధ్యత ఉండదు. ఎవరికి సమర్పణ చేసారో వారి బాధ్యత అయిపోతుంది, అప్పుడు సంకల్పాలు ఎక్కడ నుండి వస్తాయి? ఇంట్లో ఎవరైనా పెద్దవారు ఉంటే ఏదైనా పని చేస్తే అది పెద్దవారికి చెప్పేసి తేలిక అయిపోతారు కదా అలాగే కార్యం చేసారు, సమాచారం బాబాకి ఇచ్చేశారు అంతే. అవ్యక్తరూపాన్ని ఎదురుగా ఉంచుకుని ఇది చేసి చూడండి. ఎవరు ఎంత సహయోగి అవుతారో వారికి ఎక్కువ సహయోగం ఇవ్వవలసి ఉంటుంది. ఎలా అయితే మీ ఆత్మ ఉన్నతి కోసం ఆలోచిస్తున్నారో అలాగే శుద్ధభావన, శుభచింతక్ మరియు శుభచింతన రూపంలో ఏ ఆత్మకి అయినా విశేష సహయోగం ఇవ్వగలరు మరియు ఇవ్వాలి కూడా. దీని ద్వారా చాలా సహాయం లభిస్తుంది. ఎవరైనా బీదవానికి అకస్మాత్తుగా శ్రమ లేకుండా ప్రాప్తి లభిస్తే ఎలా ఉంటుందో అలాగే ఏ ఆత్మకైనా ఎక్కువ సహయోగం ఇస్తే ఆ ఆత్మ కూడా మాకు విశేష సహయోగం లభించింది అని అనుభవం చేసుకుంటుంది. సాకార రూపంలో కూడా ఎవరొక ఆత్మకి ఎక్కువ సహయోగం ఇవ్వటం అనే దానికి ఉదాహరణగా అయి చూపించారు కదా. ఆ ఆత్మకి కూడా అనుభవం అయ్యేది. ఈ సేవ చేసి చూపించాలి. ఎంతెంత మీరు సూక్ష్మం అవుతూ ఉంటారో అంతంత ఈ సూక్ష్మసేవ కూడా పెరుగుతుంది. స్థూలంతో పాటు సూక్ష్మానికి ఎక్కువ ప్రభావం పడుతుంది మరియు త్వరగా పడుతుంది మరియు సదాకాలికంగా ఉంటుంది. బాప్‌దాదా కూడా విశేష సహయోగం ఇస్తున్నారు. ఎక్కువ సహాయం యొక్క అనుభవం అవుతుంది. శ్రమ తక్కువ, ప్రాప్తి ఎక్కువగా అనుభవం అవుతుంది.

3. బాప్‌దాదా తన పిల్లలపై ఎంత అవినాశి స్నేహం పెట్టుకుంటున్నారో; పిల్లలు కూడా అంత అవినాశి స్నేహం పెట్టుకుంటున్నారా? ఈ అవినాశి స్నేహం అనేది ఒక దారం, ఇది 21 జన్మల బంధాన్ని జోడిస్తుంది. తెగిపోని స్నేహం ఉండాలి. ఎంత గట్టి దారమో అంత ఎక్కువ సమయం నడుస్తారు. ఈ సంగమయుగ సమయం 21 జన్మల బంధాన్ని జోడిస్తుంది. ఈ సంగమయుగం యొక్క ఒకొక్క సంకల్పం, ఒకొక్క కర్మ 21జన్మలకు బ్యాంక్‌లో జమ అవుతాయి. ఇంత ధ్యాస పెట్టుకుని సంకల్పం చేయాలి. ఏది చేస్తే అది జమ అవుతుంది. కనుక ఎంత జమ అవుతుంది. ఒక సంకల్పం కూడా వ్యర్ధంగా పోకూడదు. ఒక సంకల్పం వ్యర్ధం అయినా జమలో కట్ అయిపోతుంది. జమ చేసుకోవాలంటే ఒక్కటి కూడా వ్యర్ధం చేసుకోకూడదు. అంటే ఎంత పురుషార్ధం చేయాలి? సంకల్పం కూడా వ్యర్ధంగా పోకూడదు. సమయం వదిలేయండి. ఇప్పుడు పురుషార్ధం ఈ పరిధికి చేరుకుంది. ఎలా అయితే లౌకిక చదువు రోజురోజుకి ఉన్నతంగా అవుతుందో ఇక్కడ కూడా అంతే. పెద్దక్లాస్‌లో చదువుకుంటున్నారు కదా!

## వ్యక్తం మరియు అవ్యక్త వతనం యొక్క భాషలో తేడా ..... 25-6-70

వ్యక్తంలో ఉంటూ అవ్యక్తవతనం యొక్క భాష తెలుసుకోగలరా? అవ్యక్తవతనం యొక్క భాష ఎలా ఉంటుంది? ఎప్పుడైనా అవ్యక్తవతనం యొక్క భాష విన్నారా? ఇప్పుడైతే అవ్యక్తుడు వ్యక్తలోకనివాసుల కొరకు వ్యక్తాన్ని ఆధారంగా తీసుకుని వ్యక్తదేశ పద్ధతిలో మాట్లాడుతున్నారు. 1. అక్కడ అవ్యక్తవతనంలో ఒక్క సెకనులో చాలా రహస్యాలు స్పష్టమవుతాయి. ఇక్కడ మీ ప్రపంచంలో చాలా మాట్లాడిన తర్వాత స్పష్టం అవుతాయి. ఇది వ్యక్తభాష. అవ్యక్త బాప్‌దాదా యొక్క సైగల ద్వారా ఈరోజు ఏమి చూస్తున్నారో అర్ధం చేసుకోగలరా? విజ్ఞానం ద్వారా ఎక్కడెక్కడి


Created by Universal Document Converter

మాటలు, ఎక్కడెక్కడి దృశ్యాలను గ్రహిస్తున్నారు అలాగే మీరు అవ్యక్తస్థితి ఆధారంగా ఎదుటి విషయాలని గ్రహించలేరా? బాప్‌దాదా మూడు విషయాలు చూస్తున్నారు. అవి ఏమిటి? బాప్‌దాదా ఈరోజు ఇదే చూస్తున్నారు - ఎంత వరకు పరిశీలకులుగా (చెకర్) అయ్యారు మరియు దానితో పాటు ఎంతవరకు నిర్మాణం చేసేవారిగా (మేకర్) అయ్యారని. ఎవరు ఎంత పరిశీలకులు అవుతారో అంత తయారయ్యేవారిగా కాగలరు. ఈ సమయంలో మీరు నియమ రూపకర్తలు (లా మేకర్స్) మరియు క్రొత్త ప్రపంచ నిర్మాతలు (మేకర్స్) కూడా మరియు రూపకర్తలు (లా మేకర్స్) మరియు క్రొత్త ప్రపంచ నిర్మాతలు (మేకర్స్) కూడా మరియు శాంతిదూతలు కూడా. నిర్మాతలతో పాటూ పరిశీలకులుగా కూడా అవ్వాలి. విశేషంగా ఏమి పరిశీలించుకోవాలి? బాబా పేరు పైకి వచ్చే సేవ ఇప్పుడు మిగిలి ఉంది. కౌరవ పరిశీలకులు ఏమి పరిశీలిస్తారు? కల్తీ మరియు మోసం. ఆ సేవయే ఇప్పుడు మిగిలి ఉంది. కల్తీ చేసేవారి దగ్గరికి మరియు మోసం చేసేవారి దగ్గరకి సర్వశక్తివంతుని ప్రభుత్వ పరిశీలకులుగా అయ్యి వెళ్ళాలి. కౌరవ ప్రభుత్వంయొక్క పరిశీలకులు లేదా ఇన్‌స్పెక్టర్లు ఎవరి దగ్గరికైనా వెళ్ళినప్పుడు వారు తమ రహస్యం చెప్పరు. అలాగే పాండవ గవర్నమెంట్ యొక్క అధికారంతో పరిశీలకులై వెళ్ళండి. వారు మిమ్మల్ని చూడటంతోనే తమ కల్తీ మరియు మోసం గురించి భయపడతారు మరియు తలవంచుతారు. ఇప్పుడు ఇదే సేవ మిగిలి ఉంది. దీని ద్వారా పేరు పైకి వస్తుంది. ఒకరైనా తలవంచితే అనేకుల తల స్వతహాగానే వంగుతుంది. పాండవ గవర్నమెంట్ యొక్క అధికారి అయ్యి వెళ్ళాలి మరియు సవాలు చేయండి. ఇప్పుడు అర్థమయిందా! స్వయంలో మరియు సేవలో కూడా పరిశీలకులు అవ్వాలి. ఎవరు ఎంత పరిశీలకులుగా మరియు నిర్మాతలుగా అవుతారో వారే పరిపాలకులుగా అవుతారు. ఎంతవరకు పరిశీలకులుగా అయ్యారు. ఎంత వరకు నిర్మాతలుగా అయ్యారు, ఎంత వరకు పరిపాలకులుగా అయ్యారు అని చూస్తున్నారు. ఈ మూడు విషయాలను ఒకొక్కరిలో చూస్తున్నారు. ఎప్పుడైతే ఈ మూడు స్థితులలో మీరు స్థితులవుతారో అప్పుడిక చిన్న చిన్న విషయాలలో సమయం వ్యర్థంగా వెళ్ళదు. ఇతరుల కల్తీని, మోసాన్ని పరిశీలన చేసే మీ దగ్గర మీ దగ్గర కల్తీ, మోసం ఉంటుందా?

మేము ఈ మూడు స్థితులలో ఎంత వరకు స్థితులవుతున్నాము అని చూసుకోవాలి. పరిపాలకులు ఎవరికీ ఆధీనం కారు. కనుక మాయకి ఎలా ఆధీనం అవుతారు? 2. అధికారాన్ని మర్చిపోవటం వలన అధికారిగా భావించడం లేదు. అధికారిగా భావించని కారణంగా ఆధీనం అవుతున్నారు. ఎంత మిమ్మల్ని మీరు అధికారిగా భావిస్తారో అంత ఉదారచిత్త్‌గా తప్పక అవుతారు. ఎంత ఎవరు ఉదారచిత్త్ అవుతారో అంత అనేకులకి ఉదాహరణ స్వరూపంగా అవుతారు. ఉదారచిత్త్ అవ్వడానికి అధికారిగా అవ్వాలి. అధికారి అంటే అధికారం సదా జ్ఞాపకం ఉండాలి. అప్పుడు ఉదాహరణ స్వరూపం అవుతారు. ఎలా అయితే బాప్‌దాదా ఉదాహరణరూపం అయ్యారో అలాగే మీరు కూడా అనేకులకి ఉదాహరణ రూపం అవుతారు. ఉదారచిత్త్‌గా ఉండేవారు ఉదాహరణ కూడా అవుతారు మరియు అనేకులని సహజంగానే ఉద్ధరిస్తారు.

3. ఎప్పుడైనా ఎవరిలో అయినా మాయ ప్రవేశిస్తే మొదట ఏ రూపంలో వస్తుంది? (ప్రతి ఒక్కరు తమ తమ ఆలోచనలు చెప్పారు) మొదట మాయ రకరకాల రూపాల ద్వారా సోమరితనాన్ని తీసుకువస్తుంది. దేహాభిమానంలో కూడా మొదట సోమరితనం యొక్క రూపాన్ని ధారణ చేస్తుంది. ఆ సమయంలో శ్రీమతం ద్వారా పరిశీలన చేసుకునే విషయంలో నిర్లక్ష్యం


Created by Universal Document Converter

చేస్తారు. ఆ తర్వాత దేహాభిమానం పెరిగిపోతుంది. మిగిలిన అన్ని విషయాలలో రకరకాల రూపాలుగా మొదట సోమరితనం వస్తుంది. సోమరితనం, బద్ధకం, ఉదాసీనత రూపంలో సంబంధం నుండి దూరం చేస్తుంది. సాకార సంబంధం నుండి లేదా బుద్ధి యొక్క సంబంధం నుండి లేదా సహయోగం తీసుకునే సంబంధం నుండి దూరం చేస్తుంది. ఈ నిర్లక్ష్యం తర్వాత మరలా ఏ వికారరూపాన్ని ధరిస్తుంది? ప్రత్యక్షరూపంలో దేహ అహంకారంలోకి వచ్చేస్తారు. మొదట 6వ వికారం నుంచి ప్రారంభం అవుతుంది. జ్ఞానీ ఆత్మలైన పిల్లలకి చివరి నెంబర్ అంటే సోమరితనం రూపంలో ప్రారంభం అవుతుంది. ఆ సోమరితనంలో ఎలాంటి సంకల్పాలు వస్తాయి? వర్తమానంలో ఈ రూపం ద్వారానే మాయ ప్రవేశిస్తుంది. దీనిపై చాలా ధ్యాస ఉంచాలి. ఈ 6వ వికారం రూపంలో మాయ రకరకాలుగా రావడానికి ప్రయత్నం చేస్తుంది. సోమరితనానికి కూడా రకరకాల రూపాలు ఉన్నాయి. శారీరక, మానసిక రెండు రూపాలలో కూడా మాయ వస్తుంది. ఇప్పుడు కాకపోతే మరోసారి చేద్దాం అని కొందరు ఆలోచిస్తారు. తొందర ఏముంది..... అంటారు ఇలా చాలా రాయల్ రూపంలో మాయ వస్తుంది. మరి కొందరు ఈ పురుషార్థి జీవితంలో అవ్యక్తస్థితి 6-8 గంటలు ఎలా ఉంటుంది అని కూడా అనుకుంటారు. ఇలా అంతిమంలో జరుగుతుంది అనుకుంటారు.... ఇది కూడా సోమరితనం యొక్క రాయల్ (సూక్ష్మ) రూపం. తర్వాత చేస్తాను, ఆలోచిస్తాను, చూస్తాను.... ఇవన్నీ సోమరితనం యొక్క సంకల్పాలు. ఇప్పుడు ఈ విషయంలో పరిశీలకులు అవ్వండి - ఎవరినీ కూడా మాయ రాయల్ రూపంలో వెనుకకి తీసుకువెళ్ళటం లేదు కదా? కుటుంబాన్ని పాలన చేసుకోవాలి కానీ కుటుంబంలో ఉంటూ వైరాగ్యవృత్తిలో ఉండాలి అనేది మర్చిపోతున్నారు. సగం విషయం జ్ఞాపకం ఉంటుంది, మిగతా సగం విషయాన్ని వదిలేస్తున్నారు. చాలా సూక్ష్మ సంకల్పాల రూపంలో మొదట సోమరితనం ప్రవేశిస్తుంది. ఆ తర్వాత మరలా పెద్ద రూపం తీసుకుంటుంది. ఆ సమయంలోనే దానిని తొలగించేస్తే ఎక్కువ ఎదుర్కోవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు ఇది పరిశీలించుకోవాలి - తీవ్రపురుషార్థిగా అయ్యే హైజంప్ చేయడంలో ఏ రూపంలో మాయ సోమరిగా చేస్తుంది అని. మాయ యొక్క బయటిరూపాన్ని పరిశీలిస్తున్నారు కానీ ఈ రూపాన్ని పరిశీలించాలి. కొంతమంది అనుకుంటున్నారు, నిర్ణయింపబడిన సీట్లు తక్కువ, బాగా పురుషార్థం చేసే ఇతరులను చూసి ఇంత ముందుకి మేము వెళ్ళలేం, ఇంతే చాలు అనుకుంటున్నారు ఇది కూడా సోమరితనం యొక్క రూపం. ఈ అన్ని విషయాలలో మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవాలి. అప్పుడే లా మేకర్స్ (నియమ రూపకర్తలు) లేక శాంతిదూతలుగా అవుతారు. లేక కొత్త ప్రపంచ నిర్మాతలుగా అవుతారు. మొదట స్వయమే కొత్తగా తయారు కాకపోతే కొత్త ప్రపంచ నిర్మాతలుగా ఎలా అవుతారు? మొదట స్వయాన్ని తయారు చేసుకోవాలి కదా! పురుషార్థంలో తీవ్రత తీసుకువచ్చే పద్ధతి తెలుసు అయినా మరలా దానిలో ఎందుకు ఉండటం లేదు. ఎప్పటి వరకు అయితే మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోరో అప్పటివరకు పరిపక్వత రాదు. ఎప్పటివరకు అయితే ఇక్కడ నిర్ణయం చేసుకోరో అప్పటి వరకు అక్కడ సీట్లు నిర్ణయం కావు. కనుక పురుషార్థంలో తీవ్రత ఎప్పుడు తీసుకువస్తారు? (ఇప్పటి నుండే) మ్యూజియం లేదా ప్రదర్శినిలో స్లోగన్ చెప్తారు కదా - 4."ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు". ఇది మీ కోసం కూడా స్మృతి ఉంచుకోండి. ఎప్పుడో చేస్తాము అని ఆలోచించకండి. ఇప్పుడే తయారయ్యి చూపిస్తాము. ఎంత ప్రతిజ్ఞ చేస్తారో అంత పరిపక్వత లేదా ధైర్యం వస్తాయి మరియు సహయోగం కూడా లభిస్తుంది. మీరు పాతవారు అందువలన


Created by Universal Document Converter

మిమ్మల్ని ఎదురుగా పెట్టుకుని చెప్తున్నాను. ఎదురుగా ఏ వస్తువుని పెట్టుకుంటారు? ఇష్టమైన వస్తువులను పెట్టుకుంటారు. స్నేహీలకు ఎప్పుడు సంకోచం రాదు. ఒకొక్కరు అటువంటి స్నేహి ఆత్మలు కదా!

5. అందరు అనుకుంటున్నారు - బాబా పెద్ద ధ్వనితో (గట్టిగా) ఎందుకు మాట్లాడరు? ఎందుకంటే అవ్యక్తరూపం యొక్క చాలాకాల సంస్కారంతో వ్యక్తంలోకి వస్తున్నారు అందువలన గట్టిగా మాట్లాడటం ఇష్టం అనిపించదు. మీరు కూడా నెమ్మది నెమ్మదిగా, మాటలకి అతీతంగా సైగల ద్వారా కార్యవ్యవహారాలను నడిపించాలి. ఈ అభ్యాసం చేయాలి అర్థమైందా! బాప్‌దాదా బుద్ధి యొక్క వ్యాయామం చేయించడానికి వస్తున్నారు. దీని ద్వారా పరిశీలన మరియు దూరదేశీ అయ్యే లక్షణాలు ప్రత్యక్ష రూపంలో రావాలి. ఎందుకంటే మున్ముందు ఇలాంటి సేవ జరుగుతుంది - దానిలో దూరదేశీ బుద్ధి మరియు నిర్ణయశక్తి చాలా కావాలి. అందువలన ఈ వ్యాయామం చేయిస్తున్నారు. దీని ద్వారా శక్తిశాలిగా అయిపోతారు. వ్యాయామం ద్వారా శరీరం కూడా బలంగా అవుతుంది. అదేవిధంగా బుద్ధి యొక్క వ్యాయామం ద్వారా బుద్ధి శక్తిశాలిగా అవుతుంది. ఎంతెంత మీ సీట్లు నిర్ణయం చేసుకుంటారో సమయం కూడా నిర్ణయం అవుతుంది. అప్పుడు మీ కుటుంబ కార్యం కూడా నిర్ణయంచేసుకోగలరు. రెండు లాభాలు ఉంటాయి. బుద్ధి ఎంత నిశ్చలంగా ఉంటుందో కార్యక్రమాలన్నీ కూడా నిర్ణయమై ఉంటాయి. కార్యక్రమం నిర్ణయం అయితే ఉన్నతి కూడా నిర్ణయం అవుతుంది. ఉన్నతి చలిస్తే ప్రోగ్రామ్ కూడా చలిస్తుంది. ఇప్పుడు నిర్ణయించటం నేర్చుకోండి. ఇప్పుడు సంపూర్ణం అయ్యి ఇతరులని సంపూర్ణం చేయటం మిగిలి ఉంది. ఎవరు తయారవుతారో వారు ఉదాహరణ అవుతారు. ఇతరులను తయారుచేసే ఉదాహరణగా అవ్వాలి. ఈ కార్యం కొరకే వ్యక్తదేశంలో ఉండాలి. మంచిది.

## సమర్పణ యొక్క విశాల రూపం ..... 29-6-70

మీ యొక్క నాలుగు మూర్తులు మీకు తెలుసా? ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి ఇప్పటి అనగా సంగమయుగం యొక్క (భవిష్యత్తుది కాదు) నాలుగు మూర్తులను చూస్తున్నారు. ఆ నాలుగు మూర్తులు ఏవి? (కొందరు చెప్పారు) ఇప్పుడు ఏవైతే వర్ణన చేసారో అలాంటి మూర్తులుగా తయారైపోయారా లేక తయారవ్వాలా? ఎప్పుడు అవుతారు? అంతిమంలో ముందుకు వెళ్ళిపోతాము అని ఆలోచిస్తున్నారా కానీ అంతిమంలో ముందుకి వెళ్ళగలరా? ఎంత చాలా సమయం నుండి సఫలతా మూర్తులు అవుతారో అంతగానే అక్కడ సంపూర్ణ రాజ్యాధికారిగా అవుతారు. ఒకవేళ ఎవరైనా చాలా సమయం నుండి సఫలతా మూర్తిగా కాకపోతే దాని ప్రకారంగానే రాజ్యాధికారం కూడా కొంచెం సమయమే లభిస్తుంది. సంపూర్ణ సమయం లభించదు. ఎవరైతే చాలా సమయ నుండి సంపూర్ణంగా అయ్యే పురుషార్థంలో నిమగ్నమవుతారో వారే సంపూర్ణ సమయం రాజ్యాధికారి అవుతారు. ఏ నాలుగు మూర్తులను చూస్తున్నారు? ఇది కూడా సంపూర్ణంగా అయ్యే లక్ష్యం. 1. జ్ఞానమూర్తి 2. గుణమూర్తి 3. దానమూర్తి మరియు 4.సంపూర్ణ సఫలతా మూర్తి. చెప్పాను కదా - సేవ చేయటం అంటే మహాదానిగా అవ్వటం. ప్రతి ఒక్కరి ఈ నాలుగు మూర్తులను చూస్తున్నారు. చతుర్ముఖాలకి కూడా మహిమ ఉంది కదా! ఒక మూర్తిలో నాలుగు మూర్తులను అందరికీ సాక్షాత్కారం చేయించాలి. ఒకవేళ ఒక మూర్తి లోపంగా ఉంటే


Created by Universal Document Converter

అక్కడ కూడా అంతే లోపం వస్తుంది. ఎలా అయితే ఇక్కడ మీరు వెంట తీసుకువెళ్ళే సామాన్లు బుక్ చేసుకుంటే అక్కడ లభిస్తాయి కదా అలాగే ఇది కూడా బుకింగ్ ఆఫీస్. ఇక్కడ ఎంత బుక్ చేసుకుంటే అంత అక్కడ ప్రాప్తి ఉంటుంది. చతుర్ముఖి అయ్యారా? ఎంత ఇక్కడ మీ మూర్తిలో సర్వ విషయాలను ధారణ చేస్తారో అంతగానే భవిష్యరాజ్యం అయితే లభిస్తుంది. కానీ ద్వాపరయుగంలో తయారయ్యే జడచిత్రాలు కూడా ఈ సంగమయుగీ మూర్తిననుసరించే తయారవుతాయి. అర్థమైందా! ఇప్పుడు సంపూర్ణమూర్తి అవ్వడానికి ఏ లక్ష్యం ఎదురుగా పెట్టుకుంటారు? భక్తి మార్గం వారికి మీరు చెప్తారు కదా - చిత్రాన్ని చూపించి వారు ఏ పురుషార్థంతో అలా తయారయ్యారో అర్థం చేస్కోండి అని చెప్తారు కదా! అలాగే మీరు సంపూర్ణమూర్తి అవ్వడానికి ఏ లక్ష్యం ఎదురుగా పెట్టుకుంటారు? వారు ఏ లక్ష్యం పెట్టుకున్నారు? సాకార బాబా యొక్క సంపూర్ణ లక్ష్యం ఒకటే కదా! ఆయన కర్మాతీతంగా అవ్వడానికి ఏ లక్ష్యం పెట్టుకున్నారు? ఏయే విషయాలలో సంపూర్ణం అయ్యారు? సంపూర్ణత అనే మాటని ఎంత విశాలతతో ధారణ చేసారో తెలుసా? సంపూర్ణం అనే మాట అయితే ఒకటే, కానీ ఎంత విశాలరూపంలో ధారణ చేసి ఇలా అయ్యారు? సర్వ సమర్పణ అనే లక్ష్యంతోనే సంపూర్ణం అయ్యారు. ఎంత సమర్పణయో అంత సంపూర్ణం. కానీ సమర్పణలో కూడా విశాల రూపం ఏమిటి? ఎంత విశాలరూపంతో దీనిని ధారణ చేస్తారో అంతగానే విశాలబుద్ధిగా అవుతారు మరియు విశ్వరాజ్యాధికారిగా కూడా అవుతారు. ఆ విశాలత ఏమిటి? దీనిలో కూడా నాలుగు విషయాలు ఉన్నాయి. 1.తన ప్రతి సంకల్పం సమర్పణ 2. ప్రతి సెకను సమర్పణ అంటే సమయం సమర్పణ 3. కర్మ కూడా సమర్పణ మరియు 4. సంబంధం మరియు ధనం కూడా సమర్పణ. సర్వసంబంధాలు సమర్పణ చేయాలి. ఈ సంబంధంలో లౌకిక సంబంధం కూడా వచ్చేస్తుంది మరియు ఆత్మ మరియు శరీరం యొక్క సంబంధం కూడా సమర్పణ. ఇంతగా సంబంధాన్ని సమర్పణ చేసారు. వినాశీ ధనాన్ని సమర్పణ చేయటం గొప్ప విషయం కాదు, కానీ అవినాశి ధనాన్ని అనగా జన్మసిద్ధ అధికారంగా లభించే సుఖం, శాంతి, పవిత్రత, ప్రేమ, ఆనందం యొక్క ప్రాప్తిని కూడా ఇతర ఆత్మల సేవలో సమర్పణ చేసారు. పిల్లల శాంతినే స్వయం యొక్క శాంతిగా భావించారు. ఆత్మలకు శాంతిని ఇవ్వటంలోనే తన శాంతి ఉన్నట్లు భావించారు. లౌకిక ధనం మరియు వెనువెంట ఈశ్వరీయ ధనాన్ని కూడా సమర్పణ చేసి సాక్షిస్థితిలో ఉండటం అంటే ఇదే. కనుక సమర్పణ అనే మాటకి ఇంత విశాల రహస్యం ఉంది. అర్థమైందా! ఇంత విశాలరూపంలో ధారణ చేసేవారే సంపూర్ణమూర్తి మరియు సఫలతామూర్తి అవుతారు. సమర్పణ అంటే సాధారణ అర్థంతో అర్థం చేసుకోకూడదు. లౌకికాన్ని సమర్పణ చేయటం సహజమే, కానీ ఈశ్వరీయ ప్రాప్తిని కూడా సమర్పణ చేయాలి అంటే మహాదాని అవ్వాలి మరియు ఇతరుల పట్ల శుభచింతకులు అవ్వాలి. దీనిలో యోగ్యత మరియు శక్తిననుసరించి ఉన్నారు. ఇంతగా సమర్పణ అయ్యే వారినే సంపూర్ణ సమర్పణ అంటారు. ఇలా సంపూర్ణమూర్తిగా, సమర్పణమూర్తిగా అయ్యారా? నాది అనేది పూర్తిగా ఇమిడిపోవాలి. ఏ వస్తువు అయినా మరో వస్తువులో ఇమిడిపోతే రెండూ సమానం అయిపోతాయి అంటే ఇమిడిపోవటం అంటే సమానంగా అయిపోవటం. కనుక నాది అనే భావం ఎంతగా ఇమిడిపోతుందో అంతగానే సమానమూర్తి అవుతారు. మీరు ఇతరాత్మలకి సేవ చేస్తున్నప్పుడు ఏ లక్ష్యంతో చేస్తారు? (తమ సమానంగా చేయడానికి) మీ సమానంగా కూడా కాదు, బాబా

Created by Universal Document Converter

సమానంగా చేయాలి. మీ సమానంగా చేస్తే మీలో ఏదైనా లోపం ఉంటే అది వారిలో కూడా వచ్చేస్తుంది. అందువలన సంపూర్ణంగా అయ్యేటందుకు మీ సమానంగా కూడా కాదు, బాబా సమానంగా చేయాలి. బాబా తన కంటే ఉన్నతంగా చేస్తున్నారు కదా! బాబా సమానంగా చేస్తే బాబాని అనుసరించినట్లే. ఎలా అయితే బాబా తనకంటే ఉన్నతంగా చేస్తున్నారో అలాగే మీ కంటే ఉన్నతంగా బాబా సమానంగా చేస్తే బాబాని అనుసరించినట్లే. కనుక ఇప్పుడు మీ సమానంగా కూడా కాదు. బాబా సమానంగా చేయాలి. ఒకవేళ మీ లక్ష్యమే మీ సమానంగా చేయాలి అని ఉంటే వారిలో చాలా లోపం ఉండిపోతుంది. ఎందుకంటే లక్ష్యమే మీరు అలా పెట్టుకున్నారు. అందువలన లక్ష్యం సదా సంపూర్ణంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఎటువంటి లక్ష్యమో అటువంటి లక్షణాలు ఉంటాయి. లక్ష్యం శ్రేష్టంగా ఉంచుకుంటే ప్రాప్తి కూడా శ్రేష్టంగా ఉంటుంది. ఇప్పుడు మూడవ నేత్రాన్ని సదా మీ లక్ష్యం పై స్థిరంగా ఉంచాలి. ఎలా అయితే ఎవరైనా మగ్న స్థితిలో ఉన్నప్పుడు వారి నయనాలు ఒకేవైపు స్థిరంగా ఉండిపోతాయి కదా! అలాగే దివ్యబుద్ధి యొక్క నేత్రం కూడా సదా ఒకేవైపు స్థిరంగా, ఏకీరసంగా ఉండాలి. ఒకేవైపు అనగా ఒకే దానిలో నిమగ్నం అయిపోయినట్లు ఉండాలి. మూడవ నేత్రం యొక్క సాక్షాత్కారం ఎలా అవుతుంది? మస్తకం ద్వారా అవుతుంది. మస్తకంలో మెరుపు, నయనాలలో నిశ్చయం కనిపిస్తుంది. వీటి ద్వారా వీరి యొక్క మూడవ నేత్రం నిమగ్నంగా ఉందా లేక యుద్ధస్థలంలో ఉందా అనేది తెలుస్తుంది. కళ్ళు కొంచెం బాగుగా లేకపోయినా రెప్పలు మాటిమాటికి పడుతూ ఉంటాయి. అదేవిధంగా మూడవనేత్రం కూడా యదార్ధంగా ఉంటే అనగా దివ్యబుద్ధి యదార్ధ రీతిలో స్వచ్ఛంగా ఉంటే ఒకేవైపు స్థిరంగా ఉంటాయి. కళ్ళలో ధూళి పడితే ఏమౌతుంది? రెప్పలు పడుతూ ఉంటాయి. ధూళికి గుర్తు ఏమిటి? రెప్పలు చలించటం. యదార్ధ ఆరోగ్యానికి గుర్తు - స్థిరంగా ఉండటం. అలాగే ఈ మూడవ నేత్రం సదా స్థిరంగా ఉండాలి. ఈ విషయం యొక్క సాక్షాత్కారం మీ మస్తకం ద్వారా అవుతుంది. నయనాల ద్వారా అవుతుంది.

పరిశీలించుకోండి - నా యొక్క మూడవ నేత్రం త్వరత్వరగా మూసుకుపోతుందా లేక తెరుచుకుంటుందా లేక సదా తెరిచే ఉంటుందా? అని. ఏదైనా స్మృతిలో లీనమైపోతే కళ్ళు స్థిరంగా ఉండిపోతాయి. అదేవిధంగా ఇక్కడ కూడా ఒకని స్మృతిలో నిమగ్నం అయిపోయిన వారే సంపూర్ణ స్థితిలో ఉండగలరు. లేకపోతే కళ్ళు వలె తెరుచుకుంటూ, మూసుకుంటూ ఉంటుంది. స్థిరంగా ఉండదు. ఏదైనా మురికి ఉంటే త్వరగా తొలగించుకోండి. నవ్వు వచ్చే విషయం చెప్తాను. ఎవరైనా మిమ్మల్ని సాక్షాత్కారం చేసుకుంటున్నారు. మీ చిత్రం పైకి, కిందికి కదులుతూ ఉంటే ఏమి సాక్షాత్కారం చేసుకుంటారు? ఫోటో తీసేటప్పుడు కదలనివ్వరు కదా! కదిలితే ఫోటో పాడైపోతుంది. అలాగే మీ స్థితి చలిస్తూ ఉంటే ఏమి సాక్షాత్కారం అవుతుంది? ఫోటో తీసే సమయంలో ఎంత స్థిరంగా ఉంటారో అలాగే మీ భక్తులు ప్రతి సమయం సాక్షాత్కారం చేసుకుంటున్నారు అని భావించండి. సాక్షాత్కారమూర్తి అంటే స్థిరమూర్తిగా ఉంటారు. లేకపోతే భక్తులకి స్పష్ట సాక్షాత్కారం అవ్వదు. స్పష్ట సాక్షాత్కారం చేయించడానికి స్థిరబుద్ధి మరియు ఏకీరస స్థితి అవసరం. అర్థమైందా! ఇప్పటి నుండే భక్తులు ఒకొక్కరి సాక్షాత్కారం చేసుకుంటారు. ఆ సాక్షాత్కారం యొక్క బీజం అంటే సంస్కారం ఆ భక్తి ఆత్మలలో నిండుతుంది. సంస్కారం నిండి ఉన్న కారణంగా తర్వాత ద్వాపరయుగం నుండి అదే సంస్కారం బయటికి వస్తుంది. మీరు చెప్తారు కదా - ధర్మస్థాపకులు ఇక్కడి నుండే సందేశం తీసుకుని సంస్కారం నింపుకుని


Created by Universal Document Converter

వెళ్ళారు మరలా అదే బయటికి వస్తుందని. అలాగే మీ అందరి ప్రజలు మరియు భక్తులు కూడా సంస్కారాన్ని నింపుకుని వెళ్ళారు. ఆరకంగానే సంస్కారం ప్రత్యక్షం అవుతుంది. ఒకవేళ భక్తుల ఎదురుగా స్పష్ట సాక్షాత్కారం చూపించకపోతే వారిలో ఆ సంస్కారం ఎలా నిండుతుంది? ఈ కర్తవ్యం కూడా చేయాలి. కేవలం ప్రజలని తయారుచేయటం కాదు. వెనువెంట భక్తులలో కూడా ఆ సంస్కారం నింపాలి. ఎంతమంది ప్రజలు, ఎంతమంది భక్తులు తయారయ్యారు అనేది కూడా తెలుస్తుంది. భక్తుల మాల మరియు ప్రజల మాల ప్రత్యక్షం అవుతాయి. ప్రతి ఒక్కరికి తమ తమ రెండు మాలలు సాక్షాత్కారం అవుతాయి. మాలలో ఎక్కడ ఏ పూసగా గ్రుచ్చబడి ఉన్నారో కూడా సాక్షాత్కారం అవుతుంది. కొందరికి భక్తులు ఎక్కువ, కొందరికి ప్రజలు ఎక్కువ తయారవుతారు ఇది కూడా ఒక గుప్త రహస్యం. కొందరి రాజధాని పెద్దగా ఉన్నా ధనం తక్కువగా ఉంటుంది. కొందరి రాజధాని తక్కువగా ఉన్నా ధనం ఎక్కువగా ఉంటుంది. ఇది కూడా గుప్త రహస్యం. ఈ రహస్యం ఎప్పుడు బయటపడుతుంది? ఇప్పుడు ప్రజలను తయారుచేసే లక్ష్యం పెట్టుకోండి. భక్తులైతే అంతిమంలో నిమిషంలో తయారైపోతారు. ఇక్కడే భక్తులు నమస్కారం చేస్తారు, పూజ చేయరు. కేవలం మహిమ చేస్తారు, పూజ అక్కడ (ద్వాపరయుగంలో) చేస్తారు. ఇవన్నీ తర్వాత తెలుస్తాయి. మంచిది.

## శాంతిశక్తి యొక్క ప్రయోగం ..... 2-7-70

మిమ్మల్ని మీరు స్నేహి మరియు శక్తిరూపంగా భావిస్తున్నారా? శక్తులు కర్తవ్యం ఏమిటో తెలుసా? శక్తులకి ముఖ్యంగా రెండు గుణాల మహిమ జరుగుతుంది. అవి ఏమిటి? మీ స్మృతిచిహ్నంలో విశేషంగా ఏమి చూపిస్తారు? శక్తుల చిత్రంలో ముఖ్యంలో ఏ విశేషత ఉంటుంది. స్వయం శక్తులు కానీ మీ విశేషత మీకే తెలియదా? 1. శక్తుల విశేషత ఏమిటంటే ఎంత ప్రేమమూర్తియో అంత సంహారమూర్తిగా కూడా ఉంటారు. శక్తుల నయనాలు సదా ప్రేమమూర్తిగా ఉంటాయి కానీ ఎంత ప్రేమమూర్తియో అంత వికరాళ రూపం కూడా ఉంటుంది. ఒక్క సెకనులో ఎవరినైనా ప్రేమమూర్తిగా చేస్తారు మరియు ఒక సెకనులో ఎవరినైనా వినాశనం కూడా చేస్తారు. ఇలా ఈ రెండు గుణాలు మీలో కనిపిస్తున్నాయా? రెండు గుణాలు ప్రత్యక్షరూపంలో వస్తున్నాయా లేక గుప్తరూపంలో ఉన్నాయా? ప్రేమ స్వరూపం ప్రత్యక్షంగా మరియు శక్తిరూపం గుప్తంగా ఉంది. అయితే ఆ వికరాళ రూపం ఎప్పుడు ప్రత్యక్షం చేస్తారు? ఈరోజులలో బాప్‌దాదా ఏ స్లోగన్ ఇస్తున్నారో తెలుసా? ఎప్పుడో కాదు, ఇప్పుడే చేయాలి. 2. ఎప్పుడో అనే మాట బలహీనులు మాట్లాడతారు. శక్తులు ఇప్పుడే అని అంటారు. ఎలాగైతే స్వయం అవినాశియో అలాగే మాయలో చిక్కుకుని వినాశనం అవ్వటం అనేది శక్తులకి అసంభవం. ఎవరైతే అవినాశిగా ఉంటారో వారు మాయ యొక్క అలలలో కొట్టుకుపోవటం అనేది అసంభవం. ఎవరైతే అవినాశి స్థితిలో ఉంటారో వారు మాయ యొక్క ఏ రూపంలోనైనా వంగటం అసంభవం. బాప్‌దాదాకి ఎలా అసంభవమో వారికి కూడా అసంభవం. ఎవరైతే స్వయం వంగుతారో వారి ముందు ఇతరులు ఎలా తలవంచుతారు? మొత్తం విశ్వాన్ని మీ ముందు వంచుకునేవారే కదా! పులి వంటి శక్తుల యొక్క ఒక సంకల్పం లేక ఒక మాట వ్యర్థంగా ఉండవు. ఏదయితే చెప్తారో అది చేస్తారు. సంకల్పం మరియు కర్మలో తేడా ఉండదు. ఎందుకంటే సంకల్పం కూడా జీవితం యొక్క అమూల్య ఖజానా. ఎలా అయితే స్థూల ఖజానాని వ్యర్థం చేయరో అలాగే శివశక్తుల మూర్తిలో


Created by Universal Document Converter

ఈ రెండూ ప్రత్యక్షరూపంలో కనిపిస్తాయి. వారి ఒక సంకల్పం కూడా వ్యర్ధంగా వెళ్ళదు. ఒక్కొక్క సంకల్పం ద్వారా స్వయం యొక్క మరియు సర్వుల యొక్క కళ్యాణం చేస్తారు. ఒక్క సెకనులో లేదా ఒక్క సంకల్పంలో కూడా కళ్యాణం చేయగలరు. అందువలనే శక్తులను కళ్యాణి అంటారు. ఎలా అయితే బాప్‌దాదా కళ్యాణకారియో అలాగే పిల్లలకి కూడా కళ్యాణకారి పేరు ప్రసిద్ధమైనది. ఇప్పుడు ఈ లెక్క చూడాలి - ఎన్ని సెకనులలో ఎన్ని సంకల్పాలు సఫలం అయ్యాయి, ఎన్ని అసఫలం అయ్యాయని. ఈరోజులలో సైన్స్ చాలా ఉన్నతి సాధించింది, ఒక స్థానంలో కూర్చుని తమ అస్త్రాల ద్వారా ఒక సెకనులో వినాశనం చేసే ఉన్నతి పొందింది. మరి 3. శక్తులు శాంతిశక్తి ద్వారా ఎక్కడైనా కూర్చుని ఒక సెకనులో పని చేయలేరా? మీరు ఎక్కడికి వెళ్ళవలసిన లేక వారు రావలసిన అవసరం లేదు. వారు శుద్ధ సంకల్పాల ద్వారా ఆత్మలని ఆకర్షించి ఎదురుగా తీసుకువస్తారు. వెళ్ళి శ్రమ చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు ఇలాంటి ప్రభావం కూడా చూస్తారు. సాకారంలో బాబా చెప్తూ ఉండేవారు - బాణం ఎలా వేయాలంటే బాణం సహితంగా పక్షి మీ ఎదురుగా రావాలని. ఇప్పుడు ఇది మీ ఆత్మికశక్తి ద్వారానే జరుగుతుంది. దేని యొక్క ప్రకాశం అన్నింటికంటే ఎక్కువ దూరం వెళ్తుంది? లైట్‌హౌస్ యొక్క ప్రకాశం. ఇప్పుడు లైట్‌హౌస్ మరియు సర్చ్‌లైట్ అవ్వాలి. సాధారణ బల్బ్ వలె కాదు. ఎవరైతే స్వయం ప్రకాశంతో ఉంటారో వారే సర్చ్‌లైట్ అవుతారు. ఇప్పుడు ఆ సమయం గడిచిపోయింది. ఇప్పుడు శక్తిశాలిగా కూడా కాదు కానీ ఆత్మికశక్తి కలిగినవారు అవ్వాలి. ఆత్మికశక్తి మరియు విశాలశక్తి ఉండాలి. ఆత్మిక శక్తి మరియు విశాలత్వం అంటే బేహద్ వైపు దృష్టి, వృత్తి ఉండాలి.ఇప్పుడు ఏమి కలుపుతారు? శక్తి అయితే ఉంది కానీ ఆత్మికశక్తి మరియు విశాల శక్తి. ఈరోజు బాప్‌దాదా ఏ రూపంలో చూస్తున్నారు? ఆశాసితారల రూపంలో. ఇప్పుడు ఆశాసితారలు తర్వాత సఫలతాసితారలు అవుతారు. అంటే వర్తమానం మరియు భవిష్యత్తు కూడా చూస్తున్నారు. సఫలత మీ కంఠహారం. మీ మెడలో సఫలతామాల కనిపిస్తుందా? సంగమయుగం యొక్క అలంకరణ ఏమిటి? సఫలతామాల శక్తిననుసరించి, యోగ్యతననుసరించి ప్రతి ఒక్కరి మెడలో ఉంది. బాప్‌దాదా పిల్లల అలంకరణను చూస్తున్నారు. అలంకరించుకున్న పిల్లలు మంచిగా అనిపిస్తారు. బాప్‌దాదాకి ఇప్పుడు ఏ సంకల్పం నడుస్తుంది? బాప్‌దాదా మీతో ఏమి మాట్లాడబోతున్నారో గ్రహించగలరా? ఈరోజులలో బాబా బుద్ధి యొక్క వ్యాయామం చేయించడానికి వస్తున్నారు. ఇప్పుడు మైదానంలో ప్రత్యక్షం అవ్వాలి. గుప్తంగా ఉండే సమయం కాదు. ఎంత ప్రత్యక్షం అవుతారో అంత బాప్‌దాదాని ప్రఖ్యాతి చేస్తారు. బేహద్‌లో చక్రం తిరుగుతూ చక్రవర్తి అవుతున్నారా? ఒకే స్థానంలో కూర్చుని ఉండిపోయేవారిని ఏమంటారు? 4. ఎవరైతే ఒకే స్థానంలో ఉండి సేవ చేస్తూ, బేహద్‌లో చక్రం తిరగరో వారికి భవిష్యత్తులో కూడా వ్యక్తిగత రాజ్యం లభిస్తుంది. బాబా కూడా అందరికీ సహయోగి అయ్యారు కదా! ఎవరైతే విశ్వం యొక్క ప్రతి ఆత్మతో సంబంధం జోడిస్తారో లేక సహయోగి అవుతారో వారే విశ్వమహారాజు అవుతారు. ఎలా అయితే బాప్‌దాదా విశ్వ స్నేహి మరియు సహయోగియో అలాగే పిల్లలు కూడా బాబాని అనుసరించాలి. అప్పుడే విశ్వమహారాజు పదవికి అధికారి అవుతారు. లెక్క ఉంది కదా! ఎలా మరియు ఎంతయో అలా మరియు అంతయే లభిస్తుంది. ఇప్పుడు ప్రతిజ్ఞ చేయడానికి విశేష ప్రత్యక్షత అవ్వాలి. ఇతరులని ప్రఖ్యాతి చేయకూడదు, బాబాని ప్రత్యక్షం చేయాలి. ప్రత్యక్షం అయినప్పుడే ప్రఖ్యాతి అవుతారు. విశ్వాధికారి అయ్యే లక్ష్యం పెట్టుకున్నారు కదా! ఇప్పుడు ఇదే


Created by Universal Document Converter

తీవ్ర పురుషార్ధం చేయాలి. ఈ పాత ప్రపంచంతో చాలా సహజంగా బేహద్ వైరాగ్యవృత్తిని కలిగించే సాధనం ఏమిటి? (కొందరు చెప్పారు). ఎవరైతే చెప్పారో వారు సహజంగా భావించి వినిపించారు కదా! ఒకవేళ సహజం అయితే సహజంగానే బేహద్ వైరాగి అవుతారు. మీ పట్ల మీరు ఉపయోగించకపోతే ఇతరుల పట్ల ఎలా ఉపయోగిస్తారు? బేహద్‌వైరాగ్యం అని అంటారు కదా. వైరాగిలు ఎక్కడ నివసిస్తారు? చాలా సహజయుక్తి చెప్తున్నాను - బేహద్‌వైరాగిగా అవ్వాలంటే సదా మిమ్మల్ని మీరు మధువననివాసిగా భావించండి. కానీ మధువనాన్ని ఖాళీగా చూడకండి. మధువనం మధుసూదనుడితో కలిసి ఉంది. కనుక మధువనం స్మృతి రావటం ద్వారా బాప్‌దాదా, దైవీపరివారం, త్యాగం, తపస్సు మరియు సేవ కూడా స్మృతి వస్తాయి. మధువనం తపస్వీ భూమి కూడా. మధువనం ఒక సెకనులో అందరిచే త్యాగం చేయిస్తుంది. ఇక్కడ బేహద్‌వైరాగి అయిపోయారు కదా! మధువనం అంటేనే త్యాగిగా లేదా వైరాగిగా తయారుచేసేది.

5. బేహద్‌వైరాగి అయినప్పుడే బేహద్ సేవ చేయగలరు. ఎక్కడా తగుల్పాటు ఉండకూడదు. మీతో మీకు తగుల్పాటు ఉండకూడదు అంటే ఇతరుల విషయమే వదిలేయండి. ఈరోజు బాప్‌దాదాలు ఇరువురుకి ఆత్మిక సంభాషణ జరిగింది. ఈరోజు ఉదయమే ఒక దృశ్యం వతనం నుండి చూస్తున్నారు - ప్రతి ఒక్కరు ఎంతవరకు బంధించబడి ఉన్నారు మరియు ఎంత తెంచుకున్నారు, ఎంత వరకు తెంచుకోలేదు. కొందరికి లావు త్రాళ్ళు ఉన్నాయి, కొందరికి తక్కువ ఉన్నాయి, కొందరికి బలహీన దారాలు కూడా ఉన్నాయి. ఈ దృశ్యం చూస్తున్నారు. ఏ పిల్లలకి దారాలు, ఎవరికి త్రాళ్ళు, ఎవరికి ప్రోగులు ఉండిపోయాయి అని. అయినప్పటికీ బంధన అనే అంటారు కదా! ఏదొక బలహీన లేదా బలమైన దారాలు ఉన్నాయి. బలహీన దారం అయినా బంధన అంటారు కదా! కానీ వారికి తెంచుకోవటం అలశ్యమవదు. పెద్ద త్రాళ్ళు ఉన్నవారికి ఆలశ్యం అవుతుంది మరియు శ్రమ అనిపిస్తుంది. ఈరోజు వతనం నుండి ఈ దృశ్యం చూస్తున్నారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చు - పెద్ద త్రాళ్ళు ఉన్నాయా లేక సన్నని దారమా? గట్టిదారం ఉందా లేక సన్నని దారం ఉందా? బందీలా లేక స్వతంత్రులా? స్వతంత్రం యొక్క అర్ధం - స్పష్టం. అయినప్పటికీ బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అద్భుతం చేస్తున్నారు కానీ బాప్‌దాదా ఇప్పుడు అంతకంటే కూడా ముందుకి చూడాలనుకుంటున్నారు. ఎంత మీ నోటిలో బాప్‌దాదా పేరు ఉంటుందో అంతగానే అందరి నోటిలో మీ పేరు ఉంటుంది. మధువనమే పరివర్తనా భూమి. ఏమి పరివర్తన చేసుకుని వెళ్ళాలో తెలుసు కదా!

## కామధేనువు యొక్క అర్ధం....... 26-6-70

మిమ్మల్ని మీరు సాక్షాత్కార మూర్తిగా భావిస్తున్నారా? మూర్తి దగ్గరికి ఎందువలన వెళ్తారు? తమ మనోకామనలు పూర్తి చేసుకునేటందుకు వెళ్తారు. ఏ ఆత్మకి ఏ రకమైన కోరిక ఉంటే ఆ కోరికను పూర్తి చేసే సాక్షాత్కారమూర్తిగా అయ్యారా? అల్పకాలిక కోరికలు కాదు, సదాకాలిక కోరికలను పూర్తి చేయగలరా? కామధేనువు అని మాతలను అంటారు కదా!

1. కామధేనువు అంటే సర్వుల కోరికలను పూర్తి చేసేవారు అని అర్ధం. ఎవరికైతే తమ సర్వ కోరికలు పూర్తి అవుతాయో వారే ఇతరుల కోరికలను పూర్తి చేయగలరు. సదా ఇదే లక్ష్యం పెట్టుకోండి - సర్వుల కోరికలను తీర్చే మూర్తి అవ్వాలని. సర్వుల కోరికలను తీర్చేవారు


Created by Universal Document Converter

స్వయం కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా ఉంటారు. ఇలాంటి అభ్యాసం చేయాలి. ప్రాప్తి స్వరూపంగా అవ్వటం ద్వారా ఇతరులకి ప్రాప్తినివ్వగలరు. సదా మిమ్మల్ని మీరు దాతగా లేదా మహాదానిగా భావించాలి. మహాజ్ఞాని తర్వాత మహాదాని యొక్క కర్తవ్యం నడుస్తుంది. మహాజ్ఞాని యొక్క పరిశీలన మహాదాని అవ్వటం ద్వారా తెలుస్తుంది. షైర్ చేయటం (విహరించటం) మంచిగా అనిపిస్తుంది. ఎవరికైతే షైర్ చేసే అలవాటు ఉంటుందో వారు సదా షైర్ చేస్తాను. ఇది కూడా అంతే. ఎంత స్వయం విహరిస్తారో అంత ఇతరులని కూడా బుద్ధియోగం ద్వారా విహరింప చేయగలరు. మీ ద్వారా సాక్షాత్కారం అవ్వాలి. 2. ఎలా అయితే సాకార బాబా ఎదురుగా రావటంతోనే ప్రతి ఒక్కరికీ భావన ప్రకారం సాక్షాత్కారం లేక అనుభవం అయ్యేది. అలాగే మీ ద్వారా కూడా సెకను, సెకను అనేక అనుభవాలు లేక సాక్షాత్కారాలు అవుతాయి. అవ్యక్త ఆకృతి రూపాన్ని తయారు చేసుకున్నప్పుడే ఇలా దర్శనీయమూర్తి లేక సాక్షాత్కారమూర్తిగా అవుతారు. ఎవరు ఎదురుగా వచ్చినా కానీ వారికి శరీరం కనిపించకూడదు, సూక్ష్మవతనంలోని ప్రకాశమయరూపం కనిపించాలి. కేవలం మస్తకమే ప్రకాశంగా కాదు కానీ మొత్తం శరీరం కూడా ప్రకాశంగా సాక్షాత్కారం అవుతుంది. ఎప్పుడైతే ప్రకాశమే ప్రకాశం చూస్తారో అప్పుడు స్వయం కూడా ప్రకాశరూపం అయిపోతారు. మంచిది.

## సంగమయుగి డిగ్రీ మరియు భవిష్యప్రాలబ్ధం ...... 11-7-70

ఈరోజు బాప్‌దాదా విద్యార్థులందరు చదువు తర్వాత ఏ డిగ్రీ పొందారని చూస్తున్నారు. ఈ చదువుకి లభించే డిగ్రీ ఏమిటి? డిగ్రీ లభించాలా లేక లభించిందా? 1. చదువు తర్వాత డిగ్రీ లభిస్తుంది కదా! ఈ సంగమయుగంలో మీకు ఏమి లభిస్తుంది? సంపూర్ణ ఫరిస్తా లేదా అవ్యక్త ఫరిస్తా - ఇది సంగమయుగం యొక్క డిగ్రీ. దైవీ పదవి అనేది భవిష్య ప్రాలబ్ధం. ఇప్పటి డిగ్రీ - సంపూర్ణ అవ్యక్త ఫరిస్తా. ఈ డిగ్రీ యొక్క ముఖ్యలక్షణాలు ఏమిటి మరియు ఎంతవరకు ప్రతి విద్యార్థి దీనిలో యోగ్యంగా తయారయ్యారని చూస్తున్నారు. 2. స్వయం ఎంత యోగ్యంగా తయారవుతారో ఇతరులను అంత యోగ్యంగా తయారుచేయగలరు. యోగ్యమైనవారు లక్షణాలు గల వారిని తయారుచేస్తారు. మరియు ఎవరైతే ఇలా అవ్వరో వారు సంఖ్యని తయారు చేస్తారు. కనుక ఈరోజు అందరి యొక్క లక్షణాలను చూస్తున్నారు. ఏయే లక్షణాలలో యోగ్యంగా అయ్యారు అని చూస్తారు కదా! అదేవిధంగా ఇక్కడ కూడా ముఖ్య లక్షణాలలో 1. ఎంతవరకు జ్ఞానస్వరూపులుగా అయ్యారు అని చూస్తున్నారు. జ్ఞానసాగరులతో పాటు నమ్మకదారులుగా, విజయీలుగా, శక్తివంతులుగా మరియు సేవాధారిగా ఎంత వరకు అయ్యారని చూస్తున్నారు. ఈ లక్షణాలన్నీ అందరిలో వస్తే డిగ్రీ లభిస్తుంది. ఈ లక్షణాలలో ఏయే లక్షణాలు ధారణ అయ్యాయి? 3. జ్ఞాన స్వరూపులు అంటే బుద్ధిలో మొత్తం జ్ఞానం యొక్క ధారణ ఉండాలి. ఎంత జ్ఞానస్వరూపంగా ఉంటారో అంత విజయీలుగా అవుతారు. ఒకవేళ విజయం తక్కువగా ఉందంటే జ్ఞానం లోపంగా ఉన్నట్లు భావించండి. విజయీలుగా కాకపోవడానికి కారణం ఏమిటి? నమ్మకం తక్కువ ఉంది. నమ్మకం అంటే నిశ్చయబుద్ధి. 1. స్వయంపై విశ్వాసం 2. బాప్‌దాదాపై మరియు 3. పరివారంలో సర్వ ఆత్మలపై విశ్వాసపాత్రులు అవ్వాలి. ఎంత విశ్వాసపాత్రులు అయ్యి అనగా నిశ్చయబుద్ధి అయ్యి కర్తవ్యం చేస్తే నిశ్చయబుద్ధి విజయంతి

Created by Universal Document Converter

అంటే విశ్వాసపాత్రులు అవ్వటం ద్వారా విజయీలు అయిపోతారు. వారి ప్రతి కర్తవ్యం, ప్రతి సంకల్పం, ప్రతి మాట శక్తిశాలిగా ఉంటుంది. ఇటువంటి యోగ్యులకే ఈ డిగ్రీ లభిస్తుంది. ఒకవేళ డిగ్రీ పొందకపోతే ఏమౌతుందో తెలుసా? కోర్టు ద్వారా ఏమి వస్తుంది? నోటీసు. లభిస్తే డిగ్రీ లభిస్తుంది లేకపోతే నోటీసు వస్తుంది. అంటే ధర్మరాజుపురిలో బందీ అయ్యే నోటీసు వస్తుంది. అందువలన పురుషార్థం చేసి డిగ్రీ తీసుకోవాలి. నోటీసు రాకూడదు. నోటీసు వచ్చినవారు సిగ్గుపడతారు కదా! అందువలన ఎంత వరకు యోగ్యంగా అయ్యాను అని సదా పరిశీలించుకోండి. ఇవైతే ముఖ్య లక్షణాలు చెప్పాను. కానీ లిస్ట్ చాలా పెద్దది. 4. ప్రతి లక్షణం వెనుక సంపూర్ణం అనే మాట ఉంటుంది అంటే ఫెయిత్‌ఫుల్, పవర్‌ఫుల్ .... ఇలా సర్వ గుణాలలో సంపూర్ణం (ఫుల్) అయినప్పుడే డిగ్రీ లభిస్తుంది. అందరు విజయీలు అవుతారు కానీ సంపూర్ణ విజయీలా, సంపూర్ణ శక్తివంతులా అనేది చూస్తారు. ఎవరైతే అన్ని గుణాలలో సంపూర్ణం అవుతారో వారికే "సంపూర్ణ అవ్యక్త ఫరిస్తా" అనే డిగ్రీ లభిస్తుంది. అందరు ఇదే లక్ష్యం పెట్టుకున్నారు కదా! ఇప్పుడు వర్తమాన సమయం ఎటువంటిది? ఇప్పుడు చాలా నాజూకు సమయం. ఇప్పుడు అల్లరిగా నడిచే సమయం కాదు. ఈ నాజూకు సమయంలో కూడా అల్లరిగా నడిస్తే ఫలితంలో నష్టమే ఉంటుంది. అందువలన ఇప్పుడు సంహారమూర్తి అవ్వాలి. వికరాళ రూపాన్ని ధరించాలి. రోజురోజుకీ సమయం నాజూకు అవుతుంది కనుక సంహారమూర్తిగా అవ్వాలి. వేటిని సంహరించాలి? మీ సంస్కారాలని. 5. ఇప్పుడు మీ వికర్మలపై మరియు వికర్మ చేసే ఆత్మలపై ఇప్పుడు వికరాళరూపం ధారణ చేసి ఒక సెకనులో భస్మం చేయాలి. శంకరుడు కన్ను తెరగానే ఒక సెకనులో వినాశనం అయిపోతుంది అని అంటారు కదా! ఇది సంహారమూర్తి కర్తవ్యం యొక్క స్మృతిచిహ్నం. వికరాళరూపీ అయ్యి ఎవరిపైనైనా దృష్టి వేసి వారి వికారి సంస్కారాలని భస్మం చేయాలి. కనుక వికర్మలు, వ్యర్థకర్మలు మరియు వికర్మీలపై ఇప్పుడు వికరాళరూపాన్ని ధరించాలి. ఇప్పుడు స్నేహమూర్తిగా కాదు, కాళికా రూపాన్ని ధరించాలి, వికరాళ సంహారిరూపం ధరించాలి. ఇది అంతిమ సమయం. ఇప్పుడు వికరాళ రూపధారి అవ్వకపోతే మీ వికర్మలు మరియు వికర్మీలను ఎదుర్కోలేరు. ఇప్పుడు ఇముడ్చుకునే సమయం కాదు. వికర్మలను, వ్యర్థసంకల్పాలను లేక వికర్మీల యొక్క వికర్మ, మరియు నడవడికను ఇముడ్చుకోవటం కాదు, సంహరించాలి. ఇప్పుడు స్నేహాన్ని ఇముడ్చుకోవాలి. శక్తి రూపాన్ని ప్రత్యక్షం చేయాలి. 6.శక్తులు ఒకే సమయంలో 3 విషయాలు ధారణ చేయాలి. 1. మస్తకంలో స్నేహ గుణం 2. రూపంలో ఆత్మీయత మరియు 3. వాణీలో వజ్రం వలె గట్టిగా ఉండాలి. ఒకొక్క మాట వికర్మలను మరియు వికర్మీలను సమాప్తి చేసే విధంగా ఉండాలి. ఎప్పుడైతే ఈ మూడు విషయాలను ధారణ చేస్తారో అప్పుడే వికర్మలు మరియు వికర్మీలు భస్మం అయిపోతారు. శక్తుల దృష్టి ద్వారా వికర్మి ఆత్మలు కంపించిపోతారు. వేటితో? తమ వికర్మలతో కంపించిపోతారు. కనుక ఇప్పుడు సంహారకారి అవ్వండి మరియు త్వరత్వరగా సంహారం చేయండి. అక్కడక్కడ అలంకరణ చేసుకుంటూ సంహార కర్తవ్యాన్ని మర్చిపోతున్నారు. చాలా అలంకరించుకున్నారు, ఇప్పుడు సంహారం చేయండి. మాస్టర్ బ్రహ్మ అయ్యారు, పాలన చేసారు, అలంకరణ చేసుకున్నారు కానీ ఇప్పుడు సంహరించే పాత్ర అభినయించాలి. శక్తుల అలంకరణ మరియు శక్తులు చేసే నవాలు మరియు శక్తుల యొక్క ఏ కార్యం కొరకు మహిమ ఉంది? సింహగర్జన. సింహగర్జన చేసి అసురీలపై నాట్యం చేయాలి. నాట్యం చేయటం ద్వారా ఏమౌతుంది? నాట్యం చేస్తే క్రింద


Created by Universal Document Converter

ఉన్న వస్తువులు అణిగిపోయి సమాప్తి అయిపోతాయి. నిర్భయత మరియు వినాశనానికి గుర్తు – ఈ సింహగర్జన. శక్తులే కానీ పాండవులు చేయలేరు అని కాదు. పాండవులు కూడా శక్తిరూపం. శక్తిరూపంలో ఇద్దరూ వచ్చేస్తారు. ఈ మూడు కర్తవ్యాలు ప్రత్యక్షరూపంలో నడుస్తున్నాయి. ఇప్పుడు బలహీనుల పని కాదు. మైదానంలోకి బలహీనులు రారు, వీరులే వస్తారు. ఇప్పుడు మైదానంలో ప్రత్యక్షం అయ్యే సమయం. వీరులు శక్తిరూపాన్ని ధరించి ప్రత్యక్ష రూపంలో ఎదురుగా రండి. ఈ రూపంలో ప్రత్యక్షం అయితే తర్వాత ఏమౌతుంది? ప్రత్యక్షత. బాబా మరియు పిల్లల యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ఎంత ప్రత్యక్షం అవుతారో అంత ప్రత్యక్షత జరుగుతుంది. బాబాని ప్రఖ్యాతి చేయడానికి ప్రత్యక్షం అవ్వాలి. ఇప్పటి వరకు మీ బలహీనతలకే వీడ్కోలు ఇవ్వకపోతే విశ్వ కళ్యాణకారిగా ఎలా అవుతారు? అందువలన మీ బలహీనతలకి ఇప్పుడే వీడ్కోలు ఇచ్చేయండి అప్పుడే విశ్వకళ్యాణకారిగా కాగలరు. మంచిది.

## బిందురూప స్థితి సహజంగా ఎలా తయారవుతుంది? ..... 24-7-70

అందరు ఇప్పుడు ఏ స్థితిలో కూర్చున్నారో ఆ స్థితిని ఏమంటారు? వ్యక్తంలో అవ్యక్తస్థితి ఉందా! బాప్‌దాదాతో ఆత్మికసంభాషణ చేసే సమయంలో బిందురూపి స్థితిలో స్థితులు కాగలుతున్నారా? (ప్రతి ఒక్కరు తమ ఆలోచన చెప్పారు) బిందురూపిస్థితి విశేషంగా ఏ సమయంలో తయారవుతుంది? ఏకాంతంలో కూర్చున్నప్పుడే ఉంటుందా లేక నడుస్తూ తిరుగుతూ కూడా ఉండవచ్చా? అంతిమ పురుషార్థం – స్మృతియే. అందువలన స్మృతి స్థితిని లేదా అనుభవాన్ని కూడా బుద్ధిలో స్పష్టంగా తెలుసుకోవటం అవసరం. బిందురూపి స్థితి అంటే ఏమిటి మరియు అవ్యక్తస్థితి అంటే ఏమిటి రెండింటి అనుభవం ఏమిటి? ఎందుకంటే పేర్లు రెండు చెప్తున్నారు అంటే తప్పకుండా రెండింటి అనుభవంలో తేడా ఉంటుంది కదా! నడుస్తూ, తిరుగుతూ బిందురూపి స్థితి అనేది తక్కువ ఉండటం కూడా కాదు కానీ అసలు లేనట్లే ఉంది. ఈ స్థితి యొక్క అభ్యాసం కూడా చేయాలి. మధ్యమధ్యలో ఒకొక్క నిమిషం తీసి ఈ బిందురూపం యొక్క అభ్యాసం చేయాలి. కొన్ని విశేష రోజులలో మొత్తం నడుస్తూ, తిరుగుతూ ఉన్న ట్రాఫిక్‌ని ఆపి 3 నిమిషాలు శాంతి యొక్క అభ్యాసం చేయిస్తారు. నడుస్తున్న అన్ని కార్యాలు ఆపేస్తారు. 1. మీరు కూడా ఏ కార్యం చేస్తున్నా లేక మాట్లాడుకుంటున్నా కానీ ఆపి ఈ అభ్యాసం చేయాలి. ఒకవేళ ఈ అభ్యాసం చేయకపోతే బిందురూపిస్థితి యొక్క శక్తిశాలి స్థితి ఎప్పుడు మరియు ఎలా తీసుకురాగలరు? అందువలన ఈ అభ్యాసం చేయటం అవసరం. మధ్యమధ్యలో ఈ అభ్యాసం ప్రత్యక్షంగా చేస్తే ఈరోజు ఏదైతే బిందురూప స్థితి కష్టమనిపిస్తుందో అదే సరళంగా అనిపిస్తుంది కదా! ఎక్కువమందికి అవ్యక్తస్థితి సహజంగా అనిపిస్తుంది ఈ అభ్యాసం చేస్తే బిందురూప స్థితి కూడా సహజంగానే అనిపిస్తుంది. మొదట్లో అవ్యక్తస్థితి యొక్క అభ్యాసం చేసేటప్పుడు వ్యక్తంలో అవ్యక్తస్థితిలో ఉండటం కూడా కష్టం అనిపించేది. కానీ ఇప్పుడు అవ్యక్తస్థితిలో స్థితులై కార్యం చేయటం సహజం అయ్యింది అలాగే ఈ బిందురూపస్థితి కూడా సహజం అయిపోతుంది. మహారథులు ఇప్పుడు ఈ అభ్యాసం చేయాలి. అర్థమైందా! ఫరిస్తారూపం యొక్క స్థితి అంటే అవ్యక్తస్థితి ఎవరికైతే సదాకాలికంగా ఉంటుందో వారు బిందురూప స్థితిలో కూడా సహజంగా స్థితులు కాగలరు. ఒకవేళ అవ్యక్తస్థితి లేకపోతే బిందురూప స్థితిలో


Created by Universal Document Converter

ఉండటం కూడా కష్టం అనిపిస్తుంది. అందువలన ఇప్పుడు ఈ అభ్యాసం చేయండి. ఆదిలో అవ్యక్తస్థితిని అభ్యాసం చేయడానికి ఏకాంతంలో కూర్చుని ఎంతో వ్యక్తిగత పురుషార్థం చేసేవారు. అదేవిధంగా ఈ అంతిమ స్థితి యొక్క పురుషార్థానికి కూడా మధ్యమధ్యలో సమయం తీయాలి. ఇదే అంతిమ స్థితి. ఈ స్థితికి చేరుకోవడానికి ఒక విషయంపై విశేష ధ్యాస పెట్టుకోవాలి. ఈరోజులలో కౌరవ గవర్నమెంట్ ఏమి స్కీమ్ తయారుచేస్తుంది? వారి ప్లాన్స్ అన్నీ కూడా ఎప్పుడు సఫలం అవుతాయంటే అన్ని విషయాలలో పొదుపు యొక్క లక్ష్యం పెట్టుకున్నప్పుడే అవుతాయి. పొదుపు గురించి ఆలోచిస్తున్నారు కదా! సమయం, ధనం, శక్తి కూడా పొదుపు చేయాలనుకుంటున్నారు. తక్కువ శక్తిని ఉపయోగించి ఎక్కువ పని జరగాలని అనుకుంటున్నారు. అన్ని రకాల పొదుపు గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పుడు పాండవ గవర్నమెంట్ ఏ స్కీమ్ పెట్టాలి? చెప్పాను కదా – బిందురూపం యొక్క సంపూర్ణసిద్ధిని పొందడానికి పురుషార్థం చేయాలి. ఇప్పుడు నడిచే పద్ధతిని అనుసరించి అందరు ఇదే చెప్తున్నారు – చాలా బిజీగా ఉంటున్నాము, ఏకాంతానికి సమయం తక్కువ లభిస్తుందని మననానికి కూడా సమయం తక్కువ లభిస్తుందని. కానీ సమయం ఎలా లభిస్తుంది? 2. రోజురోజుకి సేవ కూడా పెరుగుతూ ఉంటుంది, సమస్యలు కూడా పెరగుతాయి మరియు సంకల్పాల వేగం కూడా రోజురోజుకి పెరుగుతుంది. ఇప్పుడు ఒక సెకనులో 10 సంకల్పాలు చేస్తే వీటికంటే రెండు రెట్లు, మూడు రెట్లు పెరిగిపోతాయి. ఈరోజులలో జనసంఖ్య లెక్క తీస్తున్నారు కదా. ఒక రోజులో ఎంతగానో పెరిగిపోతుంది అలాగే ఇక్కడ సంకల్పాల వేగం పెరిగిపోతుంది. ఒక వైపుఎ సంకల్పాలు, రెండవవైపు ప్రేతాత్మలు కూడా వృద్ధి అవుతాయి. కానీ దీని కొరకు ఒక విశేషధ్యాస ఉంచుకోవాలి. ఆ విషయం ద్వారా అన్ని విషయాలను ఎదుర్కోగలరు. అది ఏమిటంటే – ఏ విషయాన్నైనా స్పష్టంగా తెలుసుకోవడానికి రెండు మాటలు స్మృతి ఉంచుకోవాలి. 1.బేధము 2. మంత్రము. ఏ విషయం వచ్చినా ఇది యదార్థమా లేక అయదార్థమా అనే బేధాన్ని గుర్తించండి. బాప్‌దాదా సమానంగా ఉందా లేక లేదా? బేధాన్ని చూసి ఒక్క సెకనులో నాట్ లేదా డాట్ పెట్టాలి అంటే చేయకూడదు అంటే బిందువు పెట్టేయాలి, చేయాలంటే చేయాలి. నాట్ మరియు డాట్ ఈ రెండూ కూడా స్మృతిలో ఉంచుకోవాలి. బేధము మరియు మంత్రము రెండూ ప్రత్యక్షంలోకి వస్తాయి. రెండింటిని మర్చిపోకపోతే ఏ సమస్య లేదా ఏ ప్రేతాత్మ యుద్ధం చేయలేదు. ఒక్క సెకనులో సమస్య భస్మం అయిపోతుంది. ప్రేతాత్మ మీ ముందు నిలబడలేదు. కనుక ఈ పురుషార్థం చేయాలి అర్థమైందా! (ప్రేతాత్మ యొక్క రూపం ఏమిటి?) 3. ప్రేతాత్మ యొక్క స్పష్ట రూపం – ఎవరొకరిలో ప్రవేశించడం. కానీ ప్రేతాత్మలు కొన్ని గుప్తరూపంలో కూడా ఉంటాయి. నడుస్తూ, నడుస్తూ కొందరిలో విశేషంగా ఏదొక చెడు సంస్కారం పూర్తిగా ప్రభావశాలి రూపంలో కనిపిస్తుంది. దీని ప్రభావం ఎలా ఉంటుందంటే వారి బుద్ధిలో ఇప్పుడిప్పుడే ఒక విషయం మరలా ఇప్పుడిప్పుడే మరో విషయం ఉంటుంది. అది కూడా ఫోర్సుతో చెప్తారు. వారి స్థితి కూడా స్థిరంగా ఉండదు. వారు తమని తాము అలజడి చేసుకుంటారు, ఇతరులని కూడా అలజడి చేస్తారు. స్పష్టరూపంలో ప్రేతాత్మ వస్తే పరిశీలించి, తొలగించటం సహజమే కానీ మీ దగ్గరికి స్పష్టరూపంలో తక్కువగా వస్తాయి. గుప్త రూపంలో చాలా వస్తాయి. దీనినే మీరు సాధారణ మాటలలో అనుకుంటారు – వీరి బుద్ధి కొంచెం పిచ్చిగా ఉంది ఏమిటో అంటారు. ఆ సమయంలో వారిలో ఈ ప్రేతాత్మ అంటే పాత సంస్కారాల ఫోర్సు ఎలా ఉంటుందంటే ఆ ప్రేతాత్మ సమానంగానే ఉంటుంది. స్థూలంగా ప్రేతాత్మ ప్రవేశించిన వారు చాలా ఇబ్బంది

Created by Universal Document Converter

పెడతారు కదా అదేవిధంగా వీరు కూడా చాలా ఇబ్బంది పెడతారు. ఇలా చాలా జరుగుతున్నవి. అందువలన చెప్పాను కదా - ఇప్పుడు సమయం, సంకల్పాలు మరియు శక్తిని పొదుపు చేసుకునే ప్లాన్ తయారు చేసుకుని మధ్యమధ్యలో బిందురూపస్థితిని పెంచుకోండి. బిందురూప స్థితి ఎంతగా ఉంటుందో అంత ఏ ప్రేతాత్మ లేదా చెడు సంస్కారాల ఫోర్సు మీపై యుద్ధం చేయవు మరియు మీ శక్తిరూపమే వాటిని ముక్తి చేస్తుంది. ఈ సేవ కూడా చేయాలి. ప్రేతాత్మలను కూడా ముక్తి చేయాలి ఎందుకంటే ఇప్పుడు అంతిసమయం యొక్క అంతిమం కనుక ప్రేతాత్మలు మరియు చెడు సంస్కారాలు కూడా అతిలోకి వెళ్ళి అంతం అయిపోతాయి. చెత్త అంతా బయటికి వచ్చేసి భస్మం అయిపోతాయి. అందువలన వీటిని ఎదుర్కోవడానికి ఒకవేళ మీ సమస్యలతోనే ముక్తి కాకపోతే ఈ సమస్యలను ఎలా ఎదుర్కోగలరు! అందువలన పొదుపు యొక్క స్కీమ్ తయారుచేయండి మరియు ప్రత్యక్షంలోకి తీసుకురండి. అప్పుడే మీకు రక్షణ మరియు సర్వాత్మలను రక్షించగలరు. కేవలం ఉపన్యాసం చెప్పటం, అర్థం చేయించే సేవయే కాదు. ఇప్పుడు సేవ యొక్క రూపం కూడా చాలా సూక్ష్మం అవుతుంది. అందువలన మీ సూక్ష్మస్వరూపం యొక్క స్థితిని కూడా పెంచుకోండి. ఇవన్నీ ప్రత్యక్షం అయ్యి తర్వాత ప్రాయలోపం అయిపోతాయి. పదిమంది చేసే కార్యం ఒక్కొక్కరు చేయవలసి వస్తుంది అంతగా సేవ పెరుగుతుంది 4.శక్తులకు ఎన్ని భుజాలు చూపిస్తారు? భుజాలకు అర్థం - సేవలో అంతగా సహాయకారి అవ్వాలి. శక్తులకే భుజాలు అని పాండవులు అనుకుంటున్నారా! పాండవులకు ఏమి చూపిస్తారో తెలుసా? భారీ శరీరాన్ని చూపిస్తారు. అంటే అది కూడా పాండవులు అంత ఎక్కువ సహాయకారి అయిన దానికి గుర్తు. పెద్ద శరీరం కాదు కానీ విశాలబుద్ధి. వీరు ముందుకువెళ్ళటం అంటే శక్తులు ముందువెళ్ళటం. శక్తులని ముందు పెట్టడం ఇదే వీరి యొక్క పరుగుకి గుర్తు.

## అవ్యక్తస్థితి తయారయ్యేటందుకు ముఖ్య శక్తుల యొక్క ధారణ ..... 27-7-70

ఈరోజు బాప్‌దాదా ఏ రూపంలో చూస్తున్నారు? ఒక్కొక్కరి ముఖంలో ఏమి చూస్తున్నారో తెలుసుకోగలరా? ప్రతి ఒక్కరు ఎంత వరకు అవ్యక్తమూర్తి, ఆకర్షణమూర్తి, అలౌకికమూర్తి మరియు హర్షితమూర్తి అయ్యారు అని చూస్తున్నారు. ఈ నాలుగు లక్షణాలు ముఖం ద్వారా కనిపిస్తాయి. ఎవరెవరు ఎంత వరకు తయారయ్యారు అనేది ముఖం సాక్షాత్కారం చేయిస్తుంది. ఎలా అయితే అద్దంలో స్థూలముఖం చూసుకుంటారో అలాగే దర్పణంలో ఈ లక్షణాలు కూడా చూసుకుంటున్నారా? చూడటం ద్వారా ఏమి సాక్షాత్కారం అయ్యింది? నాలుగు లక్షణాలలో విశేషంగా ఏ లక్షణం మీలో కనిపిస్తుంది? మిమ్మల్ని మీరు చూసుకునే అభ్యాసం ప్రతి ఒక్కరికీ ఉండాలి. అంతిమస్థితి ఎలా ఉంటుందంటే ప్రతి ఒక్కరి ముఖంలో ఈ సర్వ లక్షణాలు ప్రసిద్ధరూపంలో కనిపిస్తాయి. ఇప్పుడు కొన్ని గుప్తంగా, కొన్ని ప్రత్యక్షంగా ఉన్నాయి. కొన్ని గుణాలు విశేషంగా ఉన్నాయి, కొన్ని తక్కువగా ఉన్నాయి. కానీ సంపూర్ణస్థితిలో ఈ లక్షణాలన్నీ సమాన రూపంలో మరియు ప్రత్యక్షరూపంలో కనిపిస్తాయి. దీని ద్వారా అందరు నెంబరువారీగా ప్రత్యక్షం అవుతారు. ఎంతెంత ఎవరిలో ప్రత్యక్షరూపంలో గుణాలు వస్తాయో అంతంత ప్రత్యక్షత కూడా అవుతుంది. ఈరోజు విశేషంగా ఏ కార్యం కొరకు వచ్చారు? పాండవ సేన కోసం. పాండవుల భట్టీ ప్రారంభం అయ్యింది. మీలో ఏమి కొత్తదనం తీసుకురావాలో తెలుసా?


Created by Universal Document Converter

విశేష భట్టీకి వచ్చారు కనుక విశేషంగా ఏమి ధారణ చేస్తారు? (ప్రతి ఒక్కరు తమ లక్ష్యం చెప్పారు) ఈ పాండవ సేన ద్వారా ఏమేమి చేయించాలో టీచర్స్ చెప్పండి. ముందుగానే వినటం ద్వారా తమలో అన్ని పాయింట్స్ నింపుకునే ప్రయత్నం చేస్తారు. అప్పుడు ఇక మీరు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. మీరు వీరి నుండి ఏమి కోరుకుంటున్నారు? వీరు ఒక్క సెకనులో తమని తాము మార్చుకోగలరు. కష్టం అనేది ఉండదు. మరియు నిమిత్తం అయిన వారి సహాయం కూడా చాలా మంచిగా లభిస్తుంది. పాండవసేనకి కల్పపూర్వం యొక్క ప్రసిద్ధత ఉంది. పాండవుల కర్తవ్యానికి స్మృతిచిహ్నానికి ప్రసిద్ధత ఉంది. కల్పపూర్వం జరిగినది ఇప్పుడు కేవలం రిపీట్ చేయాలి. అవ్యక్తంగా అయ్యేటందుకు లేదా మీరు ఏవైతే లక్ష్యం వినిపించానో దానిని పూర్తి చేయడానికి మీలో ఏమేమి ధారణ చేయాలి అది ఈరోజు వినిపిస్తున్నాను. పాండవులందరూ మిమ్మల్ని మీరు ఏమని పిలిపించుకుంటున్నారు? సర్వశక్తివంతుడైన తండ్రి యొక్క పిల్లలు అంటున్నారు కదా!

1. అవ్యక్తంగా అయ్యేటందుకు ముఖ్యంగా మీలో ఏ శక్తులను ధారణ చేయాలి? అప్పుడే ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో దానిని పూర్తి చేయగలరు. భట్టీలో ఏ ముఖ్య శక్తులు ధారణ చేసి వెళ్ళాలో చెప్తున్నాను. చాలా ఉన్నాయి కానీ ముఖ్యంగా 1.సహనశక్తి 2. పరిశీలనా శక్తి మరియు విస్తారాన్ని సారం చేసే శక్తి, మరలా సారాన్ని విస్తారం చేసే శక్తి ఉండాలి. అక్కడక్కడ విస్తారం తక్కువ చేయవలసి ఉంటుంది మరియు అక్కడక్కడ విస్తారం కూడా చేయవలసి ఉంటుంది. సర్దుకునే శక్తి, ఇముడ్చుకునే శక్తి, ఎదుర్కొనే శక్తి మరియు నిర్ణయశక్తి కూడా కావాలి. వీటన్నిటితో పాటు వెనువెంట సర్వులను స్నేహి మరియు సహయోగి చేసుకునే అంటే అందరినీ కలుపుకునే శక్తి కూడా కావాలి. కనుక ఈ అన్ని శక్తులను ధారణ చేయాలి. అప్పుడే అన్ని లక్షణాలు వస్తాయి. వస్తాయి కూడా కాదు, రావాలి. ధారణ చేసే వెళ్ళాలి.... ఇవి నిశ్చయబుద్ధి గల వారి మాటలు. దీనికొరకు విశేషంగా ఒక విషయం ఉండాలి. ఆత్మీయతను ధారణ చేయాలి మరియు వెనువెంట ఈశ్వరీయ నషా ఈ రెండు విషయాలను ధారణ చేయాలి. మరియు ఒక విషయం వదలాలి. అది ఏమిటి? (కొందరు అహంకారం వదలాలి అని చెప్పారు, కొందరు నీచస్థితి వదలాలి అని చెప్పారు) ఇవి మంచివే. అక్కడక్కడ స్వయంపై నమ్మకం లేని కారణంగా కొన్ని కార్యాలలో విజయం లభించటం లేదు. అందువలనే నీచస్థితి వదలాలి, అహంకారం కూడా వదలాలి. మరియు ఏవైతే రకరకాల రూపాలు మారుస్తున్నారో, అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు మరోవిధంగా ఇలా రకరకాల రూపాలను మార్చటం వదలి ఒకే అవ్యక్త మరియు అలౌకిక రూపం బట్టీలో ధారణ చేసి వెళ్ళాలి. మంచిది.

తిలకం అయితే పెట్టుకుని ఉన్నారు కదా! ఇప్పుడు కేవలం భట్టీ యొక్క బహుమతి ఇవ్వాలి. బహుమతి ఏమి ఇవ్వాలి? తిలకం పెట్టబడి ఉంది, కిరీటధారిగా ఉన్నారా లేక కిరీటం ఇవ్వాలా! ఒకవేళ ఇప్పుడు చిన్న కిరీటం ధారణ చేస్తే భవిష్యత్తులో కూడా లోపం వచ్చేస్తుంది. విశ్వమహారాజుగా అవ్వడానికి బట్టీకి వచ్చారు. అందరికంటే పెద్ద కిరీటం విశ్వమహారాజుకే ఉంటుంది. వారికి ఏమేమి బాధ్యతలు ఉంటాయి అనే పాఠం కూడా చదువుకోవాలి. ఇది మంచి కలయిక, మీటీ టీచర్ (చంద్రమణి దాది) చాలా సంతోషపడుతున్నారు. ఎందుకంటే మా విద్యార్థులందుకు విశ్వమహారాజులు అవుతారు అని. ఈ గ్రూప్ యొక్క పేరు ఏమిటో తెలుసా? ఒకొక్కరిలో విశేషగుణాలు ఉన్నాయి. అందువలన ఇది విశేష ఆత్మల గ్రూప్. మిమ్మల్ని


Created by Universal Document Converter

మీరు విశేష ఆత్మగా భావిస్తున్నారా? కీచైన్ (త్రిమూర్తి కీచైన్) బహుమతి ఇస్తున్నారు. ఈ లక్ష్యాన్ని చూసి అలాంటి లక్షణాలు ధారణ చేయాలి. ఒకరి సంస్కారాలని ఒకరు కలుపుకోవాలి మరియు వెనువెంట ఏదైతే తాళంచెవి గుర్తు ఇచ్చారో అంటే చెప్పిన సర్వశక్తుల తాళంచెవి తీసుకుని వెళ్ళాలి. కానీ ఎప్పుడైతే రచయిత మరియు రచన యొక్క యదార్థజ్ఞానం స్మృతిలో ఉంటుందో అప్పుడే ఈ రెండు విషయాలు స్థిరంగా ఉంటాయి. అందువలన ఇది బహుమతిగా ఇస్తున్నాను. మిమ్మల్ని మీరు సఫలతా మూర్తులుగా భావిస్తున్నారా? సఫలత అంటే సంపూర్ణ గుణాలను ధారణ చేయటం. సర్వ విషయాలలో సఫలత ఉంటే వారి పేరే సంపూర్ణమూర్తి, 'సఫలతా సితారను నేను' అనే స్మృతిలో ఉండి ప్రతి కార్యం చేయటం ద్వారా సఫలత యొక్క అధికారం లభిస్తుంది. సఫలతా సితారగా అవ్వటం ద్వారా ఇముడ్చుకునే శక్తి వస్తుంది. సఫలతను ఎదురుగా ఉంచుకోవటం ద్వారా సమస్య కూడా పరివర్తన అయిపోతుంది మరియు సఫలత కూడా ప్రత్యక్షంగా వస్తుంది. సమీప సితారల లక్షణాలు ఏమిటి? 2. ఎవరి సమీపమో వారి సమానంగా అవ్వాలి. సమీప సితారలలో బాప్‌దాదా యొక్క గుణాలు మరియు కర్తవ్యం ప్రత్యక్షంగా కనిపిస్తాయి. ఎంత సమీపతయో అంత సమానత కనిపిస్తుంది. వారి ముఖం బాప్‌దాదాని సాక్షాత్కారం చేయించే దర్పణంగా ఉంటుంది. వారికి బాప్‌దాదా పరిచయం ఇచ్చే ప్రయత్నం తక్కువ చేయవలసి ఉంటుంది. ఎందుకంటే వారు స్వయమే పరిచయం ఇచ్చే మూర్తిగా ఉంటారు. వారిని చూస్తూనే బాప్‌దాదా యొక్క పరిచయం లభిస్తుంది. సేవలో ఈవిధమైన ప్రత్యక్ష ఉదాహరణ చూస్తారు. మిమ్మల్నే చూస్తారు కానీ ఆకర్షణ బాప్‌దాదా వైపు ఉంటుంది. పిల్లలు తండ్రిని ప్రత్యక్షం చేయటం అంటే ఇదే. స్నేహం సమీపంగా తీసుకువస్తుంది. మీ స్నేహమూర్తి గురించి తెలుసా? స్నేహం ఎప్పుడూ గుప్తంగా ఉండదు. స్నేహి యొక్క ప్రతి అడుగు ద్వారా ఎవరితో వారికి స్నేహం ఉందో వారి ప్రభావం కనిపిస్తుంది. ఎంత హర్షితమూర్తియో అంత ఆకర్షణమూర్తి అవ్వాలి. సదా ఆకర్షణమూర్తిగా అవ్వాలంటే ఆకారరూపధారి అయ్యి సాకార కర్తవ్యంలోకి రావాలి. అంతర్ముఖి మరియు ఏకాంతవాసి ఈ రెండు లక్షణాలు ధారణ చేయటం ద్వారా ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో అది సహజంగా పొందగలరు. సాధన ద్వారా సిద్ధి లభిస్తుంది కదా!

3. సేవలో సదా సంపూర్ణ సఫలత పొందడానికి విశేషంగా ఏ గుణాన్ని ఎదురుగా ఉంచుకోవాలి? సాకారరూపంలో ఏ విశేషగుణం కారణంగా సఫలత పొందారు? (ఉదారచిత్త్). ఎంత ఉదారచిత్త్ అవుతారో అంత అందరి ఉద్ధరణకు నిమిత్తం అవుతారు. ఉదారచిత్ అవ్వటం ద్వారా సహయోగం తీసుకునేటందుకు పాత్రులు అవుతారు. మేము సర్వ ఆత్మల ఉద్ధరణకి నిమిత్తం అని భావించండి. అందువలన ప్రతి విషయంలో ఉదారచిత్‌గా ఉండాలి. మనసా, వాచా, కర్మణాలో కూడా ఉదారచిత్ అవ్వాలి. సంపర్కంలో కూడా అవ్వాలి. అవుతూ ఉన్నారు మరియు అవుతూనే ఉండాలి. ఎవరు ఎంత ఉదారచిత్ అవుతారో అంత ఆకర్షణమూర్తిగా కూడా అవుతారు. ఈ ప్రయత్నంలో ముందుకు వెళ్ళి ప్రత్యక్షతలోకి తీసుకురావాలి. మధువనంలో ఉంటూ మధురత మరియు బేహద్ వైరాగ్యవృత్తిని ధారణ చేయాలి. ఇది మధువనం యొక్క ముఖ్య లక్షణం. దీనినే మధువనం అంటారు. బయట ఉంటూ కూడా ఈ లక్షణాలు ఉంటే మధువననివాసీలే. ఇక్కడ ఎంత బాధ్యత తీసుకుంటారో అంత అక్కడ ప్రజల ద్వారా గౌరవం లభిస్తుంది. సహయోగం తీసుకోవడానికి స్నేహి అవ్వాలి. సర్వులకి స్నేహి, సహయోగి అవ్వాలి. ఎంతెంత చక్రవర్తి అవుతారో అంత సర్వుల సంబంధంలోకి రాగలరు. ఈ గ్రూప్ విశేషంగా



Created by Universal Document Converter

చక్రవర్తిగా అవ్వాలి. ఎందుకంటే సర్వుల సంబంధంలోకి రావటం ద్వారా సర్వులకి సహయోగం ఇవ్వగలరు మరియు సర్వుల నుండి సహయోగం తీసుకోగలరు. ప్రతి ఆత్మ యొక్క విశేషతలను చూస్తూ వింటూ, సంప్రదింపుల్లోకి వస్తూ ఆ విశేషతలు స్వయంలో వచ్చేస్తాయి. కనుక ప్రత్యక్షంలో సర్వులకి సహయోగి అవ్వాలి. అందువలన పాండవసేన చక్రవర్తి అవ్వాలి. యోగాగ్ని సదా వెలుగుతూ ఉండాలి దీని కొరకు మనసా, వాచా, కర్మణా మరియు సంబంధం ఈ నాలుగు విషయాలలో జాగ్రత్తగా ఉండాలి. అప్పుడు ఈ అగ్ని అవినాశిగా ఉంటుంది. మాటిమాటికి ఆర్పేస్తూ మరలా వెలిగిస్తూ ఉంటే సమయం వ్యర్థం అయిపోతుంది మరియు పదవి కూడా తక్కువ అయిపోతుంది. ఎంత స్నేహమో అంత శక్తి కూడా ఉంచుకోండి. ఒక సెకనులో ఆకారి మరియు ఒక సెకనులో సాకారిగా కాగలరా? ఇది కూడా అవసరమైన సేవ. ఎలా అయితే సేవకి అనేక సాధనాలు ఉన్నాయో అలాగే ఈ అభ్యాసం కూడా అనేక ఆత్మల కళ్యాణానికి ఒక సాధనం. ఈ సేవ ద్వారా ఏ ఆత్మనైనా ఆకర్షితం చేయగలరు. దీనిలో ఏ ఖర్చు ఉండదు. తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం ఇదే ప్లాన్ తయారుచేయండి. ఇప్పుడు ప్రతి ఒక్కరిలో ఏదొక విశేష శక్తి ఉంది కానీ సర్వశక్తులూ వచ్చేస్తే ఎలా అయిపోతారు? మాస్టర్ సర్వశక్తివంతులు. అన్ని గుణాలలో శ్రేష్ఠంగా అవ్వాలి. ఇష్టదేవతలలో సర్వశక్తులు సమానరూపంలో ఉంటాయి. కనుక ఈ పురుషార్థం చేయాలి. మంచిది.

## మహారథి అంటే మహానత ...... 30-7-70

ఈరోజు పాండవసేన భట్టీ యొక్క సమాప్తి సమారోహమా లేక ఈరోజు ప్రారంభం చేస్తున్నారా? (సమీపత ప్రారంభం అయ్యింది) విశేషంగా ఏమి వృద్ధి చేసుకున్నారు మరియు దాని కొరకు విశేషంగా ఏమి సంకల్పం చేసారు? పరివర్తన ప్రారంభమైందా లేక అవుతుందా? సంకల్పరూపంలోకి తీసుకువచ్చారా లేక సంస్కారరూపంలో నింపుకున్నారా? (ప్రతి ఒక్కరు తమ ఆలోచన చెప్పారు) పాండవసేన బట్టీ యొక్క పేపర్ ఇది. ఈ ఒక్క ప్రశ్నతో పరీక్ష అయిపోయింది. వర్తమాన సమయంలో సంకల్పం మరియు కర్మ వెనువెంట ఉండటమే అవసరం. ఇప్పుడిప్పుడే సంకల్పం చేసారు, ఇప్పుడిప్పుడే కర్మలోకి తీసుకువచ్చారు. సంకల్పం మరియు కర్మలో చాలా తేడా ఉండకూడదు. 1.మహారథి అంటే మహానత అని అర్థం. మహానత కేవలం సంకల్పంలోనే కాదు. అన్నింటిలో ఉండాలి. ఇది మహారథిలకు గుర్తు. సంకల్పాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురావటానికి ఆలోచించడంలో సమయం పట్టదు. ఎందుకంటే మహారథిల సంకల్పం ప్రత్యక్షంలో సంభవం అయ్యే విధంగా ఉంటుంది. ఇది చేయాలా, వద్దా? ఎలా చేయాలి, ఏమౌతుంది..... ఇలా ఆలోచించవలసిన అవసరం ఉండదు. సంకల్పం రాగానే సిద్ధి అయిపోయే విధమైన సంకల్పాలు ఉత్పన్నం అవుతాయి. దీని ద్వారా మీ స్థితిని పరిశీలించుకోగలరు.

2. యోగసిద్ధిని పొందటం, కర్మ సిద్ధిని పొందటమే అంతిమస్థితి. అన్నీ సిద్ధించాలంటే ముఖ్యంగా ఏ శక్తి ధారణ చేయాలి? సంకల్పం, వాణీ, కర్మ అన్నీ సిద్ధి పొందాలి. దీని కొరకు ఏ శక్తి కావాలి? అందరు ఏవైతే శక్తులు చెప్పారో అని అన్నీ సరైనవే కానీ వీటన్నింటి కంటే ముందు కంట్రోలింగ్ పవర్ (అదుపులో పెట్టుకునే శక్తి) కావాలి. ఒకవేళ నియంత్రణా శక్తి


Created by Universal Document Converter

లేకపోతే వ్యర్థం కలిసిన కారణంగా సిద్ధి లభించదు. యదార్థ సంకల్పానికి, మాటకి కర్మకి సిద్ధి లభించకుండా ఉండదు. కానీ వ్యర్థం కలుస్తున్న కారణంగా సిద్ధి లభించటం లేదు. యదార్థతకి సిద్ధి లభిస్తుంది, వ్యర్థానికి లభించదు. వ్యర్థాన్ని కంట్రోల్ చేసుకోవాలి దీని కొరకు కంట్రోలింగ్ పవర్ తప్పక కావాలి. ఏదొక బలహీనత కారణంగా కంట్రోలింగ్ పవర్ లోపంగా ఉంది. బలహీనత ఎందుకు వస్తుంది? తమ సంస్కారాలని తొలగించుకోలేకపోతున్నారు. ఈ సంకల్పం యదార్థమా లేక వ్యర్థమా అని తెలుసుకుంటూ కూడా కంట్రోలింగ్ పవర్ లేదు. అదుపు చేసుకున్నప్పుడు ఆ సంస్కారానికి బదులు మరో సంస్కారాన్ని నింపుకోగలరు. నియంత్రణా శక్తి యొక్క లోపం కారణంగా స్వయాన్ని అదుపు చేసుకోలేకపోతున్నారు. మీ రచనకి రచయితగా అవ్వటం వస్తుందా? ఏ రచన రచించాలో ఆ యదార్థ రచన రచించడంలో లోపం ఉంది. స్వయమే అలజడి అయిపోయేలాంటి రచన రచిస్తున్నారు. ఇప్పుడు పాండవ సేన ప్రత్యక్షంలో ఏమి ఉదాహరణ ఇవ్వాలి? బలహీన మాటలు, బలహీన కర్మ యొక్క సమాప్తి సమారోహం చేయాలి. బట్టీ యొక్క సమాప్తి సమారోహం కాదు. బలహీనత యొక్క సమాప్తి మరియు సంకల్పం శక్తిశాలిగా ఉండాలి. ఒకొక్క సంకల్పం అద్భుతం చేసి చూపించేదిగా ఉండాలి. బలహీనత స్థానంలో అద్భుతం నిండాలి. బలహీనత అనే మాటయే ఇప్పుడు శోభించదు. విశ్వం అంతా మీపై ఆధారపడి ఉంది. విశ్వానికి ఆధారమూర్తులు మరియు ఉద్ధారమూర్తులు అయిన వారి నోటి నుండి బలహీనత అనే మాట రావటం శోభించదు. ఇప్పుడు ప్రతి ఒక్కరి మూర్తి ద్వారా అందరికీ ఏమి సాక్షాత్కారం అవుతుంది? బాప్‌దాదా యొక్క సాక్షాత్కారం. ఇలాంటి అలౌకిక మెరుపు అందరి మూర్తిలో కనిపించాలి. ఎవరైనా కానీ ఆ మెరుపుని చూసి బలి అయిపోవాలి. అందరినీ బలి చేయగలరు. కొందరికి ముక్తిధామం, కొందరికి జీవన్ముక్తిధామం యొక్క మార్గం చూపించాలి. ఎవరు తమ పాత్ర యొక్క హక్కు మీ నుండి తీసుకోకుండా ఉండకూడదు. ఆత్మలందరికీ మీ ద్వారా తమ యదార్థ పాత్ర మరియు బాబా యొక్క వారసత్వం తప్పకుండా తీసుకోవాలి. మీ మూర్తిలో ఇలాంటి మెరుపు ఉండాలి - ఎవరు తమ వారసత్వం తీసుకోవటం నుండి వంచితం కాకూడదు. ఇలా మిమ్మల్ని మీరు దాత యొక్క పిల్లలుగా, దాతగా భావించాలి. ఇచ్చేవారిలో సంతోషం మరియు మెరుపు ఉంటుంది. అది ఇప్పుడు గుప్తంగా ఉంది. ఆ సంస్కారాలను ఇప్పుడు ప్రత్యక్షం చేయండి. ఏ విషయంలో నిమగ్నం అయి ఉన్న కారణంగా ఆ మెరుపు ఇప్పటికీ ప్రత్యక్షం కాలేదు? బలహీనతలను తొలగించుకోవటంలో బిజీగా ఉన్నారు. సమాప్తి చేసుకోవాలి కానీ త్వరగా పూర్తి చేసుకోవాలి. అదే ఖాతాను కొందరు 5 ని॥లో కొందరు అరగంటలో పూర్తి చేసుకుంటున్నారు. కొందరు అయితే రోజంతా ఆలోచిస్తూ కూడా ఖాతా పూర్తి చేసుకోలేకపోతున్నారు. మీరందరు విశేష ఆత్మలు, విశేష ఆత్మల ప్రతి సంకల్పం, ప్రతి కర్మ విశేషంగా ఉండాలి. వాటి ద్వారా ప్రతి ఆత్మకి ముందుకి వెళ్ళే ప్రేరణ లభించాలి. ఎందుకంటే మీరందరూ ఆధారమూర్తులు. ఒకవేళ ఆధారమూర్తులే ఇలా ఉంటే ఇతరులు ఏమి చేస్తారు? విశేష ఆత్మలు కనుక విశేష ధ్యాస పెట్టుకోవాలి. జరిగిపోయిన దానిని ఇప్పుడు సంకల్పంలోకి కూడా రానివ్వకూడదు. ఒకవేళ పొరపాటుగా అయినా పాత సంస్కారాల విషం ప్రత్యక్షం అయినా కానీ ఇది పూర్వజన్మ యొక్క సంస్కారం అని భావించండి. ఇప్పటిది కాదు. జరిగిపోయిన పాత విషయాలను మాటిమాటికి ఎవరైనా వర్ణన చేస్తే దానిని వ్యర్థం అంటారు. ఈ పాండవ సేన మొదట పరివారంలో ఒక

Created by Universal Document Converter

ఉదాహరణ అయ్యి చూపించాలి. ఎలా అయితే సాకార బాబా ఉదాహరణ అయ్యారు కదా! బాబాని అనుసరించండి. అందువలనే ఈరోజు పాత సంస్కారాలు మరియు సంకల్పాల సమాప్తి సమారోహం యొక్క రోజు. అర్థమైందా!

ఈ గ్రూపు యొక్క పేరు ఏమిటి? పేరు పెట్టేటప్పుడు దేని ఆధారంగా పెడతారు? ఈరోజు ఏ రోజు? బృహస్పతివారం (గురువారం) బృహస్పతి దశ అంటే సఫలత కనుక ఈ గ్రూపు సర్వులకి సహయోగి, సఫలతామూర్తుల సంఘటన. ఎప్పుడైనా ఏ రకంగా అయినా ఎవరికైనా సహయోగం కావాలంటే దాత యొక్క పిల్లలు సదా ఇచ్చేవారిగానే ఉంటారు. వారి చేయి ఎప్పుడూ ఇవ్వడంలో ఆగదు. ఎప్పుడైతే సర్వులకి స్నేహి అవుతారో అప్పుడే సర్వులకి సహయోగి అవుతారు. స్నేహిగా కాకపోతే సర్వులకి సహయోగిగా కూడా కాలేరు. అందువలన ఈ గ్రూపు మనసా, వాచా, కర్మణా మరియు సంబంధంలో కూడా సహయోగి అవ్వాలి మరియు సపలతామూర్తి అవ్వాలి. అందువలన సర్వుల సహయోగి సఫలతామూర్తుల సంఘటన అని చెప్పాను.

3. సర్వులకి సహయోగి అవ్వడానికి మీకు మీరు తొలగించుకోవలసి కూడా ఉంటుంది. ఈ కార్యం నుండి తొలగిపోకూడదు. మిమ్మల్ని మీరు తొలగించుకోవటం అంటే పాత సంస్కారాలని తొలగించుకోవాలి. పాత సంస్కారాలే సర్వులకి సహయోగి అవ్వటంలో విఘ్నం వేస్తాయి. కనుక మీ సంస్కారాలను తొలగించుకోవాలి. ఇతరుల సంస్కారాలను తొలగించటం గురించి చెప్పటం లేదు. మీ సంస్కారాలని తొలగించుకుంటే ఇతరులు మిమ్మల్ని స్వతహాగానే అనుసరిస్తారు. 1. స్వయం 2. బాబా ఇక మూడవవారిని చూస్తూ కూడా చూడకండి. మూడవ విషయం చూడవలసి వచ్చినా కానీ చూస్తూ చూడకుండా మిమ్మల్ని మరియు బాబాని చూడండి. ఇదే స్లోగన్ స్మృతి ఉంచుకోవాలి. తొలగించుకుంటాం కానీ సర్వులకి సహయోగి అవుతాం. కల్పపూర్వపు జ్ఞాపకం ఉందా? గోవర్ధనగిరి యొక్క స్మృతిచిహ్నా రూపం ఏమి తయారుచేస్తారు? ఎప్పుడైనా చూశారా? భక్తిమార్గంలో గోవర్ధనగిరి పూజ కోసం ఏమి తయారుచేస్తారు? (గొబ్బెమ్మలు తయారుచేస్తారు). పరత్వానికి వ్రేలు ఇవ్వడం అంటే పాత సంస్కారాలు తొలగించుకోవడంలో వ్రేలు ఇవ్వటం. మొదట ఈ పరత్వం ఎత్తాలి. అప్పుడు ఈ కలియుగీ ప్రపంచం మారి మరలా కొత్త ప్రపంచం తయారవుతుంది. ఏదొక స్లోగన్ స్మృతిలో ఉంచుకోండి. అది కూడా మంచిదే కానీ స్లోగన్ యొక్క స్వరూపంగా కూడా అవ్వాలి. స్లోగన్ అనేది ఒక సాధనం కానీ సాధన ద్వారా స్వరూపం అవ్వటం మంచిది. ఏ విశేషత ద్వారా మాలలో మణులుగా అవుతారు? మణుల యొక్క విశేషత ఇదే - ఏకీమతంగా అయ్యి ఒకే దారంలో గ్రుచ్చబడతారు. ఒకే సంలగ్నత, ఏకరసస్థితి మరియు ఏకీమతం అన్నీ ఒకటే ఒకటి. ఒకే రకం మణులు ఒకే దారంలో ఉంటాయి కదా! అదేవిధంగా ఒకే మతంపై నడిచేవారిగా ఉండాలి మరియు పరస్పరంలో కూడా ఏకీమతంగా ఉండాలి. సంకల్పం కూడా ఒకేవిధంగా ఉండాలి. రెండు మతాలు ఉంటే వారు రెండవ అంటే 16,000 మాలలో పూసలు అవుతారు. ఒకే మతం ఉండే వాతావరణం తయారుచేయాలి. ఇముడ్చుకునే శక్తి ఉన్నప్పుడే అలాంటి వాతావరణం తయారవుతుంది. ఏదొక విషయంలో భిన్నత వస్తుందనుకోండి ఎందుకంటే శక్తిననుసరించి, యోగ్యతననుసరించి ఉంటారు కదా! కనుక భిన్నతని ఇముడ్చుకోండి. ఇముడ్చుకునేశక్తి కావాలి. ఇలా పరస్పరంలో ఏకత ద్వారానే సమీపంగా వస్తారు. అందరి ఎదురుగా ఉదాహరణగా అవుతారు. 4. అందరిలో ఎవరి విశేషత వారికి ఉంటుంది. ఎవరైనా కానీ వారి విశేషతలను చూస్తే మీరు విశేష ఆత్మగా


Created by Universal Document Converter

అయిపోతారు. లోపాలను పూర్తిగా చూడకూడదు. ఎలా అయితే చంద్రునికి, సూర్యునికి గ్రహణం పడితే చూడకూడదు అంటారు కదా! లేకపోతే గ్రహచారం పట్టుకుంటుంది అంటారు. అలాగే ఎవరి లోపమైనా కానీ అది కూడా గ్రహణం. ఎవరైనా పొరపాటుగా చూసినా కానీ గ్రహచారం పట్టుకుంటుంది. కనుక సత్యమైన బంగారంగా అవ్వాలి. ఏదైనా కొద్దిగా కల్తీ ఉన్నా అదే కనిపిస్తుంది. విశేషతలని అణిచివేస్తుంది. ఇతరులపై ప్రభావం పడేలా మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోండి. ఒక దెబ్బతో పరివర్తన చేయాలి. ఒక్కసారిగా అతీతం అయిపోతే ఇతరుల తగుల్పాటు కూడా స్వతహాగానే తొలగిపోతుంది. మంచిది.

## బంధన్ముక్త ఆత్మ యొక్క గుర్తులు ..... 6-8-70

అవ్యక్తస్థితిలో స్థితులై వ్యక్త దేహాన్ని ఆధారంగా తీసుకుని చూస్తున్నాను అనే అనుభవం చేసుకుంటున్నారా? ఎలా అయితే ఏదైనా స్థూల స్థానంలో ప్రవేశిస్తారో అలాగే ఈ స్థూల దేహంలో ప్రవేశించి కార్యం చేస్తున్నాను అని అనుభవం అవుతుందా? ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రవేశించాలి మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు అతీతం అవ్వాలి. ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఒక సెకనులో ధారణ చేయాలి మరియు ఒక సెకనులో వదలాలి ఈ అభ్యాసం ఉందా? స్థూల వస్తువులను ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకుంటారు మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు వదిలేస్తారు కదా! అదేవిధంగా ఈ దేహాభ్రాంతిని కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు వదిలేసి ఆత్మాభిమానిగా అవ్వాలి. స్థూల వస్తువులను ఎంత సహజంగా వదిలేస్తున్నారో అంత సహజంగా ఈ అభ్యాసం ఉందా? రచయిత ఎప్పుడు కావాలంటే అప్పుడు రచనను ఆధారం తీసుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు వదిలేయాలి ఇలాంటి రచయిత అయ్యారా? ఎప్పుడు కావాలంటే అప్పుడు అతీతం. ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రియం అవ్వాలి. ఇంత బంధనముక్తులు అయ్యారా? ఈ దేహం కూడా బంధన. దేహం తన బంధనలో బంధిస్తుంది. దేహబంధన నుండి ముక్తులైతే దేహం బంధన వేయదు. కానీ కర్తవ్యానికి ఆధారంగా భావించి ఆధారాన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అభ్యాసం నడుస్తుందా? దేహాభ్రాంతిని వదలడానికి లేదా దాని నుండి అతీతం అవ్వడానికి ఎంత సమయం పడుతుంది? ఒక సెకను పడుతుందా? సదా ఒక సెకను పడుతుందా లేక అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు మరికొంత సమయం పడుతుందా? (అప్పుడప్పుడు ఒక్కో విధంగా ఉంటుంది) అంటే సర్వ బంధనాల నుండి ఇప్పుడు ఇంకా ముక్తికానట్లు తెలుస్తుంది. ఎంత బంధన్ముక్తులుగా ఉంటారో అంత యోగయుక్తులుగా ఉంటారు. ఎంత యోగయుక్తంగా ఉంటారో అంత జీవన్ముక్తిలో ఉన్నత పదవి లభిస్తుంది. బంధన్ముక్తులుగా కాకపోతే యోగయుక్తులుగా కూడా కాలేరు. వారిని మాస్టర్ సర్వశక్తివంతులు అని అంటారా? దేహ సంబంధాలు మరియు దేహ పదార్థాల తగుల్పాటు నుండి ముక్తి అవ్వటం సరళమే కానీ దేహాభ్రాంతి నుండి ముక్తి అవ్వటం కష్టమైన విషయం. ఇప్పుడు ఏ బంధన మిగిలిపోయింది? దేహాభ్రాంతి. దేహాభ్రాంతి నుండి ముక్తి అవ్వాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు వ్యక్తంలోకి రావాలి. ఈ అభ్యాసం ఇప్పుడు ఎక్కువగా చేయాలి. 1. ఎలా అయితే బాబా ఇప్పుడు ఆధారాన్ని తీసుకుని మాట్లాడుతున్నారో అలాగే మేము కూడా ఈ దేహాన్ని ఆధారంగా తీసుకుని కర్మ చేస్తున్నాము అని భావించండి. ఈ అతీతస్థితిననుసరించే


Created by Universal Document Converter

ప్రియంగా అవుతారు. ఎంత ఈ అతీతస్థితి యొక్క అభ్యాసంలో ముందు ఉంటారో అంతగానే విశ్వానికి ప్రియంగా అనిపించటంలో ముందు ఉంటారు. సర్వులకి స్నేహిగా అయ్యేటందుకు మొదట అతీతంగా అవ్వాలి. సేవ చేస్తూ, సంకల్పం చేస్తున్నా కూడా మీకు మరియు ఇతరులకు కూడా వీరు అతీతం మరియు అతిప్రియంగా ఉన్నారు అని అనుభవం అవ్వాలి. ఎంత ఎవరైతే స్వయం అతీతంగా అవుతారో అంత ఇతరులని బాబా ప్రియంగా చేయగలరు.

సేవ యొక్క సఫలతా స్వరూపం ఏమిటి? (అందరు రకరకాల ఆలోచనలు చెప్పారు) 2. సేవ యొక్క సఫలతా స్వరూపం ఏమిటంటే సర్వ ఆత్మలని బాబాకి స్నేహిగా మరియు బాబా యొక్క కర్తవ్యంలో సహయోగిగా మరియు పురుషార్ధంలో ఆ ఆత్మలను శక్తి రూపంగా చేయాలి. ఇదే సేవ యొక్క సఫలతా స్వరూపం. ఏ ఆత్మలకి సేవ చేసినా కానీ ఆ ఆత్మలలో ఈ మూడు లక్షణాలు ప్రత్యక్ష రూపంలో కనిపించాలి. ఒకవేళ మూడింటిలో ఏ ఒక్క గుణం లోపంగా ఉన్నా కానీ సేవ యొక్క సఫలతలో కూడా లోపం ఉన్నట్లు. అర్ధమైందా!

ఈ సఫలతా స్వరూపాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురావడానికి ముఖ్యంగా ఏ విషయం ధ్యాసలో ఉంచుకోవాలి మరియు కర్మలో ఏమి ధారణ చేయాలి? ఆ విషయం ఏమిటి? చాలా సహజం. కష్ట విషయంపై ధ్యాస ఉంచి ధారణ చేస్తారు మరియు సహజ విషయాన్ని వదిలేయటం వలన సహజ ధారణ ఆలశ్యం అవుతుంది. ఇది తెలుసా? ఇది పెద్ద విషయమేమీ కాదు, అయిపోతుంది అంటున్నా మరలా ఏమౌతుంది? అయిపోతుంది. అయిపోతుంది అంటూ ధ్యాస నుండి ఆ విషయం తొలగిపోతుంది. అందువలనే ధారణ రూపం కూడా ఉండటంలేదు. ఆ విషయం ఏమిటి? ఒకవేళ ఆ విషయాన్ని ధారణ చేస్తే సఫలతా స్వరూపంగా కాగలరు. (సాక్షిస్థితి) అవును, ఇది సరైన విషయం. ఈరోజు బాప్‌దాదా కూడా సాక్షిస్థితి యొక్క రాఖీ కట్టడానికి వచ్చారు. 3. సదా సాక్షిస్థితి యొక్క రాఖీ కట్టుకుని ఉంటే సేవలో సఫలత చాలా త్వరగా వస్తుంది. ఇప్పుడు ఏ కర్తవ్యానికి అయితే నెల రోజులు పడుతుందో ఆ కర్తవ్యానికి ఒక గంట కూడా పట్టదు. సాక్షిస్థితి యొక్క రాఖీ కట్టుకోవాలి. ఇతరులకైతే పవిత్రత యొక్క రాఖీ కడుతున్నారు. కానీ బాప్‌దాదా ఈరోజు సాక్షిస్థితి యొక్క రాఖీ కడుతున్నారు. ఎంత సాక్షిగా ఉంటారో అంత సాక్షాత్కారమూర్తిగా మరియు సాక్షాత్తు మూర్తిగా అవుతారు. సాక్షిస్థితి తక్కువగా ఉన్న కారణంగా సాక్షాత్తు మరియు సాక్షాత్కారమూర్తిగా కూడా తక్కువ అయ్యారు. అందువలన ఈ అభ్యాసం చేయండి. ఏ అభ్యాసం? ఇప్పుడిప్పుడే ఆధారం తీసుకున్నారు, ఇప్పుడిప్పుడే అతీతం అయిపోయారు ఈ అభ్యాసాన్ని పెంచుకోవటం అంటే సంపూర్ణతను మరియు సమయాన్ని సమీపంగా తీసుకురావటం. అయితే ఇప్పుడు ఏ ప్రయత్నం చేయాలి? సమయాన్ని మరియు సంపూర్ణతని సమీపంగా తీసుకురండి. మరొక విషయం ధ్యాసలో ఉంచుకోవాలి - మీ రికార్డ్‌ని మంచిగా ఉంచుకునేటందుకు సర్వులకు గౌరవాన్ని ఇవ్వండి. ఎవరు ఎంతగా సర్వులకి గౌరవాన్ని ఇస్తారో అంతగా తమ రికార్డ్ మంచిగా ఉంచుకుంటారు. ఇతరులకు గౌరవం ఇవ్వటం అంటే మీ రికార్డ్‌ని మంచిగా తయారు చేసుకోవటం. ఒకవేళ గౌరవం తక్కువ ఇస్తున్నారు మీ రికార్డ్‌లో లోపం చేసుకుంటున్నారు. అందువలన ఈ ముఖ్య విషయం అవసరం. అర్ధమైందా! ఎలా అయితే యజ్ఞ సహాయకారి అవ్వటమే సహాయం తీసుకోవటమో అలాగే 4. గౌరవం ఇవ్వటమే గౌరవం తీసుకోవటం. ఇచ్చేదే తీసుకునేటందుకు. ఒకసారి ఇవ్వడం ద్వారా అనేకసార్లు తీసుకోవడానికి హక్కుదారులుగా అవుతున్నారు. చిన్నవారికిప్రేమ, పెద్దలకి గౌరవం ఇవ్వాలి


Created by Universal Document Converter

అంటారు కదా! కానీ అందరినీ పెద్దవారిగా భావించి గౌరవం ఇవ్వటమే సర్వుల స్నేహం పొందడానికి సాధనం. ఈ విషయంపై కూడా విశేష ధ్యాస ఉండాలి.

5. ప్రతి విషయంలో 'మొదట మీరు' అనాలి. ఈ విషయాన్ని వృత్తి, దృష్టి మరియు వాణీ, కర్మలోకి కూడా తీసుకురావాలి. ఎంత మొదట మీరు అంటారో అంతగానే విశ్వానికి తండ్రి అయిన బాబా సమానంగా అవుతారు. విశ్వ తండ్రి సమానం అంటే అర్ధం ఏమిటి? 1. విశ్వానికి తండ్రి అయిన బాబా సమానంగా అవ్వటం 2. ఎప్పుడైతే విశ్వమహారాజు అవుతారో అప్పుడు మిమ్మల్ని విశ్వానికి తండ్రి అంటారు కదా! విశ్వమహారాజు విశ్వానికి తండ్రి కదా! కనుక విశ్వానికి కూడా తండ్రి అవుతారు మరియు విశ్వ తండ్రి సమానంగా కూడా అవుతారు. దేని ద్వారా? 'మొదట మీరు' అనటం ద్వారా.

నిర్మానంగా అవ్వటం ద్వారా ప్రత్యక్ష ప్రమాణంగా అవుతారు. నిర్మానంగా అవ్వటం ద్వారా విశ్వనిర్మాణం చేయగలరు. అర్ధమైందా! ఈ స్థితిని ధారణ చేయడానికి సాక్షిస్థితి యొక్క రాఖీ కట్టుకోవాలి. ముందుగానే సాక్షిస్థితి అనే రాఖీ కట్టుకుని వెళ్తే రాఖీ యొక్క సేవ సఫలతాపూర్వకం అవుతుంది.

## దృష్టి ద్వారా సృష్టి యొక్క రచన ..... 6-8-70

అందరు అవ్యక్త స్థితిలో ఉంటూ వ్యక్తంలో కార్యం చేస్తున్నారా? ఎలా అయితే బాబా అవ్యక్తంగా ఉంటూ వ్యక్తంలో ప్రవేశించి కార్యం చేస్తున్నారో అదేవిధంగా బాబా సమానంగా అయ్యారా? బాబా సమానంగా అయినప్పుడే ఇతరులని కూడా బాబా సమానంగా చేయగలరు. మిమ్మల్ని మీరు అడగండి - దృష్టి బాబా సమానంగా తయారయ్యిందా? వాణీ మరియు సంకల్పం బాబా సమానంగా అయ్యాయా? బాబాకి ఏమి స్మృతిలో ఉంటుందో తెలుసా? బాబా స్మృతిలో సదా ఏమి ఉంటుంది మరియు మీ స్మృతిలో సదా ఏమి ఉంటుంది? తేడా ఏమిటి? సమాన స్మృతి ఉంటుందా? ఏదైనా స్మృతి ఉంటుందా లేక ఏదీ ఉండటం లేదా? స్మృతి ఉంటుందా లేక స్మృతికి కూడా అతీతం అయిపోయారా? ఏ విషయంలో అయినా బాబా సమానంగా మీ స్మృతి ఉంటుందా? (లేదు) అంతిమంలో అయినా స్మృతిలో సమానత వస్తుందా? (నెంబర్‌వారీ) మొదటి నెంబరు పిల్లలు మరియు బాబాలో తేడా ఉంటుందా? బాప్‌దాదాలో తేడా ఉంటుందా? సమానత వచ్చేస్తుందా? ఎలా అయితే బాబా బేహద్ తండ్రియో అలాగే దాదా కూడా బేహద్ తండ్రి. బాప్‌దాదాకి సమీపంగా, సమానంగా ఉండాలి. ఎంతెంత సమీపతయో అంతంత సమానత ఉంటుంది. అంతిమంలో పిల్లలు కూడా తమ రచనకి రచయిత అయ్యి ప్రత్యక్షంలో అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే బాబాకి రచనని చూసి రచయిత యొక్క స్వరూపం స్వతహాగా స్మృతి ఉంటుందో ఇటువంటి స్థితి నెంబర్ ప్రకారంగా పిల్లలకి కూడా వస్తుంది. దృష్టి ద్వారా సృష్టి రచించడం వస్తుందా? మీ రచన ఎలా ఉంది? కుఖవంశావళీయా లేక నయనాల రచనా? దృష్టి ద్వారా రచన రచిస్తారా? 'దృష్టి ద్వారా సృష్టి' అనే మహిమ ఉంది కదా! సృష్టిని మార్చే దృష్టి ఉండాలి. ఇలా దృష్టిలో దివ్యతను అనుభవం చేసుకుంటున్నారా?

1.దృష్టి మోసం కూడా చేస్తుంది మరియు దృష్టి పతితులని పావనంగా కూడా చేస్తుంది. దృష్టి మారటం ద్వారా సృష్టి మారనే మారుతుంది. కనుక దృష్టి ఎంత వరకు మారింది? దృష్టి


Created by Universal Document Converter

ఎలా మారాలో తెలుసా? ఆత్మికదృష్టిని తయారుచేసుకోవాలి. ఆత్మికదృష్టి, దివ్యదృష్టి మరియు అలౌకిక దృష్టి తయారయ్యిందా? ఎక్కడ, ఎవరిని చూస్తున్నా ఆత్మిక స్వరూపమే కనిపించాలి ఇలా దృష్టి మారిందా? ఎవరి నయనాలలో అయినా ధూళి ఉంటే వారికి ఒకే సమయంలో రెండు వస్తువులు కనిపిస్తాయి. అలాగే దృష్టి పూర్తిగా మారకపోతే ఇక్కడ కూడా రెండు వస్తువులు కనిపిస్తాయి. ఆత్మ మరియు దేహం. అప్పుడప్పుడు ఆత్మ కనిపిస్తుంది అప్పుడప్పుడు దేహం కనిపిస్తుంది. అలా జరుగుతుంది కదా! నయనాలు మంచిగా ఉంటే ఏ వస్తువు ఎలా ఉందో అలా యదార్థ రూపంలో కనిపిస్తుంది. అదేవిధంగా ఇక్కడ దృష్టి మారినప్పుడే యదార్థ రూపం ఏదైతే ఉందో అదే కనిపిస్తుంది. యదార్థ రూపం ఆత్మ కానీ దేహం కాదు. యదార్థ రూపమే కనిపించినప్పుడు దృష్టి మంచిగా ఉంది అని భావించండి. దృష్టిపై చాలా ధ్యాస పెట్టాలి. దృష్టి మారిపోతే ఎప్పుడూ మోసం చేయదు. సాక్షాత్కారం దృష్టి ద్వారానే అవుతుంది మీ ఒకొక్కరి దృష్టి ద్వారా తమ యదార్థ రూపం, యదార్థ ఇల్లు మరియు యదార్థ రాజధాని చూస్తారు. యదార్థ దృష్టి అయితే దృష్టిలో అంత శక్తి ఉంటుంది. సదా మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – ఇప్పుడు ఎవరైనా ఎదురుగా వస్తే నా దృష్టి ద్వారా ఏమి సాక్షాత్కారం చేసుకుంటారు? మీ వృత్తిలో ఏది ఉంటుందో అదే మీ దృష్టి ద్వారా ఇతరులు అనుభవం చేసుకుంటారు. ఒకవేళ దేహాభిమాన వృత్తి లేదా చంచలత ఉంటే మీ దృష్టి ద్వారా సాక్షాత్కారం కూడా అలాగే అవుతుంది. ఇతరుల దృష్టి, వృత్తి కూడా చంచలం అవుతాయి. యదార్థ సాక్షాత్కారం చేయించలేరు. అర్థమవుతుందా? వీరికి ట్రైనింగ్ కదా. ఈ గ్రూప్‌కి ముఖ్య విషయం ఏమిటంటే మీ వృత్తి యొక్క ఉద్ధరణ ద్వారా మీ దృష్టిని దివ్యంగా తయారు చేసుకోవాలి. ఎంత వరకు తయారయ్యింది, తయారవ్వకపోతే ఎందుకు తయారవ్వలేదు? దీనిపై వీరికి స్పష్టంగా చెప్పాలి. సృష్టి మారకపోవడానికి కారణం దృష్టి మారలేదు. దృష్టి మారకపోవటానికి కారణం వృత్తి మారలేదు. దృష్టి మారితే సృష్టి కూడా మారుతుంది. ఈరోజులలో పిల్లలందరికీ బాప్‌దాదా విశేష సైగ ఇదే చేస్తున్నారు – దృష్టిని మార్చుకోండి, సాక్షాత్కారమూర్తిగా అవ్వండి. చూసేవారు ఇవి నయనాలు కావు, గారడీ పెట్టె అని అనుభవం చేసుకోవాలి. గారడీ పెట్టె ద్వారా రకరకాల దృశ్యాలు చూస్తారు కదా అలాగే మీ నయనాలలో దివ్యస్థితిని చూడాలి. నయనాలు సాక్షాత్కార సాధనంగా అవ్వాలి. ఈ గ్రూపు ఏ గ్రూపుయో తెలుసా? వీరిలో విశేషత ఏమిటి? మొత్తం విశ్వంలో విశేష ఆత్మలు. మేము సాధారణ ఆత్మలం అని భావించడం లేదు కదా? ఇలా ఎప్పుడు భావించకూడదు.

2. మొత్తం విశ్వంలో విశేష ఆత్మలు ఎవరు? ఒకవేళ మీరు విశేష ఆత్మలు కాకపోతే బాబా మిమ్మల్ని తనవారిగా ఎందుకు చేసుకున్నారు? మిమ్మల్ని మీరు విశేష ఆత్మగా భావించడం ద్వారా విశేషత వస్తుంది. ఒకవేళ సాధారణంగా భావిస్తే సాధారణ కర్తవ్యం చేస్తారు. ఒకొక్క ఆత్మ స్వయాన్ని విశేషంగా భావించి ఇతరులలో కూడా విశేషత తీసుకురావాలి. పిల్లలైన మీరు విశేష ఆత్మలు. ఈ నషా ఈశ్వరీయ నషా. దేహాభిమానం యొక్క నషా కాదు. ఈశ్వరీయ నషా సదా నయనాల ద్వారా కనిపించాలి. ఈ గ్రూపు యొక్క విశేషత ఏమిటి? మీ గ్రూపు యొక్క విశేషత ఏమిటో మీకు తెలుసా? (తెల్ల కాగితం అని, ఇంకా రకరకాలుగా చెప్పారు) ఈ గ్రూపు యొక్క బిరుదు చాలా పెద్దది, ట్రైనింగ్ తర్వాత ఇదే గుణం స్థిరంగా ఉండాలి. ఈ ట్రైనింగ్ కూడా కావాలి. ఇప్పుడు విశేషతలు చాలా మంచిగా వింటున్నారు! తెల్ల కాగితంపై ఏది వ్రాస్తే అది స్పష్టంగా ఉంటుంది. ఎంత స్పష్టమో అంత శ్రేష్టంగా ఉంటారు. ఒకవేళ స్పష్టతలో లోపం


Created by Universal Document Converter

ఉంటే శ్రేష్టతలో కూడా లోపం ఉంటుంది. ఇంకేమి కలపకూడదు. కొందరు చాలా కలిపేస్తున్నారు. దీని ద్వారా యదార్ధ రూపం కూడా అయదార్ధంగా అయిపోతుంది. అవే జ్ఞాన విషయాలు మాయా రూపంగా అయిపోతాయి. అందువలన ఈ గ్రూపు యొక్క ఈ విశేషత చిత్రంలో చూపించండి - ఈ గ్రూపు సదా స్పష్టం మరియు శ్రేష్టం. సదా మీ యదార్ధ రూపంలో ఉండాలి. ఏ విషయం ఎలాంటిదో ఆ రూపంలోనే తెలుసుకుని ధారణ చేయాలి మరియు నడుస్తూ ఉండాలి. ఇదే స్పష్టత. ఈ గ్రూపుకి బాప్‌దాదా ఏమి బిరుదు ఇస్తున్నారు? చిన్న పిల్లలు దేవుని లాంటి వారు అని అంటారు కదా! కానీ బాప్‌దాదా చిన్న పిల్లలు దేవునితో సమానం అని అంటున్నారు. అన్ని విషయాలలో, అడుగడుగులో సమానత ఉంచుకోండి. కానీ సమానత ఎలా వస్తుంది?

3. సమానత కొరకు రెండు విషయాలు ధ్యాసలో ఉంచుకోవాలి. సాకార బాబాలో ఏమి విశేషతలు ఉండేవి? 1. సదా మిమ్మల్ని మీరు ఆధారమూర్తిగా భావించండి. మొత్తం విశ్వానికి ఆధారమూర్తులు. దీని ద్వారా ఏ కర్మ చేసినా బాధ్యతతో చేస్తారు. సోమరితనం ఉండదు. ఎలా అయితే బాప్‌దాదా సర్వులకి ఆధారమూర్తియో అలాగే ప్రతి పిల్లవాడు విశ్వానికి ఆధారమూర్తి. ఏ కర్మ మీరు చేస్తారో అది అందరు చేస్తారు. సంగమయుగంలో ఏ నియమం నడుస్తుందో అది భక్తి మార్గంలో మారి నడుస్తాయి. మొత్తం విశ్వానికి మీరు ఆధారమూర్తులు! ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు ఆధారమూర్తిగా భావించాలి 2.ఉద్ధారమూర్తి అవ్వాలి. ఎంత మీరు ఉద్ధరణ అవుతారో అంత ఇతరులను ఉద్ధరించగలరు. మీ ఉద్ధరణ చేసుకోకపోతే ఇతరుల ఉద్ధరణ ఎలా చేస్తారు? ఉద్ధారమూర్తి అయినప్పుడే ఇతరుల ఉద్ధరణ చేయగలరు. చిన్నవారు అయినా కానీ బాబా సమానంగా కర్తవ్యం చేయాలి. ఇది స్మృతి ఉంచుకోవటం ద్వారా సమానత వస్తుంది. అప్పుడు ఈ గ్రూపుకి ఏదైతే బిరుదు ఇచ్చానో - చిన్న పిల్లలు బాబా సమానం అని అది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇది మర్చిపోకూడదు. మంచిది, ఇప్పుడు ఏమి చేయాలి? (తిలకం పెట్టుకోవాలి) ఈ తిలకం కూడా సాధారణమైనది కాదు. తిలకం ఎందుకు పెడతారో తెలుసా? తిలకం సౌభాగ్యానికి గుర్తు. ఏ విషయాలు అయితే విన్నారో ఈ విషయాలలో స్థిరం అయ్యేటందుకు గుర్తు - తిలకం. తిలకం మస్తకంలో పెట్టుకుంటారు అంటే ఈ విషయాలు బుద్ధిలో ఉండాలి అందువలన తిలకం పెడుతున్నారు. ఇంకా ఎందుకు? (కొందరు తమ ఆలోచన వినిపించారు) బాప్‌దాదా చెప్పేది వేరు. ఈ టీకా (తిలకాన్ని హిందీలో టీకా అంటారు) మాయా రోగాల నుంచి నివృత్తి చేసేది, సదా ఆరోగ్యంగా ఉంటే టీకా. టీకా అంటే బిందువు మరియు టీకా అంటే ఇంజక్షన్ రెండూ స్మృతిలో ఉంచుకోవాలి. ఒకటి శక్తిశాలిగా చేసేది మరియు రెండవది సదా సౌభాగ్యం మరియు భాగ్యంలో స్థితులు చేసేది రెండు టీకాలు బాప్‌దాదా వేస్తున్నారు. మాట ఒకటే కానీ రహస్యం రెండు రకాలు. గుర్తు స్థూలంగా ఉంటుంది కానీ రహస్యాలు రెండు, అందువలన మామూలుగా తిలకం పెట్టుకోవటం కాదు, తిలకం పెట్టుకోవటం అంటే సదాకాలిక ప్రతిజ్ఞ చేయటం. తిలకం ప్రతిజ్ఞకి గుర్తు. సదా ప్రతి విషయంలో పాస్‌విత్‌ఆనర్ అవుతాము అనే ప్రతిజ్ఞకి గుర్తు ఈ తిలకం. ఇంత ధైర్యం ఉందా? పాస్ కూడా కాదు పూర్తిగా పాస్ విత్ ఆనర్ అవ్వాలి. పాస్‌విత్‌ఆనర్ మరియు పాస్ అవ్వటం రెండింటిలో తేడా ఏమిటి?

4. పాస్‌విత్ ఆనర్ అంటే మనస్సులో కూడా, సంకల్పాలతో కూడా శిక్ష పొందరు. ధర్మరాజు శిక్షల విషయం తర్వాత కానీ తమ సంకల్పాల అలజడి లేదా శిక్షలకి అతీతంగా ఉంటారు. వీరినే పాస్‌విత్ ఆనర్ అంటారు. తమ పొరపాటు వలన స్వయాన్ని శిక్షించుకోవటం,

Created by Universal Document Converter

అలజడి అవ్వటం, పిలవటం, అయోమయం అవ్వటం నుండి అతీతంగా ఉంటారు. వీరినే పాస్‌విత్‌ఆనర్ అంటారు. ఇలా ప్రతిజ్ఞ చేయడానికి తయారుగా ఉన్నారా? సంకల్పంలో కూడా అలజడి అవ్వకూడదు. వాణీ, కర్మ, సంబంధ సంప్రదింపుల విషయం వదిలేయండి. అది స్థూల విషయం. ఇలా ప్రతిజ్ఞ చేసే గ్రూపుయేనా? ధైర్యవంతులు. ధైర్యం స్థిరంగా ఉంటే అందరు సహాయకారి ఆకులుగా ఉంటారు. సహయోగి అయితే స్నేహం లభిస్తూ ఉంటుంది. వృక్షంలో కోమలమైన లేత ఆకులు చాలా బావుంటాయి. పక్షులు కూడా వాటినే తింటాయి. కేవలం ఒకరికే ప్రియంగా ఉండాలి. ఎవరికి? బాప్‌దాదాకి కానీ మాయా పక్షులకి కాదు. వీరు కూడా కోమల ఆకులు. కోమల ఆకులు అద్భుతం చేయాలి. ఏ అద్భుతం చేయాలి? మీ ఈశ్వరీయ చరిత్ర పై అందరినీ ఆకర్షితం చేయాలి. మీపై కాదు. చరిత్రపై చేయాలి. ఈ గ్రూప్ పై చాలా ధ్యాస ఉంది. ఈ గ్రూప్ తమపై తాము కూడా ఇంత ధ్యాస పెట్టుకోవాలి.

## సంపూర్ణస్థితికి గుర్తు-లోపం లేనివారిగా అవ్వటం ..... 22-10-70

అన్నీ తెలిసినవారిగా అనగా మాస్టర్ అయ్యారా? మాస్టర్ జ్ఞానసాగరులు అయ్యారా? మాస్టర్ జ్ఞానసాగరులు అయ్యి మొత్తం జ్ఞానం అంతా తెలుసుకున్నారా? మాస్టర్ జ్ఞానసాగరులు, అన్నీ తెలిసిన మాస్టర్‌గా అయ్యారా లేక అవుతున్నారా? ఇప్పటి వరకు అవుతూనే ఉన్నారా? జ్ఞానసాగరులు అయిపోయారా లేక అవుతున్నారా? జ్ఞానసాగరులు అవుతున్నారా లేక దయా సాగరులుగా అవుతున్నారా? తయారవుతున్నారా లేక తయారైపోయారా? (తయారువుతున్నాము) ఎంత వరకు? అంతిమ స్థితి సాకార బాబాలో చూసారు కదా! అంతవరకు జ్ఞాన సాగరులుగా అన్నీ తెలిసినవారిగా అయ్యారా? సాకార బాబా సమానంగా అవ్వటంలో తేడా ఉంది అందువలనే సంపూర్ణం అనటం లేదు. ఎంత సంపూర్ణంగా అవ్వాలో ఉదాహరణ స్పష్టంగా ఉంది కదా! మాస్టర్ రచయిత యొక్క నషాలో ఎక్కువ ఉంటున్నారా లేక రచన యొక్క నషాలో ఉంటున్నారా? ఏ నషాలో ఎక్కువ సమయం ఉంటున్నారు? ఈరోజు ఈ ప్రశ్న ఎందుకు అడిగాను? ఈరోజు సర్వ రత్నాలను చూస్తున్నాను మరియు పరిశీలిస్తున్నాను. ఎంత వరకు లోపంలేనివారిగా అంటే సంపూర్ణంగా అయ్యారని. ఒకవేళ సంపూర్ణం కాకపోతే ఫెయిల్ అయిపోతారు. కనుక ఈరోజు సంపూర్ణం మరియు ఫెయిల్ యొక్క రేఖ చూస్తున్నాను. అప్పుడు ప్రశ్న అడిగాను - సంపూర్ణం అయ్యారా? బాబా యొక్క మహిమ - సర్వ గుణాలలో సంపన్నం కదా! కనుక పిల్లలు కూడా మాస్టర్ జ్ఞాన సాగరులు అవ్వవలసిందే. కేవలం జ్ఞానం కలిగి ఉండటం కాదు కానీ మాస్టర్ జ్ఞానసాగరులు అవ్వాలి. అందువలన మాస్టర్ జ్ఞాన సాగరులు అయ్యారా? అని ప్రశ్నించాను. మాస్టర్ కదా! మాస్టర్ జ్ఞాన సాగరులు కూడా లేదు అని చెప్తారా? ఒకవేళ మీకు రెండు లెక్కలు ఉంటే బాప్‌దాదాకి కూడా 2 రహస్యాలు ఉన్నాయి. ఈరోజు ఒకొక్కరిలో మూడు విషయాలు విశేషంగా చూస్తున్నారు. ఈరోజు అమృతవేళ ఏమి చూశారో ఆ దినచర్య చెప్తున్నాను. ఈరోజు బాప్‌దాదా ఒకొక్క రత్నంలో మూడు విషయాలు చూసారు అవి ఏమిటి? ఇది కూడా ఒక వ్యాయామం. ఈరోజు ఏ మూడు విషయాలు చూస్తున్నారు అంటే 1.ప్రతి ఒక్కరి లైట్ (ప్రకాశం) 2. మైట్ (శక్తి) మరియు 3.రైట్ (హక్కు) రైట్ అనే మాటకి (ఆంగ్లభాషలో) రెండు అర్థాలు ఉన్నాయి. 1. రైట్ అని సత్యాన్ని అంటారు. 2. రైట్ అని అధికారాన్ని అంటారు. అధికారిగా ఎంత అయ్యారు మరియు ఎంత యదార్థ రూపంలో ఉన్నారు కనుక రైట్, మైట్ మరియు లైట్. ఈ


Created by Universal Document Converter

మూడు విషయాలు చూశారు. ఫలితం ఏమి వచ్చిందో కూడా చెప్తున్నాను. ఇప్పుడు చాలా సేవ చేసారు కదా! కనుక దాని యొక్క ఫలితం చూస్తున్నారు. 1. ఇప్పటి వరకు కేవలం ధ్వని వ్యాపించే వరకే ఫలితం ఉంది. ధ్వని వ్యాపింపచేయడంలో పాస్ అయిపోయారు, కానీ ఆత్మలని బాబా సమీపంగా తీసుకువచ్చే ఆహ్వానం ఇప్పుడు చేయాలి. ధ్వనిని వ్యాపించారు కానీ ఆత్మలని ఆహ్వానం చేయటం మరియు బాబాకి సమీపంగా తీసుకురావటం ఈ పురుషార్థం ఇప్పుడు మిగిలి ఉంది. ఎందుకంటే స్వయం కూడా ధ్వనికి అతీతంగా వెళ్ళే కోరికతో ఉన్నారు కానీ అభ్యాసిగా లేరు. అందువలన మాట ద్వారా మాటను వ్యాపింపచేస్తున్నారు. కానీ ఎంత స్వయం మాటకి అతీతంగా అయ్యి సంపూర్ణతని స్వయంలో ఆహ్వానం చేస్తారో అంతగా ఆత్మలని ఆహ్వానం చేయగలరు. ఇప్పుడు కూడా ఆహ్వానం చేస్తున్నారు కానీ ఫలితం - రాకపోకలలో ఉన్నారు. వస్తున్నారు, వెళ్తున్నారు కానీ ఆహ్వానం తర్వాత వారు వచ్చి ఆహుతి అయిపోవాలి. ఈ కర్తవ్యం ఇప్పుడు చేయాలి. జ్ఞానం వైపు ఆకర్షితం అవుతున్నారు కానీ జ్ఞాన సాగరుని వైపు ఆకర్షితం చేయాలి. ఇప్పటి వరకు మాస్టర్ రచయిత అయిన వారు రచన యొక్క ఆకర్షణలో ఆకర్షితం అయిపోతున్నారు. అందువలన స్వయం ఎవరు ఎంతగా ఉన్నారో అలా మరియు అంతగానే ఉదాహరణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు శక్తిరూపం మరియు మహావీర స్వరూపం ముఖకవళికలలో లేదు. శక్తి లేదా మహావీరముఖం ఎలా కనిపించాలంటే ఏ ఆసురీ లక్షణానికి వచ్చే ధైర్యం ఉండకూడదు కానీ ఇప్పటి వరకు ఆసురీ లక్షణాలతో పాటు అక్కడక్కడ ఆసురీ లక్షణాలు కల వారు కూడా ఆకర్షితం చేస్తున్నారు. దీనిని మీరు రాయల్ మాయ రూపంలో వాతావరణం అలా ఉంది అంటారు, వైబ్రేషన్ అలా ఉంది, సమస్య అలా ఉంది కనుక ఓడిపోయాము అంటారు.

2. కారణం చెప్పటం అంటే మిమ్మల్ని మీరు కారాగారంలో బంధించుకోవటం. ఇప్పుడు సమయం గడిచిపోయింది. ఇప్పుడు ఇక కారణాలు వినరు. చాలా సమయం కారణాలు విన్నారు. కానీ ఇప్పుడు ప్రత్యక్ష కార్యం చూపించాలి కానీ కారణాలు కాదు. ఇప్పుడు కొద్ది సమయంలో ధర్మరాజు యొక్క రూపాన్ని ప్రత్యక్షంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే ఇప్పుడు అంతిమ సమయం. అనుభవం చేసుకుంటారు - ఇంత సమయం తండ్రి రూపంలో కారణాలు విన్నారు, స్నేహం ఇచ్చారు, దయ చూపించారు, చాలా క్షమించారు కానీ ఇక ఆ రోజులు చాలా కొద్దిగా ఉన్నాయి. ఇక ముందు ఒక సంకల్పం యొక్క పొరపాటు ద్వారా ఒకటికి 100 రెట్లు శిక్ష ఎలా లభిస్తుందో అనుభవం చేసుకుంటారు. ఇప్పుడిప్పుడే చేసారు మరియు ఇప్పుడిప్పుడే దానికి ఫలం లేదా శిక్ష ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు అటువంటి సమయం చాలా త్వరలో రానున్నది. అందువలనే బాప్‌దాదా సూచన ఇస్తున్నారు, ఎందుకంటే బాప్‌దాదా పిల్లల స్నేహి. ఇప్పుడు మాస్టర్ రచయిత స్థితి యొక్క నషాను ధారణ చేసి రచన యొక్క సర్వ ఆకర్షణల నుండి మిమ్మల్ని మీరు దూరం చేసుకోండి. బాబా ఎదురుగా రచన ఉంది కానీ ఇప్పుడు ఇలాంటి సమయం రానున్నది - మాస్టర్ రచయిత, మాస్టర్ జ్ఞానసాగరులు అయ్యి శక్తిశాలి స్థితిలో లేకపోతే రచన ఇంకా రకరకాల రంగు, రూపం రచిస్తుంది. అందువలన సంపూర్ణంగా అయ్యేటందుకు మీ స్థితిలో పూర్తిగా స్థితులవ్వండి అప్పుడు ఎప్పుడూ ఫెయిల్ అవ్వరు. ఇప్పుడు చిన్నతనం యొక్క పొరపాటు, సోమరితనం యొక్క పొరపాట్లు, బద్ధకం నిశ్చింత యొక్క పొరపాట్లు ఉన్నాయి ఈ నాలుగు రకాల పొరపాట్లని సత్యయుగంలో మర్చిపోయినట్లు మర్చిపోండి. ఇలా శక్తిశాలి స్వరూపం, శస్త్రధారి స్వరూపం, సదా జాగృతి స్వరూపమై మీ ప్రత్యక్ష రూపం చూపించండి. ఇప్పుడే మీ భక్తులు గుప్త వేషధారి దేవతలైన


Created by Universal Document Converter

మిమ్మల్ని పొందడానికి దాహంతో ఉన్నారు. మీ సంపూర్ణమూర్తి ప్రత్యక్షం అయినప్పుడే మీ భక్తులు ప్రత్యక్షంలో తమ ఇష్టదేవతని పొందుతారు. ఇప్పుడు అనేక రకాలుగా ఉన్నారు. ధ్వని వింటారు కానీ ఇది కూడా స్మృతి ఉంచుకోవాలి. ఒకవైపు ఆసురీ ఆత్మల ధ్వని, ఆకర్షణ ఇంకా పూర్తి ఫోర్సులో ఉంటుంది. రెండవవైపు మీ భక్తులు పిలుపు కూడా అనేక రకాలుగా మరియు పూర్తి ఫోర్సులో ఉంటుంది. ఇప్పుడు ప్రత్యక్ష రూపంలో ఏదీ తీసుకురావాలి, ఏది తీసుకురాకూడదు అనేది కూడా పరిశీలించే బుద్ధి ఉండాలి. అందువలన ఇప్పుడు దయ చూపించే సమయం అయిపోయింది. ఇప్పుడు ఆత్మీయత యొక్క సమయం. ఒకవేళ ఆత్మీయత లేకపోతే రకరకాల మాయా రంగుల్లోకి వచ్చేస్తారు. అందువలన ఈరోజు బాప్‌దాదా మరలా సూచన ఇస్తున్నారు. ఎలా అయితే మిలట్రీ సేన మొదట ఒక ఈల వేస్తారు తర్వాత చివరి ఈల అంతిమం. అదేవిధంగా 'అపాయకర సమయం' అనే సూచనకి ఈరోజు ఇది మొదటి ఈల. తయారుగా ఉండడానికి ఈల వేస్తారు. అందువలన ఇప్పుడు పరీక్షల పేపర్ తీసుకోవడానికి తయారవ్వండి. బాప్‌దాదా ఇరువురు అవ్యక్తులు మేము వ్యక్తంలో ఏమి చేసినా పర్వాలేదు అని భావించకండి. ప్రతీ ఒక్కరి ఒకొక్క సెకను యొక్క , ఒకొక్క సంకల్పం యొక్క చిత్రం వతనంలో స్పష్టంగా ఉంటుంది. అందువలన నిశ్చింతగా అవ్వకండి. ఈశ్వరీయ మర్యాదలతో నిశ్చింత అవ్వకండి. ఆసురీ మర్యాదలు లేదా మాయతో నిశ్చింత అవ్వాలి. ఈశ్వరీయ మర్యాదలతో కాదు. నిశ్చింత యొక్క ప్రవాహం కొంచెం కొంచెం వతనం వరకు చేరుకుంటుంది. అందువలన ఈరోజు బాప్‌దాదా మరలా స్మృతి ఇప్పిస్తున్నారు. సంపూర్ణతని సమీపంగా తీసుకురావాలి. సమస్యలని దూరంగా పారద్రోలాలి.

3. సంపూర్ణతని సమీపంగా తీసుకురావాలి. అక్కడక్కడ సంపూర్ణతకి బదులు సమస్యలను ఎదురుగా పెట్టుకుంటున్నారు. సమస్యలని ఎదుర్కుంటే సమస్యలు సమాప్తి అయిపోతాయి కానీ ఎదుర్కోవటం రావటం లేదు అందువలన ఒక సమస్య నుండి అనేక సమస్యలు వచ్చేస్తాయి. సమస్య ఉత్పన్నం అవ్వగానే అక్కడే సమాప్తి చేసేస్తే వృద్ధి అవ్వవు. సమస్యని వెంటనే సమాప్తి చేస్తే వంశం వృద్ధి అవ్వదు. అంశం ఉంటే వంశం అవుతుంది. అంశాన్నే సమాప్తి చేసేస్తే వంశం ఎక్కడి నుండి వస్తుంది? కనుక సమస్యల జననాన్ని అదుపు చేయాలి. ఇప్పుడు సైగ మాత్రంగా చెప్తున్నాను తర్వాత ప్రత్యక్ష రూపంలో అన్నింటినీ మీ స్థితియే చెప్తుంది. దాగదు. నారదుని ముఖం సభ మధ్యలో దాగిందా? అలాగే ఇప్పుడు బాబా గుప్తంగా ఉంచుతున్నారు కానీ కొంచెం సమయం తర్వాత గుప్తంగా ఉండలేరు. వారి ముఖం వారి నడవడికను ప్రత్యక్షం చేస్తుంది. ఈరోజులలో సైన్స్ వారు పరిశోధన చేస్తున్నారు. గుప్త వస్తువు ఏదైనా కానీ ప్రత్యక్షం అవ్వాలని అలాగే శాంతిశక్తి కూడా స్వతహాగా ప్రత్యక్షం అవుతుంది. చెప్పటం లేదా చేయటం ద్వారా అవ్వదు. అర్థమైందా!

కనుక భవిష్య సమయం యొక్క సూచన ఇస్తున్నాను. అందువలన ఇప్పుడు అపాయకర సమయాన్ని ఎదుర్కునేటందుకు నాజూకు స్థితి వదలాలి. అప్పుడే అపాయకర సమయాన్ని ఎదుర్కోగలరు. హర్షితముఖిగా ఉండే గుణం పురుషార్థంలో చాలా సహాయం చేస్తుంది. ముఖం హర్షితంగా ఉంటుందో అలాగే ఆత్మ కూడా సదా హర్షితంగా ఉండాలి. ఈ సహజ గుణాన్ని ఆత్మలో తీసుకురావాలి. 4.సదా హర్షితంగా ఉంటే మాయా ఆకర్షణ ఏదీ ఉండదు. ఇది బాబా యొక్క గ్యారంటీ. కానీ ఆత్మ సదా హర్షితంగా ఉన్నప్పుడే ఇది జరుగుతుంది. హర్షితంగా ఉంటే


Created by Universal Document Converter

అప్పుడే మాయ ఆకర్షణ నుండి దూరంగా ఉంచటం బాబా యొక్క పని. ఈ గ్యారంటీ బాబా మీతో విశేషంగా చేస్తున్నారు, అందరితో చేయటం లేదు. ఎందుకంటే ఆది రత్నాలతో ఆది దేవునికి విశేషస్నేహం ఉంటుంది. కనుక ఆదిని అనాదిగా చేయండి. అనాదిగా అయిపోతే మాయా ఆకర్షణ ఉండదు. సమస్యలు ఎదురుగా రావు. బాబా యొక్క స్నేహం స్మృతిలో ఉంటే సర్వశక్తివంతుని స్నేహం ముందు సమస్య ఎలా ఉంటుంది? ఎక్కడ బాబా యొక్క స్నేహం, ఎక్కడ సమస్య! చిన్న రాయి మరియు పర్వతానికి ఉన్నంత తేడా ఉంది. అనాది రత్నంగా అయ్యేటందుకు సర్వశక్తివంతుని శక్తి మరియు స్నేహాన్ని సదా వెంట ఉంచుకోవాలి. మిమ్మల్ని మీరు ఎప్పుడూ ఒంటరిగా భావించకూడదు. తోడు లేకుండా జీవితం యొక్క ఒక సెకను కూడా ఉండకూడదు. స్నేహి సహయోగులు ఎప్పుడు వేరు కారు. తోడు అయిన బాబాని వెంట ఉంచుకోకుండా ఒంటరిగా ఉండటం వలన మాయ విజయం పొందుతుంది.

## మహారథిగా అయ్యేటందుకు పురుషార్థం ........ 23-10-70

ఆత్మిక వ్యాయామం చేయటం వస్తుందా, వ్యాయామంలో ఏమి చేస్తారు?

1. వ్యాయామం అంటే శరీరాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ మలచాలి. అదేవిధంగా ఆత్మిక వ్యాయామం అంటే ఆత్మని ఎక్కడ, ఎలా మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు అలా అక్కడ స్థితులు చేయగలగాలి అంటే మీ స్థితిని ఎలా కావాలంటే అలా తయారు చేసుకోగలగాలి. దీనినే ఆత్మిక వ్యాయామం అంటారు. ఎలా అయితే సేన అంతా సైన్యాధిపతి లేదా డ్రిల్ మాస్టర్ ఎలా సైగ చేస్తే అలాగే చేస్తారు కదా! అలాగే స్వయమే మాస్టర్ మరియు స్వయమే సేన అయ్యి ఎక్కడ మిమ్మల్ని మీరు స్థితులు చేసుకోవాలంటే అక్కడ స్థితులు చేసుకోవాలి. ఇలా మీకు మీరు డ్రిల్ మాస్టర్ అయ్యారా? మాస్టర్ హేండ్స్ డౌన్ (చేతులు దించండి) అంటే విద్యార్థులు హేండ్స్ అప్ (చేతులు ఎత్తడం) చేయటం లేదు కదా! మాస్టర్ కుడివైపుకి అని చెప్తే, సేన ఎడమవైపుకి వెళ్ళే విధంగా లేరు కదా! అటువంటి సైనికులని లేదా విద్యార్థులని ఏమి చేస్తారు? డిస్మిస్ (బహిష్కరించుట) ఇక్కడ కూడా స్వయమే మీ అధికారంతో డిస్మిస్ అయిపోతారు. ఒక సెకనులో మీ స్థితిని ఎక్కడ కావాలంటే అక్కడ స్థిరం చేసే అభ్యాసం కావాలి. ఎందుకంటే ఇప్పుడు యుద్ధస్థలంలో ఉన్నారు. యుద్ధస్థలంలో సేన ఒకవేళ ఒక సెకనులో సలహాని అమలులోకి తీసుకురాకపోతే వారిని ఏమంటారు?

ఈ ఆత్మిక యుద్ధస్థలంలో కూడా స్థితిని స్థిరం చేయడంలో సమయం పడితే అటువంటి సైనికులని ఏమంటారు? ఈరోజు బాప్‌దాదా పురుషార్థిలను, మహారథి పిల్లలను చూస్తున్నారు. స్వయాన్ని మహారథిగా భావించేవారు చేతులు ఎత్తండి! (కొంతమంది ఎత్తారు) ఎవరైతే మహారథి కారో వారు స్వయాన్ని ఏమని భావిస్తున్నారు? గుఱ్ఱపు సవారీలుగా భావించేవారు చేతులు ఎత్తండి! ఎవరైతే మహారథిలలో చేతులు ఎత్తలేదో వారిని బాప్‌దాదా ఒక ప్రశ్న అడుగుతున్నారు! మిమ్మల్ని మీరు బాప్‌దాదాకి వారసులుగా భావిస్తున్నారా? స్వయాన్ని గుఱ్ఱపు సవారీలుగా భావించేవారు స్వయాన్ని వారసులుగా భావిస్తున్నారా? వారసుల యొక్క పూర్తి అధికారం తీసుకోవాలా? వద్దా? పూర్తి వారసత్వం పొందాలనే లక్ష్యం ఉన్నప్పుడు గుఱ్ఱపు సవారీలు ఎందుకు అనుకుంటున్నారు? గుఱ్ఱపు సవారీలు అయితే నెంబరు ఎక్కడికి వెళ్తుందో తెలుసా?


Created by Universal Document Converter

రెండవ తగరతి వారు ఎక్కడ వస్తారు? ఇంత పాలన పొంది కూడా రెండవ తరగతిలో వస్తారా? ఒకవేళ చాలా సమయం రెండవ తరగతి పురుషార్ధిగానే ఉంటే వారసత్వం కూడా చాలా సమయం రెండవ తరగతిలోనే లభిస్తుంది, కొద్ది సమయం మొదటి తరగతిలో అనుభవం చేసుకుంటారు. సర్వశక్తివంతుడైన తండ్రి యొక్క పిల్లలు అనబడేవారు మరియు వ్యక్తం - అవ్యక్తం ద్వారా పాలన తీసుకున్నవారు రెండవ తరగతియా! ఇలా అనటం కూడా శోభించదు. అలా అయితే ఈరోజు నుండి మిమ్మల్ని మీరు సర్వశక్తివంతుని పిల్లలు అని పిలుచుకోకండి. బాప్‌దాదా అలాంటి పురుషార్ధులను పిల్లలు అనకుండా ఏమంటారో తెలుసా? పిల్లలు అనరు బలహీనులు అంటారు. ఇప్పటి వరకు ఇలాంటి పురుషార్ధం చేయటం పిల్లలకి స్వమానయోగ్యంగా లేదు. మరలా బాప్‌దాదా చెప్తున్నారు - జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇప్పటి నుండి మిమ్మల్ని మీరు మార్చుకోండి. 2. మహారథిగా అయ్యేటందుకు కేవలం రెండు విషయాలను స్మృతిలో ఉంచుకోండి. అవి ఏమిటి? 1. సదా సాతీ (తోడు) అయిన బాబాని వెంట ఉంచుకోండి. 2. సారధి. సాతీ మరియు సారధి వీరే మహారథి. పురుషార్ధంలో బలహీనతకి రెండు కారణాలు ఉన్నాయి. బాబాకి స్నేహి అయ్యారు కానీ బాబాని సాతీగా చేసుకోలేదు. ఒకవేళ బాప్‌దాదాని సదా సాతీగా చేసుకుంటే ఎక్కడ బాప్‌దాదా తోడు ఉన్నారో అక్కడ మాయ దూరం నుండే మూర్చితం అయిపోతుంది. బాప్‌దాదాని కొద్ది సమయం కోసం సాతీగా చేసుకుంటున్నారు. అందువలన అంతగా శక్తి లభించటం లేదు. సదా బాప్‌దాదాని వెంట ఉంచుకోవాలి, సదా బాప్‌దాదాని కలుసుకోవటంలో నిమగ్నమై ఉండాలి. ఎవరైతే ఇలా నిమగ్నమై ఉంటారో వారి సంలగ్నత ఇక దేనివైపు తగుల్కోదు. మొట్టమొదట్లో బాబాతో పిల్లల ప్రతిజ్ఞ ఏమిటి? నీతోనే తింటాను, నీతోనే కూర్చుంటాను, నీతోనే ఆత్మని మోహితం చేస్తాను..... ఈ ప్రతిజ్ఞని మర్చిపోతున్నారు. రోజంతటి దినచర్యలో ప్రతి కార్యం బాబా వెంట చేస్తే ఏ మాయ అలజడి చేయగలదా? బాబా వెంట ఉంటే మాయ అలజడి చేయదు. మాయ వినాశనం అయిపోతుంది. బాబాకి స్నేహి అయ్యారు కానీ సాతీగా చేసుకోలేదు. చేయి పట్టుకున్నారు కానీ తోడుగా తీసుకోలేదు. అందువలనే మాయ ద్వారా హత్య జరుగుతుంది. తప్పులకి కారణం - పొరపాటు. పొరపాటు వలన తప్పులు జరుగుతున్నాయి.

3. ఒకవేళ ఆత్మని చూడకుండా రూపం వైపు చూసి ఆకర్షితం అయితే శవంతో ప్రీతి పెట్టుకుంటున్నాము అని భావించండి. శవంపై ప్రేమ పెట్టుకునేవారు, స్మశానవాటికలో పనిచేయటం మా భవిష్యత్తు అని భావించండి. ఏ సమయంలోనైనా ఆ సంకల్పం వస్తే అప్పుడు స్మశానవాటిక పాత్రగా భావించండి. అందరికీ లక్ష్యాన్ని ఎదురుగా ఉంచుకోండి అని చెప్తారు కదా! ఏ కార్యం చేస్తున్నా, ఏ సంకల్పం చేస్తున్నా లక్ష్యం మరియు ప్రాప్తిని ఎదురుగా ఉంచుకోండి. సర్వశక్తివంతుడైన బాబా నుండి, వరదాత నుండి కల్ప కల్పం ఈ పాత్ర యొక్క వారసత్వం తీసుకోవడానికి వచ్చారు? శవాన్ని కాల్చే స్మశానంలో పాత్ర అభినయించడానికి వచ్చారా? ఇలా మిమ్మల్ని మీరు అడగండి. ఏ పిల్లలైతే తమ పొరపాట్లను ఒక్కసారి బాబా ఎదురుగా పెడుతున్నారో, అలా పెట్టిన తర్వాత కూడా ఒకవేళ రెండవసారి చేస్తే క్షమాసాగరునితో పాటు 100 రెట్లు శిక్ష కూడా డ్రామానుసారం స్వతహాగానే లభిస్తుంది. మిమ్మల్ని మీరు 100 రెట్లు నుండి రక్షించుకోవడానికి సదా బాప్‌దాదాని మీ ఎదురుగా పెట్టుకోండి. ప్రతి అడుగు బాప్‌దాదాను అనుసరిస్తూ నడవాలి. ప్రతి సంకల్పం మరియు ప్రతి కార్యాన్ని అవ్యక్తశక్తి ద్వారా మరియు

Created by Universal Document Converter

అవ్యక్తరూపం ద్వారా పరిశీలన చేయించుకోండి. ఎలా అయితే సాకారంలో వెంట ఉన్నప్పుడు పరిశీలన చేయించుకున్న తర్వాత ప్రత్యక్షంలో తీసుకు వచ్చేవారో అలాగే బాప్‌దాదాని అవ్యక్తరూపం ద్వారా సదా ఎదురుగా లేదా వెంట ఉంచుకుని ప్రతి సంకల్పం మరియు ప్రతి కార్యం పరిశీలన చేయించుకుని తర్వాత చేయటం ద్వారా ఏ వ్యర్ధ లేదా వికర్మ జరుగదు. ఎవరి ద్వారా అయినా ఏ విషయమైనా వినినా కానీ ఆ విషయం యొక్క పాటలోకి వెళ్ళకుండా రహస్యాన్ని తెలుసుకోండి. రహస్యాన్ని వదిలి పాట వినటం ద్వారా నాజూకు స్థితి వస్తుంది.

4. ఫలానా వాళ్ళు అలా చెప్తున్నారు కనుక ఇలా అవుతుంది అని ఎప్పుడూ ఆలోచించకండి. కానీ 'ఎవరు చేసుకుంటే వారు పొందుతారు' అనేది ఎదురుగా ఉంచుకోండి. ఇతరుల సంపాదన ఆధారంగా తీసుకోకూడదు. ఇతరుల సంపాదనలోకి కళ్ళు వెళ్ళకూడదు. దాని కారణంగానే ఈర్ష్య వస్తుంది. దీని కొరకు బాప్‌దాదా యొక్క స్లోగన్‌ని స్మృతిలో ఉంచుకోండి – మీరు త్రాగితేనే నషా ఎక్కుతుంది. ఇతరుల నషాని గమ్యం చేసుకోకండి. బాప్‌దాదా యొక్క గుణాలు మరియు కర్తవ్యాన్ని గమ్యంగా చేసుకోండి. సదా బాప్‌దాదా యొక్క కర్తవ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. బాప్‌దాదాతో పాటు అధర్మ వినాశనం మరియు సత్య ధర్మ స్థాపన కర్తవ్యంలో నిమిత్తం అయ్యానని భావించండి. ఎవరైతే అధర్మ వినాశనానికి నిమిత్తం అయ్యారో వారు స్వయం మరలా అధర్మ కార్యం లేదా దైవీ మర్యాదకు వ్యతిరేకమైన కర్తవ్యం ఎలా చేస్తారు? నేను మాస్టర్ మర్యాదాపురుషోత్తమ ఆత్మను అని భావించి మర్యాదలను ఉల్లంఘించకూడదు. ఈ స్మృతి ద్వారా సమానత మరియు సంపూర్ణస్థితి వస్తుంది. అర్ధమైందా! ఆలోచన తక్కువ, కర్తవ్యం ఎక్కువ చేయాలి. కేవలం ఆలోచించటంలో సమయం పోగొట్టుకోకూడదు. సృష్టి వినాశనానికి ముందు బలహీనతలను, లోపాలను వినాశనం చేయండి.

బట్టీలో ఉన్నవారు బట్టీలో తమ రంగు, రూపం మరియు మెరుపుని పరివర్తన చేసుకున్నారా? అనేక రూపాలను మార్చటం పరివర్తన చేసుకున్నారా? సదా ఆత్మిక రూపం కనిపించాలి. ఇలా మిమ్మల్ని మీరు తయారు చేసుకున్నారా! అలజడులు నామమాత్రంగా కూడా ఉండకూడదు ఇలా మిమ్మల్ని మీరు ఉజ్వలంగా తయారు చేసుకున్నారా! అల్పకాలికంగా ప్రతిజ్ఞ చేసారా లేక అంతిమం వరకు ప్రతిజ్ఞ చేసారా? మీ పాత విషయాలను, పాత సంస్కారాలను పరివర్తన చేసుకోవాలి ఎలా అంటే జన్మ పరివర్తన అయిన తర్వాత పూర్వ జన్మలోని విషయాలు మర్చిపోతారు కదా! అలాగే పాత సంస్కారాలను భస్మం చేసారా లేక అస్థికలు ఉంచారా! ఎముకలు ఉంటే మరలా భూతం ప్రవేశిస్తుంది. అందువలన ఎముకలని సంపూర్ణస్థితి యొక్క సముద్రంలో కలిపేయాలి. దాచుకుని తీసుకు వెళ్ళకూడదు. లేకపోతే ఈ ఎముకలు స్థితిని అలజడి చేస్తాయి. సంకల్పాలని సమాప్తి చేయాలి. మంచిది. మీరు ప్రతి ఒక్కరు సింహాసనాధికారిగా అయ్యేటందుకు పురుషార్ధం చేయాలి కానీ సింహాసనాధికారికి ముందు ఉండేలా కాదు. ఇప్పుడు సమీపంగా ఉంటేనే సమానతలో ఉంటారు. 5. మీ నయనాలు ఎవరైనా చూడగానే వారికి ముక్తి, జీవన్ముక్తి యొక్క మార్గం కనిపించాలి. ఇలా నయనాలలో గారడీ కనిపించాలి. అప్పుడు మీ నయనాలు ఎంత సేవ చేస్తాయో! నయనాలు కూడా సేవ చేస్తాయి మరియు మస్తకం కూడా సేవ చేస్తుంది. మస్తకం ఆత్మలకి ఏమి చూపిస్తుంది? బాబాని చూపిస్తుంది. మీ మస్తకం ద్వారా బాబా పరిచయం తెలియాలి ఇలాంటి సేవ చేయాలి. అప్పుడే సమీప సితార అవుతారు. సాకారంలో బాబా మస్తకం మరియు నయనాలు సేవ చేసేవి కదా! మస్తకంలో జ్యోతిబిందువు,

Created by Universal Document Converter

నయనాలలో త్రిమూర్తి స్మృతి యొక్క తేజస్సు ఉండేది. ఇలా బాబా సమానంగా అవ్వాలి. సమానంగా అవ్వటం ద్వారా సమీపంగా అవుతారు. స్వయం ఈ స్థితిలో ఉన్నప్పుడు మాయ ఏమి చేస్తుంది, మాయ స్వయమే సమాప్తి అయిపోతుంది. మీరు రెగ్యులర్‌గా అవ్వాలి. బాప్‌దాదా రెగ్యులర్ అని ఎవరిని అంటారు? 6. ఎవరైతే ఉదయం నుండి రాత్రి వరకు ఏ కార్యం చేసినా శ్రీమతం ప్రకారం చేస్తారో వారిని రెగ్యులర్ అని అంటారు. అన్నింటిలో రెగ్యులర్‌గా ఉండాలి. సంకల్పంలో, వాణిలో, కర్మలో, నడవడికలో, నిద్రించటంలో అన్నింటిలో రెగ్యులర్ అవ్వాలి. రెగ్యులర్ వస్తువు మంచిగా ఉంటుంది. ఎంత ఎవరు రెగ్యులర్‌గా ఉంటారో అంత ఇతరులకి మంచిగా సేవ చేయగలరు. సేవాధారి అంటే ఒక సంకల్పం కూడా సేవ లేకుండా పోకూడదు. అటువంటి సేవాధారులు అనేకులను ఉదాహరణగా తయారు చేయగలరు. కేవలం నోటి ద్వారా సేవ కాదు, సర్వ కర్మేంద్రియాలు సేవలో లీనం అవ్వాలి. ఎలా అయితే నోటి ద్వారా బిజీగా ఉంటున్నారో అలాగే మస్తకం, నయనాలు సేవలో బిజీగా ఉండాలి. అన్ని రకాల సేవ చేసి సేవ యొక్క ప్రత్యక్షత తీసుకురావాలి. ఒకే రకం సేవ ద్వారా ప్రత్యక్షత జరగదు, ప్రశంస వస్తుంది అంతే. ఉదాహరణగా అవ్వాలంటే అన్ని రకాల సేవలలో సదా తత్పరులై ఉండాలి. ఎంత సేవాధారిగా ఉంటారో అంత ఇతరులని మీ సమానంగా చేయగలరు. తర్వాత బాబా సమానంగా చేస్తారు. మంచిది.

## దీపావళి యొక్క సత్యరహస్యం ..... 29-10-70

ఈరోజు బాప్‌దాదా దీపమాలను చూస్తున్నారు. ఇది దీపాల యొక్క మాల కదా! ప్రజలు దీపావళి జరుపుకుంటారు. బాప్‌దాదా దీపావళిని చూస్తున్నారు. ఏ దీపం మంచిగా అనిపిస్తుంది? ఏ దీపం అయితే అఖండంగా, స్థిరంగా ఉంటుందో అది మంచిగా అనిపిస్తుంది. ఘృతం తరిగిపోకుండా ఉన్న దీపమే అఖండంగా వెలుగుతుంది. మిమ్మల్ని మీరు అలాంటి దీపంగా భావిస్తున్నారా? అలాంటి దీపాలకి స్మృతిచిహ్నమే దీపమాల (దీపావళి). మిమ్మల్ని మీరు మాల మధ్యలో మెరిసే దీపంగా భావిస్తున్నారా? ఈరోజు మా యొక్క స్మృతిచిహ్నా రోజుని జరుపుకుంటున్నాం అని భావిస్తున్నారా! దీపావళి రోజున విశేషంగా రెండు విషయాలపై ధ్యాస పెడతారు! (స్వచ్ఛంగా ఉంచుతారు, కొత్త ఖాతా తయారుచేస్తారు) కానీ ఏమి లక్ష్యం పెట్టుకుంటారు? సంపాదన యొక్క లక్ష్యం పెట్టుకుంటారు. సంపాదన యొక్క లక్ష్యంతో శుభ్రం కూడా చేస్తారు. శుభ్రత కూడా అన్ని రకాలుగా ఉండాలి మరియు సంపాదన యొక్క లక్ష్యాన్ని కూడా బుద్ధిలో ఉంచుకోవాలి. ఈ స్వచ్ఛత మరియు సంపాదన అనే రెండు కార్యాలు మీరందరూ చేసారా? మీతో మీరు సంతుష్టంగా ఉన్నారా? సంపాదన ఉంటే స్వచ్ఛత తప్పకుండా ఉంటుంది కదా! ఈ రెండు విషయాలలో సంతుష్టం అవ్వటం అవసరం. కానీ ఎవరైతే సదా దివ్యగుణాలని ఆహ్వానం చేస్తారో వారికే ఈ సంతుష్టత వస్తుంది. ఎవరు ఎంత ఆహ్వానం చేస్తారో అంత ఈ రెండు విషయాలలో సదా సంతుష్టంగా ఉంటారు. ఎంత దివ్యగుణాలను ఆహ్వానం చేస్తారో అంత అవగుణాలు ఆహుతి రూపంలో సమాప్తి అయిపోతాయి. తర్వాత ఏమౌతుంది? కొత్త సంస్కారాలు అనే కొత్త వస్త్రాలు ధరిస్తారు. ఇప్పుడు ఆత్మ కొత్త సంస్కారాల రూపి కొత్త వస్త్రం ధారణ చేసిందా లేక అప్పుడప్పుడు పాత వస్త్రాలపై ప్రీతి ఉన్న కారణంగా వాటిని కూడా ధారణ


Created by Universal Document Converter

చేస్తుందా! మరజీవ అయ్యారు, కొత్త జన్మ యొక్క కొత్త సంస్కారాలు ధారణ చేసారు మరలా పాత సంస్కారాల రూపి వస్త్రాలను అప్పుడప్పుడు ఎందుకు ధరిస్తున్నారు? పాత వస్త్రాలు అంత ప్రియంగా అనిపిస్తున్నాయా? బాబాకి ప్రియమనిపించని వస్తువు పిల్లలకి ఎందుకు ప్రియం అనిపిస్తుంది?

1. ఈరోజు వరకు ఏవైతే బలహీనతలు, లోపాలు, నిర్బలత, కోమలత ఉండిపోయినవో అవన్నీ పాత ఖాతా. దానిని ఈరోజు సమాప్తి చేయాలి. దీపావళి జరుపుకోవటం అంటే ఇదే. అల్పకాలికంగా కాదు. కానీ సదాకాలికంగా మరియు అన్ని రూపాల ద్వారా సమాప్తి చేయాలి. దీపావళిని పట్టాభిషేకం యొక్క రోజు అంటారు. ఈరోజు మీరందరూ ఏ పట్టాభిషేకం చేసుకున్నారు? పట్టాభిషేకం రోజు ఏమి చేస్తారు? రాజ్య సింహాసన సమారోహం ఎప్పుడైనా చూసారా? స్మృతి వస్తుంది! ఎన్నిసార్లు చేసి ఉంటారు? అనేకసార్లు చూసారు. రోజురోజుకి ఇలా అనుభవం చేసుకుంటారు – ఎలా అయితే ఈ జన్మలో ప్రత్యక్షంగా చూసిన విషయం స్పష్టంగా ఎలా ఉంటుందో అలాగే భవిష్య రాజరికం యొక్క సంస్కారాలు ఏ ఆత్మలో అయితే నిండి ఉన్నాయో అవి నిన్న చూసిన విషయంలా అనుభవం అవుతాయి. ఇలా అనుభవం చేసుకుంటూ ఉంటారు. అంటే మేము మా సంపూర్ణ స్థితికి మరియు మా రాజ్యానికి సమీపంగా చేరుకున్నాము అని భావించండి. సత్యయుగీ సంస్కారాలు ఆలోచించడం లేదా స్మృతిలోకి తీసుకురావటం కాదు కానీ స్వతహాగానే స్పష్టంగా జీవితంలోకి వస్తాయి. ఈ ప్రపంచంలో ఉంటూ కూడా నయనాలలో సత్యయుగీ దృశ్యాలు కనిపిస్తాయి. అంతే కాదు మీ భవిష్య స్వరూపం ఏదైతే ధారణ చేయాలో అది కూడా కళ్ళ ముందు మాటిమాటికి స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడిప్పుడే ఇది వదిలి ఆ అలంకరించబడిన శరీరం ధారణ చేయాలి అని అనుభవం చేసుకుంటారు. ఈ సంగమయుగంలోనే సత్యయుగీ స్వరూపాన్ని అనుభవం చేసుకుంటారు. పురుషార్థం మరియు ప్రాలబ్ధం రెండు రూపాల ద్వారా ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా చూస్తారు. కనుక ఈ దీపావళి రోజున దివ్యగుణాలని ఆహ్వానం చేయాలి. ఇప్పుడు మరలా నోటి నుండి వస్తుంది, అవును కల్పపూర్వం ఇది చేసాము అని. కానీ ఇక ముందు ఈ మాట మారిపోతుంది. ఈ కల్పం యొక్క విషయం అయిపోతుంది. నిన్నటి విషయం వలె 5000 సంవత్సరాల విషయం స్మృతిలోకి వస్తుంది. విజ్ఞాన సాధనం ద్వారా దూరంగా ఉన్న వస్తువులు కూడా సమీపంగా మరియు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దానిని దుర్భిణి అంటారు. అలాగే మీ యొక్క మూడవనేత్రం ద్వారా కల్పపూర్వపు విషయాలు సమీపంగా మరియు స్పష్టంగా చూస్తారు మరియు అనుభవం చేసుకుంటారు. పాత సంస్కారాల ఖాతాను మరలా పొరపాటుగా కూడా చూడకూడదు. పాత సంస్కారాల వస్త్రాన్ని మరలా ధారణ చేయకూడదు. కొత్త ధనాన్ని ధారణ చేయాలి. ఇదే ఈరోజు యొక్క మంత్రం.

2. రత్నజడిత శరీరాన్ని వదలి జడీభూత శరీరంతో ప్రేమ పెట్టుకోకూడదు. సదా బుద్ధిలో బాప్‌దాదా యొక్క స్మృతి లేదా గమ్యం మరియు రాబోయే రాజ్య దృశ్యాలు ఉండాలి మరియు నయనాలలో, నోటిలో సదా బాప్‌దాదా యొక్క పేరు ఉండాలి. అటువంటి వారినే బాప్‌దాదాకి స్నేహి, మరియు సమీపరత్నాలు అని అంటారు. అందరు శ్రేష్ఠ మరియు సమీప రత్నాలుగా అయ్యే లక్ష్యం పెట్టుకున్నారా లేక ఏది లభించినా మంచిదేనా? ఈ విషయంలో సంతుష్టం అయిపోతే సంపూర్ణం కాలేరు. అందువలన మేము విజయీ మరియు సంపూర్ణంగా


Created by Universal Document Converter

అయ్యే చూపిస్తాము అనే లక్ష్యం పెట్టుకోండి. బలహీన మాటలు సమాప్తి అయిపోవాలి. 3.చేస్తాము, అయిపోతుంది, పురుషార్ధం చేస్తున్నాము.... ఈ మాటలు రాకూడదు. చేసి చూపిస్తాము, తయారయ్యి చూపిస్తాము .... ఇవి నిశ్చయబుద్ధి విజయీ రత్నాలు మాటలు. అవి ధనస్సుధారి (త్రేతాయుగి) ఆత్మల మాటలు. స్వదర్శన చక్రధారి అవ్వాలనుకుంటున్నారు కానీ ధనుస్సధారి అవుతున్నారు. ఎవరొకరు అలా అవుతారు కదా కొందరు అనుకుంటున్నారు. ఈ విషయంలో దయాళువుగా అవ్వకండి. ఎవరొకరు అవ్వాలి కదా కనుక మేమే అవుతాం అనుకుంటున్నారు, ఇలా అయ్యేవారు చాలా మంది ఉన్నారు. మంచిది.

## బాబా సమానంగా అయ్యేటందుకు యుక్తులు......1-11-70

ఈరోజు ధైర్యవంతులైన పిల్లలకి బాబా యొక్క సహాయం లభిస్తుంది అనే దానికి ప్రత్యక్ష ఉదాహరణ చూస్తున్నారు. ఏదైతే మహిమ ఉందో దానిని సాకార రూపంలో చూస్తున్నారు. పిల్లలు ఒక అడుగు ముందుకి వేసి వచ్చారు; దానికి ఫలితంగా ఎన్ని వేలరెట్లు దూరం నుండి బాబా మీ ఎదురుగా వచ్చారు! మీరు ఎన్ని మైళ్ళ దూరం నుండి వచ్చారు? బాప్‌దాదా ఎంత దూరం నుండి వచ్చారు? ఎక్కువ స్నేహం ఎవరికి? పిల్లలకా లేక బాబాకా? దీనిలో కూడా బాబా పిల్లలని ముందు పెడుతున్నారు. ఈ పాత ప్రపంచంలో ఇప్పుడు కూడా బాబా కంటే ఎక్కువ ఆకర్షించే వస్తువు ఏదైనా ఉందా? ఇది పాత ప్రపంచం, సర్వ సంబంధాలు, ధనం, సర్వ పదార్ధాలు అల్పకాలికమైనవి మరియు పైపైకి కనిపించేవి మాత్రమే అని తెలిసినప్పటికీ ఎందుకు మోసపోతున్నారు? లిప్తంగా (ఆకర్షితం) ఎందుకు అవుతున్నారు? మీ గుప్త స్వరూపాన్ని మరియు బాబా యొక్క గుప్త స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి అప్పుడే బాబా యొక్క గుప్త కర్తవ్యాన్ని ప్రత్యక్షం చేయగలరు. మీ శక్తి స్వరూపం ప్రఖ్యాతి అవుతుంది. ఇప్పుడు గుప్తంగా ఉంది. కేవలం ఒక మాటను స్మృతి ఉంచుకుంటే మీ గుప్త రూపాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురాగలరు. ఆ మాట ఏమిటి? అంతరం అనే మాట. అంతరం అనే మాటలో రెండు రహస్యాలు వస్తాయి. అంతరం అంటే తేడా అని అంటారు మరియు అంతర్ అంటే లోపల అని కూడా అంటారు. అంతర్ముఖి, అంతర్యామి అంటారు కదా! అంతర్ (తేడా) అనే మాటకి రెండు అర్ధాలు వస్తాయి. అంతరం అనే మాట స్మృతి ఉంటే 1. ప్రతి విషయం శ్రేష్టమా, కాదా అనే బేధం చూస్తారు. 2. ఆంతరిక స్థితిలో ఉండటం ద్వారా లేక అంతర్ స్వరూపంలో స్థితులవ్వటం ద్వారా మీ గుప్త స్వరూపం ప్రత్యక్షం అవుతుంది. ఒక మాటని స్మృతి ఉంచుకోవటం ద్వారా జీవితాన్ని మార్చుకోగలరు! ఇప్పుడు ఎలా అయితే సమయం వేగంగా వెళ్తుందో అలాగే ఇప్పుడు పాదం భూమిపై ఉండకూడదు. ఏ పాదం? బుద్ధి అనే పాదం. బుద్ధి ద్వారానే స్మృతియాత్ర చేస్తున్నారు కదా! 1. ఫరిస్తాల పాదం భూమిపై ఆనదు అంటారు కదా! అంటే బుద్ధి అనే పాదం, భూమి అంటే ప్రకృతి యొక్క ఆకర్షణకి అతీతం అయిపోతే ఇక ఏదీ మిమ్మల్ని క్రిందకి తీసుకురాలేదు. ప్రకృతిని ఆధీనం చేసుకునేవారిగా అయిపోతారు కానీ ప్రకృతికి ఆధీనం అవ్వరు. సైన్స్‌వారు భూమి యొక్క ఆకర్షణకి అతీతంగా వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు కదా అదేవిధంగా శాంతిశక్తి ద్వారా ఈ ప్రకృతి యొక్క ఆకర్షణకి అతీతంగా, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆధారం తీసుకోవాలే కానీ ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆధీనం కాకూడదు. ఇటువంటి స్థితి ఎంత వరకు


Created by Universal Document Converter

తయారయ్యింది? ఇప్పుడు బాప్‌దాదా వెంట తీసుకువెళ్ళడానికి సూక్ష్మవతనంలో తన కర్తవ్యం చేస్తున్నారు కానీ అది కూడా ఎప్పటి వరకు? వెళ్ళవలసింది మీ ఇంటికే కదా! అందువలన ఇప్పుడు త్వరత్వరగా మిమ్మల్ని మీరు ఉన్నత స్థితిలో స్థితులు చేసుకునే ప్రయత్నం చేయండి. వెంట వెళ్ళాలి, వెంట ఉండాలి మరియు వెంట రాజ్యం చేయాలి కదా! ఎప్పుడు వెంట ఉండగలరు? సమానంగా అవ్వటం ద్వారా వెంట ఉండగలరు. సమానంగా కాకపోతే వెంట ఎలా ఉంటారు? ఇప్పుడు వెంట ఎగరాలి, వెంట ఉండాలి. ఇది స్మృతిలో ఉంచుకుంటే త్వరగా మిమ్మల్ని మీరు సమానంగా చేసుకోగలరు. లేకపోతే కొంచెం దూరంగా ఉండిపోతారు. ప్రతిజ్ఞ ఉంది కదా - వెంట ఉంటాము, వెంట వెళ్తాము మరియు వెంటే రాజ్యం చేస్తాం. కేవలం రాజ్యం చేసే సమయంలో బాబా గుప్తం అయిపోతారు. సమానంగా అవ్వటం ద్వారా వెంట ఉంటారు. సమానత ఎలా తీసుకువస్తారు? సాకార బాబా సమానంగా అవ్వటం ద్వారా సమానతను తీసుకురాగలరు. ఇప్పుడు బాప్‌దాదా అని అంటున్నారు కదా! వారివురిలో సమానత ఎలా వచ్చింది? సమర్పణ ద్వారా సెకనులో సమానత వచ్చింది. ఇలా సమర్పణ చేసే శక్తి ఉండాలి. సమర్పణ చేసేసినప్పుడు స్వయం యొక్క లేదా ఇతరుల యొక్క అధికారం సమాప్తి అయిపోతుంది. ఎవరికైనా ఏదైనా వస్తువు ఇచ్చేస్తే ఇక మీ అధికారం లేదా ఇతరుల అధికారం సమాప్తి అయిపోతుంది కదా! ఒకవేళ ఇతరులు అధికారం చూపిస్తే ఇది నేను సమర్పణ చేసాను అంటారు కదా! ఇలా ప్రతి వస్తువు సర్వ సమర్పణ చేసిన తర్వాత మీ యొక్క లేదా ఇతరుల అధికారం ఎలా ఉంటుంది? ఎప్పటి వరకు మీ యొక్క లేదా ఇతరుల అధికారం ఉంటుందో అప్పుడు సర్వ సమర్పణలో లోపం ఉందని తెలుస్తుంది. అందువలనే సమానత రావటం లేదు. 2. ఎవరైతే ఆలోచించి, ఆలోచించి సమర్పణ అవుతారో దాని ఫలితంగా ఇప్పుడు కూడా పురుషార్థంలో అదే ఆలోచన అంటే వ్యర్థ సంకల్పం విఘ్న రూపంగా అవుతుంది. అర్థమైందా! మంచిది.

## ఆలస్యం ప్రమాదకరమైనది ...... 5-11-70

ప్రతి ఒక్కరు మీ ప్రకాశాన్ని మరియు శక్తిని (లైట్ - మైట్) పరిశీలించుకోగలుగుతున్నారా? స్వయాన్ని పరిశీలించుకునే పరిశీలనాశక్తి మీలో ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారా? మిమ్మల్ని మీరు ఇప్పటి వరకు పురుషార్థి మూర్తిగా భావిస్తున్నారా లేక సాక్షాత్తు మరియు సాక్షాత్కారమూర్తిగా కూడా భావిస్తున్నారా? అనుభవం చేసుకుంటున్నారా? ఇది అంతిమ స్థితి అని భావిస్తున్నారా? ఇప్పుడే మీ భక్తులు మీ ఎదురుగా వస్తే మీ ముఖం ద్వారా వారికి ఏ మూర్తి యొక్క సాక్షాత్కారం అవుతుంది? ఏమి సాక్షాత్కారం అవుతుంది? సాక్షాత్కారమూర్తి సదా సంపూర్ణ స్థితి యొక్క సాక్షాత్కారం చేయిస్తారు కానీ ఇప్పుడు ఒకవేళ ఎవరైనా మీ ఎదురుగా వస్తే వారికి ఆవిధమైన సంపూర్ణ స్థితిని సాక్షాత్కారం చేయించగలుతున్నారా? మీ పురుషార్థం యొక్క ఎక్కేకళ మరియు దిగేకళ వారికి సాక్షాత్కారం అవ్వటం లేదు కదా! ఫోటో తీసే సమయంలో కదిలితే ఫోటో మంచిగా వస్తుందా? అదేవిధంగా సదా ప్రతి సెకను మాకు ఫోటో తీస్తున్నారని భావించండి. ఫోటో తీయించుకునే సమయంలో అన్ని రకాలుగా ధ్యాస ఉంచుతారు అలాగే మీ పై కూడా చాలా ధ్యాస ఉంచుకోవాలి. 1. సర్వోన్నత లేదా పురుషోత్తమ సంగమయుగం యొక్క డ్రామా రూపి కెమెరా ప్రతి సెకను మీ అందరికి ఫోటో తీస్తుంది. ఇదే చిత్రం చరిత్ర రూపంలో మహిమ

Created by Universal Document Converter

చేయబడుతుంది. ఇప్పటి భిన్న - భిన్న స్థితుల యొక్క చిత్రం భిన్న - భిన్న రూపాలలో పూజింపబడుతుంది. డ్రామా రూపి కెమెరాలో ఫోటో తీయించుకుంటున్నాను అని సదా స్మృతిలో ఉంచుకోండి. ఇప్పటి ఒకొక్క చిత్రం, ఒక్కొక్క చరిత్ర మహిమ మరియు పూజకి యోగ్యంగా అవుతుంది. ఇక్కడ కూడా మీరు స్టేజ్‌పై ఏదైనా డ్రామా వేస్తున్నప్పుడు మరియు సాక్షాత్కారం చేయించేటప్పుడు ఎంత ధ్యాస ఉంచుకుంటారు! అలాగే బేహద్ స్టేజ్ మధ్యలో నేను పాత్ర అభినయిస్తున్నాను, మొత్తం విశ్వాత్మల దృష్టి నా వైపు ఉంది అని భావించటం ద్వారా త్వరగా సంపూర్ణతని ధారణ చేయగలరు. అర్థమైందా! ఒక స్లోగన్ సదా స్మృతి ఉంచుకుంటే దాని ద్వారా త్వరగా సంపూర్ణం కాగలరు. అది ఏ స్లోగన్? (వెళ్ళాలి మరియు రావాలి) ఇది సరే కానీ ఎలా వెళ్ళాలి? సంపూర్ణం అయ్యి వెళ్ళాలి లేదా ఇలాగే వెళ్ళిపోతారా? దీని కొరకు ఏమి స్మృతి ఉంచుకోవాలి?

2. "ఆలశ్యం ప్రమాదకరమైనది" అనేది స్మృతిలో ఉంచుకోవాలి. ఒకవేళ ఏదైనా విషయంలో ఆలశ్యం చేస్తే రాజ్య భాగ్య అధికారం తీసుకోవటంలో కూడా అంత ఆలశ్యం అవుతుంది. అందువలన సదా స్మృతి ఉంచుకోండి - వర్తమాన సమయం అనుసరించి ఒక సెకను కూడా ఆలశ్యం చేయకూడదు. ఈరోజులలో సంపూర్ణం అంటే సంపూర్ణ కర్మాతీతంగా అవ్వడానికి పురుషార్థం చేస్తూ - చేస్తూ ముఖ్యంగా ఒక ఫిర్యాదు అందరి నుండి వస్తుంది. సంపూర్ణం అవ్వాలనుకుంటున్నారు కానీ ఆ ఫిర్యాదు సంపూర్ణం అవ్వనివ్వటం లేదు. ఆ ఫిర్యాదు ఏమిటి? వ్యర్థ సంకల్పాల ఫిర్యాదు.

3. సంపూర్ణం అవ్వటంలో వ్యర్థ సంకల్పాల తుఫాను విఘ్నం చేస్తుంది. ఇది చాలామంది యొక్క ఫిర్యాదు. ఇప్పుడు దానిని తొలగించుకోవడానికి ఈరోజు యుక్తి చెప్తున్నాను. మనస్సు యొక్క వ్యర్థ సంకల్పాల ఫిర్యాదు ఎలా తొలగిపోతుంది? స్మృతియాత్ర ముఖ్య విషయం కానీ దీని కొరకు రకరకాల యుక్తులు ఉన్నాయి. అవి ఏమిటి? గొప్ప వ్యక్తులు ఎవరైతే ఉంటారో వారి దగ్గర ప్రతి సమయానికి కాల నిర్ణయం యొక్క డైరీ తయారై ఉంటుంది. వారి యొక్క ఒకొక్క గంటకి కార్యక్రమం నిర్ణయం అయి ఉంటుంది. అలాగే మీరు కూడా ఉన్నతోన్నతమైనవారు కదా! కనుక ప్రతి రోజూ అమృతవేళ రోజంతటి కాల నిర్ణయం యొక్క డైరీ తయారు చేసుకోండి. మీ మనస్సుని ప్రతి సమయం కాల నిర్ణయంలో బిజీ చేస్తే వ్యర్థ సంకల్పాలు సమయం తీసుకోవు. కాల నిర్ణయం చేసుకోకుండా తీరికగా ఉంటే వ్యర్థ సంకల్పాలు వస్తాయి. సమయాన్ని నిర్ణయం చేసుకునే పద్ధతి నేర్చుకోండి. మీ కాల నిర్ణయాన్ని మీరే తయారు చేసుకోండి. రోజంతటిలో ఈరోజు ఏమేమి చేయాలి అని నిర్ణయించుకోండి. అప్పుడు సమయం సఫలం అవుతుంది. 4. మనస్సుని దేనిలో బిజీ చేయాలి. దీని కొరకు నాలుగు విషయాలు చెప్పాను. 1. కలయిక 2.వర్ణన 3. మగ్నస్థితి 4.సంలగ్నత. సంలగ్నత జోడించడంలో కూడా చాలా సమయం పడుతుంది కదా! కనుక మగ్నస్థితిలో తక్కువగా ఉంటున్నారు. అందువలనే సంలగ్నత, మగ్నస్థితి మరియు కలయిక, వర్ణన. వర్ణన అంటే సేవ. కలయిక అంటే ఆత్మిక సంభాషణ. బాప్‌దాదాతో కలుసుకుంటారు కదా! కనుక ఈ నాలుగు విషయాలలో మీ సమయాన్ని నిర్ణయం చేసుకోండి. ఒకవేళ రోజు యొక్క మీ దినచర్య నిర్ణయం చేసుకుంటే మధ్యలో అలజడి చేయడానికి వ్యర్థసంకల్పాలకి సమయమే లభించదు. గొప్ప వ్యక్తులు బిజీగా ఉన్న కారణంగా ఇతర వ్యర్థ విషయాలపై ధ్యాస మరియు సమయం పెట్టరు. అలాగే మీ దినచర్యలో సమయం నిర్ణయం


Created by Universal Document Converter

చేసుకోండి. ఇంత సమయం ఈ విషయంలో, ఇంత సమయం ఈ విషయంలో ఉండాలి అని! ఇలా కాల నిర్ణయం చేసుకుంటే అప్పుడు ఈ ఫిర్యాదు సమాప్తి అయిపోతుంది మరియు సంపూర్ణంగా అయిపోతారు.

## సేవాధారుల అద్భుత సర్కస్ ..... 30-11-70

మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా? ఈ గ్రూప్‌లో ఉన్న అధర్‌కుమారులు (కుటుంబంలో ఉండే అన్నయ్యలు) అందరూ మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా లేక అవ్వడానికి వచ్చారా? తయారవ్వడానికి వచ్చాము అని భావిస్తున్న వారు చేయి ఎత్తండి! ఎవరైతే తయారైపోయారో వారు ఎదురుగా రండి. మాస్టర్ సర్వశక్తువంతులు అంటే సదా పాస్. ఎప్పుడూ ఫెయిల్ అవ్వరు. ఎప్పుడూ ఏ విషయంలోనూ ఫెయిల్ అవ్వరు. ఎప్పుడైనా ఫీలింగ్ వస్తుందా? నిమిత్తమైన టీచర్స్ నుండి వీరు ఫీలింగ్ ప్రూఫ్ అనే సర్టిఫికెట్ లభించిందా? వర్తమాన సమయం ప్రకారం ఈ విషయాలు సాధారణమైనవి కాదు. వర్తమాన పురుషార్థిల ప్రకారం సాధారణమైనవి కూడా గొప్పగా లెక్కించబడతాయి. ఎంత గొప్ప వ్యక్తులు లేదా ఎంత గొప్ప ధనవంతులో అంత చిన్న చెడు కర్మ లేదా చిన్న పొరపాటు యొక్క చిన్న శిక్ష కూడా వారికి పెద్దగా అనిపిస్తుంది. అలాగే వర్తమాన సమయంలో సాధారణ విషయం కూడా గొప్పగా లెక్కించబడుతుంది. 1.మాస్టర్ సర్వశక్తివంతులు అంటే ఫీలింగ్‌కి అతీతంగా ఉండేవారు. అన్ని విషయాలలో సంపూర్ణంగా ఉంటారు. జ్ఞానసాగరులుగా ఉంటారు (నాలెడ్జ్‌ఫుల్) ఇలా అన్ని మాటల చివర ఫుల్ (సంపూర్ణం) అని వస్తుంది. ఎవరు ఎంత సంపూర్ణం అవుతారో అంత ఫీలింగ్ యొక్క ప్రవాహం లేదా ఫీలింగ్ అనే ఫ్లూ సమాప్తి అయిపోతుంది. లోపం లేని వారిని సంపూర్ణం అని అంటారు. అందరు మాస్టర్ సర్వశక్తివంతులేనా? ఎవరైతే చేయి ఎత్తలేదో వారు కూడా మాస్టర్ సర్వశక్తివంతులే ఎందుకంటే సర్వశక్తివంతుడైన బాబాని మీ వారిగా చేసుకున్నారు. సర్వశక్తివంతుడైన బాబాని సర్వసంబంధాల ద్వారా మీవారిగా చేసుకున్నారు. ఇదే మాస్టర్ సర్వశక్తివంతుల శక్తి. సర్వశక్తివంతుడిని సర్వసంబంధాలతో మీవారిగా చేసుకున్నారు. ఇంత పెద్ద ప్రత్యక్ష రుజువు లభించినా కానీ స్వయాన్ని ఎందుకు తెలుసుకోవటం లేదు మరియు ఎందుకు అంగీకరించడం లేదు? ఈ ప్రత్యక్ష రుజువుని సదా ఎదురుగా ఉంచుకుంటే సహజంగా మాయను జయించగలరు. అర్థమైందా! 2. ఎప్పుడైతే సర్వసంబంధాలు ఒకనితో జోడించారో ఇక ఏ విషయం మిగిలి ఉంది! ఇక ఏదీ లేనప్పుడు బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ఒకవేళ బుద్ధి అటు ఇటు వెళ్తుందంటే ఒకనితో సర్వసంబంధాలు జోడించలేదు అని తెలుస్తుంది. జోడించిన దానికి గుర్తు - అనేకులతో తెగిపోతుంది. ఏ మార్గం లేకపోతే బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ఇక అన్ని మార్గాలు తెగిపోతాయి. ఒకనితోనే జోడించబడుతుంది. అప్పుడు బుద్ధి అక్కడికి, ఇక్కడికి పరుగెడుతుంది అనే ఫిర్యాదు సమాప్తి అయిపోతుంది. అర్థమైందా! ఈ గ్రూపు భట్టీకి వచ్చారు; సదా భట్టీలోనే ఉంటుంటే మరలా విశేషంగా ఎందుకు వచ్చారు? భట్టీలోనే ఉన్నాం కానీ బ్యాటరీ ఎంత వరకు చార్జ్ అయ్యిందో పరిశీలన చేయించుకోవడానికి వచ్చాం అంటారా! చార్జ్ చేయించుకోడానికి వచ్చారా లేక పరిశీలన చేయించుకోవడానికి వచ్చారా? (రెండింటికీ) అందరు విలువైన సేవాధారుల గ్రూపు. ఈ గ్రూపు యొక్క టైటిల్ విన్నారు కదా! ఈ టైటిల్ విని అందరు సంతోషిస్తున్నారు.


Created by Universal Document Converter

దీనిలో కూడా కానీ ఉంది. లక్ష్యం కూడా ఉంది. భట్టీ నుండి సమానంగా అయ్యి వెళ్తాము అనే లక్ష్యం ఉంది. సేవాధారుల గ్రూపు ఇది, కానీ అప్పుడప్పుడు సేవాధారులకి బదులు ఏమవుతున్నారో తెలుసా? బాప్‌దాదా వతనం నుండి సేవాధారుల అభినయాన్ని చూస్తున్నారు. అప్పుడప్పుడు చాలా విచిత్ర సర్కస్ చేస్తున్నారు. సర్కస్‌లో రకరకాల అభినయాలను చూపిస్తారో అలాగే ఇక్కడ కూడా రకరకాల సర్కస్‌లు చూపిస్తున్నారు. ఆ సర్కస్‌లో చేసే పాత్రలు చూడడానికి బావుంటాయి కానీ అప్పుడప్పుడు సేవాధారులు తమ విరాఠ రూపాన్ని చూపిస్తున్నారు. తమ లోపాలపై విరాఠ రూపాన్ని ధారణ చేయడానికి బదులు ఇతరులపై విరాఠ రూపం చూపిస్తున్నారు. వ్యవహారంలో, పరివారంలో, పరమార్థంలో మూడింటిలో విరాఠ రూప సేవ చూపిస్తున్నారు. అప్పుడప్పుడు వ్యర్ధసంకల్పాల ఊయలలో ఊగే మరో సర్కస్ చూపిస్తున్నారు. వాస్తవానికి అతీంద్రియ సుఖం అనే ఊయలలో ఊగాలి కానీ వ్యర్ధ సంకల్పాలలో ఊగుతున్నారు. మూడవ సర్కస్ ఏమి చూపిస్తున్నారు? స్థితిని మార్చే సర్కస్ చూపిస్తున్నారు. రూపం మరియు స్థితిని మార్చుకునే సర్కస్ ఎక్కువ చూపిస్తున్నారు. వతనంలో కూర్చుని బాప్‌దాదా సేవాధారి గ్రూపు యొక్క ఈ సర్కస్ చేస్తున్నారు. చాలా మంచి పురుషార్థిలు కానీ పురుషార్థం చేస్తూ చేస్తూ అక్కడక్కడ పురుషార్థం మంచిగా చేసిన తర్వాత ప్రాప్తి ఇక్కడే అనుభవించాలనే కోరిక పెట్టుకుంటున్నారు. కోరిక కూడా ఉంది మరియు మంచిగా కూడా ఉన్నారు. ప్రాలబ్దాన్ని జమ చేసుకోవాలి. కానీ 3. అక్కడక్కడ తమ పురుషార్థం యొక్క ప్రాలబ్దాన్ని ఇక్కడే పొందాలనే కోరిక వలన జమ చేసుకోవడంలో లోపం వచ్చేస్తుంది. అర్ధమైందా! ఈ విషయం సమాప్తి చేసుకుని వెళ్ళాలి. ప్రాలబ్ధం యొక్క కోరికని సమాప్తి చేసుకుని కేవలం మంచి పురుషార్థం చేయండి. కోరిక (ఇచ్చా)కి బదులు, మంచి (అచ్చా) అనే మాటను స్మృతిలో ఉంచుకోండి. కోరిక స్వచ్ఛతని సమాప్తి చేస్తుంది. మరియు స్వచ్ఛతకి బదులు ఆలోచించేవారిగా అయిపోతారు. ఇదీ వర్తమానం యొక్క ఫలితం. సేవకులు అంటే చేసేవారు కానీ ఆలోచించేవారు కాదు. ఇది నమ్మకధారుల గ్రూపు అని బాప్‌దాదాకి తెలుసు. నమ్మకధారులు మరియు ధైర్యవంతులు కూడా కానీ కేవలం మరో విషయాన్ని కలపాలి. సహనశక్తి కలిగినవారిగా అవ్వాలి. అప్పుడు నమ్మకధారుల నుండి సఫలతామూర్తి అయిపోతారు. అర్ధమైందా! ఇప్పుడు నమ్మకధారులు కానీ ఒక విషయం కలవడం ద్వారా సఫలతామూర్తి అవుతారు. సంపూర్ణత యొక్క సమీపతకి గుర్తు - సఫలత. ఎంతెంత సఫలతామూర్తి అవుతారో అంత సంపూర్ణతకి సమీపంగా వచ్చినట్లు. ఈ గ్రూపు వారు సఫలతామూర్తి అయ్యేటందుకు ఏ స్లోగన్ ఎదురుగా పెట్టుకుంటారు? స్లోగన్ ఇదే - "పవిత్రత సంగమయుగి సంపద". పవిత్రతయే సంపద - ఇదే స్లోగన్. పవిత్రతకి ఎంత విస్తారం ఉంది, పవిత్రత అంటే ఏమిటి మరియు ఏ యుక్తుల ద్వారా ధారణ చేయగలరు అనే టాపిక్స్ పై టీచర్స్ క్లాస్ చేస్తారు. బాప్‌దాదా కేవలం టాపిక్ ఇస్తున్నారు. సంపూర్ణ పవిత్రత అని దేనిని అంటారు అని పవిత్రత యొక్క విస్తారాన్ని అర్ధం చేసుకోవాలి. పవిత్రతయే సంపద ఇదే ఈ గ్రూపు యొక్క స్లోగన్. సమాప్తి సమయంలో సంపూర్ణత యొక్క పరీక్ష తీసుకుంటాను. పరీక్షలో ప్రశ్న ముందుగానే చెప్తున్నాను కనుక పాస్ అవ్వటం సహజమే కదా! సంపూర్ణత అనే విషయాలలో నాలుగు విషయాలపై పరీక్ష ఉంటుంది. ఏ నాలుగు విషయాలు అనేది చెప్పను. మంచిది.


Created by Universal Document Converter

# ఎదుర్కొనేటందుకు కోరికలను త్యాగం చేయండి...... 3-12-70

ఈరోజు ప్రతి ఒక్కరికి అవ్యక్తస్థితిని అనుభవం చేయిస్తున్నాను. ప్రతి ఒక్కరు శక్తిననుసరించి అనుభవం చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరు నిరాకారి మరియు అలంకారిగా ఎంత వరకు అయ్యారని చూస్తున్నాను. రెండూ అవసరమే. అలంకారి ఎప్పుడూ దేహ అహంకారి అవ్వరు, అందువలన సదా అలంకారి మరియు నిరాకారిగా అయ్యానా అని మిమ్మల్ని మీరు చూసుకోండి. ఇదే మన్మనా భవ! మధ్యాజీ భవ! స్వస్థితిని మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి అని అంటారు. మాస్టర్ సర్వశక్తివంతులు అయ్యారు కదా! ఈ స్థితిలో సర్వ పరిస్థితులు నుండి అతీతం అయిపోగలరు. ఈ స్థితిలో స్వ భావం అనగా సర్వుల పట్ల స్వ భావం (ఆత్మ) అనుభవం అవుతుంది మరియు అనేక పాత స్వభావాలు సమాప్తి అయిపోతాయి. 1. స్వ భావం అంటే స్వయంలో ఆత్మ భావాన్ని చూడండి అప్పుడు భావ - స్వభావాల విషయాలు సమాప్తి అయిపోతాయి. ఎదుర్కునే శక్తి ప్రాప్తిస్తుంది. ఎప్పటి వరకు అయితే ఏదైనా సూక్ష్మ లేదా స్థూల కోరిక ఉంటే ఎదుర్కునే శక్తి రాదు. కోరిక ఎదుర్కోనివ్వదు. బ్రాహ్మణుల అంతిమ సంపూర్ణ స్వరూపం ఎందుకు మహిమ చేయబడిందో తెలుసా? ఆ స్థితి యొక్క వర్ణన – " ఇచ్ఛా మాత్రం అవిద్యా ". ఆ స్థితి బ్రాహ్మణులైన మాకు తయారయ్యిందా? అని మిమ్మల్ని మీరు అడగండి. ఇలాంటి స్థితి తయారైనప్పుడే జై జై కారాలు మరియు హా హా కారాలు కూడా వస్తాయి. ఇది మీ అందరి అంతిమ స్వరూపం. మీ స్వరూపం యొక్క సాక్షాత్కారం అవుతుందా? సదా మీ సంపూర్ణ మరియు భవిష్య స్వరూపం ఎలా కనిపించాలంటే ఎలా అయితే శరీరం వదిలేసే వారికి బుద్ధిలో ఇప్పుడు ఈ శరీరం వదిలి కొత్త శరీరం ధారణ చేయాలని తెలుస్తుందో అలా అనుభవం అవ్వాలి. సదా బుద్ధిలో ఇప్పుడిప్పుడే ఈ స్వరూపాన్ని ధారణ చేయాలి అనే స్మృతి ఉండాలి. ఎలా అయితే స్థూల శరీరం చాలా త్వరగా ధారణ చేస్తున్నారో అలాగే ఈ సంపూర్ణ స్వరూపం ధారణ చేయండి. చాలా సుందర మరియు శ్రేష్ట వస్త్రాన్ని ఎదురుగా చూస్తూ మరలా పాత వస్త్రాన్ని వదిలి కొత్త వస్త్రం ధారణ చేయడం ఎందుకు కష్టమవుతుంది? మీ శ్రేష్ట సంపూర్ణ స్వరూపం లేదా స్థితి గురించి తెలుసు మరియు ఆ స్వరూపం ఎదురుగా ఉన్నా కానీ ఆ శ్రేష్ట స్వరూపాన్ని ధారణ చేయడంలో ఆలస్యం ఎందుకు అవుతుంది? 2. ఏ రకంగానైనా అహంకారం ఉంటే అది అలంకారహీనంగా చేస్తుంది. అందువలన నిరహంకారి, నిరాకారి మరియు అలంకారి. ఈ స్థితిలో స్థితులై సర్వాత్మల కళ్యాణకారి అయిన వారే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఎప్పుడైతే సర్వుల పట్ల కళ్యాణకారి అవుతారో సర్వుల కళ్యాణం చేసే వారు స్వయానికి అకళ్యాణం ఎలా చేసుకుంటారు? 3. సదా స్వయాన్ని విజయీరత్నంగా భావించి ప్రతి సంకల్పం మరియు కర్మ చేయండి. మాస్టర్ సర్వశక్తివంతులు ఎప్పుడూ ఓడిపోరు. ఓడిపోయే వారు కేవలం ఓటమియే కాదు కానీ ధర్మరాజు శిక్షలు కూడా అనుభవించాలి. ఓటమి మరియు శిక్ష అంగీకరమేనా? ఓడిపోయే సమయంలో ఓటమి కంటే ముందు శిక్షలను ఎదురుగా ఉంచుకోండి. శిక్షించటం వలన భూతం కూడా పారిపోతుంది. కనుక శిక్షను ఎదురుగా ఉంచుకోవటం ద్వారా భూతం పారిపోతుంది. ఇప్పటి వరకు కూడా ఓడిపోవటం ఎవరి పని? మాస్టర్ సర్వశక్తివంతుల పని కాదు అందువలన అవే పాత విషయాలు, పాత నడవడిక ఇప్పుడు మాస్టర్ సర్వశక్తివంతులకి శోభించదు. అందువలన సంపూర్ణ స్వరూపాన్ని ఇప్పుడిప్పుడే ధారణ చేసే ప్రతిజ్ఞ చేయండి.


Created by Universal Document Converter

ప్రయత్నం కాదు. ప్రయత్నం మరియు ప్రతిజ్ఞలో చాలా తేడా ఉంది. ప్రతిజ్ఞను ఒక సెకనులో చేస్తారు. ప్రయత్నంలో సమయం పడుతుంది. అందువలన ఇప్పుడు ప్రయత్నం చేసే సమయం కూడా గడిచిపోయింది. ఇప్పుడు ప్రతిజ్ఞ చేసి సంపూర్ణ రూపం యొక్క ప్రత్యక్షత చేయాలి. సాక్షాత్తు బాబా సమానంగా సాక్షాత్కారమూర్తిగా అవ్వాలి. ఇలా మిమ్మల్ని మీరు సాక్షాత్కారమూర్తిగా భావించడం ద్వారా ఎప్పుడు ఓడిపోరు. ఇప్పుడు ప్రతిజ్ఞ చేసే సమయం కానీ ఓడిపోయే సమయం కాదు. ఒకవేళ మాటిమాటికి ఓడిపోతూ ఉంటే వారి భవిష్యత్తు ఎలా ఉంటుంది? ఉన్నతోన్నత పదవి పొందలేరు. 4. మాటిమాటికి ఓడిపోయేవారు దేవతలకు హారాలు తయారు చేసేవారిగా అవుతారు. ఎంత మాటిమాటికి ఓడిపోతారో అంతగా హారాలు తయారు చేయవలసి ఉంటుంది. రత్నజడిత హారం తయారు చేస్తారు కదా! మరియు మరలా ద్వాపరయుగం నుండి భక్తులుగా అయినప్పుడు అనేక మూర్తులకి హారాలు వేయవలసి ఉంటుంది. అందువలన ఓడిపోకూడదు. ఇక్కడ ఎవరైనా ఓడిపోయేవారు ఉన్నారా! ఓడిపోకపోతే బలిహారం అయిపోతారు. ఇప్పుడు బలిహారం అయ్యేటందుకు లేదా బలి అయ్యేటందుకు తయారై ఉన్నారా. సమాప్తిలో బలి ఇస్తారా లేక అయిపోయారా? ఎవరైతే బలిహారం అయిపోయారో వారికి పరీక్ష పెడతాను. ఇంతమంది నుండి ఈరోజు నుండి ఏ ఫిర్యాదు రాకూడదు. ఓడిపోవటం అనేదే లేనప్పుడు ఫిర్యాదులు ఎక్కడ నుండి వస్తాయి? మీ అందరి పరీక్ష వతనంలో తయారవుతుంది.

## ప్రతిజ్ఞ చేసేవారికి మాయ యొక్క సవాలు..... 5-12-70

ధ్వనికి అతీతంగా వెళ్ళటం మరియు తీసుకువెళ్ళటం వస్తుందా? ఎప్పుడు కావాలంటే అప్పుడు ధ్వనిలోకి రావాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు అతీతం అవ్వాలి. ఇటువంటి సహజ అభ్యాసిగా అయ్యారా? ఈ పాఠం పక్కా చేసుకున్నారా? విజయీరత్నంగా అయ్యారా? దేనిపై విజయీ అయ్యారు? అందరి మనస్సులపై విజయం పొందగలరా? ఎలా అయితే బాప్‌దాదా యొక్క ఈ కర్తవ్యం యొక్క గుణానికి స్మృతిచిహ్నం ఇక్కడ ఉందో అలాగే బాబా సమానంగా విజయీ అయ్యారా! సర్వులపై విజయీ అయ్యారా లేక మీపై ఎవరైనా విజయీ కాగలరా? ఇటువంటి స్థితి భట్టీలో తయారయ్యిందా? భట్టీ నుండి వెళ్ళిన తర్వాత ప్రత్యక్ష పరీక్ష ఉంటుంది. పాస్‌విత్‌ఆనర్ అంటే సంకల్పంలో కూడా ఫెయిల్ కాకూడదు అలా తయారయ్యారా? నిన్నటి సమాచారం విన్నారు 'అలాగే' అనే నినాదం చాలా మంచిగా పెట్టుకున్నారు. ఇలా ప్రతిజ్ఞ చేసేవారు పాస్‌విత్‌ఆనర్ అవ్వాలి. మాయ సవాలు చేస్తుంది – ప్రతిజ్ఞ చేసేవారికి బాగా ప్రత్యక్ష పరీక్ష తీసుకోవాలి అని. ఎదుర్కొనేశక్తిని సదా మీలో స్థిరంగా ఉంచుకోవాలి. అష్టశక్తులు ఏవైతే వినిపించానో వాటిని మీలో ధారణ చేసారా? జ్ఞానమూర్తి మరియు గుణమూర్తి రెండూ అయ్యారా? మాయకి సదాకాలికంగా బాగా వీడ్కోలు ఇచ్చి వెళ్తున్నారా? మీ స్థూల వీడ్కోలుకి ముందు మాయకి వీడ్కోలు ఇవ్వాలి.

1. మాయ కూడా చాలా చతురమైనది. ఎలా అయితే కొంతమంది ఎప్పుడైనా శరీరం వదిలేసినా ఒకోసారి శ్వాస దాగి ఉంటుంది. చనిపోయారని భావిస్తారు కానీ దాగి ఉన్న శ్వాస మరలా నడవటం ప్రారంభిస్తుంది. అలాగే మాయ తన అతి సూక్ష్మరూపాన్ని కూడా ధారణ చేస్తుంది. శ్వాస ఎక్కడా దాగి ఉండలేదు కదా అని వైద్యులు ఎలా పరిశీలిస్తారో అలాగే మూడవ


Created by Universal Document Converter

నేత్రం ద్వారా మంచిగా మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోవాలి. ఈ విషయం మాకు ఈరోజే తెలిసింది అని అనకూడదు. అందువలన బాప్‌దాదా ముందునుండే తెలివైనవారిగా, జాగ్రత్త కలిగినవారిగా తయారు చేస్తున్నారు. ఎందుకంటే ప్రతిజ్ఞ చేసారు, ఏ స్థానంలో మరియు ఎవరి ముందు చేసారో ఇవన్నీ జ్ఞాపకం ఉంచుకోవాలి. 2. ప్రాప్తి లభించింది కానీ ప్రాప్తితో పాటు ఏమి చేయాలి? ఆ ప్రాప్తి ద్వారా అందరు తృప్తి అవ్వాలి. ఎంత తృప్తిగా అవుతారో అంత ఇచ్ఛా మాత్రం అవిద్యాగా అవుతారు. కోరికకు బదులు ఎదుర్కునేశక్తి వస్తుంది.

పాత వృత్తుల నుండి నివృత్తి అయ్యారా? ... ఇవన్నీ పరీక్షలో ప్రశ్నలు. ఈ పరీక్ష ప్రత్యక్ష పరీక్ష. మిమ్మల్ని మీరు సంపూర్ణ స్పష్టంగా మరియు మాయని లెక్కచేయకుండా ఉండే శక్తిని ధారణ చేశారా? స్వయం మరియు సమయం రెండింటి గ్రహింపు మంచిగా, స్పష్టంగా తెలిసిందా? ఇవన్నీ చేసారా లేక ఇంకేమైనా ఉన్నాయా? అన్ని విషయాలలో తృప్తి ఆత్మ అయ్యి పేపర్ హాల్‌కి వెళ్ళడానికి ధైర్యవంతులుగా, శక్తివంతులుగా అయ్యాము అని భావిస్తున్న వారు చేతులు ఎత్తండి. అన్ని విషయాల పరీక్షకి సిద్ధంగా ఉన్నాము, పాస్‌విత్ఆనర్ అయ్యే శక్తివంతులుగా, ధైర్యవంతులుగా అయ్యాము అనే వారు చేతులెత్తండి! మంచిది, ఇప్పుడు ప్రత్యక్ష పరీక్ష యొక్క ఫలితాన్ని చూస్తాను. ఈ నెల పాస్‌విత్ఆనర్ యొక్క ఫలితం ఎవరైతే చూపిస్తారో వారికి బాప్‌దాదా విశేష బహుమతి ఇస్తారు. కానీ పాస్‌విత్ఆనర్ అవ్వాలి, కేవలం పాస్ అవ్వటం కాదు. మీ మీ ఫలితాలను వ్రాసి పంపించండి. ఇంత పెద్ద గ్రూప్ నుండి ఎంత మంది పాస్‌విత్ఆనర్ అయ్యారో చూస్తాను. కానీ టీచర్ మరియు మీ సహయోగుల నుండి కూడా సర్టిఫికెట్ తీసుకోవాలి. అప్పుడే బహుమతి ఇస్తారు. సహజమే కదా! ధైర్యవంతులకి ఇది కష్టమా! " నేను విజయీమాలలోని విజయీరత్నాన్ని " అని స్మృతి ఉంచుకోవాలి. ఈ స్మృతిలో ఉండటం ద్వారా ఓటమి రాదు. అందరు సమాప్తిలో పూర్తి బలి అయ్యి వెళ్తాం అన్నారు మరి సంపూర్ణంగా బలి అయిపోయారా? మహాబలి అయిపోయి వెళ్తున్నారా లేక ఇప్పుడు కూడా ఇంకా చనిపోవాలా? మహాబలి అయిన వారి ముందు ఏ మాయా బలం పనిచేయదు. ఇలాంటి నిశ్చయం మీలో ధారణ చేసి వెళ్తున్నారు కదా! ఫలితం చూస్తాను. తర్వాత బాప్‌దాదా అటువంటి విజయీరత్నాలకి అలౌకిక హారం వేస్తారు. మంచిది.

## పురుషార్థానికి ముఖ్య ఆధారం - గ్రహణ శక్తి..... 9-12-70

ఈరోజు ప్రతి ఒక్కరిలో రెండు విషయాలను చూస్తున్నారు. ఎంత జ్ఞాన స్వరూపులుగా మరియు శక్తిశాలిగా అయ్యారు? దానిలో కూడా ముఖ్యంగా గ్రహణశక్తి ప్రతి ఒక్కరిలో ఎంత శక్తిశాలిగా ఉంది అనేది చూస్తున్నారు. పురుషార్థానికి ముఖ్య ఆధారం – గ్రహణశక్తి. ఈరోజులలో సైన్స్‌వారు ధ్వనిని గ్రహించే ప్రయత్నం చేస్తున్నారు, శాంతిశక్తి ద్వారా మీరు వేటిని గ్రహించగలరు? వారు చాలా చాలా పురాతన ధ్వనిని గ్రహించాలనుకుంటున్నారు అలాగే మీరు ఏమి గ్రహిస్తున్నారు? 5000 సంవత్సరాల పూర్వపు మీ దైవీసంస్కారాలను గ్రహించగలుగుతున్నారా? అంతగా గ్రహించేశక్తి వచ్చిందా! వారు అయితే ఇతరుల ధ్వనిని గ్రహిస్తున్నారు. మీరు మీ అసలైన సంస్కారాలని కేవలం గ్రహించడమే కాదు, కానీ ప్రత్యక్ష స్వరూపాన్ని తయారు చేసుకుంటున్నారు. సదా స్మృతిలో ఉంచుకోండి – నేను అలా ఉండేవాడిని, మరలా అలా తయారవుతున్నానని.


Created by Universal Document Converter

ఎంతెంత ఆ సంస్కారాలని గ్రహించగలరో అంత స్వరూపంగా కాగలరు. 1. మీ స్మృతిని శక్తిశాలిగా తయారు చేసుకోండి అంటే శ్రేష్ఠంగా మరియు స్పష్టంగా తయారు చేసుకోండి. మీ వర్తమాన స్వరూపం మరియు సంస్కారాలు స్పష్టంగా అనుభవం అవుతాయి కదా అలాగే మీ అది స్వరూపాలను మరియు సంస్కారాలను అంత స్పష్టంగా అనుభవం చేసుకోవాలి. అర్ధమైందా! అంత గ్రహణ శక్తి ఉండాలి. ఎలా అయితే వర్తమాన సమయంలో మీ కర్తవ్యం లేదా నడవడిక స్పష్టంగా మరియు సహజంగా స్మృతిలో ఉంటుందో అలాగే మీ అసలైన నడవడిక సహజంగా మరియు స్పష్టంగా స్మృతిలో ఉండాలి. సదా నేను అలా ఉండేవాడిని అనే దృఢ సంకల్పం ఉండాలి. 5000 సం॥ల విషయం నిన్నటి విషయంలో స్మృతిలోకి వస్తుంది. దీనినే గ్రహణ శక్తి అని అంటారు. మీ స్మృతిని ఇంత శ్రేష్ఠంగా మరియు స్పష్టంగా చేసుకుని వెళ్ళాలి. భట్టీకి వచ్చారు కదా! సదా మీ అది స్వరూపం మరియు ఆది సంస్కారాలు ఎదురుగా కనిపించాలి. మీ స్మృతిని శక్తిశాలిగా చేసుకోవటం ద్వారా వృత్తి మరియు దృష్టి స్వతహాగానే శక్తిశాలిగా అవుతాయి. అప్పుడు ఈ కుమారుల గ్రూపు ఎలా అవుతుంది? అమూల్యకుమారుల గ్రూపు అయిపోతుంది. ప్రతి ఒక్కరి రెండు నయనాల ద్వారా రెండు స్వరూపాలు సాక్షాత్కారం అవుతాయి. అవి ఏ స్వరూపాలు? చెప్పాను కదా - నిరాకారి మరియు దివ్యగుణధారి, ఫరిస్తా రూపం మరియు దైవీరూపం. ప్రతి ఒక్కరు ఇలా అనుభవం చేసుకుంటారు. నడుస్తూ, తిరుగుతూ ప్రతి ఒక్కరు లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ వలె అనుభవం అవుతారు. ఇలా మీ స్వరూపం సాక్షాత్కారం అవుతుందా? 5000 సంవత్సరాల పూర్వ విషయాన్ని గ్రహించగులుగుతున్నారు లేదా అనుభవం చేసుకుంటున్నారు అయితే ఈ అంతిమ స్వరూపం అనుభవం అవ్వటం లేదా? ఇప్పుడు ఏదైతే లోపం ఉందో దానిని తొలగించుకుని అనుభవీమూర్తి అయ్యి వెళ్ళాలి. ఎక్కడ ఏ లోపం ఉండకూడదు. భట్టీ నుండి ఇలా పరివర్తన అయ్యి వెళ్ళాలి. అప్పుడప్పుడు సత్యయుగీ ఆత్మలు ప్రవేశించినపుడు వారికి పూర్తిగా ఈ పురుషార్ధి జీవితం యొక్క జ్ఞానం ఉండదు. అలాగే 2. మీకు బలహీనతలు మరియు లోపాల యొక్క జ్ఞానం ప్రాయలోపం అయిపోవాలి. దీని కొరకు విశేషంగా ఈ గ్రూపు రెండు విషయాలు స్మృతి ఉంచుకోవాలి. రెండు విషయాలు, రెండు మాటల్లోనే ఉంటాయి. 1. గెస్ట్‌హౌస్ (అతిధి గృహం) 2. గెట్ అవుట్ అంటే బహిష్కరించడం మరియు ఇక ముందు కూడా లోపలికి రానివ్వకపోవడం. ఈ పాత ప్రపంచాన్ని సదా గెస్ట్‌హౌస్‌గా భావించండి. అప్పుడు ఇక ఎప్పుడు ఏ బలహీనత లేదా లోపం ఉండదు. సహజ పురుషార్ధం కదా! ఈ గ్రూపు అద్భుతం చేసి చూపించాలి. 3. అందువలన సదా లక్ష్యం పెట్టుకోవాలి - 21 జన్మలకు విశ్రాంతి పొందాలి కానీ ఇప్పుడు మనసా, వాచా, కర్మణా సేవ లేకుండా ఒక సెకెను కూడా విశ్రాంతి ఉండకూడదు. అప్పుడే శ్రేష్ఠంగా కాగలరు. ఎందుకంటే ఇది శ్రమ చేసే సేవాధారులు గ్రూపు. బాగా శ్రమించే వారికి విశ్రాంతి ఉండదు. ఎప్పుడు విశ్రాంతి తీసుకోరు మరియు వ్యర్ధం కూడా చేయరు. అందువలన శ్రమించే ఆత్మిక సేవాధారులైన ఈ గ్రూపుకి సేవ తప్ప మరేదీ ఇష్టమనిపించదు. అప్పుడే పేరుకు తగ్గ పనిచేసినట్టు.

మరొక విషయం కూడా స్మృతి ఉంచుకోవాలి- 4. సేవ కోసం స్వయమే అవకాశం తీసుకోవాలి అప్పుడే బాప్‌దాదా నుండి బహుమతి లభిస్తుంది. " మలుచుకోవాలి మరియు ఎదుర్కోవాలి ఇదే మన గమ్యం" అనేది ఈ గ్రూపు యొక్క స్లోగన్. 5. మాయతో ఎదుర్కోవాలి కానీ దైవీ పరివారంతో కాదు. వేటిని మలుచుకోవాలి? పాత సంస్కారాలని మలుచుకోవాలి.


Created by Universal Document Converter

జ్ఞాన సాగరులతో పాటు శక్తిశాలిగా కూడా అవ్వాలి. అప్పుడే సేవాధారి కాగలరు. మంచిది. ఈ తిలకధారణా మహోత్సవం చూసి రాజ్య తిలకధారణా సమారోహం స్మృతి వస్తుందా? సంపూర్ణ స్థితిలో ఉండడానికి ఈ తిలకం లభించింది. తరువాత రాజ్యతిలకం లభిస్తుంది. ఇది ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్షత యొక్క తిలకం. ఇంత శక్తి ఉందా? ఆత్మిక సేవాధారి గ్రూపుకి విశేషంగా ఈ శిక్షణ ఇస్తున్నారు. మిమ్మల్ని మీరు ఎంతగా అధికారిగా భావిస్తున్నారో అంతగానే సత్కారిగా అవ్వండి. మొదట గౌరవం ఇవ్వాలి తరువాత అధికారం తీసుకోవాలి. గౌరవం మరియు అధికారం రెండూ వెనువెంట ఉండాలి. ఒకవేళ గౌరవం వదిలేసి కేవలం అధికారం తీసుకుంటే ఏమవుతుంది! చేసినదంతా వ్యర్థం అయిపోతుంది. అందువలన రెండు విషయాలు వెనువెంట ఉండాలి. మంచిది!

## అమృతవేళ నుండి పరివర్తనాశక్తి యొక్క ప్రయోగం...... 31-12-70

ఈరోజు బాప్‌దాదా వర్తమానం మరియు భవిష్యత్తు రెండు కాలాల్లో రాజ్యాధికారులు అంటే విశ్వకళ్యాణకారి మరియు విశ్వరాజ్యాధికారి రెండు రూపాలలో పిల్లలను చూస్తున్నారు. ఎంతెంత విశ్వకళ్యాణకారి అవుతారో అంతంత విశ్వరాజ్యాధికారి అవుతారు. ఈ రెండు అధికారాలు పొందేటందుకు విశేషంగా స్వపరివర్తనా శక్తి కావాలి. ఇంత క్రితం కూడా చెప్పాను కదా- అమృతవేళ నుండి రాత్రి వరకు పరివర్తనాశక్తిని ఎంత కార్యంలో ఉపయోగించాలి.

1. మొదట పరివర్తన - కళ్లు తెరుస్తూనే 'నేను శరీరాన్ని కాదు, ఆత్మను' ఇది ఆది సమయం యొక్క ఆది పరివర్తనా సంకల్పం. ఈ ఆది సంకల్పంపైనే మొత్తం రోజంతటి దినచర్య ఆధారడి ఉటుంది. ఒకవేళ ఆది సంకల్పంలో పరివర్తన కాకపోతే మొత్తం రోజంతా స్వరాజ్యం లేదా విశ్వకళ్యాణంలో సఫలీకృతులు కాలేరు. ఆది సమయం నుండి పరివర్తనాశక్తిని కార్యంలోకి తీసుకురండి. ఎలా అయితే సృష్టి ఆదిలో పరంధామం నుండి దేవాత్మ, సతో ప్రధాన ఆత్మ పాత్రలోకి వస్తుంది. అదేవిధంగా ప్రతీ రోజుకు ఆదికాలం- అమృతవేళ. కనుక ఈ ఆదికాలంలో మేల్కొంటూనే మొదటి సంకల్ప స్మృతిలో బాబాని కలుసుకోవడానికి బ్రాహ్మణ ఆత్మనైన నేను అవతరించాను అనే శక్తిశాలి సంకల్పం చేయాలి. ఈ సమర్థ లేదా శ్రేష్ట సంకల్పమే శ్రేష్ట మాట, శ్రేష్ట కర్మకు ఆధారం అవుతుంది.

మొదటి పరివర్తన - "నేను ఎవరు". - పరివర్తనా శక్తికి ఆధారం, పునాది ఇదే. తరువాత రెండవ పరివర్తన - "నేను ఎవరి వాడిని?, సర్వ సంబంధాలు ఎవరితో ఉన్నాయి? సర్వ ప్రాప్తులు ఎవరి ద్వారా లభిస్తాయి?" మొదట దేహం యొక్క పరివర్తన తరువాత దేహ సంబంధాల పరివర్తన తరువాత సంబంధాల ఆధారంగా ప్రాప్తుల యొక్క పరివర్తన వాటి పరివర్తననే సహజ స్మృతి అంటారు. కనుక ఆదిలోనే పరివర్తనా శక్తి ఆదారంగా అధికారి కాగలరు.2. అమృతవేళ తరువాత మీ దేహ కార్యక్రమాలు చేసుకునే సమయంలో ఏ పరివర్తన అవసరం? దీని ద్వారా నిరంతర సహజయోగి అయిపోతారు. సదా ఈ సంకల్పం చేయండి - " నేను చైతన్య సర్వ శ్రేష్ఠ మూర్తిని మరియు ఈ శరీరం నాకొక మందిరం, చైతన్యమూర్తికి ఈ దేహం చైతన్య మందిరం. మందిరాన్ని అలంకరిస్తున్నాను. ఈ మందిరంలో స్వయం బాప్‌దాదా యొక్క ప్రియమూర్తి విరాజమానమై ఉంది. ఈ మూర్తి యొక్క గుణమాలను స్వయం బాప్‌దాదా


Created by Universal Document Converter

స్మరణ చేస్తున్నారు. ఈ మూర్తి యొక్క మహిమ స్వయం బాబా చేస్తున్నారు. అలాంటి విశేష మూర్తికి ఇది విశేష మందిరం" అనే స్మృతిలో ఉండాలి. మూర్తి ఎంత విలువైనదో ఆ మూర్తి ఆధారంగా మందిరానికి కూడా విలువ ఉంటుంది. కనుక ఏమి పరివర్తన చేయాలి? స్వయమే మూర్తి మరియు స్వయమే మందిరానికి నిమిత్తంగా అయ్యి మందిరాన్ని అలంకరించుకోండి. ఈ పరివర్తనా సంకల్పం ఆధారంగా నాది అనే భావన అంటే దేహాభిమానం పరివర్తన అయిపోతుంది.

3. తరువాత గాడ్లీ స్టూడెంట్ (ఈశ్వరీయ విద్యార్థి) రూపం సదా స్మృతిలో ఉండాలి. దీనిలో ఏ విశేష పరివర్తనా సంకల్పం ఉండాలి? దీని ద్వారా ప్రతి సెకెను యొక్క చదువు. ప్రతి అమూల్యమాట యొక్క ధారణ ద్వారా, వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క ప్రతి సెకెనుకి శ్రేష్ట ప్రాప్తి తయారవ్వాలి. పరివర్తనా సంకల్పం ఏమిటంటే " నేను సాధారణ విద్యార్థిని కాదు, ఇది సాధారణ చదువు కాదు, స్వయంగా బాబా రోజూ దూరదేశం నుండి మమ్మల్ని చదివించడానికి వస్తున్నారు. భగవంతుని మహావాక్యాలు మా చదువు. శ్రేష్టాతి శ్రేష్టమైన బాబా యొక్క శ్రీమతం మా చదువు". ఈ చదువు యొక్క ప్రతి మాట కోటానుకోట్ల సంపాదన చేయించేది, ఒకవేళ ఒకమాట ధారణ చేయకపోయినా ఒక మాటను పోగొట్టుకున్నట్లు కాదు, కోటానుకోట్ల సంపాదన మరియు అనేక జన్మల శ్రేష్ట ప్రాలబ్ధం లేదా శ్రేష్ట పదవి పొందటంలో లోపం వస్తుంది. భగవంతుడు మాట్లాడుతున్నారు, మేము వింటున్నాము. నా కోసం బాబా టీచర్ అయ్యి వచ్చారు. నేను విశేష ప్రియమైన విద్యార్థిని కనుక నా కోసం వచ్చారు " అనే పరివర్తనా సంకల్పం ఉండాలి. ఎక్కడ నుండి వచ్చారు. ఎవరు వచ్చారు మరియు ఏమి చదివిస్తున్నారు? ఇదే శ్రేష్ట సంకల్పం రోజూ క్లాస్ వినే సమయంలో ధారణ చేసి చదువుకోండి. సాధారణ క్లాస్ కాదు, వినిపించే వ్యక్తిని చూడకండి, కానీ మాట్లాడేటువంటి మాటలు ఎవరివో వారిని ఎదురుగా పెట్టుకోండి. అంటే వ్యక్తంలో అవ్యక్త బాబాని మరియు నిరాకారి బాబాని చూడండి. కనుక ఏమి పరివర్తన చేయాలో అర్థమైందా! చదువు చదువుకున్నారు, ఇంకా ముందుక వెళ్లండి, ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు సేవా పాత్ర అభినయించాలి.

4. సేవలో ఏ రకమైన సేవ అయినా అనగా ఈశ్వరీయ సేవ అయినా, కుటుంబం యొక్క సేవ అయినా, లౌకిక కుటుంబం అయినా, కర్మబంధన ఆధారంగా సంబంధం అయినా కానీ కుటుంబంలో సేవ చేస్తూ ఇదే పరివర్తనా సంకల్పం చేయండి – మరజీవ జన్మ తీసుకున్నారు అంటే లౌకిక కర్మ బంధన సమాప్తి అయిపోయింది. కర్మబంధన అని భావించి నడవకండి. కర్మబంధన, కర్మబంధన అని ఆలోచించడం మరియు చెప్పడం ద్వారానే బందీ అయిపోతారు. కానీ ఈ లౌకిక కర్మబంధన యొక్క సంబంధం ఇప్పుడు మరజీవ జన్మ తీసుకున్న కారణంగా శ్రీమతం ఆధారంగా అది కూడా సేవా సంబంధం. కర్మబంధన కాదు, సేవాసంబంధం. సేవా సంబంధంలో రకరకాల ఆత్మల జ్ఞానాన్ని ధారణ చేసి, స్నేహసంబంధంగా భావించి, నడిస్తే బంధన విసిగించదు. అతి పాప ఆత్మ, అతి అపకారి ఆత్మ, కొంగ వంటి ఆత్మపై కూడా అసహ్యం ఉండకూడదు. నిరాధారంగా కాదు కానీ విశ్వకళ్యాణకారి స్థితిలో స్థితులై దయాహృదయులు అయ్యి దయాభావం పెట్టుకుంటూ సేవా సంబంధంగా భావించి సేవ చేస్తారు. మరియు ఎంత నిరాశ కేసులకైనా సేవ చేసినప్పుడే బహుమతి లభిస్తుంది. ప్రసిద్ధ విశ్వకళ్యాణిగా మహిమ చేయబడతారు. శాంతిదూత అనే బహుమతి లభిస్తుంది. కనుక కుటుంబం కర్మబంధన కాదు, సేవా సంబంధం అనే పరివర్తనా సంకల్పం చేయండి. కానీ సేవ చేస్తూ –


Created by Universal Document Converter

చేస్తూ తగుల్పాటులోకి రాకూడదు. అప్పుడప్పుడు డాక్టర్ కూడా పేషెంట్ యొక్క తగుల్పాటులోకి వచ్చేస్తారు. సేవా సంబంధం అంటే త్యాగి మరియు తపస్వీ రూపం. సత్యమైన సేవ యొక్క లక్షణాలు - త్యాగం మరియు తపస్సు.

5. అలాగే వ్యవహారంలో కూడా సలహా ప్రకారం నిమిత్తమాత్రంగా శరీర నిర్వహణ కానీ ముఖ్య ఆధారం - ఆత్మ నిర్వహణ. శరీరం నిర్వహణలో ఆత్మ నిర్వహణ ఎప్పుడూ మర్చిపోకూడదు. వ్యాపారం చేస్తూ శరీరం నిర్వహణ మరియు ఆత్మ నిర్వహణ రెండింటి సమానత ఉండాలి. లేకపోతే వ్యాపారం మాయాజాలం అయిపోతుంది. ఈ జాలం ఎంత పెరుగుతూ ఉంటే అంత చిక్కుకుంటూ ఉంటారు. ధనం వృద్ధి చేసుకుంటూ కూడా స్మృతి విధిని మర్చిపోకూడదు. స్మృతి యొక్క విధి మరియు ధనం యొక్క వృద్ధి రెండూ వెనువెంట ఉండాలి. ధనం యొక్క వృద్ధి వెనుక పడి స్మృతి విధిని వదిలేయకూడదు. దీనినే లౌకిక స్థూలకర్మని కూడా కర్మయోగస్థితిలో పరివర్తన చేసుకోవటం అంటారు. కేవలం కర్మ చేసేవారు కాదు కానీ కర్మయోగులు. కర్మ అంటే వ్యవహారం, యోగం అంటే పరమార్థం. పరమార్థం అంటే పరంపిత యొక్క సేవ కోసం చేస్తున్నారు. కనుక వ్యాపారం మరియు పరమార్థం రెండు వెనువెంట ఉండాలి. అలాంటి వారినే శ్రీమతం ప్రకారం నడిచే కర్మయోగులు అంటారు. వ్యాపారం చేసే సమయంలో ఏమి పరివర్తనా సంకల్పం చేయాలి. నేను కేవలం వ్యాపారిని కాదు, పరమార్థిని అంటే ఏదైతే చేస్తున్నానో అది ఈశ్వరీయ సేవ కోసం చేస్తున్నాను అనే పరివర్తనా సంకల్పం స్మృతిలో ఉంటే మనస్సు మరియు తనువు యొక్క రెండు రకాల సంపాదన చేసుకుంటారు. స్థూలధనం కూడా వస్తూ ఉంటుంది మరియు మనస్సు ద్వారా అవినాశి ధనం కూడా జమ అవుతుంది. ఒకే తనువు ద్వారా ఒకే సమయంలో మనస్సు మరియు ధనం యొక్క డబల్ సంపాదన అవుతుంది. కనుక నేను రెండు రకాల సంపాదన చేసుకువాడిని అని సదా స్మృతిలో ఉంచుకోండి. ఇక ఈశ్వరీయ సేవలో సదా నిమిత్తమాత్రం అనే మంత్రం లేదా చేసేవారిగా భావించాలి అంటే చేయించేవారిని మర్చిపోకూడదు. అప్పుడు సేవలో సదా నిర్మాణమే నిర్మాణం చేస్తూ ఉంటారు.

6. ఇంకా ముందుకి వెళ్ళండి. ముందుకి వెళ్తే అనేకరకాల వ్యక్తులు మరియు వైభవాలు అంటే అనేకరకాల వస్తువులతో సంబంధం ఉంటుంది. దీనిలో కూడా సదా వ్యక్తిలో వ్యక్త భావానికి బదులు ఆత్మిక భావాన్ని ధారణ చేయండి. వస్తువులు మరియు వైభవాల పట్ల అనాశక్త భావాన్ని ధారణ చేస్తే ఆ వైభవాలు మరియు వస్తువులు అనాశక్త ఆత్మ ముందు దాసి రూపంలో ఉంటాయి. ఆశక్తి గల వారిని అయస్కాంతం వలె ఆకర్షిస్తూ ఉంటాయి. అప్పుడు వాటిని వదిలించుకోవాలనుకున్నా వదలవు. అందువలన వ్యక్తి పట్ల ఆత్మభావం మరియు వైభవాల పట్ల అనాశక్త భావం యొక్క పరివర్తనను ధారణ చేయండి.

7. ఇంకా ముందుకి వెళ్ళండి. పాత ప్రపంచం యొక్క ఆకర్షణమయ దృశ్యాలు ఉంటాయి. అల్పకాలిక సుఖసాధనాలను ఉపయోగించుకుంటారు లేదా చూస్తారు. కానీ ఆ సాధనాలను లేదా దృశ్యాలను చూస్తూ అక్కడక్కడ సాధనని మర్చిపోయి సాధనాలలోకి వచ్చేస్తున్నారు. సాధనాలకి వశీభూతం అయిపోతున్నారు. సాధనాల ఆధారంగా సాధన అంటే ఇసుక పునాదిపై ఇల్లు కడుతున్నట్లు భావించండి. వారి పరిస్థితి ఏమౌతుంది? మాటిమాటికి అలజడి అవుతారు. ఇంచుమించు పడిపోయినట్లే అనే పరిస్థితి ఉంటుంది. అందువలన ఇదే పరివర్తన చేయండి - సాధనాలు వినాశీ మరియు సాధన అవినాశి. వినాశీ సాధనాల ఆధారంగా అవినాశి సాధన ఉండదు. సాధనాలు నిమిత్తమాత్రం, సాధన ఆధారంగానే నిర్మాణం జరుగుతుంది.


Created by Universal Document Converter

కనుక సాధనాలకి విలువ ఇవ్వకండి, సాధనకి విలువ ఇవ్వండి. సదా నేను సిద్ధి స్వరూపాన్ని అని భావించండి కానీ సాధనాల స్వరూపం కాదు. సాధన సిద్ధిని ఇస్తుంది. సాధనాల ఆకర్షణలో సిద్ధి స్వరూపాన్ని మర్చిపోకండి. ప్రతి లౌకిక వస్తువుని చూస్తూ, లౌకిక విషయాలు వింటూ, లౌకిక దృశ్యాలను చూస్తూ లౌకికాన్ని అలౌకికంలోకి పరివర్తన చేసుకోండి అంటే జ్ఞాన స్వరూపులై ప్రతి విషయంలో జ్ఞానం తీయండి. ఆ విషయంలోకి వెళ్ళకండి. జ్ఞానంలోకి వెళ్ళండి. ఏమి పరివర్తన చేసుకోవాలో అర్ధమైందా! మంచిది.

8. ఇంకా ముందుకి వెళ్ళండి. ఇప్పుడు ఇక ఏమి మిగిలిపోయింది? నిద్రపోవటం మిగిలింది. నిద్రపోవటం అంటే బంగారు ప్రపంచంలో నిద్రపోవటం. నిద్రను కూడా పరివర్తన చేయండి. పరుపుపై నిద్రించకండి మరి ఎక్కడ నిద్రపోవాలి? బాబా స్మృతి యొక్క ఒడిలో నిద్రపోండి. ఫరిస్తాల ప్రపంచంలో, స్వప్నాలలో విహరించండి. ఇలా స్వప్నాలను మరియు నిద్రను కూడా పరివర్తన చేయండి. ఆది నుండి అంతిమం వరకు పరివర్తన చేయండి. పరివర్తనా శక్తిని ఎలా ఉపయోగించాలో అర్ధమైందా!

ఈ క్రొత్త సంవత్సరం పరివర్తనాశక్తి యొక్క బహుమతి ఇస్తున్నాను. స్వపరివర్తన మరియు విశ్వ పరివర్తన అనే బహుమతి ద్వారా విశ్వపరివర్తనా సమయం సమీపంగా తీసుకురాగలరు. క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు అయితే అందరు ఇస్తారు కానీ బాప్‌దాదా కొత్త సంవత్సరంలో సదా తీవ్ర పురుషార్థి అయ్యే కొత్తదనం యొక్క శుభాకాంక్షలు ముందుగానే ఇస్తున్నారు. క్రొత్త సంవత్సరం, క్రొత్త సంస్కారాలు, క్రొత్త స్వభావం, క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలు, నవవిశ్వం కొరకు శ్రేష్ఠ సంకల్పం, సర్వులకి ముక్తి, జీవన్ముక్తి యొక్క వరదానం ఇచ్చే శ్రేష్ఠ సంకల్పం సదా ఉండాలనే క్రొత్తదనానికి శుభాకాంక్షలు చెప్తున్నారు. పాత సంస్కారాలు, పాత నడవడికకు వీడ్కోలు ఇవ్వాలి. మంచిది.

విదేశాలకు మరియు ఢిల్లీకి సమీప సంబంధం ఉంది. విదేశం వారు రాజ్యం ఇస్తారు, ఢిల్లీ వారు రాజ్యం తీసుకుంటారు. మీరందరు కూడా ఢిల్లీ రాజధానికి రావలసి ఉంటుంది. మీ విదేశీ స్థానాలు చాలా చిన్న చిన్న ద్వీపాలు అయిపోతాయి. అక్కడికి విహరించడానికి వెళ్తారు. విదేశం వారు మరియు ఢిల్లీవారు ఇద్దరూ రాజ్యం ఇవ్వడానికి మరియు తీసుకోవడానికి తయారీలు చేయాలి. క్రైస్తవులు ఇస్తారు, కృష్ణుడు తీసుకుంటాడు. ఎలా ఇస్తారు? ఏమి చేస్తారు? వారిది విజ్ఞానశక్తి, మీది శాంతిశక్తి. విజ్ఞాన శక్తి సమాప్తి అయిపోతుంది మరియు శాంతిశక్తి విజయం పొందుతుంది. శాంతిశక్తిని పెంచుకోవటం అంటే రాజ్యం తీసుకోవటం.

ఇలా ప్రతి కర్మలో పరివర్తనా శక్తి ద్వారా స్వపరివర్తన మరియు విశ్వపరివర్తన చేసేవారికి, ప్రతి సెకను, ప్రతి సంకల్పం, ప్రతి కర్మ క్రొత్తగా అంటే స్వర్ణిమంగా చేసేవారికి, శ్రేష్ఠంగా అంటే సతో ప్రధానంగా చేసేవారికి, క్రొత్త సంవత్సరంలో స్వయంలో మరియు విశ్వంలో క్రొత్త చమత్కారాన్ని చూపించే వారికి, ఇప్పటి వరకు అసంభవం అని భావించే స్వయం పట్ల, విశ్వం పట్ల ఆ అసంభవాన్ని సంభవం చేసేవారికి, ఇటువంటి సదా సఫలతామూర్తి, శ్రేష్ఠ సిద్ధి స్వరూప ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.




Created by Universal Document Converter